కవిరాజ శ్రీ మహాకవి
మండపాక చిన జోగిరాజు
విరచిత

శ్రీమదాంధ్ర మహాభారతము

కర్ణ : శల్య : సౌప్తిక : స్త్రీ పర్వములు



పంచమ సంపుటము

కవిరాజ శ్రీ మహాకవి మండపాక చిన జోగిరాజు

విరచిత

శ్రీమదాంధ్ర మహాభారతము

కర్ణ। శల్య । సౌప్తిక । స్త్రీ పర్వములు



పంచమ సంపుటము

శ్రీమదాంధ్ర మహాభారతము

కర్ణ । శల్య । సౌప్తిక । స్త్రీ పర్వములు

పంచమ సంపుటము	:	సెప్టెంబర్ 2024
ప్రతులు	:	100
మూల్యం	:	రూ. 200

ISBN :

డి.టి.పి : యం. అచ్యుతాంబ

ప్రతులకు : మండపాక చిన జోగిరాజు

డోర్‌నెం. 3-33, గోపాలకృష్ణ అపార్ట్‌మెంట్స్,

కుకట్‌పల్లి, హైదరాబాద్ - 500072

సెల్ : 83746 31142 , 86885 53902

మెయిల్ : mcjraju@gmail.com

ముద్రణ :

విషయసూచిక

కర్ణ పర్వ – ప్రథమాశ్వాసము

కర్ణ పర్వ – ద్వితీయాశ్వాసము

కర్ణ పర్వము – తృతీయాశ్వాసము

శల్య పర్వము – ప్రథమాశ్వాసము

శల్య పర్వము – ద్వితీయాశ్వాసము

సౌప్తిక పర్వము – ప్రథమాశ్వాసము

సౌప్తిక పర్వము – ద్వితీయాశ్వాసము

స్త్రీ పర్వము – ప్రథమాశ్వాసము

స్త్రీ పర్వము – ద్వితీయాశ్వాసము

శ్రీమదాంధ్ర మహాభారతము
కర్ణ పర్వము - ప్రథమాశ్వాసము

శ్రీధర మాధవ కరుణా
సాధన పరతంత్ర భవ్య సాధిత చరణా
యీ ధర గావగ నిలచిన
ఆధారిత దివ్య లీల హరిహర నాధా!

వ. జనమేజయునకు వైశంపాయనుడనిన యట్ల ధృతరాష్ట్రునితో సంజయుం డిట్లనియె.

కర్ణునకు సర్వసేనాధిప పట్టము గట్టుట

క. సేనా నాయకు డెవరని
భూనాయకు రెల్ల గూడి భూధవు నడుగన్
సేనానుడు కర్ణు డనుచు
సేనా పట్టమ్ము గట్ట సేసలు యిడుచున్

వ. భూధవుండును నాయక గణంబుల వారును కుంభమ్ముల కొలది పుణ్య నదీ నద పవిత్ర జలంబులం దెప్పించి మంత్రాన్విత విహితమ్ముగా సమున్నత మణిమయ కాంచన పీఠమున అంగపతిం గూర్చుండ నియమించి వందిమాగద కీర్తన మంగళ తూర్యారవమ్ములు పండువుగా చెలంగవేదవిద్బ్రాహ్మణ పుణ్యాహ వచన ప్రవచనంబులు ప్రసరింప శిరంబున సర్వసేనా పట్ట కిరీటంబునునుప మంగళహారతులు గొనిన యంతన అచ్చట గూడిన భూసురోత్తమ అర్థి జనంబుల నెల్లవారలకును వివిదార్థ వస్త్ర వస్తు దానంబు లిడి సంతుష్టులంజేయ నుబ్బిన జనంబులు చేయు జయ జయ నాదములును భూపతుల అభినందనలు నింగిముట్టుటయును నవోదయ భాసమానభానుందునుం బోలి శోభిల్లు నా కర్ణుండు హర్షాతిరేకమ్మున ఆ కురుపతి నాలింగనము గావించుకొని అంద రాలకించుచుండ-

ఉ. పాండవ సేనలం దునిమి పార్థుని గెల్చుచు అస్త్ర చాల్ననం
దండి మగంటిమై ధరణి తద్దయు నేలగ సర్వ రాజ్యమున్
మెండగు వేడ్కతో యిడుదు మేదిని రాజులు మెచ్చ నెంతయుం
అండది గూర్చుచుం పతికి అంగద భూమికి రాజు జేసియున్

క. ఇదె సమయము నీదు ఋణము
పది మందియు మెచ్చు కొనగ బాపుకొనంగా

కదియుచు పాండవు సేనల
గుది గూల్చుచు సర్వ శక్తి కూరిమి యిడనే

క. ధృతి యెగయం సంతోషము
అతి సక్తత సంబరాలు అంబర మంటన్
స్తుతి పాతము ఆ రేయది
గతమౌగా వెల్గు లెగసె గర్వోన్నతిమై

వ. అట్లు ప్రభాసమానుండై ప్రభాకర తనయుండు–

క. కరి నికర అరద మందున
వర జనితుడు అరద కాంతి పరగం దిశలన్
అరి భీకరుడై వెల్గుచు
సిరి వెల్గెడు శస్త్ర ధరుడు చేరెను అనికిన్

క. అత్తరి కూడిరి అందరు
సత్తువ కురు సేన లెల్ల సమరోద్ధతులై
మొత్తము చతురంగాయుధ
సత్తువ ఖడ్గాలు గొనుచు సమరాంగణికిన్

కర్ణుని తొలినాటి యుద్ధము

క. అందరు ఆయా దిశలను
సందడిగొని ఆయుధాస్త్ర సాహసు లెంతన్
సందళితోత్సాహు లగుచు
దుంధుభి మ్రోగించి రయము దుర్దము లగుచున్

క. అరి భీకర అస్త్రాయుధ
కురు సేనలు వెంట నడువ కూరిమి దొరలున్
గురు సుత కృప శల్య రధులు
సరి యా యీ కర్ణు తోడ సమరము అనగాన్

క. విజయునితో యుద్ధ మిదియ
విజయము నని చేకొనంగ విభవోజ్వలుడై

గజ కేతన కర్ణ రథుడు
అజరామర ఆయుధస్త్ర అరి భీకరుడై

క. వేవేలై సైనిక పటలము
రావం తన వెంట గూడి రణ సందోహుల్
పావని అనుజుల సేనలు
యే వంకకు రావనంగ యెంతయు ఘనతన్

క. మకర వ్యూహము పన్నెను
అకలంకులు అస్త్ర శస్త్ర ఆయుధ పాణుల్
ముఖ నేత్ర కంఠ సీమల
సకలంబా దంష్ట్ర కోర చప్పర మందున్

క. నాలుగు వేపుల సరిగా
వీలుగ ఆరిగాపు లుంచి వింతగ నెంతన్
వాలుగ సేనల నుంచుచు
కాలూనిన యంత నొక్క ఘనతర ముష్టిన్

వ. అటుల నా అంగ భూపతి కర్ణుడు పన్నిన మకర వ్యూహమును దిలకించిన పాండవాగ్ర జుండు–

తే. క్రుంగి కుమిలియు తరగెనా కురు బలమ్ము
మూడు వంతులు పైచిల్కు ముదమలర్ప
సూత నందన సాత్యకీ సదయు తోడ
ఆప్తి పల్కుచు ధర్మజుం డనియె వినగ

వ. మరియును–

సీ. ఘనులా కౌరవ గురు సుత శల్యులు
ఘనతర హస్త్రాస్త్ర ఘనులు దెలియ
శకుని యులూకుడు మరియు నారాయణ
గోపాల గణములు గూడ యశులు
దుర్దమ దుశ్శాస్న దుర్యోధనాదులు
దుస్తరు లెంతయుం దుడుకు జూప

కృపుడును కృతవర్మ ఘనచాప ధరులెన్న
త్రిగర్తు లుదీచ్యులు ధీర గుణులు
తే. మనల వెన్నంటి దరుమనై మసలువారు
కంట కనిపెట్టి దునుమ నీ ఘనుల నరసి
జయము చేకూర్చుకోనౌను జగతి పర్వ
అనెను అర్జున భీముతో యమసుతుండు
వ. ఇటులనే అటు దుర్యోధనాదులును కర్ణాశ్వద్ధామాదులతో నిట్లనిరి.
క. అర్జున సాత్యకి భీముల
నిర్జించిన పాండు బలము నేలకు గూలున్
నిర్జర యింద్రాదు లిడిన
దుర్జయ అస్త్రాలు బరపి ద్రుంచగ నవదే
వ. అని యిరు వాగుల వారును ఒకరొకరుగ తమకు దాము –
క. తమకించుకు తమలోనన
యమ సుతుతో మంతనాలు యేకత పాండుల్
సమయము కొరకై కాచుకు
తమలోనన కర్ణ సఖులు తార్కొని చెలగన్
క. మ్రోయించిరి రణభేరులు
యే యెడలను వినని యంత యేకోధృతులై
సాయుధులా కురు పాండులు
ఢీ యనుచుం అనిన దూకి ఢీకొన నౌగాన్
క. అరదౌ వ్రాతము పెనగొనె
పరిపంధుల దాకె సేన పటుతర అస్త్రుల్
కరి తురగాధిప సేనలు
అరి వీరుల దాకి చచ్చి రమితోద్ధతులై
క. సంకుల సమరము సాగెను
పంకిలమై ధరణి రక్త పాతము గాగా
జంకక పోరిరి యిరుగడ

బింకమ్మది జూపి సేన బిగుసుకు చావన్

వ. ఇట్లు వివిధములైన అనేకానేక గద ఖడ్గ బాణ బల్ల పాశ పరసు జటా కుంతల అస్త్ర శస్త్ర ఆయుధవితతులం బరపు కొనుచు తమకు చేతనైనంత వరకు ప్రాణములను లెక్క గొనక జయో త్సేకులై కర్ణ–సాత్యకులును, అశ్వద్ధామ–దృష్టద్యుమ్నులును, శల్య–సహదేవులును, భీమ–దుర్యోధ నులును, కృతవార్మర్జునులును, కృప–నకులురును, శకుని ఉలూకులు–ద్రౌపదేయ ధర్మ నందనుల తోడను మిగిలిన త్రిగర్తర దక్షిణాత్య చేది పాండ్య చోళ మగధ వంగ దేశీయులు ద్రుపదమత్స్య మళయాళ కుకుర కొంకణ కర్ణాటకాంధ్ర దేశీయ సైన్యంబుల వారి తోడను తమకు తగినరధ రధి క గజాశ్వ చతురంగ సేనా వాహినుల తోడంతలపడి–

సీ. రధ శబ్ద రణ భేరి రమణీయమై యెంతొ
దిక్తతమ్ములు నిండి దిగులు పుట్ట
ఘనఘనాటోపాశ్వ గజ గండ సింధుర
హేషణ బృంహిత ఘోష లెగయ
ఖణ ఖణ ధ్వని వెల్గు ఖడ్గ చాలన కళా
హస్త చాలన ఘోష లధిక మౌచు
భూరి గదోద్దండ పటుతరాయుధ శబ్ద
నినదమ్ము ప్రబలమై నింగి ముట్ట

తే. మంచి చెడుగులు రెండును మహిత యుక్తి
క్రిందు మీదుగ నెంతనా గ్రుద్దు లాడ
కురులు పాండవ బలగాలు కూడి బోర
అవని జనములు దివిజులు ఔర యనగ

తే. పదులు వందలు వేలుగా పాద సేన
నేల గూలుచు వచ్చెనా నిజము దెలియ
యిరు కెలంకుల వారును యీప్సితార్థ
ప్రభు పరాయణ జయతులై ప్రజ్ఞ జూప

తే. అట్టి యెడ జూడ వెడలెనా అనిల సుతుడు
కౄర కౌరవ ప్రతతుల కోర విరువ

దర్ప దుర్దాంత దోషుడై తరలి వేగ
ఘనతరంబైన మణిమయ గదను గొనుచు
తే. మహిత శక్తుడు పాండవ మధ్యముండు
అన్న వెంటను కదలె తా అనిన దూక
కర్ణ కౌరవ వ్రాతయ గర్వ మణచ
ఖేతనమ్మున కపిరాజు కీర్తి గొలుప

భీమునితో యుద్ధము జేసి క్షేమధూర్తి అను రాజు మడియుట

వ. అమ్మహాయోధు నాలోకించి చేది కధినాధుండైన క్షేమధూర్తి నిజ బలంబులం బురి గొల్పు కొని యోద్ధతిం గిరగిరం దాకు చందమ్మున ఢీకొనం అప్పు డయ్యిరువురి మధ్యను తోమరాయుధ యుద్ధమ్ము చెలగె. మరియు నుద్దండ పరాక్రమము చెలగి వేదండమ్ముల భాతి ఒండొరులం దాకు చు కరకర గదగదాయుధముల పెనగు కొనుచు హుంకరించుచు భీకరారవంబులుచెలంగ కోదం డంబుల గొని బాహాదర్పంబు మెరయ అన్యోన్యాస్త్ర చ్ఛేదన పటుతర యుక్తి యుక్తు లగుట వారి యుద్ధతిం గనుచు యిరు తెరంగుల వారును నిట్టూర్పులు నిగుడించుచు నిశ్చేతనులై జూచుచుం డ పైనుండి దివిజ సన్నిభులైన యక్ష గరుడ గంధర్వ అనిమిష ఖేచరగణమ్ముల వారల భీమోద్ధతిం బరికింపుచు అచ్చెరువంది జూచుచుండ క్షేమధూర్తిపై–

క. ఇరువది తోమర మార్గణ
శరచాపము లంటి భీమ సమరోద్ధతుడై
ఉరమున నాటను అంతట
గురుతరుడా క్షేమ ధూర్తి కుపితుం డగుచున్

క. ఉరుతరుడై రెట్టించుచు
దురితమ్మగు అనల బాణ తుములము గురియన్
కరి తురగాధిప సేనలు
పరిపరిగా పొక్కి పొగల పాండవు డంతన్

క. వరుణాస్త్రము సంధిచుచు
దురితాగ్నుల పారద్రోల దుందుభి గురియన్

దురితుండా ఛేదీశుడు
మరు ఘడియలో చల్ల బడియె మంటల తోడన్

వ. అటు లయ్యును అతనిపై పెను కినుకం అర్జునానుజ భీమసేనుండు–

క. ఒప్పనివాడై మనమున
అప్పళముగ నంటి వాని అమితోగ్రుండై
ముప్పది ఆరమ్ము లిడుచు
నొప్పించుచు శిరము దునిమె నుధృతి మిగిలిన్

వ. ఇట్లు ఆ క్షేమ ధూర్తి నేలం గూలుటయును ఆతని సేనలు వెనుదిరిగి వెడలుటయును–

క. కర్ణానునాయు లగుచున్
దుర్నయు లా పెక్కు నృపులు దూకుచు ననికిన్
నిర్నిద్ధిత పోర నగుచు
ఆర్ణవమై భీము దాక ననిలాత్మజుడున్

చ. పటుతర భీషణాస్త్రు డయి భండన భీముడు పోరి దూకనా
దిటవుడు మారణాయుధుల ధీటుగ నడ్డుచు అంగభూపుడున్
కటువని దోపనై కురులు కర్కశు లౌచును కుంతి మధ్యుతో
యెటులని యోజసేయు నెడ యెంతయు నుధృతి జూప నాతడున్

క. జొప్పించుచు ఘోరాస్త్రుల
నొప్పింపను కర్ణ ననిన నోర్చుచు నతడున్
తప్పించుకు నారాజుల
నిప్పులు గురిపించి చెలగె నిశితాస్త్రములన్

క. పాండవు సేనాగ్నిం బడ
దండెత్తిన శలభ తతిగ తలపడి చావన్
గుండెలు ఝల్లన భీతిలి
పొండనుచును పారిపోవ పోడిమి తక్కిన్

వ. అప్పట్టున నకుల సహదేవు లురువడించి కర్ణు నెదుర్కొని ఆ కౌరవానీకములపై–

క. నిశితాస్త్ర ధారల లౌలయుచు
కసి దీరగ కర్ణు సేన కళవళ పడులా

నిశచర రాక్షసు లనగను
వశవర్తన అశనిపాత బాణము లొలయన్

వ. సహింపని వారంద రొక్కమొగిని జుట్టుముట్టిరని సంజయుండు ఆంబికేయునితో యిట్లను.

క. కవలును పాండవ మధ్యము
పవన సుతుం ధర్మసూను భంజన గుణులై
జవసత్వుడు కర్ణుండును
భవదీయ తనూజులాజి భంజింపంగాన్

వ. అంత నా పాండవానీక సమరోత్సాహు లందరొక్క మొగిని కౌరవేంద్రు కర్ణ సైన్య మ్ములం దాకుచు కలగాపులగముగా రెండు సైన్యముల వారును-

సీ. విందాను విందులు వివిధాస్త్రముల్ అంటి
సైనేయు సహదేవు సేననంటి
ధర్మజ భీములు ధనురస్త్ర ధరులౌచు
సౌబల శల్యుతో సమర మేర్చి
దుశ్శాస్న దుస్సహుల్ దోర్దర్పులై యెంతొ
అర్జునానుజులతో అనిన దూకి
ద్రౌపదీ ద్రుపసూన్లు ధనువులు నిగిడించి
కృపుని నా గురు పుత్రు గర్వ మడచ

తే. ఒకరి కొకరు కలహించి ఓపినంత
అస్త్ర శస్త్రాలు తాటించ్కు విస్తరిల్లి
ఆయుధమ్ములు దునియలై అవని గూల
సంభ్రమించుచు చెలరేగ సమర భూమి

తే. గదలు విరిగెను దునియలై కరులు గూల
అరద సారధి రధికులు అవని గూల
అశ్వ హేషలు ఘనమౌచు నిశ్వసిల్ల
సుభట కోటులు యెందరో స్రుక్కి చావ

వ. అప్పటి ఘోర రణ మధ్యమ్మున సాత్యకితో తలపడిన విందుండును చిత్రసేన కృత వర్మలు నిహతు లగుటయును-

ప్రతివింద్యుడు చిత్రుడను రాజునుం జంపుట

క. అసహాయుడు సహదేవుడు
యిసుమంతయు లెక్క గొనక యిన సుతు నొడ్డిన్
పస జూపుచు బాణ రుచుల
విస విస లాడంగ జేసె వింతగ నెంతోన్

వ. దానిం గని అతనికి సహాయుడుగా వచ్చుచున్న ఆ –

క. కురు యోధుడు చెలరేగుచు
తరిగొని సహదేవు నంటి తరణికి నొంపన్
దురితుడు లేచుచు మరలను
వరుణాస్త్రము లేసి చిత్రు పడనేయ ననిన్

వ. తిరిగి ఆ చిత్ర రధుడు ప్రతివింద్యు సేనలపై మరణాస్రములతో చెలరేగ–

క. ప్రతివింద్యు చిత్రునిపై
అతి సునిశిత శక్తివంత ఆయుధ మంటిన్
అతి రయమున యెగసి మరల
మతిమంతత గూల్చె నతని మారణ కరుడై

వ. ఇట్లు చిత్రుండు దెగటారుటం కనుంగొని కౌరవ యోధులు ప్రతివింద్యుపై నడరి రధముపై యేబది నిశితాస్త్రము ల్వైచి శిధిల పరచి తుగ సారధుల నొప్పించియు టెక్కెమ్ముల నేల గూల్చుచు వెన్నంటి దరుమనద్దానిం గని పాండవ సైన్యమ్ములుగదిసి ప్రతివింద్య కుమారునకు తోడ్పడుటయు, అశ్వద్ధామ భీము సైన్యముల కడ్డు దవులుటయు, సంగ్రామము పెచ్చరిల్లి–

ఆ. గురుని పుత్రు సేన ఘోషించి చెలరేగ
కుంతి మధ్యముండు కోప మడర
పగయు వగలు పెరిగి ప్రాణాంతకములాయె
అలుపు సొలుపు లేని ఆహవాన

క. జనములు చచ్చిరి వేలుగ
అనిలాత్మజు దురవడింప అశ్వద్ధామో

దృనునాయక గణము లెగయ
అని కురుకుచు వచ్చినట్టి అవనీ పతులున్

చ. గురు సుత భీమ సేను లతి కోపులు సంగర రంగ యుద్ధతిం
దురుసగు అస్త్ర లాఘవులు దూకుచు మీదికి దుర్దమోద్ధతుల్
కురుకృప శల్యులం గదిసి కుంతి కుమారులు మాద్రి సూనులున్
దరియుచు విక్రమోన్నతులు దారుణ అస్త్రము లంటి ముట్టుచున్

క. మించుచు ఒకరికిని నొకరు
యించుక యెడమీయ కస్త్రు లేకోధృతులై
ద్రుంచుకు రథాశ్వ సేనల
కుంచిత కోపాగ్ను లెగయ కురులును పాండుల్

వ. అటుల పైకొన నా సంకుల సమర సందోహముల మహనీయోద్ధతి మెరయు మద్రపతిపై అర్జుననందనుడు శ్రుతకీర్తియు దుస్తర దుర్దమ బలోద్దండుడైన దుశ్సాసనునితో సంస్థవనీయ శౌర్య ప్రతాపుండైన సహదేవుండును నురవడి రెట్టించుచు–

క. ఉత్తమ రథాశ్వ చయములు
తుత్తునియలు గాగ ద్రుంచ్కు దోర్బల శక్తిన్
కుత్తుక లెగయం బోరను
నెత్తుటితో నిండె ధరణి యేతటు గనినన్

క. పావని కదియం కర్ణుని
కావరుడై బోర కర్ణ కౌరవ సేనల్
పావనిపై చెలరేగుచు
నీవా నేనా యనియెడి నిశ్చయ బుద్ధిన్

క. నిశితాస్త్రులు నిగిడించుకు
కసిదీరం ఉరికి జంప ఖడ్గము లంటిన్
అసి బాణ ఖడ్గ తోమర
విశికాయుధ గదల నంటి వీరత కొలదిన్

క. కురు పాండవ సైన్యమ్ములు
అరి భీకరు లగుచు బోర ఆహవ పటిమన్

తరమెచ్చుగ సహదేవుడు
కురు నా దుశ్శాస్సు నంటి కుమ్మియు మరియున్

క. తరుగని అస్త్రాలిడనా
శర ధాటికి నిలువలేక చమరుచు దుశ్శా
స్న రణోత్సుకుండు శోషిలి
అరదమునం గూల బడిన యంతన పాండుల్

క. కురు సేనలు కుందె నవగ
తరిగొని చెలరేగి రపుడు ధైర్యోత్సాహుల్
కురిపించుచు కేరింతలు
సరి సేనల మధ్య యెంతొ సంబర మెసగన్

క. అది గనుచుం అంగాధిపు
డెదిరించుచు అంపవాన యేపున గురియన్
ముది గూర్చుకు నకులానుజ
విదజిల్లిరి కర్ణు పైన వివిధాస్త్రములన్

క. అన్నిటి గూల్చుచు కర్ణుడు
మిన్నంటిన కినుక తోడ మేదిని గూల్చన్
పన్నుచు అస్త్రాగ్ని సెగలు
అన్నకులానుజుల పైన అక్కసు డెంతన్

క. ఆ కర్ణాస్త్ర శిఖాగ్నుల
సాకల్యము మాడె నకుల సామజ రథముల్
యేకోధృతి భీము డపుడు
ఢీ యని తన గదను తీసి ఢీకొనె కర్ణున్జూ

వ. అటుల సాగిన సమరమ్మున కర్ణాస్త్ర సంఘటితములై సోమక సైన్యంబులు పెక్కు గూలుట యు పలాయను లగుటయు, అంగభూపాలుడు విజృంభణాస్త్రుం దగుచు నకులునిపై శతసాయక పరివేష్ఠనుడై సూతు గొట్టి చాపము ద్రుంచి శిడము వంచి చక్ర రక్షకుల నురుమాడి యశ్వముల బడనేసి విరథుం జేసియు నకులుని–

కర్ణుడు నకులునితో దలపడి విరథుం జేయుట

చ. పలకయు వాలునుం విరుప భండన భూమిని నిల్వలేక పే
రలుకన వారుచుం భయత అన్నను భీముని జేర నయ్యేడన్
అలసట బాయనౌ దనుక అక్కున జేర్చుకు మంచిమాటలన్
కలతది నీ కదేల గను కర్ణుని పోకడ యెట్టు లుండునో

వ. అని కర్ణుని అంటి కుంతీ మధ్యముండు గదా దండమును గొని–

ఉ. తమ్ముని నట్లు జేసెనని దార్కొని యుద్ధతి కర్ణు వెంబడిం
రమ్మిదె నాదు తోడ నని రాయిడి బెట్టెద దండ తాడనన్
అమ్ముల వానలం చెలగ నౌదల నీకిక నంచు నా గదన్
దిమ్మెర బోయి దూల్దువిల దెబ్బకు ఒక్కటి జావనౌదనన్

దృష్టద్యుమ్నుడు కృపాచార్యునితో పోరి ఓడుట

వ. ఆ భీముమాటలం వినుచు కర్ణుని కడ్డు పడుచుం కృపాచార్యుడు ముందుకురా, భీముని కండగా నిల్చి దృష్టద్యుమ్నుడు కృపాచర్యుం దాక నప్పుడు వారిరువురి మధ్యను–

క. ఘోరాతి ఘోర సమరము
వీరాస్త్రుల మధ్య నవుచు వీరోద్ధతిమై
సారథ తురగాతి చయము
మారణ హెూమాగ్ని శిఖల మలమల మాడెన్

క. ద్రోణ పరాభవము మదిని
తూణీరము గ్రుచ్చినటుల దుఃఖితు డౌటన్
ద్రోణుని జంపిన ద్రుప సుతు
బాణాస్త్రుల ద్రుంప నెంచె బాధిలు కృపుడున్

క. దివ్యాస్త్ర శస్త్ర యుక్తుడు
అవ్యాయత వెద విదుడు అస్త్రము లంటన్
దివ్యులు గూడం వెరతురు
భవ్యుండీ ద్రుపద సూను భవితం బెట్లో

క. అనుచును దివికులు భువిజన
అనునాయక నృప గణమ్ము లందరు అనినన్
వినుమా కృపునకు యెదురుగ
జననేరక జంకుచుండ్రి జనవర అనుచున్

వ. సంజయుండు పలుక వినిన ధృతరాష్ట్ర మహారాజు–

క. ఏమాయెను అటు మీదన
దామోదరు మాటమాత్ర తత్పరు లగుచున్
భీమోద్ధతి నిలచి కృపుతొ
భీమా ద్రుపద సుతు లెంతొ భీకరు లగుచున్

క. కృపు నాస్త్రము లన్నింటిని
విఫలంబగు అస్త్ర బలిమి వెరుచుచు నెగడన్
అపుడంతయు కినిసి మదిని
జప నియతుడు దుర్భరాస్త్ర చాలన విదుడై

క. రాజ కులోత్తము లడరగ
భాజనుడై దివ్య అస్త్ర భాసురు డగుచున్
రాజోత్తమ ద్రుపద సుతుని
రాజస ముడుగంగ జేసె రణ కోవిదుడై

వ. దృష్టద్యుమ్నుండును కొంత బెండువడిజూచుచుండ వానింజూచుచు ఆతని సారథి–

చ. వినుము కుమార విప్రవరు వీర్యము ధైర్యము తెంపు మీరుచుం
కనుగొన రాజసోద్ధతికి గాఢత కెక్కుచు ప్రజ్వరిల్లెడుం
అనువది కాదుగా దెలియు అబ్జజ గోత్రుడు వాడుగా మదిం
అనుకొని గౌరవార్థ మని ఆయుధ మంటక యుంట కార్యమౌ

వ. నీయట్టివాని వీర్య విక్రమం బిట్లు సమయుటం జేసి యిమ్మహాత్ముం డవధ్యుండని దోచుచున్నయది యన సంచలించుచున్న వాడై మనమున–

క. కర చరణమ్ములు వడకెను
జిర పుట్టెను హృదయ మందు సమరము జేయన్

అరదము నడుపుము వడిగా
నర నారాయణు లున్న దెసకు నయమగు నన్నీ

క. అనవిని సారధి యప్పుడు
అనిల సుతార్జునులు ఉన్న ఆహవ తటికిన్
మనసోల్లాసము నెరపెడు
తన వారల గూర్చు కపుడు తలపడు మదితోన్

వ. రధము తోలుటయును–

క. అట నా కృతవర్మాదుల
కటకట పడ నా శిఖండి కార్ముక ధరుడై
నిటలాక్షుని రూపరించి
చటులోద్ధతి కురుల ద్రుంచ సాహసు డెంతన్

వ. ఆ యాదవ రాజును శిఖండి సాయకము లన్నింటిని నడుమనే ఖండించి ఆతని వింటిని తునియలు గావించి కొమ్ములు విరిచి నేలం బడగొట్టుటయును ద్రుపద నందనుని పై కెగసి భార ద్వాజు పరాభవాగ్ని చల్లార్చుకొనునట్లు –

క. గౌతము దంతట యెగయుచు
నూతన నస్త్రాలు నంటి నురవడి పెలుచన్
పోతరుడా ద్రుపద సుతుని
పాతర వేయం దరుముచు పారగ జేయన్

వ. అటుల నా దృష్టద్యుమ్నుండు గౌతము నస్త్రాలచే నోడింపబడి పరుగిడుటం జూచి–

క. నగ నెంతయు అరి యూధము
వగవం మది కుంది కుంది వాసవ సుతుడున్
వగపేటికి అటు జూడుము
సగ జచ్చిరి వారు గూడ సాహసవంతా

వ. అని వగపు బాపి వీర విక్రమ విహారముం జరుపుచు త్రిగర్త సంశప్తక గోపాలగణంబులతో దలపడి రక్త ధారలు గారింప సత్యసేన చంద్రదేవ మిత్రకుల మిత్రవర్మ సుశ్రిత సుధర్మ సుశర్మాది సోదరు లెల్లరుం తమ తమ శక్తికొలందిం బోరుచు పెనంగునప్పుడు–

ఉ. వాడి మయూఖముల్బరపి వహ్నికి రాల్చుచు అస్త్ర ధారలన్
వీడక నిల్వరించు కురు వీరుల నెంతయు ఖడ్గ ధారులై
పోడిమి కెక్కుచుం మిగుల పోతరు లౌచును పాండు సేనలుం
పాడి దొరంగి నా కురుల బారుల నొంచుచు దిఃఖరించుచున్

తే. ద్రుంచి సుశ్రితు సుధర్మ దురిత యశుల
మిత్రాది చంద్ర దేవ మిత్ర కులుల
చిత్ర రధ సూను ఆశ్విక సేన నెల్ల
పాండు సూనుడు భీముండు భండనాన

వ. మరియు పొరగొని పెనంగు సుశర్మ సోదర సేనానులను –

తే. తలలు ద్రుంచియు పడగను ధరణి కొరుగ
వెడద అమ్ముల నేయుచు వేనవేలు
అరద ఆశ్విక గణములు అక్కళింప
కుటిల కుట్మల అస్త్రాల గూలనేయ

వ. సంశప్తక గణమ్ముల నార్పులు నింగి ముట్ట నమ్మేటి విలుకాని జుట్టి ముట్టి–

తే. అసి తోమర ఖడ్గాది అస్త్రు లంటి
ఒక్క పెట్టున పైబడి ధిక్కరించి
అరద చక్రాల టెక్కాలు నట్టె విరుప
అంగ భూపతి పై దూకి అర్జునుండు

దుర్యోధనుడు ధర్మరాజుతో బోరాడి విరధుం డగుట

మ. దిటవుం డెంతయు క్రూర నారసములం దేదీప్యతం వెల్గనా
ఝుటిలుం దాకుచు కర్ణ సైన్యములపై జృంభించ సోత్కర్షుడై
పటు కోపోధృతి అంగ భూపతియు నా పాండవ్యు వెంటాడుచుం
యెటకుం బోదువు చిక్కితంచు పలికి తా యేడ్తేర లంఘించుచున్

వ. కర్ణ కౌరవ్యు లిర్వురును తమ తమ సేనలం బురి గొల్పుకొని–

క. పదు నగు గాండీవాస్త్రుని
విదళింపుచు ఘోర శరుల విరుపగ సేనన్

మద మెంతన వడి జూపుచు
కదిసెను ఆ ధర్మజుండు కౌరవు కర్ణున్

వ. వెంటనంటుచు వాడి శరమ్ముల–

క. పగులం జేయుచు అరదపు
నొగ గొన్నటి విరుగ నేసి నేలకు నొంపన్
బిగువది సడలం సేనల
దగులుచు దుర్యోధనుండు ధర్మజు నంటెన్

వ. పాండవ సేనా వాహినులపై చెలరేగి నురగ కేతనుండు నురు మాడుచు గజాశ్వ రధ సేనల విరుపుచు పటుతర శస్త్రాస్త్రములతో–

క. ఇరు పల్కుల నొక్కుమ్మడి
దురితాస్త్రులు కూడి నొకట దోర్గర్వితులై
యిరుకున దోయం వారల
నురుమాడుచు ధర్మజుండు నూరాస్త్రములన్

వ. కర్ణుని నిల్వరించి దుర్యోధను రధ సారధుల నొప్పించి టెక్కెమ్మును విరిచి రధమును ద్రుంచి విరధుం జేయుచు దూలించిన–

క. వేరొక రధమును గొంచును
సారధులతొ కర్ణ కృపులు సాయుధ సేనల్
కౌరవు కండగ రాగని
ధీరత నా పాండు లంత తిరముగ నిల్చిన్

క. సేనా వాహిను లెగయుచు
పోనాడ్చుచు యెదుర్కొనంగ పోటరు లగుచున్
నానాస్త్రము లంటి పటుత
వేనకు వేలగుచు సేన వివిధోజ్వలతన్

వ. ఉభయ సైన్యముల నడుమ రేగిన సంకుల సమరమున ఛిద్రములైన అరదమ్ములును అవయవ విచ్ఛేదనులై పడి ద్రెళ్ళిన సైనిక రధాశ్వ గజ చయ రోదనమ్ముల సాయుధ ఘర్షణమ్మునచెలరేగిన భయంకర శబ్దములును రధ సందోహమ్ముల మధ్య పడి నలిగిన వారువమ్ములును పారిన రక్తపుటేరులును భయంకర భీతావహమై చెలంగెనని వినవిని ఆంబికేయుండు సంజయునితో–

క. ఎప్పుడు చెప్పెదు పాండవు
లొప్పిదమౌ యుద్ధ గతుల యొప్పగ నవదా
చెప్పగ నా సుతుల జయము
యెప్పుడు నిప్పుడును గాని యేర్పడు ననుచున్

వ. అని యనిన నాతనికి సంజయుండిట్లను–

క. నయవిధి పెద్దలు చెప్పిన
జయదుండీ కర్ణు డంచు జయమది గూరన్
నియతుండై గర్వోన్నతి
భయమేలని నీదు తనయ భండన మేర్చిన్

క. విరథుం డయ్యును వేరొక
అరదమ్మది గూర్ప నెంతొ ఆయుధ ధరుడై
విరిసేనలు వెంట నడువ
తురగాధిప సేన తోడ తరలిం మరలన్

దుర్యోధనుడు మూర్ఛితు డగుట

వ. మరియు నాతనివెంట కృతవర్మయు దుశ్శాసనుండును తమతమ సైన్యంబులతో కూడిరా.

క. అనిలజు ధర్మజు దాకుచు
యెనుబది యా రమ్ము లేయ యేతరు డగుచున్
అనిలజ ద్రుంచెను వానిని
తన వారల గాచు కొనుచు దర్పిత మతియై

క. తిరిగియు ముప్పది శరముల
కురునాథుని ఉరము నంట గుప్పియు పెలుచన్
కరి సేనలు విరి బారగ
తరిమెను శర ధార లొలిపి ధర్మజు డెగయన్

క. ఆ తరి కృతవర్మ డెగసె
వాతోద్ధతి మించి చెలగి వాయువు సుతుపై

భీతిల జేయుచు పాండవు
పోతరికము క్రిందు గావ పోతరు డగుచున్

క. సత్తువ జూపను నృపవరు
లత్తరి ఆ యుద్ధమందు అసువులు వీడన్
చిత్తడియై వెరగొందగ
నెత్తుట ధరణియు నిండె నీల్గిన శవముల్

క. హయ గజ రథములు విరుగగ
భయదమ్మౌ రూపరింప భట సంచయముల్
రయగొన బారిది దిశలకు
పయనించగ భీమసేనుడు భండన భూమిన్

వ. దానిని సైరింపక దుశ్శాసనుండును–

క. కటుతరువా కురు సేనతొ
చటులోద్ధతి ధర్మజాన్జు సేనల నెల్లన్
నిటలాక్షుని కోపోద్ధతి
జటిలుడునై మీది కురికి జావగ జేయన్

క. ఆ తరి ధర్మజు డెగయుచు
యేతరుడై సేన బేర్చి యెంతయు పటుతన్
పోతరుడా కురు నాథుని
పాతాళము నంటు తెరగు పారగ తోలన్

క. పదియారమ్ముల నేసిన్
కదియుచు నా కురుల నాధు కార్ముక శక్తిన్
విదళించి నేల గూల్చియు
అదయుండై మోహనాస్త్ర మంటియు వానిన్

క. మూర్ఛితు జేయం సేనలు
ఆర్చుచు చెలరేగి యెంతొ అసువుల నొడ్డిన్
కార్చిచ్చు పగిది రేగుచు
దీర్చిరి కురురాజు ఋణము ధీరత వెలయన్

వ. అంత కృప కర్ణ కృతవర్మలు ముప్వురు నొక్కుమ్మడి పాండవులపై నెగసి వివిధాస్త్ర ప్రయోగ మ్ములు జేయుచు రా, గాండీవ ధన్వుండు వారల కడ్డపడి మూట కృపుని చాపమును ఆరింట కృతవర్మ హయములను యేనింట రథ సారథులను నొప్పించుచు నుదగ్రుడై పటు బాణాహతి కు రుసేనల చెల్లాచెదరు గావించిన సాత్యకి తోడం బోరి వచుచున్న రాధాసుతుండు పరాక్రమించి వారల కడ్డు పడుచు–

క. పటుతర రణమును నెరపుచు
నిటలాక్షుని శరము ధాటి నిశ్చల శక్తిన్
దిటవుల నా పాండుల
కుటిలత బాపంగ నిలచె కురు నృపు దెసగాన్

వ. అప్పుడు యుధామన్యుండును శిఖండియు ద్రౌపదేయులును దృష్ట ద్యుమ్నుండును బభ్రక చేది కరూశ మత్స్య కేకయ వత్స సేనా సమేతముగా ధర్మ నందనోత్సాహ దీపితాటోపముగా వచ్చువారల నా సూత నందనుండు వివిధాస్త్ర శస్త్ర వ్రాతము తోడ యెదిరించి నిలచి–

క. ధర్మజ అనిలజ కవలతొ
మర్మము లేకుండ నిలచి మార్కొని తనదౌ
ధర్మము కురు రాజు దెసను
నిర్మల మానసపు బుద్ధి నెరపెను రణమున్

క. ధనువుల ద్రుంచెను విరచెను
తన కెదురుగ నిల్చినట్టి తమకుల గూల్చెన్
అనిసేనల శాత్రవులను మునుకొని
ఆ నాడు కర్ణ మోదితు డగుచున్

క. వెరగొందగ దివిజారులు
సరి రాజులు భేషనంగ సమరము జేసెన్
కురు రాజును సంతసిలగ
తరమెచ్చుగ బోరె నొక్కొ ధన్యత వెలయన్

క. కూలెను రథములు హయములు
రాలెను మదమత్త గజము రాలగ నేలన్

వాలిరి సేనాపతులును
చాలగ చింతించి చూడ సమరము లోనన్

వ. నాటి కర్ణ రణోత్సాహమును జూచి సమరోత్సాహులైన కౌరవవ్రాతము వెరగొంది అబ్బుర పడ కృద్ధరాజు మనమున సంతోషింప సుయోధనుండు కొనియాడ పాండవ సేనలుభీతి వొడుమ క్రీడి కించిద్యోచనా పరుడై యుండుట గాంచి సారధి అతనిం జూచి–

క. ఎంతటి వాడో యీతడు
సుంత దెలియ నగుదు రేపు సోదరు లెల్లర్
ఇంతగ మురియుచు నుండిరి
వింత గదా దైవ గతులు విశ్వము లోనన్

వ. అనునంతట అరుణుం డస్త్రాద్రి కొరుగుట గాంచిన ఉభయ సైన్యంబుల దొరలును నాటి సమరము జాలించి తమ తమ విడుదులకుం జనుటయు, నాటి రాత్రి సంజయునితో ధృతరాష్ట్రుండు–

ఉ. ఉల్లము పొంగ రాధ సుతు డుగ్రత రాజస తేజు లందరిన్
అల్లన జీల్చి చెండుటది యుద్ధతి గూర్చుచుం నాదు సూనుకున్
తెల్లము గాదొ కర్ణ రణతేజము జిక్కుల నెల్ల వారికిన్
ఝల్లన మానసంబు లల జాగృత మంచును హెచ్చరించనై

కర్ణుని రెండవ నాటి యుద్ధము

వ. అనుటయు ప్రియంబంద దుర్యోధనుడు రాధా తనయుం గొనియాడుచు నృపవరు లందర నిజనివాసములకుం బోవం బనిచి తానును అభ్యంతర మందిరమున కరిగి రేపటి సంగ్రామ న్నాహము లొనర్ప బనిచి నంత ఉక్కు మిగిలి పాండవ బలగమ్ములతో ధర్మ నందనుడు దుర్జయ వ్యూహ రచన గావించుటం జూచి మనవారును దానికి ప్రతిగా అభే ద్య వ్యూహరచన గావించి సూత నందను గూర్చికొని–

సీ. ఉదయాద్రి శిఖరిపై ఉదయించు బింబమై
రవితేజుడై నిల్వ రాధ సుతుడు
దుర్యోధనాదులౌ దుర్జయ సింహులు
కురు సేన లన్నియు కూడి రాగ

అరివీర తేజులై అర్జును వెన్నంటి
అన్న దమ్ములు నల్వు రాహవాన
ఘనవింటి ధారులై కడు వేడ్క పెంపెక్కి
కురు వీర సేనల కూల దన్న

తే. వ్యూహ రచనలు గావించి యోహొ యనగ
సమర మెంతన సాగించ్రి చంపు కొనుచు
ఉభయ సేనలు ఆయుధా లుర్వి గూల
వేన వేలుగ భట కోటి వీతు లవగ

మ. చతురంగమ్ములు ఆయుధావళులతో శస్త్రాస్త్ర సందోహులై
మతి మత్తోజ్వల మాననీయు లగుచున్ మాత్సర్య యుద్వేగులై
ధృతి దూలంగను కిందు మీదు లగుచుం దుర్వారు లెంతేనియుం
అతి లోకోత్తర పూజనీయు లనివార్యాక్రోశు లిర్వంకలన్

వ. రాజనీతి రాజకీయ ధర్మార్ధ భావమ్ములు పెంపెక్క విధి నిర్వణోన్ముఖులై కాలగతికి లోనగు అక్షౌణీ బలగమ్ములు అవని గూలుటయును, కర్ణుడు తనను నమ్మిన ఆ కౌరవ పతిదుర్యోధనునకు బాసటగా ఆడి తప్పని నీతిమై అసువులు సైతము లెక్కింపక భారత రణ రంగమ్మున జయము గూర్ప పాండవానీక పార్ధ సారధుల తల్లడింప నగుచు నిశ్చయ బుద్ధిబద్ధుడై అసహాయ వీర శూరాగ్రేసరుడై నిల్చి–

తే. ధర్మజానుజు లెల్లరు తల్లడిలగ
పార్ధ సారధు లిర్వురు పల్లటిలగ
పాండ్వ సేనలు వెరగొంద భండనాన
అగ్ని వానలు గురిపించె అవని ద్రెళ్ళ

తే. అంటి పార్ధుని సైన్యాల నలమటించి
కౌరవేంద్రుడు పెంపెక్క గర్వ డౌచు
వింట గుప్పుచు శరధార వెల్లువెత్త
కంటి కెడమీని దుర్వార గరిమ యొప్ప

తే. భాను తేజమ్ము తన దౌచు పరిఢవిల్ల
భరత కుల భవ సందీప్తి పరవశింప

గురుని రూపమ్ము మది నుంచి గురుతరంబ
తాను నేర్చిన శస్త్రాస్త్ర ధన్వు విద్య

తే. పరశురాముని శిష్యతం బడయనైన
దివ్య శరచాప సంస్థవ దీప్తి చెలగ
మూడు లోకాల వాసులు ముగ్ధు లవగ
పార్ధ సారధు లిర్వురు పారజూడ

తే. అర్జునాఖ్యుని సాటిగా అవని దెలియ
కర్ణు డొక్కడె తానుగా ఘనత కెక్క
ధర్మ రాజాధి నృపు లెల్ల తల్లడింప
వాయుజానుజు లిర్వురు వణకనొగ
కర్ణు బాణాగ్ని చెలరేగి కారు విరియ
భరత రణ భూమి దిగులొందె పార్ధుదలచి

క. శస్త్రాస్త్ర జాల విద్యల
విస్తించుచు నర్వు నొడ్డి వివిధాస్త్రములన్
అస్త్రాయుధ సేన లవియ
దుస్తరుడా కర్ణు డెగసె దోర్బలు డగుచున్

వ. నాటి కర్ణుని రణోత్సాహ భీభత్స దోర్బలత్వ శస్త్రాస్త్ర జాల విద్యా పాటవమునకు ధర్మరాజాదులు వెరగొంద కౌరవానీకములు భ్రమసి మురియ ఖచర భూచరానీకములు ఘనత బొగడ, కుంతీ మధ్యముడు కుపితు డగుచు–

తే. చూప నెంచుచు తనదైన చాప యుక్తి
వాయువాస్త్రము నిగిడించి వారుణాగ్ని
శస్త్ర ధారల నన్నింటి చెదర గొట్టె
కర్ణు జాలమ్ము లన్నింటి కడకు నెట్టి

తే. భయత గొల్పను రెట్టించి భ్రమలు వీడ
కౌరవాదులు కర్ణుండు ఔర యనగ
నవని జనులతొ గొనియాడ నాకవాస్లు
సవ్య సాచికి సాటేరి సముడు యనుచు

వ. అర్జున పరాక్రమమును కృష్ణునిసారధ్యమును తిలకించుచు కురుపక్ష సందీప్తులైన కృపాశ్వ ద్ధామ శల్యులాది నృపవరులు వెరగొంద పాండవానీకంబులు పెంపు మీరుటయు, నదివిన్న కురు వృద్ధ ధృతరాష్ట్రుండు సంజయునితో నిట్లను.

సీ. ఖాండవం బేర్చియు ఘనకీర్తి వెలుగొంద
అగ్ని భట్టారకు ఆర్తి దీర్ప
శబరి వేషము దాల్చి శంకరు మెప్పించి
పాశుపతమును గొన్న పార్థు నంటి
అఖిలాండ జగముల ఆధార భూతమౌ
పరమాత్మ రూపుడే భరణు డగుచు
ఏడేడు లోకాలు యేకమై నిల్చినా
యెదురొడ్డి గెల్పంప నెవని పనియొ కాలు దువ్వుచు

తే. అట్టి దిట్టలతో బోర నగుట వెఱ్ఱి
యెంత లెంతటి వారలు యేకమైన
అంగ అర్ధాధి బలగాలు అధికమున్న
ధర్మ సంగుల గెలువనా తనయు కగునె

తే. కాలకేయాది యసురులం కాలు పురికి
అంపి నట్టిన యా ఘనుం డర్జునుండు
తాత గురువుల అనిలోన తల్లడించి
ఘనత కెక్కిన గాండీవ ధన్వు గెల్వ

తే. కర్ణ కురువీర సైన్యాల కగునె గెలువ
కాలు దువ్వుచు బోరాడ కాదు తెలియ
యెంత దెల్పిన విన డొకో యేమనందు
సర్వ సైన్యాలు మడియ నీ సమరమందు

తే. ఎదిరి శౌర్యమ్ము మొదలంట యెరిగి కూడ
పర బలమ్ముల నమ్ముట పాడి యగునె
కీడు మేళులు దలపకే రేడు మొదల
రాజనీతియ కాదుగా రణము కొరుగ

వ. అని వాపోవు కురు వృద్ధుతోడ సంజయుం డిట్లను.

తే. ఇప్పుడింతగ వగవంగ యేమి ఫలము
ఆదినుండియు నీ సుతు అవగుణాలు
అన్ని యెరిగియు మాన్పంగ నవదె నీకు
అన్న దమ్ముల భాగమ్ము అవని బంచ

తే. గురుడు కృపుడును భీష్ముండు కూడ అనిరి
యెల్ల వేళల సంధియే యెలమి యనుచు
అన్నదమ్ములు ఒక్కటైన అవని నృపులు
ప్రీతిపాత్రులు కారొకో భీతవృత్తి

తే. ఇంద్ర సూనుని గెలువంగ నెవరి కగును
దివిజ దిక్పాల అసురాది తేజు లెల్ల
పాశుపతాస్త్ర సందీప్తు పార్థు ముందు
అవని కొరిగిన వారలీ యవని యందు

వ. మరియును సర్వ సృష్టి స్థితి విలయ కార్య కారణుండైన నారాయణుండైన వాసు దేవుడే ధర్మ పరిరక్షణార్థము నరునకు తోడునీడగా యీ మహాభారత రణతంత్ర సారథ్యమునెఱపుచున్నాడు. పాండవ పక్షమున, మరి నీ తనయు కౌరవ క్షమున అర్జునకు సాటి అననగు రాధాసుతార్థ రథ సారథ్యము వహించనగు జయతుండు ఒక్కండైనను నున్నాడా? అని పల్కుచు–

తే. చెడెను రాజ్యమ్ము చెనటి వృత్తి
యిప్పుడైనను మించనౌ నెట్టి తెరగొ
యోజ సేయుము జయ విజయోస్తు అనుచు
ఆప్తిమై బల్కె సంజయుం డవని పతికి

వ. తండ్రి తోడం గూడి నాటి రాత్రి సమాలోచనలు బరుప సుయోధనుండు–

క. విని వానిం విజయోత్సుక
చనుదేరగ రాధ సుతుని సముచిత రీతిన్
తన వారల తోడ నడచి
వినిపించుచు యుద్ధగతులు విజయము గూర్పన్

వ. అంగరాజ సహితుండై అనన్య ఆలోకనాపర విజయోల్లాస సల్లాపంబుల కర్ణోత్సాహము

పెంపుగదుర యుద్ధ గతుల రేపకడ రెట్టించనగు నను నవసరంబున కురుసార్వభౌముతో అంగరాజిట్లను.

క. నరు ఆయుధ తతి కెనయౌ
శరజాలము కలదు నాకు శస్త్రాస్త్రములున్
సరి సాటిగ యుద్ధ గతుల
అరి యూధము క్రింద జేతు అర్జును తోడన్

క. దిట్టలు కుంతీ తనయుల
దిట్టత జూపించి జీల్తు దీప్తిల కీర్తిన్
మట్టిని గలపెద అనిలో
ముట్టుచు నా అస్త్ర శస్త్ర మోహన శక్తిన్

వ. మీరలెల్లరు యదు గోపాల గణంబులతో కృపాశ్వద్థామాది కురువీర బలగమ్ములతో పాండవ వ్రాతమ్ముల నడ్డుచు సాత్యకీ పాంచాల సైనికుల నెల్లర సౌబల గాంధార బలగములతో నొడ్డుచు జయతులై చెలగుడు.

క. గోపాలుకు సరి సాటిగ
దీపించెడు సారథున్న దివిజుల నైనన్
యేపు మెయిం క్రింద పరచి
రాపాడియు గూర్తు జయము రాజ్యము తోడన్

క. అనిలాత్మజు నడ్డ తగుదు
ముని ముట్టుచు నీదు గదను మోదము గూర్తున్
తనువెంతయు పులకింపను
మన లావది పైకి యెగయ మాతులు తోడన్

వ. అనవిని సుయోధనుండు మామ తోడను కర్ణుని తోడను చాల చింతించి అంగరాజునభీష్ఠసారము–

దుర్యోధనుడు శల్యుని, కర్ణునకు రథసారధిగా నుండ వేడుకొనుట

–భారత యుద్ధమ్మున కృష్ణ సారధ్యులైన పాండవులం గెలువ దుర్జయ బలోద్ధుండుడైన

సుయోధనుండు మద్ర దేశాధీశుండైన శల్యుని కడ కేగి మామా! మా కై వచ్చిన వాడవు జయంబు గూర్చు.

క. ఆ కృష్ణుకు సాటి యగుచు
యీ కర్ణుకు తోడు గూడి యీప్సిత బుద్ధిన్
చేకూర్చను సారథ్యము
చేకూరదె జయము మాకు చేరువ అగుచున్

వ. నీ సత్య వ్రతంబును జయోధృతియును జగద్విదితంబులుగాదె. పితామహ భీష్ముండును గురుడును జయోర్థులై పాండు తనయుల నెదిరించి అనేక అక్షౌణీ సేనల గూల్చిన వెనుక మిగిలిన పాండు భూవర నుత వర్గముల జయించి జయంబు గొన నీ పైనను ఆ కర్ణుని పైనను పెద్ద భావమ్మున నిల్చిన సంగతి నీవెరంగనిది కాదు. అని ప్రార్థనా పూర్వకముగా మామా!

క. ఇమ్మీ వరమిది నాకున్
యెమ్మెయి గూర్పంగ జయము యెక్కుడు మదితో
సమ్మదుడవు ధర్మార్థము
యిమ్మహి గూర్పంగ నౌచు యిదమిద్ధముగాన్

వ. అన విన్న ధృతరాష్ట్రుడు దిగుల్వడి మనం బెరయ ఆ పై యే మాయెనని సంజయుని నడుగ, సంజయుం డాతనితో–

క. భావోద్వేగుడు శల్యుడు
ఆవేశం బణచు కొనుచు అభిమానధనుడా
నీవా మాటాడు నదియ
యే వేళల నిద్రనైన యేమరి యున్నన్

క. వర్ణాశ్రమ ధర్మంబుల
నిర్ణీతము లెల్ల యెరిగి నీవిటు పలుకన్
కర్ణ కఠోరము అగుచున్
దుర్నయమని తలపవైతి దుర్యోధన నీ

క. ఆడిన మాటకు ఔనని
వీడుదె? నా రాజసంబు వీరుడ నగుచున్

పోడిమి తక్కువ అగుదే
ఓడింపనే యెల్ల నృపుల యోధా పటిమన్

వ. నన్నుం తక్కువ జేసి నా యెదుటనే ఆ సూత తనయునకు సారధివి కమ్మని వేడుటయా? నా లావు దెలిసిన వాడవు కావుననే నన్నానాడు నీ కడకు లాగుకొంటివి. నీ వద్ద కు రానైతిని. నే తలుచు కొన్న యోధానుయోధులైన –

క. అరి వీరుల మడియింతును
సరి యోధుల గూల్తు నిలచి సమరము లోనన్
సురలోకులు గొనియాడగ
నర హరి యా పార్ధ సార్థు నడ్డుచు అనిలోన్

వ. ఇట్లెరింగియో యెరుంగకయో కర్ణుపక్షపాతమ్మున నన్నవమానించిదేని వెండివచ్చి సహాయ పడుదు ననదుర్యోధన దుశ్శాసనాద్లు వినయ వినిమితాంగులగుచు సప్రణామ బహుమానంబుల స్వాంతన పురస్కార వచనులగుచు మామా! నీవు–

క. ఎక్కు వగుదు కర్ణుకు వా
డుక్కు మిగిలి పార్థు తోడ యుద్ధతి బోరన్
తక్కువ కాకూడ దనుచు
ఎక్కుడుగా దలచి మిమ్ము యేర్పడి పల్కన్

క. ధీరణ యుక్తుల మీరలు
సారధి యా కృష్ణు కంటె సత్కృప గావన్
కారణ సంభావ్యత మీ
సారధ్యము జూపనెంచి సమరోద్ధతిమై

వ. నీవు పగర హృదయ శల్యంబ వగుట గాదె. నీవు శల్యుండవను సార్థక నాముడ వైతివి. సర్వహృదయ జ్ఞానంబున నీవా యశోదా నందనుని కంటె అధికుండవని అందరందురు. శస్త్రాస్త్ర విద్యా నైపుణిన ఆ ధనంజయునకు కర్ణుండు తుల్యుండని యెంచి గాదె ఆనాడా అంగపతిం జేసి నయది. కృష్ణుని మీరి నీవు సారధ్యము వహించి వానికి తోడై సహాయపడి నప్పుడు గాదె యీ యుద్ధమున జయంబు. ఈ పని నీ కొక్కనికి తక్క అన్యుల కసాధ్యమ్ము. ముదిత హృదయుండవై నా కోర్కె నెరవేర్పు మన విని సంతుష్టాంత రంగుడై మద్రేశ్వరుండు–

క. నను కొనియాడితి అధికత
వినుమా కృష్ణుని కంటె విశ్వపురీశుల్
విని పొగడం దగ మదిలో
పని గొందును సారథి నయి పార్థుని గెలువన్

వ. అని యా కర్ణుని ఉద్దేశించి యుద్ధ సమయమున –

క. నాదౌ మాటల కీతడు
సాదరతం జూప వలయు సమరము లోనన్
కాదిది కూడదు అనకను
యేదియు మాటాడ కుండ యేమర కుండన్

వ. అనవిని సుయోధను డా కర్ణుని దెస పరికించి చూచి ముఖపద్మమ్మున కతని కనువుగ సైగల విలోకించి అటులనే యని పలుకుచు మద్రపతిం జూచుచు యిందులకు మీరుశంకింప వలవదు. పూర్వ వృత్తాంతం బొండు వినుండని నేను వినుచుండ మా తండ్రి గారికి మార్కండేయమహాముని పల్కిన విధమ్మని–

దుర్యోధనుడు శల్యునకు తారక త్రిపురాసుర వృత్తాంతములం దెల్పుట

– తొల్లి ఘోర తపోధనుండన అసుర తారకుండు తెగిన పిదప నాతని తనయులు కమలాక్ష తారకాక్ష విద్యున్మాలి యను ముువ్వురు నేకోధృతం అనేక దివ్య వత్సరములు వారిజాసనుగూర్చి తపం బొనరింప, అజుండు ప్రసన్నతం ప్రత్యక్షంబై వరంబులు కోరుకొమ్మన, కమలభవునకు నమస్కరించి అవధ్యత్వము ప్రసాదింప వేడుటయును, విరించి యిట్టిదెందేనియుంగలదే? సృష్టి మూలమునకే వ్యతిరేకతగానున్నది. కావున పుచ్చుకొనుటకును యిచ్చుటకును.

క. వలనగు వరములు వేడుదు
వల నొప్పని వరము లడుగ వలవదు అనగా
చలమొప్పగ శోభిల్లెడు
యిల వరములు మూడు మాకు యిమ్మని కోరన్

వ. అవియును ముువ్వురకు మూడు పట్టణములు శుభకరములుగా యుండు నట్లును కామగమనమ్ములై దేవ దానవ యక్ష రాక్షస గరుడ గంధర్వ కిన్నర కింపురుష నాగ జాతుల చేతం జెరుప రానివిగా యుండు నటుల ప్రసాదింపుమని ప్రార్థింప, అటులనే యగుకావున నీ కిచ్చ

వచ్చు నెడ నగరములు నిర్మించుకొను డనుటయును, గా అనుగ్రహించుచు యి ప్పురములు మూడును ఒక్కెడ సంగత మౌనెడ బలియుండగు వానిచే జెరుప బడ గలవనుచు అంతవరకును సర్వ దుర్భేద్యమై యుండగల వనుటయును, అప్పుడు వారలుమువ్వురును సంతుష్టాంతరంగులై అబ్జజునకు నమస్కరించి సెలవడిగి ఆలోచించుకొని –

క. పసిడియు వెండియు నినుమును
పస దనరుచు ముత్తలముల భాసిల నగుచున్
అసమాన శోభ లెగయగ
వెస గూర్చుకు నేల నెంతొ విభవోజ్వలులై

క. మయుని రావించి యపుడు
భయ భీతులు లేక యుండు పట్టణ పురముల్
రయమున నిర్మింప బనిచి
నియతోద్ధతి గర్వు లగుచు నేలుచు నుండన్

వ. తారకాక్షున కొక తనయు డుదయించి తపోనిష్ఠం నిద్రాహారములు వర్జించి వారిజాసనుం మెప్పించి ఆయుధములు దాకి మడిసిన తమ త్రిపుర జనంబులు పది రెట్లుగా పెరిగి బ్రతుకునట్ల వరము సంగ్రహించి ధర్మాధర్మ శంక వీడి నిర్జర భయంకరు డగుచు చతుర్భువన పర్యంతము భీతిల్ల దేవ పితృ ముని జనవ్రాతమ్ముల బాధించుచుండ సురేంద్రుండుదిక్పాలకా గణంబుల బురిగొల్పుకొని వానితో పెనగి భేదింప జాలక విషణ్ణచిత్తుండై దివిజ సంయమి సహితుండై చతురాననుపాలికిం జని ప్రణామ పూర్వకముగా అద్దానవుని తెరంగెరింగించి రక్షింప వేడుటయును,అ చ్చతురాననుండును తానే వరము లిచ్చుటచే చేయునదిలేక వారి తోడం గూడి పరమేశ్వరు పాలికిం జని మొరలిడ ఆతండును తన శక్తి చాలదన అందరును తమతమ శక్త్యర్థముల పశుపతికి సమర్పించిన పరమేష్ఠి సమర్ధ సారధ్యమున రుద్రగణ సందోహ బలుండయి రుద్రుండు త్రిపురముల నేకతంబున బరిమార్చి సురేంద్రునిసంతోష పరచుటయును దెల్పి అట్లనే నీవునూ కర్ణునకు సారథ్యము వహించునదిగా అంతటి వాడవు కావున మమ్ముద్ధరింప గలవని ప్రార్థించుటయును దెల్పి వెండియు మద్రపతితో నిట్లనియె.

సీ. భార్గవ రాముని బాహుక శిష్యుండు
కర్ణుండు యెంతయో ఘను డనంగ
ప్రభ వెల్గు లీనెడు వదనమ్ము తోడుత

కన్పట్టనౌ గాదె ఘనుడు కర్ణ
కవచ కుండల కీర్తి ఘను డంచు చాటడో
సుర సూర్య సన్నిభ శూరజాత
బహుబల శస్త్రాస్త్ర బలిదుండు తెలియుమా
క్షాత్ర తేజము జిమ్ము నేత్ర సరళి

తే. రాచ కులజుల దీపించు రణ ధురీణ్తి
వీర శూరత జూడనా ధీర గుణము
అన్ని తెరగుల రూపించు అంగరాజు
అగ్ర జన్ముడు కాదన ఔనె దలప

వ. సింగపు పిల్ల లెడి గర్భమున ఉదయించ నౌనె? అగ్ర గుణ దీప్తుని వ్యగ్రజాతుండనుట తగని మాట. ఇతనికి సూత సంవర్ధితుండైన వాదు సంభవించె. అంతియ కావున ఆకర్ణునికి నీవు–

తే. అన్ని గుణముల దీపించు అధిప గుణుడ
రధికు కంటెను సారధి అధికు డనగ
ఎంచి పాలించు సారధ్య మేర్పడంగ
జయము సిద్ధింప జేయు మా జనుడ వనగ

శల్యుడు కర్ణునకు సారధ్యంబు చేయ నొడంబడుట

తే. దిట్ట తనంబున కర్ణుండు దివ్యు డగుట
ఆఢ్య గుణముల స్ధుతి పాత్రు డగుట కలన
సంభ్ర మాశ్చర్య సందీప్తి సమర యుక్తి
పార్ధ సారధి కెక్కువై పరిఢవిల్ల

తే. శల్య సారధ్యమని జనుల్ సంస్మరింప
జయము చేకొన జూపుదీ జగడమునను
అనుచు పల్కెను శల్యుండు అవని పతికి
ఇచ్చకములు పల్కుచుందునా ఇచ్చ దనరి

వ. అనవినిఅనవిని కర్ణుండు అతని తోడ.

క. హరు నరులకు అజు అచ్యుతు
లిరువుర బోలియును వీర లిద్దర మాకున్
తెరవై గూర్పను జయవిధి
తిరముగ నిల్వంగనైన దివ్యత కాదే

క. మతి మంతులు ధీర వరులు
అతి బోవ రహితు లౌచు అన్యుల మాడ్కిన్
ధృతి దూలరు యేమైనను
పతి కెప్పుడు జయము గూర్ప భారకు లగుచున్

వ. అనవుడు దుర్యోధనుండు కర్ణు నవలోకించి శల్య విలోకనుండై మద్రేశరుండు సారధ్యమున మాతలికిని అచ్యుతునకును ధీటైన పావనుండు. ఈతడు సారధిగా యుండుట మన భాగ్యము. కాదన వలదు అని అన్ని విధముల ఇంద్రతుల్య మద్రరాజునకు సరియగు మణిమయ స్వర్ణకాంతు లీన వేగవంతమ్మగు తురగములు బూన్చిన రధము నాయత్తము జేయించి కొనిదేర మంగళాచరణ వాద్యములు మ్రోయ, కర్ణ శల్యులు రధారోహణము గావించుటయును. సంజయుండు దెల్ప ధృత రాష్ట్రుం డది విని కుతూహల చిత్తుండై మీది వృత్తాంతము లెరిగింపు మను నిది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవిజనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోధ్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబాతనయు విరచిత
-: శ్రీమదాంధ్ర మహాభారత కర్ణ పర్వ ప్రధమాశ్వాసము :-

శ్రీమదాంధ్ర మహాభారతము

కర్ణ పర్వము - ద్వితీయాశ్వాసము

శ్రీరమ సేవా సక్తుడ
ధీ రమణుడ శూర వీర దీప్తిత కీర్తీ
కారుణ్యాళుడ వరద
ఆరామ సహిత గిరీశ హరి హార నాధా!

శల్య సారధ్యము

వ. దేవా! వైశంపాయనునకు జనమేజయుం డనినట్లు తన సుతుని మాట చొప్పున శల్యుండు కర్ణ సారధ్యమున కియ్యకొని యెట్లొనర్చెనని ఆంబికేయుండు అడుగ సంజయుండాతనితో దుర్యోధనుం డాడినట్లు-

తే. అర్క బల తేజ సౌశీల్య అంగరాజ
సత్య సంధత నీదైన శక్తి జూప
నరున కెనయౌచు పెంపెక్కి నాకు గాను
పాండు తనయుల బరిమార్చు భండనమున

క. కురువర భీష్ముడు గురుడును
నరునకు ఆ పాండు సుతుకు నయవిదు లగుటన్
అరచేతను గొనెడు జయము
కరవై చెయి జారిపోయె కర్ణా దెలియన్

తే. చచ్చె సైన్యమ్ము ముప్పాళ్ళు సమర భూమి
ఉన్నవారితొ పెంపెక్కి నుద్ధరింప
సర్వ సమ్మర్థు లిర్వురు సాహసాన
పాండవేయుల బరిమార్చి భరము దీర్ప

క. అని పల్కగ విని శల్యుడు
అని నేలను తేరు గడుప అద్భుత తేజో
జనితోద్ధతి పెల్లుబుకగ
వనజాక్షుని మించ నగుచు పాండవు లడరన్

వ. నా శక్తి యుక్తుల జయంబు గూర్ప సారధ్యము దీర్తు నన-

క. విని యా కర్ణుం డప్పుడు
వినుమా నా మాట యిదియ వివ్వత్సు ననిన్
తను వెల్ల జీల్చి చెండుదు
పనిగొట్టుకు మాట చొప్పు భంజింతు ననెన్

వ. మరియును కురరాజ వీర సైన్యంబులు పెంపు గదుర–

క. నరుడును నారాయణుడును
వెరగొందగ యుద్ధ గతుల వివిధాస్త్ర తతిన్
విరజిమ్ముదు భయదమ్మై
తరమెచ్చుగ ధర్మజాద్లు దడ గొన మదిలోన్

క. సుర రాజాదులు సహితము
వర వీరుడు అర్క తేజ్జు వహ్వా యనుచున్
మురియం దిక్పాల గణము
తరమా యీ కర్ణు గెల్వ తక్కుల కేర్కిన్

క. ఘన దాతగ పేరు వడసె
తను కవచము కుండలాలు ధార్వోసి మరిన్
విను వీధుల బొగడొందుచు
ఘన అస్త్రము లంటి నరున కభిముఖు డగుచున్

క. సముడై పోరికి వచ్చిన
విమలాయత శస్త్ర యుక్తి విశదపు బలుడున్
సమ సారధి మద్రేశుడు
మమ అనియెడు అస్త్ర విద్య మహితాన్వితుడన్

వ. అని వేనోళ్ళ జనంబులుపలుక వినియుండుటగా స్వాభిమాన పురస్కర యుక్తి యుక్తముగా పల్కుట విని శల్యుండు వర్ణాధిక్యతా గరిమ అభిమాన ధనుండగుచు కర్ణుని మనం బెరయ పెద్దగా వినం–

శల్యుడు అర్జున పరాక్రమ ముగ్గడించుట

క. అర్జును ముందట నా యని
నిర్జరులే నిలువ లేరు నిజమూహింపన్
దుర్జయుడా గాండీవుని
నిర్జించను కాదు వినుము నీకును నాకున్

క. అనవిని రాధా తనయుం
డని నిల్చిన ధనువు బట్టి అస్త్రాదులతో
పనిగొనుచో పాండు సుతులు
దునియలుగా దూలి పడరె దుందురు లగుచున్

క. అని గొప్పగ తొడ గొట్టుకు
వినుమని ఆ శల్యు తోడ వెండియు పలుకన్
విని దెలియమె అల నాడటు
చని ఘోషల యాత్ర నాటి సాహస మెంతోన్

వ. అని విన విన వెండియు నా అంగ భూపాలునితో శల్యుండిట్లను.

క. అని, నా యర్జున భీములు
మునుమున నీ కురుల సేన్ల మొత్తము చెలగన్
చన నేరవు ఒక్క అడుగు
వెను దిరుగుచు వస్తి వనగ విముఖత తోడన్

వ. అని పలికెడు శల్యుని జూచి కోపోద్రేకత నా కర్ణుండు రోషకషాయిత లోచనుండై–

క. మగధీరత సారథ్యము
తగ జేతువు నీవనంచు ధన్యత కెక్కన్
పగ వానిగ పలుక దగుదె
తెగ జూచెద నీదు నాల్క తెంపరి తనమున్

వ. అని పల్కిన మీదట కర్ణుం జూచుచు శల్యుండు–

క. మాటల కేమియు లోటగు

గూటిలో ఉన్నంత దనుక కువకువ లాడ్చున్
దీటగు రణమున కాదే
మేటుల విలుకాని తనము మిక్కిలి తెలియన్

వ. అను నా సూటి పోటు మాటలు వినీ విననియటుల క్రోధమ్ము సడలించుకొని సముదాయక స్ఫురణ చిత్తమున శల్యు నవలోకించి–

క. ఇవి యేటి మాట లాడగ
రవి తేజము విరియు నటుల రణమది గూర్చున్
పవన సుతానుజ సేనల
సవసవగా జీల్తు గూల్తు సమరము లోనన్

క. బాణాగ్నులు గురియింతును
పాణిం ధనువూనకుండ పాండవ వీరుల్
ప్రాణాలకు లెక్కింపను
రాణించగ కౌరవేంద్రు రాజస మాజిన్

క. నరు బొగడెదు వింతింతలు
సరి సరి సమారాన జూడు సాహసు డెవడో
తరుణం బని చిన నాడే
సరి సమతం చెలగినాడ సర్వుల యెదుటన్

క. నాగాస్త్రము సంధించుచు
సాగింతును రణము జూడు సమయము జూచిన్
వేగింతును పాండు సుతుల
జేగీయుడ వనుచు కురులు జే జే పలుకన్

వ. విని కర్ణుని బిగి వాక్కులు నగి పెల్లుగ వినుమంచును శల్యుం డిట్లను.

క. దివ్యాస్త్రునితో దలపడి
అవ్యాహత శక్తి యుక్త అస్త్రాదులతో
సవ్యాప సవ్య మెరుగని
భావ్యంబే బోర నీకు భాసుర నరుతోన్

వ. అదియునుం గాక ఆ అర్జును డెంతటి ఘనుడో దెల్పెద వినుమని శల్యుండా కర్ణునితో

నిట్లను.

ద్వి. ఖాండవం బేర్చిన ఘనుడు వాడు – అంగార పర్ణు గెల్చిన ఆధ్యు డెన్న
పాశు పతాస్త్రుడా పావనాత్మ – ఇంద్ర సింహాసనస్థుడై యినుమడించె
పరమాత్మ శ్రీకృష్ణు బావ గాదె – అట్టి పురుషుతొ నీవయా అంగరాజ

వ. అని పల్కి వెండియు–

తే. పాండవేయుల గెల్చుట భరము సుమ్మ
దైవ మండగ నున్నయా ధరణి పతులు
భీము డొక్కడు చాలు నీ భరత ముదుప
భీష్మ ద్రోణుల కంటెను ఘనుడ వీవ?

వ. అదియునుం గాక,

సామెతలు: పులి నోట తల దూర్చి చెలగాట లాడుటా పిల్లి యొకటి.
కొరివితో తల గోకు కొన్న యటుల గాదె యటుల.

కర్ణా! నీ సమరోత్సాహము శక్తి సామర్థ్యములును రాజన్య స్నేహ భావమ్ములును శ్లాఘనీయములు. మరియు ప్రశంసా పారతములు. అయినను అభిలషనీయముగా దోపదు.

క. సుర రాజ సుతుని తోడుత
తరమెంచక పోరి కురుక తగునే యేర్కిన్
కరి నగరి రాజు కైనను
చరమాంకము దోప నవదె సమరోత్సాహా!

కర్ణుడు కోపించి శల్యుని దూరుట

వ. అని పల్కెడు ఆ మద్ర దేశాధీశుని మాటలకు వెగడొందుచు కోపోద్రిక్త మానసుండయై కర్ణుండు రాజా! ఆడిన మాట కొడం బడితినను నీ యాప్తత నే నెరుంగనే. పర పక్షమును యెంచి పల్కు పాపాత్మా!

తే. మంచి యని దెప్పి పల్కుట మాయ కాదె
ఇష్ట గోష్టుల నందైన యెంతొ తప్పు
తాగు బోతుల గుణ మిదా బాగు బాగు
హీన గుణశీల శల్య నీ హేయ బుద్ధి

తే. తేట తెల్లమ్ము ఆయె నీ మాట చొప్పు
మాయ మాటల కుటిలుడా నా యనంచు
పక్క దారుల నడిపించు పాపి వగుచు
నీతి మాలియు నడుతుతా ఖ్యాతి దొరలి

వ. దురహంకార దుర్నీరీతుండవు. గుణ పారీణత నెంచలేని గుణ హీనుండవు. పొర పొచ్చు గాళ్ళ మెచ్చుకోలు మాటలకు తల యొగెదగడి యిచ్చకాడ. నీవా నాకు హితుడవు?కురురాజుకు స్నేహితుడవు. సత్యసంధుండవని ధర్మశీలుండవని జయము కూర్చగల నేర్పు ఓర్పు శౌర్య ధైర్యరధ రధిక సారధ్య సామర్ధ్యంబులు గలవని నమ్మిన నీవిట్లనుటయా. నీ నా వలన జయము గూరున ని నమ్మిన వారికి తికరణ శుద్ధిగా సంచరింప వలదే. నీయంతటి వానిని సారధిగా గైకొన్న నాడే జయము చేకూరి నట్లు దలంచితిని. పద పద. ఆలసించుట ఆశాభంగము కా గలదని పల్కిన–

సీ. అరదమ్ము నడుపుచు ఆడుగిడెం శల్యుండు
కోప తాపాలన్ని చూప మరిచి
కృపుడు నా గురు సుతుల్ ఘనచాప ధరులౌచు
కురు రాజ సైన్యాలు కూడి నడువ
ఖరమొప్ప నెంతయో గాంధార సైన్యంబు
తురగాధి పతులెంతొ దోహదింప
చతురంగ బలగాలు జతగూర్చ్క దండుగా
చండ ప్రచండులై చెలగి మిగుల

తే. ముందు వెన్కల దూగుచుం మోసులెత్తి
ఖడ్గ శస్త్రాస్త్ర జాలమ్ము ఖరము బట్టి
ధర్మజాధిప భీమ పార్థానుజ నృప
పాండవేయుల బలగాల భరత ముడుప

కర్ణుడు తనకు గల శాపముల తెరంగు శల్యునితో పల్కుట

వ. దండి మగటిమి గెల్వనా రండు రండని పల్కనా విని–

తే. పార్థు గెల్తు నటంచు నీ భావ మందు

పూని యున్నాడ వీనాడు పురుష వీర
నీకు సారథినై నేడు నేను గూడ
కృష్ణ సారథ్యముం మించి గణన గొందు

వ. అని శల్యుండు మందస్మిత వదనారవిందుడై పలుక–

చ. వినుత మహాస్త్రము ల్బరపి విక్రమ సింహుడ వౌచు పార్థునిన్
మునుకొని జీల్చి చెండెదను మోదము గూర్ప కౌరవేంద్రుకున్
పనిగొని జామదగ్ను కడ బాగుగ నేర్చిన యుద్ధ సంగతుల్
అనుపమ అస్త్ర శస్త్రముల నన్నియు నొడ్డుచు నెల్ల భంగులన్

చ. అడుగిడి నిల్వ లేక తుది అద్భుత శూరుడు అంగరాజనం
బడియెడు కీర్తి చంద్రికలు పాండవ వీరుల ధిక్కరించుచున్
గడపుము తేరు నా పనిగ కౌరవ మిత్రులు సంతసింపగా
వెడ వెడ భీతులై చనగ వింతగ వీగుచు పార్ధ సారథుల్

వ. అప్పుడు ఆ మద్ర దేశాధిపతి శల్యుడు–

ఉ. చూచెద గాక కర్ణ విను శూరుడ వౌదువు పార్థు నొక్కనిన్
ఆచిన జాలు నీ ఘనత అంబర వీదుల మారు మ్రోవదే
యోచనా జేయుమా నరుని యోద్ధతి దెల్సిన వాడవే గదా
పూచిన వెన్నెలై జగతి పోడిమి కెక్కడె మత్స్య భూమినన్

వ. అనిన కోపించిన అంగ భూపాలుండు సమయా సమయజ్ఞుం డగుచు–

క. కడు కోపము సడలించుకు
తడయక నీ నోటి కొలది తలతువె పలుకన్
వెడ మాటల పాపాత్ముడ
విడువను నీ తలను ద్రుంతు వేటకు ఒకటన్

వ. అనుచు తమకమును తమాయించుకొని మనంబున కర్ణుండు శల్యునితో రాజా!

చ. వెనుకటి యూసులం వినిపి వెట్టిని జేయగ జూతువా ననున్
అని మొన అస్త్ర శస్త్ర చయ మాదట గొల్పను మోహరించనై
పనిగొని యుద్ధ భూమి నిటు పార్థుని గెల్వగ నుండనై తగన్
నను నిను నమ్మియున్న కురు నాథుని పెంపది యెంత కెంతయున్

వ. నీ వెరపింపులకే వెరతు ననుకొంటివేమో? ఈ కర్ణుండు విక్రమంబునకును కీర్తికి నీ ఆస్పదంబై జనియించినవాడు. కానీ భయపెట్టిన భీతిలు భీరువు కాదు. కురుపతి సన్నిధినీ మాట ల కొడంబడిన కతంబున బ్రతికిపోయితివి కాకయని మరియు యిట్లను. బాహ్లిక మద్ర దేశములు మొదటి నుండియు అన్యోన్యములు. బాహ్లికులు జారులు చోరులు జూద రులని వినికిడి యగుట వలన–

క. పాపులు బాహ్లిక మద్రులు
దీపాలను ఆర్పు దొడ్డ దేశిక జనముల్
యేపు మెయిం చెడి యింతులు
యే పాపపు పనికి నైన యెగబడుదు రనన్

వ. నీ విట్లు మాటాడ గల్గుట యేమి భాగ్యము. అనవిని శల్యుం డప్పుడా అంగభూప తితో, కొరకొర జూడకు నాపై వేయి కర్ణు లైనను అర్జునుని నిర్జింప లేరని యెరింగినవాడు కావుననే–

క. ఆదిం దెల్పడె భీష్ముడు
నీదగు నీ శక్తి యుక్తి నీదగు లావున్
కాదని అర్జును గెల్వం
సాదరతం అర్ధ రథుగ సరివారలలోన్

వ. అదియునుం గాక ఆ దేవకీ నందనందన యశోదా వాసుదేవుండు తోడై యుండిన ఆ పాండవ మధ్యముని యెదుర నిల్చి నిర్జించ లేకనా కురు పితామహుండును అస్త్ర గురుండును వీతులైరి. నీ వనగ నెంత. నీ మాటల వెఱ్ఱితనము గాదె. అయినను చూతముపదమన్న నగుచు నాతనికి కర్ణుండు.

క. ఆయుధము వీడి నిలచిన
మాయోద్ధతి మర్మ మెరుగ మాధవు నాజ్ఞన్
చేయునది లేక యేడ్చిన
ఆయుధులీ పాండు సుతులు అనినం గెలువన్

తే. అగ్ని నీరును వాయువు నాప గలను
నీట మంటలు బుట్టింతు నింగి నైన
వాయు వీచిక దేల్తును వనజ తతుల
పంచ భూతాల గుప్పిట పట్టి యాప్త

తే. ద్రోణ గురువరు గూల్చిన ద్రుపద సుతుని
వాయుజానుజ ధర్మజ పార్థ కవల
నాదు భుజశక్తి సందోహనాస్త్ర యుక్తి
భీతి గొల్పుదు నాజిలో ఖ్యాతి దనర

వ. అని ద్రుపద సుతుడు పన్నిన ప్రతి వ్యూహము కనులం కనుంగొని దుర్యోధనాదులు భీముని తోడను అశ్వద్ధామ ద్రుపద సుతుని తోడను కృపాచార్యులు సాత్యకి తోడను కురు సేనా నివహములు కవలు తోడను త్రగత గోపాలకాగణములు ధర్మజుని తోడను తాను స్వయముగా పార్థ సారథుల కెదురై మిగిలిన నృప సందోహ బలోద్ధతులు తమకు సరిసాటి యననగు పాండవ బల గమ్ముల వారితోడను దలపడుట నియమములు జూపి తన రథమును గాండీవ ధన్విన కెదురు నడుపు మన్న సమయమ్మున శల్యుండు మన స్కంధా వారమ్ముల కర్ణా!

శల్యుడు తన మదికి తోచెడు ఉత్పాతములు కర్ణునితో పల్కుట

క. వృక జంబుక వాయ సతతి
అకలా వికలముగ కూయు నాకశ వీథిన్
ఒకలా కావియు కమ్ముచు
బక గ్రుద్ధము లెగురు టదియ భరమౌ మదికిన్

వ. మరియును తన వామాంగములు బెదరుటయు గజాశ్వములు వికృత హేషలు గావించుచు కనుల నీరు నించుటయును రథాంగములు పట్టు సడలుటయును వాత విజృంభణమునకు అరద ధ్వజ టెక్కెమ్ములు ఒరుగుటయును అనయోత్పాతములుగా దోప ననుటయు నప్పుడు రాధేయుడు దానికేమిలే. అది నీ మనో వికలత్వమని చతురంగ బలములతోపాండుసేనలపై నురవడించి రథమ్ము దోలు మనిన, అరదమ్మును పోనిచ్చుచు శల్యుండు–

కర్ణాదులు అర్జున ధర్మ రాజాదులపై విజృంభించుట

క. అదిగో యెదుటను గల యా
పది ధనువుల దవ్వు నున్న పార్థుని గనుమా
మది నెంచుచు విజయముకై

పదిలముగా బట్టు విల్లు భద్రము సుమ్మా!

వ. అని అననంతన యిరుగడ సైన్యముల నుండి అసంఖ్యాకముగా –

క. శంఖారావము లెగయను
పుంఖాను పుంఖ శరములు పార్థుడు గురియన్
ఘీంకారిత కర్ణు డపు డ
సంఖ్యానక శరము లిడుచు సారథి పార్థున్

క. గురి పెట్టుకు పార్థు సారథి
అరదపు చక్రములు చీల లన్నిటి మీదన్
తర మెచ్చుగ అలుగు లిడగ
వర వీరుడు అర్జునుండు వరుసన ద్రుంచెన్

క. బాణము తొడగక నీకన్
పాణిని ధను వెత్తకుండ పార్థుం డెగయన్
అణచుచు అంగాధీశుడు
గణియించక పార్థు లావు గర్వోన్నతిమై

క. మారణ ఆయుధ శక్తుల
ధీ రణ యుక్తులు చెలగుచు తీరని పనిగా
భారత రణ విధి నెరపిరి
ఆరని ఆ అర్ధ రాజ్య ఆశావహతన్

క. బంధము లన్నియు తెంచుకు
బంధుర కోట్లెన్నొ మడియ భాసుర యశులై
అంధులు కా జొచ్చి రనగ
సంధికి తల యొగ్గకుండ సమరము గూర్చ్రన్

క. ధర్మా ధర్మము లెరుగుచు
ధర్మాన్వయ భారతీయ ధరణీపతులై
ధర్మాచరణకు అని యని
ధర్మోద్ధారకు లగుచును ధర్మజు ననుజుల్

క. మారణ హెూమాగ్ను లెగయ

కారణ కార్యానుకూల కారకు లగుచున్
కౌరవ పాండవుల నడుమ
వారణ జేయంగ రాని భారత రణమై

క. ముల్లోకాలకు వెరగయి
యెల్లెడ లేదనగ దిట్టి దెందును అనగా
తల్లడి గొన భరతావని
కల్లోలితమై జగతిని గణుతికి యెక్కన్

క. అసమాన తేజు లిరుగడ
అసురాసురమై జగతిని ఆహవ మెగయన్
పస జూపుచు శౌర్య ధనులు
మసి మాడెను వీర గణ మమానుష వృత్తిన్

వ. కర్ణార్జునుల మధ్య ఆ నాడు జరిగిన మహా రణరంగమున వారల రథ సారథుల యుక్తి యుక్త ప్రయోక్త రచనా పాటవ నైపుణీ ప్రభావితు లగుచు చెలరేగిన బాణాగ్నిజ్వాలా పరంపరల నడుమ–

క. భల్లము లెన్నో లక్షలు
విల్లమ్ముల సేన గూలె వివిధాయుధముల్
డుళ్ళెను శస్త్రాస్త్ర చయము
అల్లన చతురంగ సేన లన్నియు గూలెన్

క. అనిలాగ్ని వర్ష ధారల
పనిగట్టుకు దీటు లేక పార్థా కర్ణుల్
కన లేదన భవి తేజులు
వినలేదన యిట్టి యుద్ధ విధమని సురులున్

క. ఏమగునో యని దోపక
కామనుడై ధర్మ మార్గ కార్యోద్యుతులై
భూమంతయు తల్లడిలగ
ధీమంతత నిలచి బోరు తీరది గనుచున్

క. దేవాసురు లబ్బురులై

దేవేంద్ర సుతుడె గెల్చి తీర్నని సురులున్
దేవేంద్రుకు దాన మిడిన
ధీవిభవుం డాజి గెల్చి తీర్నని యసురల్

క. వేనోళ్ళ పొగడ దగుగా
వానగ శరధార లొలిపి వాసవ సుతుడున్
తానే సాటిగ కర్ణుడు
మానవతాతీత గతుల మానుగ బోరన్

క. ఇరు పక్షమ్ముల వారలు
తరమెచ్చుగ యొకరి కొకరు తలపడి యొకటన్
అరి భీకర శర ధారల
దురితాపహరణ రణవిధి దోర్గర్వితులై

వ. దుర్యోధనాది కురువీర బలగమ్ములు భీమాది పాండు నందనుల బలగమ్ముల కెదురై చతు రంగాయుధ పాణులై శస్త్రాస్త్ర నియుక్తి పాతముల తమ యోపిన కొలది అరి వర్గమ్ముల నురుమా డి చెలగుచుండ మరియొక ప్రక్క కృపాశ్వద్ధామలు ద్రుపద పాంచాల యోధ వరుల నొడ్డి పాండ వ సేనాపతి దృష్టద్యుమ్నున కెదురు నిలచి–

చ. పటుతర అస్త్ర శస్త్ర చయ పాటవ యుక్తులు ధార్తరాష్ట్రులా
ఘటికులు పాండవోద్ధతుల కార్ముక సేనల వెంట నంటుచున్
కుటిలత జూప కెంతయును కూడియు బోరుచు నేల రాల్చుచుం
గుటగుట నీరు దావు నటు గ్రుమ్మరి మీదికి శస్త్ర ధారలన్

చ. కురియుట జూచి నా గదుడు క్రుద్ధత చెందుచు మానసంబునన్
కరిపుర యోద్ధతిం దెగడ కార్ముక మంటుచు భీకరోద్ధతిం
కరిపుర నాధుపై కెగసి ఘర్షణ జూపుచు అస్త్ర ధారలన్
కురియను జూచు నా కృపుడు క్రుమ్మరి యెంతన భీమయోద్ధతిన్

చ. తిరముగ నిల్చి చెండు కృపు తీరది గాంచుచు పాండవోద్ధతుల్
కురువుల గెల్చుటా మనకు కూడియు వచ్చున దైవ మేగతిం
మరువదు కా దలంచుచును మానస వీధుల బావ కృష్ణుపై
భరమిడి యున్న వారలయి భండన మేర్చుచు సాహసోద్ధతిన్

చ. తెరలుచు నున్న వారలయి తెంపును జూపను భీము జూచుచున్
అరి బల కూటమిం చెణగ ఆహవ భూమిని హెచ్చుమీరగా
మరిమరి యోజసేయ నయి మార్కొని బోరుచు నున్న వారలా
కురువర నాథ యోద్ధతుల కౄర శరాస్త్రుల గెల్చు టెట్లనిన్

క. గురుపుత్రాశ్వద్ధామయు
మరియు ఆ శల్య కర్ణ మాన్యులు మామన్
వర వీరాగ్రేసరులా
కురుకుల సందోహ మెల్ల గురుతర మగుటన్

వ. అని మనంబుల అనేక తెరంగుల యోచించు ధర్మజ భీమాదుల నెల్లర నవలోకించుచు కృష్ణ సారథ్య సంపన్నుండైన పార్థుండు యిట్లను నా–

క. అస్త్రాయుధ శక్తి దనరి
విస్త్రించియు దైవదత్త వివిధాస్త్రములన్
శస్త్రాయుధ కర్ణ సహిత
దుస్త్రాస్త్రుల నెల్ల గూల్తు దుస్సహ ఫణితిన్

తే. భార మెంతయు మోయనా బావ యుండ
వేర యోచించి వెనకాడ వెరవ నేల
కర్ణ యోధులు నూరైన చూర్ణ పరచి
కురుకులార్ణవ రణ మీది గొందు జయము

తే. మహిత గాండీవ మది చేత మసలుచున్న
దేవ దానవ దిక్పాల తేజు లెల్ల
కూడి వచ్చిన గణుతింప రూఢి వినుడు
కర్ణ శల్యాది కురు వీర గణుల గొనను

తే. వేయి మందియు యెదురైన వెరువ నింత
యెన్ని విధముల తామునై యెదిరి అరులు
అన్ని రూపుల సరి తూగి అవని గూల్తు
పాశుపతమును గొన్నట్టి పార్థు ననగ

వ. కృష్ణ పరమాత్మ సారథ్యమున కపిధ్వజ విజయరథారూఢుండై అర్జునుండు గాండీవధన్వుడై అరివీర భయంకరుడై కర్ణాధి పత్య కౌరవ సేనావాహినుల నెల్లభంగుల చింపిరి తున్కలుగా ఛిన్నా భిన్నము గావించుటయును, కౌరవ పతి సుయోధనాదులు విన కర్ణుండు లజ్జించి శల్యుని కను గొంచు సిగ్గరి–

తే. రాధ తనయుడ నేనంచు రహి వెలుంగ
సూత వృత్తిన చెలగనౌ శూర జనక
రాజసోద్యోగి బిడ్డనై రాజసాన
అమ్మ అస్త్రాక్ష రాభ్యాస మంది యింట

తే. పెట్టి బుట్టిన బిడ్డగా పేర్మి తోడ
విల్లు నంబులు చే బూని విద్య నేర్వ
అప్ప టప్పట సూతుతో అరిగి కౌర
వారి పాండవ సోదరుల్ భళిర యనగ
అస్త్ర విద్యల పెంపెక్క నవుత గాంచి
మదిని పరికించి యెంతేని మహిత గొనగ

వ. సూత పుత్రుండ నను భావనం సొరగ లేక గురుతరంబుగ విద్య గూఢ వృత్తి.

తే. పెట్టి బుట్టిన బిడ్డగా పేర్మి తోడ
విల్లనంబులు చేబూని విశ్వసించి
అస్త్ర గురువులు ద్రోణాది అస్త్ర గురుల
శిష్యు లందర మెప్పింప చెలగ నౌగ
తల్లి దండ్రుల దయగొంచు తరలి వేగ
జానదగ్నుని శిష్యునై జగతి పర్వ

వ. బ్రహ్మాస్త్రముం బడయ నెంచి మనో నిశ్చయుండనై మహేంద్ర గిరి శిఖర తపోవ నంబుల నున్న సాక్షాత్ విష్ణు సన్నిభ భార్గవ రాముని పాద పద్మములకు ప్రణమిల్ల, యెవ్వడ వీవనబొంకు నకు నోర్చి బాపడ నని పల్క సంతసిల్ల వారి శిష్యుండనై చాలకాలము సేవలం దనుప ప్రసన్నుం డై సకల శస్త్రాస్త్ర పారంగతుని గావించి భార్గవాభిదాన మహాస్త్రముతో పాటు అనేక దివ్యాస్త్రము లు బడయం జేసి బ్రహ్మాస్త్రమును గూడ ప్రసాదించి ఇయ్యదిమహాపత్సమయములం దక్క ప్రయో గింపవలదని వేరొకసమయముల ప్రయోగించిన నీకే ముప్పొదవునని పల్కి–

చ. తలయిడి నాదు అంకమున దారుణ నిద్రకు లోను గావుతన్
వలనుగ కీటకం బొకటి వాసవు పంపున నాదు అంకమున్
దొలియుట కోర్చుటం గనియు దోషివి యీ విధి బొంక నేర్తువే
తెలియగ దెల్పనా వినుచు తీరని వేదన కోపతాపతన్

వ. నీ నేర్చిన విద్య లన్నియును సమర సమయమ్ముల స్ఫురణకు రాకయుండు ననుచును మరియు నాచిన్న నా డొకట ఒకబ్రాహణ బాలిక తన చేత నుండి జారి నేలపడిన ఘృతపాత్రను తిలకించి తల్లి దండించునని భీతిచే యేడ్చుచుండ. తా నా నేలను పిండి ఘృతపాత్రను నింపి పంప, వేదనా భర భరిత యైన భూదేవి నా శక్తినాకు అప్రయోజనమగుగాక యనుటయను, ఒక మునివర్యు తపోధను హెూమధేనువు బిడ్డ గెంతుచు నాచే హత మొందుటకు కినిసి ఆ బ్రహ్మణ్య ముని శాపముల వలనను నా నేర్చిన విద్య లెల్ల నాకుం గాకుండ నగుటనడయాడుచు నున్నా నిటు. ధాత్రీవరేణ్య లేకున్న యీ–

సీ. గాండీవ ధన్వుని గణియింతునా నేను
చక్రి గిక్రులు కూడ వక్ర గతుల
విజయ శంఖారావ వివిధోజ్వలుండైన
విజయు వారాసికిం వేల యగుదు
దావాగ్ని రగిలించి దోర్దర్పముం వెలయింప
అమ్ము వానలు గురిసి ఆర్చువాడ
ప్రబల వాయువు గొల్పి వనముల గూల్చేయు
పార్థు పవనున కేను బండ యగుచు

తే. అడ్డగించుచు పోరాడ్డు అడ్డు లేక
పంచ భూతాల సాక్షిగా ప్రబలువాడ
అర్జునాఖ్యుని దెగడ నా యనెడు వాడ
భారతావని బొగడొంద భండనాన

వ. అంతియే కాదు వినుండు.

తే. వినుతి కెక్కిన నా మహా విశిఖ రాశి
గాలి దూలించి దిక్తటుల్ కావరింప

దేవ దేవేంద్రు దిక్పాల తేజు లెల్ల
ముచ్చటింపగ జేయనా మోహ పటిమ

వ. అని అరదమ్మును ముందునకు పోనిమ్మని–

కర్ణుడు పాంచాల కుమారుల మడియించుట

క. కటుతర పాంచాలురపై
దిటవత జూపుచును కర్ణ తేజోద్ధతుడై
కటకట లాడం జేయుచు
పటుతరుడై చెలగె మిగుల భండన మేర్చిన్

తే. కర్ణ డొక్కడు అర్జునుం, కడమ సేన
నెట్లు దాటుకు ద్రుపదుల నేల కరిగి
కటకటం బడునట్టుల కదిసి చెలగె
సమర యోద్ధతి దెల్పవే సంజయుండ

చ. అనవిని సంజయుం డపుడు ఆతని కిట్లనె సంగరోద్ధతిన్
మునుకొని ఆశ్వికా దళము ముందుకు దూకగ ధర్మరాజుపై
కనుచును అర్జునుండు కడు వేదన నొందుచు బోవ నా దరిన్
కనులను గాంచి కర్ణ డల కార్ముక హస్తుడు కాంచి ముందటన్

వ. పాంచాల భూపు సేనలు దూకుచుం తనవైపు రా నురవడించి సూత తనయుండు ఒక్కండును–

క. ఎదిరించి నిలచి వారల
మద మడచగ అగ్ని గురియ మామక వారల్
అదయతం మూకుమ్మడి
పదిమందియు జుట్టి కర్ణు బట్టగ జూడన్

క. పది పదిగా అస్త్రమ్ముల
గుది గుప్పగ కూలనేసి కూకటి చెరుపన్
కదియుచు వెంటాడి వరుస

తుది దాకను దూల దన్నె దురితాస్త్రము చేన్

క. అది గని ద్రుపదుని సేనలు
మదమత్త గజాశ్వ గణము మార్కొన పెలుచన్
పదుగురు పాంచాల సుతులు
కదియుచు నా కర్ణు దెస దెగువ కడ్డము రావన్

వ. ఆ సంకుల సమరమ్మున యిరువాగుల యందలి చతురంగ సైనిక నికరంబులు నేల గూలుటయును పెక్కురు పాంచాల సుతులు కర్ణుని శస్త్రాస్త్ర సంపాతమ్మున మడియుటయును ఆ సమయమున–

క. బాసటగా రా కర్ణుకు
ఆ సౌబల గురు సుతుం డర్జును నంటిన్
వేసట గొల్పిరి యెంతయు
మీసము మెలి వేయు చెంతొ మిక్కిలి పోరన్

క. హయ గజములు భంగ పడియె
నయ తేరులు నేల గూలె నా యను సేనల్
నియతోద్ధతి రణము నెరపి
భయమింతయు లేక బోరి భారత అనిలోన్

క. వన్నెకు యెక్కిన యోధులు
పన్నిద్దరు ద్రపద కులులు భండన వీరుల్
అన్నా యని నవిల కొరుగ
అన్నన్నా యనుచు భీమ ఆగ్రహు డగుచున్

క. పట్టియు జీల్చియు కౌరవు
దిట్టల రెట్టించి పైగ దివి కంపక
యీా పట్టిన చాపము విడుతునె
నట్టేటను గలిపి కర్ణు నడయాడ్జేతున్

క. అని కర్ణుని పై కెగయుచు
ఘనచాపము నెత్తి దిటవు కరమున బట్టిన్
మునుకొని వేవే లలుగుల

తునకలుగా జీల్చనౌచు దూకుచు చెలగన్

వ. ఆని దెల్పుచు సంజయుండు వెండియు యిట్లను. ధర్మరాజు చెప్పిన విధముననయ్యిరు వాగుల వారలు కదిసి నప్పుడు ఆ నియమంబులు చెదరి కాలోచిత యుద్ధ గతులఔచిత్యమునకు భంగపాటు కల్గె. చెప్పెద వినుమని–

క. కర్ణుని సేనల నడచుచు
దుర్నయుడా భీము డెగయ దుశ్శాసనుడా
దుర్నయ భీముని యడ్డుచు
కర్ణా నే నొడ్డి వీని కావర మడచున్

క. త్రిగతుల సంశప్తకులన్
యెగదోలుమ అర్జు నొడ్డ యెడ మీయక మీ
పగతుర సేనల దరుముచు
దిగదీయుమ పార్థు నొంటి తీరది గనుచున్

వ. కర్ణు సేనలపై కురుకుచు వచ్చిన వాయునందనుని విజృంభణము గాంచి కర్ణ సుతుడు శూరసేనుండను వాడు అడ్డగించి–

క. ఆతని మించిన సుతుడన
చేతలతం అస్త్రజాల్న జే జే పరుడై
భీతావహుడై జెలగుచు
వాతోద్ధతి మించి యెగసె వాయువు సుతుపై

భీముడు కర్ణ నందనుని మడియించుట

క. సంతోషించుచు భీముడు
యెంతెంతో ధీరుడంచు యేర్పడ మదిలో
యెంతయు బోరను దలపడి
వింతగ నొక కోల చేత విగతుం జేయన్

క. సుతు డని గూలుట వినినా
అతి ధీరుడు మాననీయ అంగాధీశుం
డ్మతి బోయిన వాడయ్యును

అతి రుద్రత అస్త్రధార లాపక కురిసెన్

క. వేనకు మిక్కిలి శాస్త్రవు
లేనాడును యెరుగ నటుల యెంతయు కినుకన్
భూనాయక సుత సేనల
మానితమౌ కోప కలన మట్టిన గలపెన్

వ. మరియును పాంచాల బలదుల కండగా వచ్చిన దృష్టద్యుమ్న శిఖండి సాత్యకి నకుల సహదేవ ద్రౌపదేయ కేకయ మత్స్య పాండ్య కాశ కౌసల వీరవ్రాతములనభీమ పురస్సరముగా వచ్చిన బహుళ బంధుల జనమ్ములను ధరణీ ధరమ్ముపై గురియు మహా మహిమోధృత వాయు వారి ధారాపాత సందోహముగా అమ్ములవాన గురియించుచు పాండవ సేనా పటలమ్ముల అల్లకల్లోలము గావించుటయును, మరియొక ప్రక్క కృపాశ్వద్ధామలు గాంధారేయ బలగంబులతో గూడి ధర్మరాజుం బట్ట ప్రయత్నించుటయును, కర్ణుండు–

ఆ. చిత్ర చాప ముక్త శితబాణ ధారచే
పాండు రాజ తనయ బాణ తతుల
కిందు గాగ మిగుల కార్పణ్యుడై యెంతొ
ధర్మరాజు జుట్టి మర్మ మేర్చి

కర్ణుడు, ధర్మరాజు మనమును నొప్పించుట

క. ధర్మజ భీముని సేనలు
నిర్మలు నా శూర సేను నీతియ దొరగిన్
ధర్మేతరులై జంపుట
ధర్మం బని పల్క నౌదె ధర్మాధర్మా!

క. లేతిని నీతిని దొరగిన
నేతల నీవంటి పెద్ద నీతుల దొరలన్
పాతర వేయడె దైవము
నీ తోడను బోరు కంటె నిలచుట లెస్సొ

క. ఓడిన వారల తోడను
వీడియు రణభూమి దొరగి వీకొని రావన్

పాడియె నా బోటి కగునె
ఓడిన గెల్చిన నిలబడు యోధుడవౌదే

క. క్షాత్రము నీలో లే దే
మాత్రము యిసుమంతయేని మహనీయ గుణా
పాత్రుడ వేదాధ్యాయన
క్షత్రియ నిను జంపబోను గార్ధవసింహా

వ. అని పల్కుచు కుంతి మా తల్లి కిచ్చిన మాట మనంబున మెదల నయ్యుధిష్ఠిరు కెడమై పాండవసేనలం బరిమార్చ నేగుటయును, లజ్జావమాన మానసుండై ధర్మరాజు ఆ క్షేత్రమును వీడి చనుటయు నా–

క. కురు పాండవ బలగమ్ములు
శరచాపన ధరు లనేక శస్త్రాయుధులై
దురితోద్రేకత బోరుచు
తురగ రథాధిపులు వేలు ద్రుళ్ళిరి ధరణిన్

క. నరుడా కర్ణుని దాకుచు
శరధారల ముంచి దేల్చి సమరావనినిన్
కురు యూథమ్ము లనేకుల
పరలోకపు గతుల కనిపె పరవశు డగుచున్

వ. సౌబల గాంధార యవన కాంభోజ సేనా నివహంబుల నెల్ల లెక్క గొనక దుర్వార అశని పాత అస్త్ర ధారల గురియుచు–

క. మురహరి సారథ్యమున
కరిపుర రాజేంద్రు కర్ణు గణుతింపకనే
యిరు కేలను శరము లిడుచు
కురుకుల దురితాపహార గోరణ మణచిన్

వ. అయినను ఆ పార్ధ సారధుల విజృంభణమును లెక్క గొనక–

క. రాధా తనయుం డంతట
భూధవుడా సుబల తేజు బోధితు డగుచున్

సాధించను పాండు సుతుల
బాధిలి తన మనములోన భార్గవు దలచిన్

క. నరసింహాస్త్రము వదలుచు
నరసింహా నీదు మహిమ నయమున గననీ
నరహరి లిర్వురు తలగగ
పరిపంథుల చిత్తు జేయు పాపము తొలగున్

వ. అని మనమున చింత జేయ నపుడాకాశము వెల్గు లీన్చు–

క. అరయుము కర్ణా! నర హరి
లిరువురు నేనే మనమున యెరుగగ లవీ
నర నారాయణ రూపుల
వర జనితుడ సూర్యదేవ వరదుడ వయ్యున్

వ. అనవిన నా కర్ణు డపుడు అరదము డిగ్గిన్ ఆకశ వీధుల జూచుచు కేల్మోగిచి నరహరి రూపా భార్గవ రామా కృష్ణా అని మనంబున–

క. వర వీరుడ వర జనితుడ
కురు రాజుకు మాట యిస్తి కోవిద బుద్ధిన్
తిరముగ నిల్చియు బోరుదు
సరి సరి యేమైన గాని సజ్జను నౌచున్

సీ. కదనాఢ్యు భార్గవు ఘన శిష్యు నన్నట్టి
మిన్నంది ఘనకీర్తి మింటి కెగయ
ఉత్తమ క్షత్రియ సత్తువ జూపుచు
ఉరుతరమౌ చాప యుక్తి దనర
పాండు రాజ తనయ భారత వీరుల
పోటు గావించి నా దీటు ధనత
వీరాగ్రగణ్యత పోరాడి జయవిధి
నమ్మిన కురురాజ్కు నయము గూర్ప

తే. శల్య సారథ్యునై గూడ చెలగి మిగుల

వీర విక్రము సల్పియుం ధీర శూర
దాన కర్ణుండు సురరాజ్కు ధరణి యందు
కామితార్థుండు నా నుర్వి కర్ణు డనగ

సీ. దిక్తటి మార్మోగ దివ్యాస్త్ర సంపుటిం
అర్జునాధ్యుని ధాటి అవల బార
పవన ఆగ్నేయాది పటుతరాస్త్రాలచే
మింట మంటలు రేపి మించి చెలగి
ద్రుపద తనయు డాది ద్రౌపదేయుల కెల్ల
భీకర సింహుడై భీతి గొల్పి
విజయ సన్నిభు లెల్ల దిగ్భ్రాంతులై జూడ
దీప్తి కాంతులు జిమ్మి దీప్తు డౌచు

తే. చెలగు చున్నాడు కద యెన్న చేవ దనరి
క్రీడి అస్త్రాల నన్నింటి క్రిందు పరచి
పాండవేయుల బాణాల పగుల దన్ను
కర్ణు డెంతటి ఘనుడయో కదన భూమి

క. లెక్కగొన డొక్కనిం తను
ఉక్కుమెయిం బోరు మిగుల ఊర్జిత బలుడై
మిక్కుటమౌ రిపు సేనల
ధిక్కారుడు కర్ణు డెంతొ ధీరుం డనగాన్

తే. భీమసేనునిచే నున్న భీమ గదను
ముప్పదాస్త్రుల ద్రుళ్ళించి మోహరించి
ధర్మజానుజు లెల్లరు దడలు గొనగ
వింటి కెడమీని అస్త్రాల విరగ జిమ్మి

తే. కర్ణు చాలన మోర్వకం గర్వు డగుచు
ద్రుపద రాజేంద్ర తనయుండు దుర్దముండు
ఔర యీ కర్ణు నెట్టైన ఆప వలయు
అనుచు పాంచాల బలగాల నడిపి వేగ

తే. అగ్ని హెూమాగ్ని స్థోముడై అస్త్ర మంటి
వాయు వాగ్నుల జల్లార్చె వారి గురిపి
వరుణ ఇంద్రాగ్ని సురవరుల్ వహ్వా యనగ
కామితాస్త్రుడు ద్రుపసూన్డు ఘను డనంగ

వ. అత్తరి వాయు నందనుడు తన వింటి నంటి–

భీముడు కర్ణుని నాల్క గోయ నేగుట

తే. భీకరస్త్రాలు గురియుచుం భీషణుండు
కర్ణు పై దూకి శల్యుని ఘన శరాళి
అరద చక్రాల నన్నింటి నట్టె ద్రుంచి
కర్ణు దూలించి మూర్ఛితు గాగ జేసి

వ. అన్న ధర్మజు నన్నట్టి ఆ నాల్క నట్టె పట్టి–

తే. దునుమ నెంచుచు దూకంగ దుష్టు డనుచు
శల్యు డప్పుడు వారించి చాలు చాలు
వశత గోల్పోయి నున్నట్టి వాడు యితడు
అర్జునానుజుచే జావనైన వాడు

వ. వీనిని నీవిట్లు జంపరాదు.

తే. దునుమ నాల్కది యీతండు దూలి జచ్చు
అనగ నప్పుడు భీముండు అవల జొచ్చి
మించిపోయిన దేమిలే మిగల నైన
క్రూర జన్ముల కురువులం గూలజేతు

తే. ననుచు జూచుచు శల్యునిం అనిల సుతుడు
మంచి మాటది పల్కితో మామ నీదు
మాట మన్నింతు మాదైన మనసు తోడ
కౌరవేంద్రుని పక్షాన కావ కర్ణు

భీముడు శ్రుతవర్మాది కురు కుమారుల పెక్కండ్ర జంపుట

వ. అంత శల్యుండు సంతసిల్లి మూర్ఛితుండైన కర్ణుని అరదమును తొలగించి చనుటయు, బాధితుండైన రాధేయుం కనుగొన సుయోధనుండు శృతవర్మాది కుమారుల నంపుటయు, వారు పటుతర వేగాగతులై అక్కౌంతేయుం జుట్టుముట్టి వివిధములౌ ఖడ్గ బాణాయుధ శస్త్ర ధరు లగుచు నిలువరించిన భీమసేనుం డొక్కండును వారల నెదుర్కొని బహు బాణాహతి శస్త్ర పరంపరల నిగిడించుచు వారల తోడై వచ్చిన యిన్నూట నలుబది వీరరధ రధిక చతురంగ బలిదుల గిలుకు మార్చి కృతవర్మ శిరంబు తన కరవాలంబున ద్రుళ్ళించిన, అది వినువీధింకనుమరుగై చనుటయును మరియు తన తీవ్ర ఖడ్గ ధారలచే వికటన ముని సుగాత్రులం గూల్చి నందోప నందనుల ఒక్క పెట్టున నుక్కడగించుటయును సైన్యంబును చిందర వందర గావించు నవసరంబున దెప్పిరి గొని కర్ణుండు మరల యుద్ధభూమిని జేరుటయు.

సంశప్తక గణమ్ములు అర్జునునిపై కెగయుట

క. తనవారలు సంశప్తకు
లనివారణ సేన తోడ అర్జును కెదురై
అనిలాత్మజు పై కెగయుచు
తన రాకను జూచి వారు తలకొని వేగన్

క. ఇరుగడ సేనలు వరుసన
తరిగొని బాణాల వృష్టి తడయక నెరపిన్
కురు పాండవ యూధమ్ములు
పరిపరిగా పోరి రెంతొ పటుతర ముష్ఠిన్

క. ఆయత శరములు వరుసన
నా యను ఆ శల్య కర్ణ నాయక తతిపై
నా యను నా పార్ధ రధుడు
రోయుచు నారాజ తతుల రూపడగించన్

క. కర్ణుం డంతట చెలగెను

నిర్ణీతపు అస్త్ర చాల్న నియతోద్ధతుడై
నిర్జింపను శక్య మవదు
కర్ణుని ఆ రాజసమ్ము ఘనుడా ఫణికిన్

వ. అంతట సాత్యకీ భీమాది రధులు సారధ యుతులై పార్ధుకు తోడై రావం కురుపతి సేనా గజాశ్వ ఆయుధ చయముల నెల్లం గ్రీష్మ కాల మధ్యందిన భాను తీక్ష్ణతం మండించుచు కాలు బలంబులం మడియించుచు శకుని యోధము పంచ శత రధులు రభసంబున పాంచాల యోధ బల సహితుండైన పాండవ మధ్యముని దాక, వాడు వారల సూత కేతు రధాశ్వ సమేతమ్ముగా వాడి శరజాల వేగమున దూదిపింజియల వలె దూలనేయుటయును, యవన దేశీయ కురు ప్రభ లగు ద్వి సహస్ర ఆశ్విక గణముల చివ్వటిల్ల కార్చిచ్చు వెదురుటడవిం దహించు పెటపెటా రావ మ్ముల చందమ్మున దూలించుటయును, రాధేయుండు పాండవాగ్రజునితో దలపడి పోదు సల్పుట యును–

క. సంశప్తక గోపాల్గణ
వంశీయులు నారు వేలు భండనకర వి
ధ్వంశోద్భవ దేవాసుర
అంశజులా పార్ధ నోర్చు అనితర సాధ్యున్

క. పుడమిని బుట్టిన వారలు
కడువడి తలపడియు పార్ధ కార్ముక హస్తున్
సుడివిడి స్రుక్కం జేయుచు
గడకొని యెదురౌచు నిలచి ఘనులై బోరన్

క. దడి జుట్టి బట్ట నెగయుచు
కడు విజృంభణము నెరపి కర్ణుని మించిన్
కడు నేర్పరు లౌచు చెలగి
పడి దూలియు నేల కొరిగి బహుళాస్త్ర ధరుల్

వ. నిగ్రహించ నేరక పార్ధుని గాండీవ ముక్త దివ్యాస్త్రముల ముందు మోకరిల్లిన వారగుట యును మరియు–

క. దరియం లేక సుశర్మయు
గురు కృప సౌబలుల సేన గోముఖ్వా్య ఘ్రుల్

హరి వారణ భవుడా
అర్జును దరిదాపుల కేగ లేక దయనీయులునై

క. వెనుకంజ వేసి యొదుగుచు
అని నిల్వని వారి తోడ ఆవహ మేలా
అని పార్ధుడు సారధియును
కనిపెట్టుచు చూచుచుండ్రి ఘనులా కురులన్

క. దృష్టద్యుమ్నుడు దాకుచు
నిష్టుల సంశప్తక గణనీయు లని ని
కృష్టుల కృతవర్మాదుల
అష్ట దశాధిపు లనేకు లవనిని గూల్పన్

వ. కృపాచార్యుండు నురవడించి ద్రుపద పాంచాల సుకేతు సేనావాహినిం గల–

క. అరదపు కరులను సారధి
తురగాధిప పాండ్వ సేన్ల దూలగ జేయన్
దురితోపద్రవుడై కడు
ధరణీశుల కురుల సేన్ల ద్రుపదుడు గూల్చన్

క. ఆతని అనుజ సుకేతుడు
యేతరుడై చెలగుచుండ యెంతయు కినిసిన్
భీతిల వలదని కౌరవ
నేతల నల జూచి కృపుడు నేనని నిలచిన్

కృపుడు సుకేత పాంచాల కుమారుల జంపుట

తే. తనకు నెడ జొచ్చి ఆ సుకేతనుడు చెలగ
ద్రుపద తనయుండు అల్లన దొలగ నంత
కృప సుకేతుల మధ్యనే చెలగె రణము
చతుర రణరంగ సేనల సాయకముల

వ. అంతియే కాక ప్రాణాలను లెక్కగొనని వీరవరులు–

క. హస్తి రథాధిప తురగులు
విస్తారము యినుమడించి వివిధోజ్వలురై
శస్త్రాయుధ గద సేనలు
దుస్తరులై పోరి యపుడు దూలిరి నేలన్

క. కృపుడు సుకేతను లిరివురు
విపులాయుధ పాణు లగుచు వీరోచితులై
అపురూప రణోత్సాహులు
విపులాటవి గాల్చు అగ్ని విధమై చెలగిన్

క. ఒండొరు దాకుచు రణమున
ఖండించుకు సరి సమాన కార్ముక హస్తుల్
మండించుకు కోపాగ్నులు
దండి మగలనంగ బోరు తరుణా న్కృపుచే

క. సంధింప బడిన అలుగుల
సంధాయక మంట లెగసి సమరము లోనన్
అంధత్వము అలము కొనగ
పాంధత కరవై సుకేతు బాధిలి గూలెన్

వ. అటుల నా సుకేతు డవనికి డ్రెళ్ళుటయును. అతనితోపాటు ఆ పాంచాలు రనేకులు మడియుటయును. ఆ ద్రుపదు మూకలు రెట్టించి కృపాది కురువుల పైనను కృతవర్మ సేనల పైనను విచ్చుకత్తులతో పోరాడుచు విశిఖ శరంబుల నొప్పించుచుండ నా శారద్వత అతిరథుండు ఆ పాంచాల వరుల సూతకేతు హయ స్యందన సహితముగా పాండవు చతురంగ వాహినుల చెల్లా చెదరు చేయుచు తన వాడి శరంబుల నిగుళింప–

క. కృతవర్మం దాకి ఘనుడు
అతి రౌద్రత ద్రుపద సూను డతి కోపమునన్
ధృతి నెగడుచు బాణ రుచుల
మితిమీరెడు కృపుని పైకి మిక్కిలి యెగసిన్

క. ఘన దంతావళముల గూ

ల్చిన ఘను నా కృత వర్మ జీల్చియు సేనన్
మునుమున గూల్చెను ధర్మజు
డని పెక్కురు కురుల వీర అవనీ పతులన్

క. కవలును ద్రౌపది తనయులు
అవనీపతి కురుకులాఖ్య అరివీరులతో
భవదీయులతో బోరిరి
అవనీ రాజ్యము కొరకు అవధులు మీరిన్

క. భీమాగ్ని శిఖల మించుచు
హెూమాగ్ని అస్త్ర శిఖల నోహెూ యనగా
యేమా యీ కురు గురు సుత
రామోధృతి పరశురాస్త్ర రాముని మించిన్

సీ. పాండు రాజ తనయు పార్థుని కృష్ణుని
లెక్కగొనక నాజి ధిక్కరించి
బహు ఘనాస్త్ర తతుల బాధిల జేయుత
ధర్మరాజు మదిని తడయు గదుర
క్షత్రియోచిత విద్య ధాత్రీ సురేంద్రు డా
అర్జునాఖ్యుని బంధ మట్టె మరచి
తండ్రిన మించిన ధర్మార్థ విదుడౌచు
కూటికి కాదంచు ధాటి పల్కి

తే. ఇప్పు డీ రీతి కురురాజు దిట్ట పరచ
ఆజి నిల్చియు బోరుటీ ఆప్తి జూడ
ఆర్య ధర్మంబు దలపకీ అవనిసురుడు
ఇంద్రజాలము కాదొకో యెవ్వ డెరుగు
విప్ర వినోద విద్యయా విష్ణు మాయొ?
దెలియ లేకున్న నున్నాడ దేవ దేవ

వ. అని యెల్లరుం పాండవ మధ్యమునితో పాటు–

తే. ఎవ్వ రేభంగి నొడ్డినం యీసడించి

చివ్వటిల్లక ములుకోల చెలగి అలుగు
ఎన్ని తెరగుల నా నొద్ద నన్ని విధము
తిప్పి కొట్టుచు నున్నాడు దెప్పి నటుల

తే. అంత డతనికి ద్రుపసూను డడ్డు పడుచు
తండ్రిపై పగగొన్న యా ధరణి సురుని
యెట్టు లైనను దిగదీసి మట్టు పెట్ట
చూచుచుండంగ గురుసుతుం జుట్టి పార్థ

తే. వాడి తూపుల నిగుడించి వరుస దవిలి
వాసవాస్త్రము కీలింప భాసురాగ్ని
బ్రహ్మ కులదీపు నస్త్రాల వహ్ని నార్చి
సావధానత నెలకొల్ప సమయపరచ

తే. అంతట ద్రుపసూన్డు కురు సేన నడ్డగించి
ఉరవడించుచు కురురాజు నురుతరాస్త్ర
శస్త్ర సంపాత వృష్టిచే దుస్తరంబ
వెంట నంటుచు నెంతయుం వేసడింప

వ. అక్కురుసార్వభౌమ సుయోధనుండు–

తే. ప్రతిఘటించుచు ద్రుపసూన్ను పదియు నైదు
ఘనతరాస్త్రుల నురముపై గంటు లొత్త
పటిమ జూపుచు తనదైన బాహు బలత
అరథి సారథి గుఱ్ఱాల నలమటించ

తే. ప్రబల పాంచాల యోధాగ్ర భటచయమ్ము
ముందు వెన్కల సైన్యాల మోహరించి
కురుకులేంద్రుని బలగాల కూలనేయ్చు
పరశురామాస్త్ర ఖడ్గాల బాహు బలత

దృష్టద్యుమ్నుడు దుర్యోధనుని దాకి విరథుం జేయుట

తే. పెనగు లాడియు కురుసేన బీరువోక

ఖడ్గ కార్ముక అస్త్రాది ఘనత జూప
దుర్దముండైన ద్రుపసూన్డు దూలనేసె
దురిత దుర్యోధనాదుని తురగ రధము

తే. మూడు ముక్కలు గావించి ముదము తోడ
పరవశించుచు చెలరేగ పాండ్వ యశము
భీమ పార్ధులు తలకొనిం బీకరాస్త్ర
శస్త్ర ధారలు కురిపించి చాల చెలగ

వ. అపుడు వారల కడ్డుపడుచు అశ్వద్ధామ తన అరదమ్మున కురురాజ సింహుని యెక్కించుకొని అర్జునుని బేర్కొని తన సేనలం బురిగొల్పుకొని పార్ధసారధుల రధమున కెదురు నిలచి.

అశ్వద్ధామ అర్జునుల యుద్ధము

తే. చూడు మర్జునా! యీ అస్త్ర చోద్య మెంతొ
అంచు ధన్వంటి దివ్యాస్త్ర మేయ మింట
కంటి మిరమిట్లు గొలపనా కాంతి గాంచి
విభ్రమమ్మొంది విజయుండు విబుధ పొగడ

తే. ఒంటి మంటలు చెలరేగ నొక్క అస్త్ర
మంటి దుమ్ము దూలగ గ్రుచ్చె మహిని జీల్చు క
వేడి గాలులు యెగయ నా వేద్న పెరిగి
క్రుంగ జెసెను కురు కర్ణ క్రుద్ధు లౌగ

క. దివ్యాస్త్ర శస్త్ర ధారుడా
దివ్యోత్తము ఇంద్ర సూను దీప్తుని తోడన్
దివ్యుం డాదిత్య వరద
దివ్యాస్త్రుల కర్ణు డొడ్డి దివిజులు మెచ్చున్

క. భూతములా పంచకమును
ఆతతమై చెలగు నటుల అస్త్రాయుధులై
పాతాళము పెల్లుబుకగ
భూతలమది క్రుంగు నటుల బోరుచు తమలోన్

వ. భుజబల వీర విక్రమ సములై దుర్యోధన దృష్టద్యుమ్నులు పోరు చందమున భీష్మ ద్రోణుల యందును జూడ మిట్టి లాఘవ పరాక్రమము లన తొల్లి రామాయణ కాలమున వానరేంద్రులా వాలి సుగ్రీవుల భీకర యుద్ధోన్మత్తతను రూపరించుకు మహా మహిమాన్విత దివ్యదత్త శస్త్రాస్త్రము లు నిగుడించుకొనుచు దమలో నా గురు సుత శిష్యు లిరువురును–

క. జయమది తమదే ననుచును
జయ విజయుల భాతి మిత్ర జయవిదు లగుచున్
జయ జయ నాదము లెగయగ
జయతోత్సాహులును అగుచు జనములు పొగడన్

వ. ఆ సమర సమయమ్మున –

క. సురరాజ సుతుని అలుగుల
తరమెచ్చుగ తానుగూడ తలపడి పార్థున్
వరవీరాస్త్రుల దెగడుచు
కురు రాజులు తన్ను మెచ్చ గురుసుతు డొప్పెన్

వ. అప్పుడు కృష్ణుండు తన మనంబున–

క. విస్మయ మొందుచు పార్థా!
అస్మదుడీ గురు సుతుండు అనుచుం దలతో
కశ్మల మానసు వౌతో
భస్మీ భూతమ్ము జేతు భవముల ననుచున్

క. మును నీ యాడిన మాటలు
చనెనే గాలికిని దూలి జగతులు బొగడన్
మునుపటి నీ సాహస మది
అని జూపగ లేక నునికి అవసరమేమో?

క. తెలియగ లేకుంటి నిజము
అలసత ఒడమెన మనమున ఆంతర్యమునన్
తలచెదొ వేమో నిజమది
అలమట గురు సుతుని గెల్వ నను నీ భయమా

క. అని పల్కగ విన విని యా

అనిలాత్మజ సోదరుండు అర్జును డాడెన్
వెనుకాడుట అను మాటది
మనమున నే దల్ప నెపుడు మత్పర కృష్ణా!

క. మనమున సఖ్యత ఒడమగ
వెనుకాడితి నంతె కాని విముఖుడ నౌదే
అని జీల్తు భూసురాస్త్రుల
తనువది ఘన రక్త సిక్త ధారలు దొరయన్

క. అనునంతట తను వొరయగ
అని గురిసిన గురుసుతాస్త్రు లన్నిటి గూల్చిన్
తను గుప్పెను బాణ శతము
ఘన అస్త్రుడు అర్జునుండు గాండివ మంటిన్

సీ. తూణీర బాణాల దుర్వారుడై పర్వి
సంగర రంగాన సాహసుండు
పదులు వందలు వేలు బహుళాస్త్ర తతి గుప్పి
అరి వీర భట సేన నణగ ద్రొక్కి
గజాశ్వ రథ సేన్ల గణితింప కింతయున్
కురురాజు మనమున క్రుద్ధు డౌగ
గురు సుతాదుల నెల్ల గుది గుప్పి వరుసన
అభిమతాస్త్రుల గుప్పి అలమటించి

తే. భల్ల ఖడ్గాది ఆయుధాల్ నెల్ల దూల్చి
దుడుకు జూపెడు నృపరాశి దూలదన్ని
ఒక్క అడుగైన రానిక ధిక్కరించి
ఉక్కు మిక్కిలి తనదైన నుక్కు జూపి

వ. వచ్చు నా పార్థ సారథి పెంపున రణోత్సేకుండు భీభత్సుండు అశ్వద్ధామని కెదురై–

సీ. తనుత్రాణ తొడవులు దునియలుగా జీల్చి
రణ భూమి విరజిమ్మి రాలి పడగ
ముఖ నేత్ర పటలాలు మసి మాడ జేయుచు

ధూమాగ్ని బాణాల దుడుకు జూపి
రత్న శోభితమౌ రాణించు కవచాలు
విధ్వంసమై నేల విరిగి పడగ
శిరస్త్రాణ భరణాలు చెదురుగా విరజిమ్మి
మూల మూలల కెగిసి దూలి పడగ
తే. అంగ భూపాల కౌరవ్యు సంగతేర్చి
గురు సుతాస్త్రము లుర్వి గూల్చి వరుస
సంగరోద్ధతి జూపి నిస్సంగు డౌచు
భీతి లేకను ఆజి భీభత్సు డెంతొ

దండధారుండను రాజు భీభత్సుతో బోరి జచ్చుట

వ. ఆ భీభత్సముం జూచి కురురాజ మిత్ర మండలి లోని దండధారుండను నృపసేనుండు వేదండ తండమ్ముతో విజృంభించి–

సీ. ఉద్దండ పిండుడై కురు గజ తండముల్
పాండవ వ్రాతము పరుగు లిడగ
చండ ప్రచండుడై చెండాడి రణభూమి
భీకరోద్ధతి జూప భీమ పార్థు
కండ దండగ నిల్చునా ద్రుపద మాత్యుల
నాభీల సేనలం అణగ ద్రొక్కి
గజ ఘోమక్రతుల్ బర్వి గర్వోన్నతుండౌచు
కవ్వడి నురుమాడ్చు గర్వు డగుచు
తే. ఉరుతరాస్త్రాలు నిగుడింప యోర్వ కతని
తరము దించను గాండీవ ధన్వు డెగసి
అంప వానలు గురిపించి అస్త్ర శస్త్ర
విజయ దుందుభి మ్రోయింప విజయు జూచి
తే. దండ ధారుడు రెట్టించి ధన్వు బట్ట
కూల దన్నెను పార్థుండు తుంపు లవగ

సేన లన్నింటి బరిమార్చి చెలగి చెండి
దండ ధారుని తల ద్రుంచె ధరణి బడగ

క. దిగ్గజ యోధుడు యొరుగగ
వెగ్గలమై నీరసించి వీగుచు యోధుల్
సిగ్గిలి యరును కెదురై
నెగ్గుకు రాలేక ముందుక్కు నీరసు లగుటన్

క. వెల వెల బోవుచు కౌరవ
విలసన మది క్రుంగి తరిగి వేసటు లగుచున్
అలనా సంశప్తకులును
చలముడిగిరి సాహసింప్క చెలగను మరలన్

వ. అంతనా కృపాశ్వద్ధామ లిర్వురును మిగిలిన ఆ దండధారు సైన్యముల బురిగొల్పు కొని, పాండు రాజు తనయులకై బోరం వచ్చు పాండ్య మలయధ్వజుడను వానితో తలపడియిరు ప్రక్క ల నురవడించి కురుకులాధీశు సతురంగ సేనా నివహంబులు తోడు రా రణోత్సాహు లగుచు అందరును–

క. ఇచ్చుమెయిం రణధీరుల
విచ్చుల విడి సంచరించు వీరుల మనుచున్
జొచ్చియు అని ద్రుంచుకు
చచ్చుట యది కీర్తి కాదె సాహస రిపుకున్

మలయధ్వజ పాండ్యుడు అశ్వద్ధామచే నిహతుండ డగుట

వ. పాండవాభ్యుదయ శీలుడా పాండ్య రాజు మలయ మారుత వీచికా పవన మటుల అల్ల నల్లన వీతెంచి ఆ మలయధ్వజుండు–

సీ. మలయుచు చెలరేగి మారణాగ్నులు రేగ
తలపడి గురుసూను దళము తోడ
విలయ తాండవ వీర విజృంభణుండౌచు
కృపుని సేనల నెల్ల కలచి పర్వ

బల్లె మీటెయు గదా బహువిధాస్త్రాలతో
పాండవ వ్రాతాల బార ద్రోల
చతురంగ సేనతో చెలరేగి నెంతయు
రణవీర శూర భారధ్వజుండు

తే. దుర్నయోద్ధతి చెలరేగి దురిత యశుడు
పాండ్య మలయ ధ్వజేంద్రుని బాణ తతుల
విరచి దూలించె ఆకాశ వీధి కెగయ
అమరు లెల్లరు బొగడనా అవని సురుని

వ. అరస్త్ర విద్యా పాటవమున కబ్బుర పడుచు ధర్మ రాజాదు లెల్లరు కొంత వికల మనస్కు లగుటయును, భీముడా మలయధ్వజునకు తోడై కురురాజ సైన్యములపైకి దూకుటయును.ఇటుల ఖడ్గాస్త్ర గదాయుధ యుద్ధమ్ములు యిరువాగుల మధ్యను చెలరేగుటయు–

క. గురు సుత ముఖముగ పాండ్యుడు
అరి భీకరు లౌచు చెలగ ఆహవ కేళిన్
గురు సుతు బాణాస్త్ర మొకటి
దురిమెను మలయ ధ్వజాశ్య దునియలు గాగన్

వ. అటుల మలయధ్వజ పాండుడు నిహతుం డగుటయును కృపాశ్వద్ధామాదులు పెల్లుబికి ధర్మరాజు దెసగా విజృంభించుటయును–

కర్ణుడు పాంచాల సైన్యముల దైన్యము నొందించుట

–పాంచాల సైన్యముల కడ్డుపడుచు కర్ణుడు విపులాస్త్ర ధారలచే పాంచాల దృష్టద్యుమ్ను దాకుచు రథ చక్రకేతు టెక్కెమ్ముల ఖండించుచు సారధులపై నురవడించుచు కళ్ళెపు త్రాళ్ళచే సడలింప జేయుచు వింటి కెడమీని అంపవానలు గురియుచు ఘన ఖడ్గ తోమరాయుధముల దెగనేయుచు విక్రముడై సూతనందనుడు పాంచాలుర కళవళింప జేయుటయును, ద్యుమ్నుండు వాయువ్యాస్త్ర ము నేసి సూత నందనుని శరధారల నన్నింటిని దిశామధ్యముననే దూలించుచు భీమాభిరణోత్సా హు డగుచు చెలరేగి గురుపుత్రుని చేతి వింటిని రెండుగాదునుముటయును. కుపితుండై ఆ ద్రౌణీ వేరొక దండముం గొని క్రోధాయుధ చిత్తుండై–

క. తురగ స్యందన కేతన

పరివారాదులను గూల్చి భాసురు డగుచున్
అరి భీకర ద్యుమ్న శరము
దురుమాడుచు ద్రుపద సేన్ల దూయుచు నెగడిన్

వ. ఆ పాంచాల ద్రుపద సూనుండును కర్ణుని కెదురు నిలిచి అరి భయంకరుడౌచు కౄర నారాసంబులు విరజిమ్ముచు శక్తికి మించుచు పోరాడుటం జూచిన శౌరి సవ్యసాచితోధృష్టద్యు మ్నుండు గురుపుత్రు బారింబడియెడు గా దోపు ననుటయును. ఆ దిక్కుం జూచుచు నర్జునుండు వాని కడ్డు పడుచు గురు సుతుం దాకుటయును, సహదేవుండు ద్యుమ్నునితన రథంబున దిగిచి కొని జనుటయును–

క. అర్జును జూచుచు కర్ణుడు
దుర్జయ తా రమ్మటంచు దూకిన వానిన్
నిర్జరు లందరు పొగడగ
అర్జునుడా ద్రౌణి దెగువ నణచుచు చెలగిన్

క. తోడుగ వచ్చిన శస్త్రకు
లాడెడు మాటలకు కినిసి అర్జును డదె ఆ
కూడిన సంశప్తక గణ
పోడిమి దిరుగంగ అస్త్ర పూనిక చెలగెన్

క. మరియును కర్ణుడు గురుసుత
పరిపంథుల మాట కెగసి పార్థుం డంతన్
విరియం జేయుచు అలుగుల
కురువుల ఆ సేనలన్ని కూలగ జేయన్

దుర్యోధన భీమసేనుల యద్ధము

వ. దుర్యోధన భీమసేనులు తలపడి తమతమ సేనలం బురిగొల్పుకొని–

చ. బహుబల బాహు విక్రములు భండన వీరులు యుద్ధభూమిలో
సహచర యోధు లెల్లరును సాహస మెంతన సంగరోద్ధతిన్
"అహ" యన జూచు వార లల అస్త్రము లంటియు వీర శూరతన్
బహువిధ యోద్ధతిం చెలగి భార్గవు రాముల మించి యెంచనై

వ.	పరి స్పర్ధ మాన మానస శూరులై ఉత్కంఠ రేకెత్త –

క.	గదలం ఆయుధ తతులం
	వదలక పోరాడి రెంతొ భయమది లేకన్
	ముదమందగ జగతి జనులు
	మదమత్తులు విక్రమించి మహితోద్ధతులై

క.	కండలు కదుములు గట్టియు
	పిండై నెత్తురులు జిమ్మ భీతియు లేకన్
	దండి మదోన్మత్తు లగుచు
	గుండె లవియంగ బోర్రి కురునృప భీముల్

వ.	అటుల చెలగుచు నా కర్ణు రెండవ నాటి సాయంసంధ్యాసమయ భారత సంకుల సంగ్రామ సమయమ్మున యిరుగడ మొగ్గర యోధాను యోధు లెల్లరు తమ తమ యోధకుం దగు వారల బురస్కరించుకొని చతుర్విధ సేనాయుధులరు పెంపు గదుర క్రిందు మీదుగా ఉత్కంఠ భర భరిత మానసులగుచు ఉరవడించుకు–

క.	తమదే గెలుపన చెలగుచు
	సమరోద్ధతి పొంగి పొర్ల సమయోచితులై
	భ్రమయుచు మురియుచు మదిలో
	సమరాంగణులొచు శత్రు సమయుచు రావన్

క.	నేటి నృపవరుల్ వేలుగ
	దీటుగ అస్త్రమ్ము లొలిపి దీనత గాకన్
	పాటవ యుక్తిం తమతమ
	ధాటిం జూపించి మించి ధరణికి రాలన్

అర్జున అశ్వద్ధామల మధ్య మహా సంగ్రామము

క.	అర్జున అశ్వద్ధామలు
	పర్జన్యాస్త్రముల నంటి పటుతర యుక్తుల్
	నిర్జరులే భీతిల్లగ
	దుర్జయులై పోరి రెంతొ దురితాప హరుల్

వ. తమకమ్మున ఉచితానుచిత విచక్షత విస్మరించి ఉద్రేక జయోత్సేకులై–

క. ఆగ్నేయాస్త్రము లంటుచు
దింగ్నాయక గణము లదర తేజస్ఫురతన్
వాగ్ని యమ మంత్ర దక్షులు
అగ్నులు చెలరేప జగతు లలజడి గొనగాన్

వ. వలదని వారించుచు వసుదేవ నందనుడు.

క. వరుణాస్త్రమునం వర్షము
కురియింపుమ కుంతి పుత్ర కూడదు అగ్నుల్
కురియింపంగా న విను
కరుణాళుడు ఇంద్ర సముడ కావవె జనులన్

క. అను నంతనె వరుణాస్త్రము
మనమున మంత్రించి వదలె మాధవు నాజ్ఞన్
తనియుచు వానది గురిసెను
జను లెల్లరు వరుణు బొగడ చయ్యన జగతిన్

క. అది గని వదలక పెల్లుగ
పదిపదులౌ బాణ రుచుల పార్థుని కృష్ణున్
విదితమ్మగు దివ్యాస్త్రుల
ముదితుండై కర్ణు డేయ మోసము అనుచున్

క. సంధించుచు ఇంద్రాస్త్రము
ఏంద్రా నీ లావనంచు ఏతరు డగుచున్
ఇంద్ర సుత పార్థు డేసెను
రంధిం పరిమార్చ నెంచి రాధాసుతుపై

క. ఇంద్రాస్త్రము పై కెగయదు
ఇంద్రాస్త్రము వేరొకండు యేకము గావన్
సంద్రమ్మును ద్రచ్చు నపుడు
మంద్రాద్రియ మునిగి నటుల మహనీయంబై

వ.

అటుల నా గురు శిష్యు లిరువురును అనేకానేక మహనీయ శస్త్రాస్త్ర పారీణు లాయుధము లు ప్రయోగించు కొనుచు భీకరులై పోరు టదియ సూర్యాగ్నులు తమలో తాము కూడి పోరు న టుల భూమ్యాకాశ అంతరాళములు నిండి మండించ నగుట, ఉత్పాతమ్ముల పెల్లుబుకు నన, ము ల్లోకములును అల్ల కల్లోలముగా ప్రళయ భ్రాంతి కొట్టు మిట్టాడ–

క. దివ్యాస్త్ర సమర సంకుల
మవ్యాహత వృత్తి చెలగ నాద్యంతముగాన్
దివ్య త్రిభువన పాలురు
అవ్యయు నా అభవు కెరగి రభిమత సిద్ధిల్

వ. అట్టి ఘోరాహవ సమయమ్మున భీకరోద్దండు డగు భీమసేనుండు సమరాంగణ రణభూమి క్రిందు మీదులు చేయుచు ఉద్దండుడా దుర్యోధను సోదర దుశ్శాసనునితో ముష్టియుద్ధమునకుం దలపడుటయు,సాత్యకీ ప్రభృతులు అశ్వద్ధామ తోడను దుర్యోధనుడు ధర్మరాజు తోడను ద్రుపదా దులు శకుని మాగధుల తోడను ద్రౌపదేయులు కౌరవ కుమారుల తోడను మాద్రీ తనయులు కృ పాచార్యుని తోడను తక్కిన బలగము తమతమ సమోద్దండ యోధవరులతోడను చతురంగాయత యుద్ధ సన్నద్ధులై అరివీర భయంకరముగా శత్రు సంహార క్రియా కలాపముగా నురవడించి–

తే. చతుర గజ ఘోట్క రథ రమ్య సమరసేన
ఖడ్గ బల్లెము లాదిగా కరము బట్టి
ఉరుతరాస్త్రముల చాటించ్కు యుద్ధ గతుల
వీర సైనిక సంహార వీరు లగుచు

తే. అంగపతి నణతంచు నా అర్జునుండు
అర్జునాఖ్యుని దెగడ నా అంగపతియు
సంగరోత్సాహు లిర్వురు సమదు లనిన
హెచ్చు మీరెడు అస్త్రాల నుత్సహించ్కు

తే. ఉరుతరాస్త్రుల నొలయుచుం ఉరము జీల్చ
భీము దాకుచు దుశ్శాస్న భీకరాస్త్ర
శస్త్ర సంపాతు డగుచు నా సాత్వకుండు
ద్యుమ్ను దాకుచు గురు సుత ద్రౌణి రేగ

తే. ఖడ్గ గదలాది ఆయుధాల్ కడగి సేన
అంగ అంగాంగ విచ్ఛేద్న అవయవాలు
సంగరాంగణ రణభూమి నింగి కెగయ
దూలి వారెడు రక్తమ్ము ద్రుళ్ళ దిశల

తే. వక్కలాయెను అరదమ్ము లుక్కు సడలి
కరులు హరులును సైన్యాలు ఘనముగాను
అంగ విధిహీన మౌచును అవని గూలె
కర్ణ పార్థుల ఉద్రిక్త కలన భూమి

తే. కవలు గూల్చుచు వచ్చిరా కృపుని సేన
మీది కెగయుచు వచ్చుటం మీది చెలగి
కృపుడు గూల్చెను పాండవ ప్రపతి నంటి
భీతి గొల్పుచు నెంతయో ఖ్యాతి దనర

తే. మింటి కెగసెను రౌద్రమ్ము మోసులెత్తి
వెంట నంటుచు భీమునిం వీతు జేయ
ద్రుపద సేనలు హెూరెత్తి దూలి పడగ
అంగ భూపతి విరజిమ్మె నంపవాన

వ. ఇటుల నాకర్ణ రణరంగ సంవిధానమ్ము పాండవానీక సేనానివహ హృదయమ్ములభీతిగొల్ప

క. చనిరా ధర్మజు అనుజులు
అని నేలను కుదురు లేక ఆకుల హృదులై
పనిగొని రా తిరిగి మరల
అని వినుపగ సంజయుండు ఆ కురు నృపుతోన్

క. అనవిని కురుపతి సంజయ
విన దెల్పుదె మీది తెరగు వివరము కావన్
మనవారల తెగువ వినుప
మనసున కుత్సాహ మొదవె మరిమరి వినుపన్

అనునిది.

బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబాతనయు విరచిత

–: శ్రీమదాంధ్ర మహాభారత కర్ణ పర్వ ద్వితీయాశ్వాసము :–

శ్రీమదాంధ్ర మహాభారతము

కర్ణ పర్వము - తృతీయాశ్వాసము

శ్రీరమణా భవభయ హర
కారుణ్యాళుడ శుభకర కార్యాచరణా!
దూరాలోచన వైభవ
ఆరాధ్యుల బ్రోచుదేవ హరిహర నాధా!

దేవా! వైశంపాయను జనమేజయున కనినట్లు. కర్ణుండు కౌంతేయాగ్రజునివిడిచి దుర్యోధ నుని సంరక్షణార్ధము రధమ్మును మళ్ళించుకొనుట విని ధృతరాష్ట్రుండు మనమ్మున-

క. ఏ మా నా సుతు డనిలజు
కే మాత్రము చాల డొక్కొ? ఏమా కర్ణుం
డా మాద్రీసుత ధర్మజు
సామంతుల విడిచి చనుట సమ్మత మగునే

వ. అని వగచుచు. సంజయ-

క. ధర్మజు నత్తరి విడుచుచు
దుర్మద కర్ణుండు చాల దురితము జేసెన్
కర్మది కాకేమి చెపుమ
ధర్మజు డొరిగె నని వింటి తగులము లోనన్

వ. పిదప యేమైనదని అడుగుటయును. వినుమని. ధర్మరాజు కర్ణు వలన-

క. అలుగుల డస్సిన వాడు
ములుకులు ఊడంగ జేస్కు ముదమది లేకన్
కలయో నిజమా యనుచును
పలుగా చింతించి చాల బాధకు లోనై

వ. యున్న యా కుంతీమ తల్లి పెద్ద తనయుని రధ సారధి తన రధమును యుద్ధావ ని నుంచి కొంత తొలంగం జేసి సేద దీరునంతకు విశ్రమింప జేయుటయును-

క. రాధా తనయుని పెంపది
బాధాకర మౌచు పాండ్వ పాంచాలురకున్
సాధింప రాని దగుటయు
గాంధారీ సుతుల పెంపు గణుతికి యెక్కన్

క. ఎయ్యెడ జూచిన తానై
దుయ్యుచు శరజాల శిఖల దుర్నయు డగుచున్
రయ్యని కుంతీ తనయుల
సయ్యాటల జీల్చుచుండె సమరోద్ధతుడై

వ. అత్తరి ఆతని సంరంభమున కెదురు నిల్చి వారింప నేగుదెంచు వారా సాత్యకీ దృష్టద్యుమ్నా దులను జూచుచు సవ్యసాచి కృష్ణునితో నిట్లను.

క. చూచితె రాధా తనయుడు
కాచిన మధ్యాం దినకర ఘన రశ్మి యనన్
దూకుచు మండించ నగుచు
వే చనువారలను మాడ్చివేయడె దెలియన్

క. భార్గవ రాముని శిష్యుడు
భార్గవ అస్త్రమున జనులు భయదులు కారే
దుర్గమ దుస్సాధ్యము ఆ
మార్గము కెదురేగకుండ మసలుట లెస్సొ

క. చచ్చిన గెల్వగ నౌనే
నిచ్చలతం గెల్వ వచ్చు నిలకడ మీదన్
కచ్చ గొని అలుక మేరకు
విచ్చలవిడి సంచరించి వీగుట కంటెన్

వ. అనుట వినిన వాసుదేవుండు చిడి ముడి వడి విలోకించుచుండ కర్ణుకు మార్కొని వచ్చు దృష్టద్యుమ్ను సాత్యకీ సేనలం జూచుచు కౌరవుల పయిం దలపడి అమ్మేటి మగ లు వైరి నివార ణమ్మునకు జాలి యున్నారని దలంచుచు, దుర్యోధనాశ్వద్ధామలతో తలపడి సంగరమున నున్న యపుడు, సూత పుత్రుని శర పరంపరల కగ్గమైన ధర్మ నందను డెట్లున్నాడో అని మురారియు అతని అవస్థ నెరిగిమరల నీ అంగ రాజును సమయింప రాగలవాడ వనుటయును, అర్జునుడు–

తే. తన్ను దా నిభాయించుకు కన్ను చిమర
చూచి వత్తమని కృష్ణు జూచి పలుక
అరద మటులన దిప్పెనా అభవు డంత

ధర్మ నందను దున్నట్టి దరికి వేగ

కృష్ణార్జునులు ధర్మనందనుని సేమం బరయ నేగుట

క. శిబిరమున నున్న ధర్మజు
కభివాదము జేసి వారు ఆదర మొప్పన్
ఉభయుల జూచియు మనసా
అభిమత మీడేర్చి వస్తి వర్జున యనుచున్

క. ఉరుతర విక్రమశాలియు
వర జనితుడు కర్ణు దెగడ వాసవు కైనన్
తరమే బ్రహ్మాదులకును
భర మెంతయు నీకు కాక కర్ణుని దెగడన్

క. పదమూడేడులు నడవుల
మది బాధతొ కుందినాడ మామక కర్ణు దెగడన్
వదలియు నిద్రాహారము
ఇద మిద్ధము కాక వేగి యింతయు దనుకన్

వ. ఈ కర్ణుడు మనకంటెను ముందుగా పుట్టినవాడుగా మనల నీరసించుచు ఆది నుండియు ఆ దుర్యోధను పక్షమున నిల్చి యేరిని లెక్కింపక వర విక్రమ శౌర్య ధైర్య పరాక్రము డగుచు సూత పుత్రుం డయ్యును–

క. గురు భీష్ముల నిరసించుచు
పరుసము జూపించి మనల పరిపంథించెన్
తరతమ మెంచక కర్ణుని
భరమంతయు వాపినావు పార్థా యనుచున్

ఉ. అందరు జూడగా నతడు ఆహవ భూమిని తీవ్ర తేజుడై
వెందురి పెల్లుగా గురిసె వేదన బెట్టియు నన్ను భీష్మునిం
ఎందరు అడ్డినం గొనక యేర్పడ జీల్చుచు సర్వ సేనలం
కుందగ జేసె నా మనసు కొందల మందెడు వేదనోద్ధతిన్

చ. కురుపతి సేనలుం మరియు కూరిమి శల్యుడు కాచుచుండగన్
వర శర కర్ణునిం దునిమి వాడి శరంబుల యెట్లు జీల్చితో
సురవర నీవు కాక మరి శూరులు యెవ్వరు యిద్ధరిత్రిలో
భరమది బాపి నా మదిని భార్గవు శిష్యుని గెల్చు టెట్లనన్

వ. అనుచు కంసారిం జూచుచు ధర్మరాజిట్లను.

క. యేతరువై మీ రాతని
పోతర ముడుగంగ జేసి పోడిమి వాయన్
సూతుని వాడి శరంబుల
ఖాతరు జేయకను కర్ణు కడదేర్చి రనన్

వ. పురందర నందనుండు అన్న ధర్మజునితో యిట్లను.

క. సంశప్తక గణములతో
సంశయ మిసుమంత లేక సమరోద్ధతిన్
సంశయమతి జూస్త్వటు ని
స్సంశయ మా భీము జూస్తి సమరము లోనన్

క. కనుగవ జూచుచు నటు నిటు
కనుగొన లేనైతి మిమ్ము కదనావనిలో
వనజాక్షునితో నంటిని
అనిలో ధర్మజుని జూడ అగుపడ లేదే

క. అను నంతన గురు సూనుడు
మన సేనల మట్టి గరపి మసలుచు ననియెన్
వినుమా నీ ధర్మ అనుజు
తనువది వసివాడ రధము తరలించి చనెన్

క. అనినంతన విని మనమున
పెను తాపము వొడమె నంత వెరువక మనుచున్
తనుగా మీరున్న కడకు
పనిగట్టుకు వస్తి మిపుడు వనజాక్షుండున్

క. మిము జూస్తిమి కనులారగ
తమ సేమమె ముదల మాకు తుములము దూకన్

సమయము కాదిటు మసలుట
తుములమునం భీము డొంటి తగులము జేయ్చున్

వ. ఆ పవన సుతున కండగా బోయి–

క. కర్ణుం జీల్చియు చెండుదు
ఆర్ణవ జలధులను దిరుగు అధికపు నావన్
తీర్ణించెడు మత్స్య నయి
నిర్ణీతపు సమయ మందు నీల్గడ జేతున్

వ. అన విని మనమున జిడి ముడి పడుచును ధర్మజుం డర్జుని జూచిన్.

కర్ణుడు బ్రతికి యున్నాడని విని ధర్మరాజు అర్జునునిపై కినుక గొనుట

క. జీల్తును చెండుదు ననుచును
వాల్తూలగ పలుకుచుంట బాధాకరమౌ
కల్తీ మాటలు కావా
మేల్తురిమిన నాదు శిరము మేలై యుండన్

క. పందల మైతిమి కామే
ముందల ఆ కర్ణు నెదుట మోసము కాదో
వెందురి యోడిన వారము
అందరు మన తోడ నుంట యీ మాధవుడున్

క. ఖండన మేర్చిన వాడను
గాండీవము ఉన్నదనెడు గాఢపు మదితోన్
చెండెదు నా అస్త్ర శిఖల
మండింతును కురుల సేన మడియగ జేతున్

క. అని వీడియు వచ్చు టదియ
మనమున దహియించుచుండ మరి యా కర్ణుం
దనియెడు మాటల వరుసన
తనువెల్లను తూండ్లు కంటె తల్లడి పెట్టన్

క. ఆయుధ మంటక నీయడు
సాయుధ బలగాల నెల్ల చాలగ చెండెన్
డాయం జన నీ డొక్కని
యీ యాదట దీరు టెట్లొ యింతట మీదన్

వ. యెటులా కర్ణుని యోర్చుట అనుచుం ధర్మరాజు–

క. గత వీరులు నుత కీర్తులు
అతులితుడా భీమ సుతుడు అభిమన్యుండున్
బతికుండిన కురుల దెగడి
ధృతి నెగడెడు కర్ణ నేల దూల్చరె తృటిలోన్

క. మతి చెడి పల్కుచు నుంటిని
అతి యెంచితి నీదు లావు అనుజత దెలియన్
పతనం బాయెను శౌర్యము
గతి దప్పిన వాడనైతి గర్వోన్నతిమై

క. వనవాసము చేసికొనుచు
ముని తాపస వృద్ధు లంటి ముక్కది మూస్కున్
వనజాక్షుని మది నెంచుచు
మనుటది కడు యోగ్య మగును మనసుకు శాంతిన్

క. అది కాదని దుర్యోధను
సదనమ్మున యూడిగమ్ము సలుపుట మేలో
మది నెంచుచు సహ సోదర
ముదితా ద్రుపదాత్మజాత మోమెటు గనుటో

వ. అదియును కాదంటివేని–

క. హరికిచ్చియు గాండీవము
తురగముల దోలనైన దూల్చుచు కర్ణున్
అరి మూకల కురు సేనల
నురు మాడియు గొనడె జయము నోహో యనగాన్

వ. ఆ ధర్మజు డాడిన మాటలు విననేరక అర్జునుండు విలవిలలాడ్చున్ మది కోపము పెచ్చు పెరుగ తురిమెద నిదె తిరము నంచు దూయగ వాలున్, వారించుచు హరి యప్పు డు ఆసోదరు సముదయించి అభిమత మేర్పడ సఖ్యత గూర్చుచు–

క. ఆగుము అర్జున యనుచును
సాగుము ఆ సమర భూమి సమ సోదరువై
మూగెడు కురు సేన దురుము
జాగది చేయకను లెమ్ము జగడము మానిన్

క. చంపెద ననుటే చంపుట
చంపుట యది ధర్మపరుల సఖ్యత అగునే
చంపిన తీరునె కార్యము
చంపుము నీ కోప ముడుగ సమరోద్ధతువై

క. సత్య మహింసయు ధర్మము
నిత్యమునై జగతి నేలు నిజ మూహింపన్
సత్యాహింస వివేచన
సత్యమునం ధర్మహాని సభ్యత కాదే

వ. కావున అర్జునా! ధర్మోద్ధరణుండవై స్వధర్మ క్షాత్రధర్మము యేమర కుండ ప్రాజ్ఞుండవై వర్తిం పుమన, అర్జునుం డన్నగారిని వాసుదేవుని క్షంతవ్యుని క్షమింపు మని వేడుకొనుటయును, ధర్మరా జు ప్రసన్నుం డగుచు వసుదేవ నందనుం యెత్తి కౌగలించుకొని మమ్మాపద్పయోధి మునుగకుండ కాచి రక్షించిన కరుణా మూర్తివి కావే యంచు కీర్తించుచు–

క. కృద్ధుడనై వర్తించితి
శుద్ధా శుద్ధత లరయక సోదరు నంటిన్
వృద్ధుడ నగు దిదె సరి సం

సిద్ధుడ మీ మాట చొప్పు చేయుదు మగుటన్

వ. పరిశుద్ధ మనస్కుడై యిర్వురును సలిల జలంబుల ముఖప్రక్షాళన గావించుకొని న పిదప తమ్మునిం కౌగలించుకొని ధర్మనందనుడు, మనల నింత కట్టు చేసినవాడా కర్ణుండనుచు–

క. ఉల్లము చెడ దీసిన వా
డెల్లి రణంబునను వాదు యేర్పడకుండన్
అల్లన వధియింపు మనుచు
కల్లది కాకూడదంచు కఠినత పలుకన్

క. పద పద భీముం డొక్కడు
యెదురొడ్డుచు నెల్ల సేన్ల యేకత కర్ణున్
గదియింప జాల డనుచును
హృది మెచ్చగ పల్కు పల్కి నుత్సాహింపన్

వ. వసుదేవ నందనుండా గోపాల కృష్ణుండును ప్రోత్సహింప నర్జునుండును–

క. బావా పలుకుము మనమున
నీవుం ఆ కర్ణు గూల్చ నిశ్చయ బుద్ధిన్
నా వాలుకు దెగు నట్లుగ
పావనియుం ధర్మ సుతుల భయమది దీర్చన్

వ. అని పార్థుండు సాయుధ శస్త్రాస్త్ర సంచయములు సవరింప జేసికొని సర్వ సంర క్షితముగా రధ్యమ్ముల సముజ్వల జలపాన తనుఖాద్య భావముల పరిపుష్ఠిం బూన్చిన రథమ్మున కపికేతనము బిగువార చెలరేగ అగ్రజుని దీవెనలందుకొని విజయోత్సాహుడై విజయుండు కర్ణుందెగటార్ప మని జయసారధ్యుండు సారధ్యమ్ము వహింప శుభప్రదమ్ములగు నిమిత్తమ్ములు యెదురు రాప్రమోదమ్ము గదుర విజయోత్సాహము రెట్టింప విజయునితో కృష్ణుండు–

క. సురపతి దిక్పాలవరుల
శర లాఘవ శక్తివంత సాహస శౌర్యా
అరి భీకర సంహారక
వరవరా ఇంద్రతేజ వరదుడ నీకున్

క. నరవర భీషణ భీకర
కురునాయక కర్ణు లెంత ఘోషా యాత్రన్
విరిగిన వారలు నీకుం
కురు కూటమి కూల్చ నెంచ గురు కృప వలనన్

క. గురు పిత భీష్ముడు గురుడును
ధర కొరిగిన నీదు కలన ధన్యత కొలదిన్
భరమా యీ కురు సేనల
ధర నీల్గడ జేయు నీదు ఘనుముకు లెక్కా?

వ. అదియునుం గాక–

క. భీముడు ద్రుపసుత సాత్యకి
సామాన్యులె నీకు నంటి సమరము గూర్చన్
యే మాత్రము కురు సేనలు
కామనులై దెగుట గాక కావరు లగుచున్

వ. కృపాశ్వద్ధామలు కృతవర్మ శల్యులు నీచేతం ఓటమి యొంది దెగుడువారు. కృపాశ్వద్ధామల కృప విడిచి తేనియుం చుట్టంబని కృతవర్మ కృప జూపక దెగటార్చుము. శల్యుండు మేనమామ ఐనను కౌరవ్యులం గూడి యెత్తి వచ్చిన వాడును. మన సేన లనేకుల దెగటార్చినవాడును కావున వెనుకాడక మడియించనగు. కర్ణుండు ఆదినుండియు మిమ్ముల పనిగొని ఆ దుర్యోధనునిం గూడి లాక్షాగృహ దహనమ్మునను కపట ద్యూతోపాయ సమయంబునను శకునితో గూడ దుర్యోధను దుర్నయంబుల కుత్సాహము ఘటింపుచు ద్యూతగృహమున నిండు సభామధ్యమున ద్రౌపది నుద్దే శించి మాటాడ బురిగొల్పిన పాపాత్ముడు. మరియు నేను సంధి కేగిననాడు నన్నుంగట్ట బురి గొల్పి న దుష్టాత్ముడు. కావున –

ఆ. విడువ వలదు వీని విబుధు లెల్లరు మెచ్చ
ఒక్క వేటు వేసె తిక్క కుదుర
మేకపోతు నేసి మోదమ్మ కిడినట్లు
మంచి చేస్తి వనగ మగువ నీదు

తే. తనయు నభిమన్యు వ్యూహాన దయయు వీడి

తొలుత నీతడు బాణాగ్ని దూలనేయ
అందరందరు గుమిగూడి అణచి నేల
గూల జేసిన వారలా క్రూరు లంత

తే. తొలుత వీనిని దెగటార్ప తొలగు భయము
అవల మామను కౌరవు నట్టె దునుమ
చక్కబడు గాదె కార్యమ్ము సాహసింప
అన్న మాటయు దీరు నీ అన్న మనసు

క. అదిగో జూడుము కర్ణుని
అని జేయుచు నున్నవాడు అనిలజు తోడన్
నిను జూచియె యిటు వచ్చెడు
పని గొనుమీ చాప మంటి పవనుజు నాపిన్

అర్జునుడు కృష్ణుని మాటల వలన కర్ణుని వధకు ఉపక్రమించుట

క. అన విని కోపావేశము
మునుకొన తన సుతుని చావు మొదలగు వెల్లన్
కనులను కదులాడ మనసు
దినకరు కిరణాగ్ని మించి దీప్తిత మౌతన్

క. చండ ప్రచండు డగుచుం
మండించను అస్త్ర శిఖలు మహితోజ్వలుడై
రండని కౌరవ కర్ణుల
తీంర్డించుచు రేగె నంత తేజః స్ఫురణన్

వ. గాండివం బెక్కు పెట్టి గుణము సారించి దిక్కులు పిక్కటిల్ల ధ్వనింపం జేయుచు–

క. ఇదిగో చూడుము బావా
మది నెంచుచు నీదు మాట మామక గొనుచున్
కదియుదు కౌరవ కర్ణుల
మది నూహలు మాయమౌగ మత్సర ముడుగన్

వ. మరియును ధృతరాష్ట్రుండు విన శకునియు సుయోధనుండును కర్ణునిపై నేనేయు తూపుల తాకున రూపడంగి వెగ్గలురై తమ్ము నిందించు కొనగ వలయు వారు కొడుకుల దెసను రాజ్యంబు దెసను నిరాశులు గావలయు నంచు పోడు ఘటియింప–

క. వివిధాస్త్ర చయమ్ముల
అవిరళగతి సూతపుత్ర అర్జును లెంతన్
రవి అగ్నుల భాతి జెలగ
భువి నభతటి మంట లెగయ భోరన జగతుల్

వ. అందు కర్ణ సుతు డొక్కడు ఉత్తమౌజుని చేతిలో హతు డగుటయును, దానం కోపించిన కర్ణుండాతని రథాశ్వ కేతనములం గూల్చుటయును, విరథుండా యుత్తమౌజు నేల కురికి వాలు పెరికి కృపుని రథ రథ్యమ్ముల గూలనేయుటయును, శారద్వతుండు బలువిడి గడంగ–

క. కృపు నెంచుచు విరథుండని
కపి కేతన సారథిక, శిఖండియు గూడన్
రిపు గురుడు కృపుని డాయక
విపులాస్త్రులు తొలగి చనిరి విప్రుం డనుచున్

వ. అంత నాతని తన రథంబున నిడుకొని కృపి తనయుం డశ్వద్థామ సమరభూమి నుండి పాయం జనుటయు–

క. కుంతీ మధ్యమ భీముడు
యెంతెంతయు కర్ణు నొడ్డి యేకత అనిలో
అంతయు తానై కురులతొ
సంతోషము లేక మదిని సహదేవునితో

భీము దర్జుని రాకకై వీక్షించుట

క. పార్థుం దేగిన వాడదె
అర్థాంతర యుద్ధమందు అగ్రజు జూడన్
సార్థకతం వచ్చు టదియ
నిర్ధారణ లేని మనసు నేమన వచ్చున్

వ. ఐనను యిప్పట్టున మనసును అరికట్టి మనము–

క. కురు సేనల నురుమాడుచు
అరి మూకల జీల్చు టదియ ఆహవ భూమిన్
సరి రాజుల కురుల దెగుచు
భరమైనను కర్ణు దెగగ పార్థుని రాకన్

క. వీక్షింపుచు నాల్గు దెసల
లక్ష్యము చెడకుండ కర్ణు లక్షల సేనన్
భక్షింపుచు ఎఱగ గదకు
పక్షీంద్రుడు జీల్చు నాగు పాముల వరుసన్

వ. తత్తునియలుగా జేసి విసరుచు అని మొన జొచ్చెడు వారల–

క. కనుగవ పార్థుని ముఖమును
కనుగొని సహదేవ భీమ సంబర పడుచున్
అనుజుని జూచిన వారల
మన పాలిట దైవముండె మాధవు తోడన్

వ. అనవిని అట్లే ననుటయు విని సహదేవ భీమ అర్జునునితో–

క. ఎదురేమియు లేదు మనకు
మది బాసితి నెల్ల భయము మాధవు కరుణన్
పదుగురు కర్ణులు వచ్చిన
గదతో దూల్చెదను సేన్ల గగనము దాకన్

వ. అని వినుపగ సంజయుండు అబ్బుర పడుచుండ, ధృతరాష్ట్ర నందనుడు–

క. మన సేనల బురి గొల్చుకు
చనుదేరుచు కర్ణు దెసగ సహదేవునిపై
మునుకొని ఆరమ్ము లిడగ
కినిసియు తా గూల్చె దాని గీటడగించన్

క. నకులుడు తోడై రాగా
అకలంకుడు మాద్రి సుతుడు అడ్డ సుయోధున్

బక సంహారుడు భీముడు
సకిలించుచు మీది కురికి చంపగ జూడన్

క. వంగిన ఆ కురు రాజుకు
అంగాధిపు డడ్డు పడుచు అరిభీకరుడై
అంగాంగము దూట్లు పడగ
రంగించెను భీము దెసగ రాక్షసు డగుచున్

వ. అటుల సాగిన ఆ భీకర పోరునందు రక్తపుటేరులు బారెను. పెనుఘోషది పెల్లురే గ నిస్తులమగు సేనగూలె. అస్త్రంబులు విరిగి దూలె దిశలకు నాల్గున్. అశ్వంబులు వేవేలుగమద గజములు మడిసె చాల కురు కూటమి కూల బడగ–

క. అరి భీకర నృప తండము
మరుగున బడి గూలి చాల మహితోద్దండుల్
సరి సములై కురు పాండవ
పరిపంధులు వేనవేలు భారత రణిలోన్

వ. అని విన్న ధృతరాష్ట్రుండు సంజయునితో–

క. ఇంతటివాడా భీముడు
యెంతెంతలు చాలరొక్కొ యేర్పడ పలుకన్
వంతలు పాడిన కర్ణుడు
సుంతయు నా ద్రోణ సుతుడు సోదరు లెల్లన్

వ. అనిన నా ధృతరాష్ట్ర మహీపతితో సంజయుండు అనియె నప్పుడు.

క. వారల నందర నొడ్డుచు
ధీరుండై నిలచి కర్ణ తీవ్రాస్త్రములన్
ధారాపాతత గురియుచు
మారణుడై పాండ్వ సేన్ల మదమడగించన్

వ. ఆ పట్టున కర్ణుని చేతిలో వైరితండంబైన కరూశ చేది పాంచాల సైన్యంబుల వేన వేలు

గజ తురగ రధాయుధ వర్గంబులు నేలరాలుటయును, అనర్గళ శరాప్రసారమ్ముల మధ్య నానావిధ ఛత్ర చామర కేతు భూషణ భేషజమ్ములు తునియలై సమరావని నిండి దొర్లుటయును. ఖండిత బాహు శిరశరీరోరు భాగమ్ముల నుండి నెత్తురు లేళ్ళై పారుటయును, గోవులపై దూకు బెబ్బులి కైవడి కర్ణుండు కౌంతేయ బలగమ్ములపై దూకి చెల్లా చెదరుగావించుటయును, అందు–

క. ఆ బక మర్దను కెదురై
సౌబల బహు సేన తోడ సాహసు డగుచున్
యేబది కౄరాస్త్రు లిడగ
ఆ బాధయు లెక్క గొనక అనిలాత్మజుడున్

క. ఢీకొని సరిగా నొడ్డుచు
వీకొనకం యెదురు నిల్చి వీడని కినుకన్
వాక్రుచ్చుచు రారమ్మని
యేకాస్త్రత మూర్ఛ దేల్చె యెంతయు పటుతన్

కురు కుమారులు పదుగురు భీమార్జునులం దాకి మడియుట

వ. అత్తరి నా సంకుల సమరమ్మున –

క. ఘన కార్ముక హస్తు లగుచు
మన వీరులు భీము నొడ్డి మహితోద్ధతులై
పనియుచు శరజాలమ్ముల
గణనీయత బోరిరెంతొ ఘన భుజ కీర్తుల్

వ. మరియును దుర్యోధన దుస్సాసనులు తమ గదలం ద్రిప్పుచు ధర్మజ వాయునంద నులపై ఢీకొని–

క. భుజ బల శక్తులు పెల్లుగ
గజ బలు నా భీమ సేన గడగడ వణకన్
స్వజనుల బురిగొల్పు కొనుచు
గజగజ లాడించి చెలగి ఘనులై యెంతన్

వ. దుర్యోధన సోదరులును భల్ల ఖడ్గ వాలు యీటె శూల పరశు వాది తమతమ వివిధా యుధ శక్తి సామర్థ్యంబులం జూపుచు మాద్రీపుత్ర సైన్యంబుల చుట్టుముట్టి దీనావ స్థల పాలు జేయుటయును.

సీ. తనదైన భుజశక్తి ధైర్యమ్ము వీడక
శస్త్రాస్త్ర చయముల జేర్చి వరుస
అక్షయ తూణీర మా వీపు శోభిల్ల
గాండీవ ధన్వది కరము బట్టి
పశుపతి మెప్పించి బడసిన దివ్యాస్త్ర
పాశుపతము నట్టె భద్రపరచి
ఇంద్రాది దిక్పాలు డీప్సితార్థు వంచు
దీవించి యిచ్చిన దీప్త యశుడు

తే. అస్త్ర చాలన విదుడౌచు అర్జునుండు
ధర్మ సంస్థాపనుండయి ధరణి బరగ

భరత కులదీప్తి నల్దిశల్ భాసిలంగ
కర్ణ కౌరవ గురుపుత్ర గర్వ మడచ

తే. దురిత దుష్టాత్మ దుశ్శాస్న దుష్ట శక్తి
కాల రాయగ నేతెంచు కాలు డనగ
పార్థ సారథు డరుదెంచె భండనోర్వి
భీతి గదులాడ హస్త్రాస్త్ర భీషణుండు

సీ. కురుపతి గురుపుత్ర కృపుడాది శకునులు
అరి వీర రణతేజు లట్లె యుండ
కురు కూర్మి నృప తేజ కౄరాస్త్ర హస్తులు
భీతిల్లి వెనుకాడ భీకరుండు
రథ గజ తురగాది రణధీర భటయోధ
తుములమ్ములను దూల్చి తూలిపడగ

పాండవాగ్రజ భీమ భండనోద్దండులం
గజగజ లాడించు కర్ణు నణచ

తే. వచ్చు వానిని జూచుచు వహ్వా యనగ
పెచ్చు రేగుచు కర్ణుండు భీషణాగ్ని
శస్త్ర అస్త్రాది సంచయ చతురు డగుచు
పార్థ సారథి కెదురేగి భయము లేక

సీ. మార్గొని చెండించి మంటలు చెల రేగింప
వారుణి గురిపించె వాస్వ సుతుడు
వాయువాస్త్రము నేసి వాయువు రేగింప
శాంతి అస్త్రము నేసియు స్తబ్ద పరుప
చీకటి జేయగ కాటుక అస్త్రాన
తేజంబు జూపియు దీపకాస్త్రి
నాగాస్త్ర మెగియించి నాగుల బురిగొల్ప
గరుడాస్త్ర చరణుడై కరము వెలుగ

తే. సర్వ సమ్మదుడా కర్ణు శస్త్ర అస్త్ర
చారు దీప్తుల విరజిమ్మి చతుర యుక్తి
పార్థ సారథు డెంతయు భరణు డగుట
మాట మాత్రాన శల్యుండు మనసు కుంద

తే. సూత పుత్రుని ఆ కర్ణు చూచి అనియె
చూడు కపికేతనుం డదే జొరుచు వచ్చె
ఒక్కరుండును నీమీద ధిక్కరించి
తోడు లేకుండ ఒంటిమై దూల నగుచు

తే. వాని బింకము నడగించు బాణమంటి
శస్త్ర చాలన విదువౌచు సమర భూమి
దివ్య శరములు నిగుడించు దీప్తు వౌచు
ఇంద్ర తనయుని వెన్నంటి యిరకటింప

వ. అనిన విని కర్ణుండు అతని కనియె నిట్లు.

సీ. తోడెవ్వరును లేక తోడెంచు క్రీడియా
శౌర్య ధైర్యంబులా సమర నేర్పు
బాహులా బలయుక్తి బాణాస్త్ర శక్తులన్
గాండీవ ఘనచాప ఘణన దెలిపి
శ్రీకృష్ణ సారధ్య శ్వేతాశ్వ రధమెక్కి
ధర్మాభి శోభిత కర్మయోగి
కాలకేయుల ద్రుంచి గర్వోన్నతుండైన
దివ్యాస్త్ర సందీప్త ధిక్కరింప

తే. ఎందరెందరు నా తోడు యేకమైన
పార్ధ సారధి గెల్చుట భార మదియ
ఆడి దప్పని వాడనా అస్త్ర శస్త్ర
మహిమ జూపుచు అర్జునుం మార్కొనుందు

తే. సవ్యసాచిని ఢీకొట్టి సమర భూమి
బట్ట గట్టియు బ్రతుకుటా భారతాని
ఇట్టి సమశౌర్య దివ్యాస్త్ర యిద్ధ చరితు
గెల్వ నిల్చియు ఓడినం గెల్చినట్లె

తే. కాదు కాదందువా జూడు కౌరవేంద్రు
జయము గూర్పని యీ కర్ణ జన్మ మేల
పార్ధసారధి నోడింప భండనోర్వి
సర్వ జనములు కీర్తింప శల్యరాజ

క. అడుగిడు నా రణభూమిన
వడి దోలుమ మన రధమ్ము పార్ధుని దెసగా
తడబాటది లేక మనము
కడు భీకర అస్త్రు నొడ్డ ఘనచాపధరున్

వ. అను నాతని వెన్నంటుచు కురుపతి యనుయాయవర్తు గురుసుత కృపుడున్ కృత వర్మయు

గాంధార విభుడు కురు విభు తనయులు కొందరు బహువిధ ఆయుధ పాణులు ఆ పాండవ మ ధ్యమ భీముల నిద్దర జుట్టుముట్టుచు–

క. పొదివిన వారల కొందర
పదనౌ తమ శస్త్ర అస్త్ర బాణా ల్వరుసన్
విదళించుచు భీమార్జును
లదయులునై కురుకుమార్ల నవనికి గూల్చిన్

క. కినుకతొ కౌరవ సేనలు
ఎనిమిది వందలు ఒకటయి ఎగసిన వారిన్
దునియలుగా జీల్చి విసరె
అనిలాత్మజు డస్త్ర ధాటి అమితోగ్రహుడై

క. అదిగని ఆ దుశ్సాసన
మది తాపము పెచ్చురేగ మండెడు కినుకన్
కదియుచు నా భీము దవిలి
పదియారమ్ములు ఉరమున బరపినవాడై

క. గదగొని ఆ భీము కెదుర
ఇదె గను నా మహిత శక్తి యెంతటి దౌనో
విదితమ్మొ నీకు మరియు
పదిమందియు యెరుగ నౌత భండన ముడుపన్

క. పదపదమని తొడ చరచను
కదియుచు నా భీమ బలుడు గదగొని చేతన్
వదరకు గొప్పలు రమ్మిదె
విదితమ్మొ నీదు లావవు వెఱ్టివి కావో

క. మది దలపుమ తుది అశువుల
విదిత్మగు ఉరము జీల్చి వీరోచితుగాన్
చదియుచు ద్రావుదు రుధిరము
పదిమందియు జూచుచుండ భండన భూమిన్

క. ఇరువురి యా గదయుద్ధము
సురలోకులు మెచ్చనౌగచూపరు లెల్లర్
సరిసరి వీరాయువులని
భరమౌచును జూడ నవరు బావురు మనుచున్

క. కరి యూథము పోరి నటుల
అరి భీకర వీర బలులు అనిలాత్మజుడున్
సరి యోద్ధత దుశ్శాసన
దురితులునై పోరి రెంతొ దుస్సహ శక్తుల్

వ. అప్పటి ఆ వీర యోధ మధ్య జరిగిన యుద్ధమును జూచుచు–

క. ఇరు వాగుల సరి యోధులు
వెరగొందుచు మనము లందు వీరుండెవడో
తరతమ మెంచగ లేకను
పరిపరిగా పల్కుచుండ్రి బాధా హృదులై

వ. అత్తరి యా కురువీర శిఖామణి–

క. అలసియు సొలసిన దదె
కలనం దుశ్శాసనుండు కడువడి డస్సిన్
విలవిల లాడుచు నుండగ
తలచుచు తా నన్న మాట ధర్మానుజుడున్

క. కండలు పిండై రాలగ
దండిగ రుధిరమ్ము గార్హృ దయము పగులన్
గండని ఆ దుశ్శాసను
గుండెలు జీల్చుచు డా భీమ గుటగుట త్రాగన్

క. భీతిలి సేనలు బారెను
యేతరులై ప్రాణభీతి యేమరి రణమున్
నాతి శిరోజము లంటను
నీతిన యా భీము డేగె నియమిత బుద్ధిన్

క. ఆ తరి యా సమరమ్మున
సాత్యకి తనయుండు యాద్వ సహదేవు డనన్
భూతల నాథుం డొక్కడు
ఖాతర లేదంచు కురుకుల కావర మణచన్

క. రణభూమి కరుగు దెంచిన
మణిమయ కాంతుల నగలతొ మహిమాన్వితువై
ఫణి విషయిక అస్త్రాలతొ
గణనీయులు నీదు సుతులు కౌరవ యోధుల్

క. పాప భయ భీతు లున్నవి
చూపక యేమాత్ర మిష్ట సుంతయు మదిలో
హే పరమేశ్వర కావవే
పాండులు సేన తోడ ఇంతయు దనుకన్

వ. అనుచు జయోత్సేకులై నీదు తనయులు అవచియు నిషేంగియు పాళియు కాళి యు దండధారుండును ధనుర్గ్రహుండును నలోలుపుండును నహుండును షండుండును వాతహేతుం డును వత్సరుండును మత్సరుండును వారియు హారియు ధీరత గుమిగూడి కదిసి కర్ణుని ప్రక్కం జేరి గాండీవ ధన్వు నెదుర్కొన జూచుటయును గ్రహించిన మద్రపతిశల్యుండు సూతపుత్రుండయిన రాధేయునితో నిట్లను.

క. వెనుకాడుచు గురు సుతుడును
మునుకొనకా కృపుడు గూడ మోమున జంకున్
కనరాగుండుట దెలియుమ
అనుమానాస్పదులు కారె అనిమొన కేగన్

క. వృష సేనుడు మాత్ర మొకడు
ధిషణతుడై దూకుచుండె తిరమగు బుద్ధిన్
విషమించెడు కార్యమగుత
ఋషిపుంగవ ఋణము దీర్ప ఋణమది యెంతో

క. మునుకొనియెం నీ తనయుడు
వెనుకుండిరి యెల్ల యోధ వీరులు శూరుల్
అని నా ద్రౌపది తనయులు
పనిగట్టుకు దూకి వారు పావని కెదురై

క. అందర మార్కొని నీ సుత
డెందమ్మది యురక లెత్త ఢీకొని దీర్చన్
కొందల మందగ జేయుచు
యెందెందరొ యోధ వరుల యేకత వరుసన్

క. వేటుకు పదుగురు రాలను
వాటముగా వాలు బట్టి పాండవ సేనన్
దీటడగించుచు చెలగెడు
రాట్డేలిన హస్తు డగుచు రణవిదు లందున్

వ. నీసుతు వెంటన వరుసన కృతవర్మయు గురుసుతుండు దుర్యోధన శకునియు గాంధారేయులు పలువురు ఆ పాండవ సేన నంటి అలమట గూర్చన్. దీటగు ఆయుధముల నంటి వరుస ఆహవ శక్తుల్.

క. పలు సేనల నురుమాడుచు
జలచరములు యీది నటుల సమరాంబుధిలో
చెలమెంతన రణవీధుల
అలనా వృషసేన మీను ఆహవ జలధిన్

క. ఎదురీదుచు రణ కేళుల
పదునౌ ఆయుధముల నంటి పాండవు లడరన్
అదయుండా వృషసేనుడు
కదిసెం సురరాజసూను ఘన హస్త్రాస్తున్

క. కోడించుకు కురు సేనలు
వాడౌ ఘన తూపు లడరి వాసవు సుతుపై
తాడో పేడో దేల్చను

రూఢిగ గురి జూచి తేరు రూపడగింపన్

క.	నాలుగు దిక్కుల జుట్టియు
వాలుగ పదివేల యోధ బాణాస్త్రములన్
చాలా గురిపించి చెలగ
వీలుగ వాతాస్త్ర మేసి వానిని యెల్లన్

వ.	ఖాతరు చేయక వాసవసుతుండు అగ్నిభట్టారకుని తోడ గూడెడు సఖుని మదినారాధించి–

క.	గాలిం దూలిన దూదిగ
లీలం దశ దిశ లెగయ లెక్కకు గొనకన్
ఆలమునం దూల్చి పరచె
తేలికలై యోధ శరము పెల్లుగ విరిగిన్

క.	అంతట నా వృషసేనుడు
పంతమునం పదియు నారు బాణము లేయన్
వింతగ నా పార్థు శిడము
కంతగ దునుమాడనాయె కొసలంటంగాన్

క.	అంతట కృష్ణుం దనియెను
వింతగదా వీని అలుగు విరచుట శిడమున్
కొంతయు కొసలం విరుపుట
పంతానికి దిగిన కుఱ్ఱ పాపడు అనుచున్

క.	సుంతయు మది దలపించుము
యెంతయు బహు తప్పిదమ్ము యేర్పడ పలుకన్
పంతానికి దిగిన యితని
అంతానికి దారి గనుమ అద్భుత సరళిన్

క.	అన వినినంతనె అర్జున
మనమున చింతించి చాల మరిమరి పెలుచన్
ధనువును శిరమును శరముల
యెనిమిది ఆరింట వరుస యేకత గూల్చెన్

వ.	అంతట దుర్యోధనుండు అర్జునునిపై తనసైన్యంబుల బురిగొల్పుటయును, కర్ణుండు–

కర్ణార్జునుల ద్వంద్వ యుద్ధము. బ్రహ్మేంద్రుల సంభాషణము

క.	తనయుని చావది దలచుచు
మనమున కడు వేదనంది మారణ విదుడా
వనజాక్షునిపై చెలగుచు
పనియుచు ఘన అస్త్ర మంటి పార్థా యనుచున్

క.	అగ్నులు గురియుచు ఉ
ద్విగ్నుడు ఘోరాస్త్రు లిడుచు దెగగొన జూడన్
భగ్నము జేయుచు నరుడా
అగ్నులపై వానగురియు అస్త్రము నిడుచున్

క.	మంటలు నార్పిన వరుసన
రెంటిని సంధించి మరల రేపుచు తమమున్
కంటకమౌచును కర్ణుని
కంటికి కనరాని సూక్ష్మ ఘన అస్త్రములన్

క.	వెంటం దరుముచు తిమురుచు
మంటికిని మింటికిని యేకమౌగా చెలగిన్
దంటు తనంబున కర్ణుని
వింటిం దునుమాడి ఒక్క వేటుకు శిడమున్

క.	రథ రథిక సారథులపై
అథమాథమ మొక్క వేయి అలుగులు నాటన్
రథ చక్రము లూడిం, సా
రథి కవచ మ్మదియు గూడ రాలగ నేలన్

క.	విరథులు అగుటం యిరువురు
సరి సరి యా శల్య కర్ణ సాహసు లంతన్
కరి యూథము నెగదోయుచు

కురు సేనల నొడ్డి పార్థు కూటమి నణచన్

క. వివిధాయుధ అస్త్ర ధరులు
జవసత్వులు ద్రుపద సుతుడు సాత్వతు అనుజుల్
పవన సుతానుజు గూడియు
రవి తేజుని కర్ణు నంటి రణవిధు లగుటన్

వ. వారల నందర రాకడ గనుచుం కురురాజ చంద్ర కూటమి వారలు–

క. కురు సోదర దుర్యోధన
సరిరాజులు శకుని మామ సామజ యోధుల్
నరు కెదురేగుచు ననికిం
తురగాధిప సేన లెన్నొ దూకుచు రావన్

వ. ఈ విధముగా కురు పాండవ ధర్మయుద్ధము నందు సరిసములన యిరు వాగులవారలతో తేజోవంతమ్ము గదుర మదమత్త గజంబుల భాతి భీమ దుర్యోధనులును సూర్యా గ్నులోయన కర్ణా ర్జునులును ఆదిత్యసంకాశమ్మును త్రినయన ప్రతిమంబును బ్రద్దలైన అగ్ని పర్వతములో యన యి రుకూటమి ప్రభంజనమై పిడుగులు గురియనౌ నీల మేఘాగ్ని మెరుపుల చందమ్మున భాసిల్లుచు గజాశ్వ రథా యుధ సేనా సంకాశమై అనేకానేక శస్త్రాస్త్ర గదాది ఖడ్గ బాణ తూణీర ప్రాస పట్టిక శూల బల్లె పరశు పాశకానేక ఆయుధ సంవిధాన సంగర రంగకౌతూహలు రగుచురణగుణ ధ్వని తూర్యారవముల చెలగి యుద్ధ సంసిద్ధులై యున్న వారలం జూడ వెరగందుచు నాకమ్మున నుండి సుర సిద్ధ సాధ్య విద్యాధర నప్సరా గరుడ గంధర్వ కిన్నెర కింపురుష నాగ పితృలోక వాసులును సుర సంయమ మునివర్యులును అష్ట దిక్పాలకా గణమ్ములవారును సురాసుర సంసేవ్య మాను ల గుచు విమానమ్ముల నధిరోహించి ఇంద్రాది దేవతలును హంసవాహనా రూఢు డగుచు నా వాణీ పతి బ్రహ్మయు దిగివచ్చి నభసీమల దేలియాడుచు తామిట్లుగ–

క. వర జనితులు అతి వీరులు
కురు రాజేంద్రుని సఖుడుం కుంతీసుతుడున్
తిరముగ నిల్చిన పోరిది
సరిసరి యీ దారుణమ్ము సమయుట యెట్లో

క. అనుకొన యా దేవేంద్రుడు
వనజభవా యేమనందు భరమౌ మదిలో
జననీ జనకుల బిడ్డలు
అనుజన్ములు రాజ్య కాంక్ష అమితం బగుటన్

క. ధర్మాధర్మ వివేకులు
ఖర్మకు తలయొగ్గి నట్టి కౌరవ పాండుల్
నిర్మల హృదయులు యోధము
కర్మది తమ పూర్వ జన్మ ఘటనం బనుచున్

క. కలనం గూడిన వారలు
కలి పాలన ధర్మ మొక్క కాలున నడువన్
వలనౌనే వేరు విధము
లల నీవయ పల్కినట్లు అగుగాకున్నే

క. ధర్మోద్ధరణుడు కృష్ణుడు
ధర్మానుజ పార్థు నెంచి ధరణిన బుట్టిన్
ధర్మము దానై చెలగుచు
ధర్మార్థము గూర్చి రణము దార్కొని నిల్వన్

క. దుర్జయులా కురు కర్ణులు
అర్జున కృష్ణుల కెదురుగ ఆర్జవ శక్తుల్
గర్జించుచు పార్థునిపై
పర్జన్యు దురిమి నట్లు పడనై యుండన్

క. జయమది దుర్యోధను దెస
రయమున గూర్పంగ నెంచి రణమున గెలిచిన్
భయ భీతాస్త్రుడు కర్ణుడు
నియతోద్ధతి పార్థు దెగడి నిలచుట తోడన్

క. దానము జప తప నియమము
మానిత గుణ శూర కర్ణ మహితోద్ధతుడై

వానాగ్నులు గురియం దగు
పూనిక తన శక్తి దనర పోరగ నుండన్

క. జయ ఓటము లిరుగడలం
పయనించుచునుం డటు నిటు పదపడి అనిలో
జయమది విజయునికే యను
నియమితి పరమాత్ము కెరుగ నిర్భయ పరుపన్

వ. ఏలనన, నరనారాయణుల కెప్పుడు జయము నిశ్చయమని పలికిన ఆ పరమేష్ఠివి నీవకావె యనుచు వారి జయమ్ము లోక హితం బగుటయు సుర సంయమ మునివరు లును జయమది విజయునిదే యన లోక హితార్థులుగా నరనారాయణు లిరు కృష్ణార్జునులుగా జన్మించిన వార లగుటయు వారలకే జయము గూరుట సర్వ జన సాదు రక్షణమగునను మీ యానతి సర్వామోద ము గావలయు నన, అందరును అట్టిది కాక యొండగునే యనిన, దేవదుందుభులు చెలగ గం ధర్వులు గానామృతములు గురియ, అప్సరలాడ అని మిషలు కుసుమవృష్టి గురియునంత నఖిల భూత చయమ్ములును ఆనందోత్సాహ రణ కుతూహలు రగుటయు ఒండు తలంపు దక్కి అమ్మహా వీరు లిర్వురు మణిమయ మహనీయ దివ్య ౕథంబుల నధిరోహించి "ధర్మమేవ జయతే" అనుచుం తమతమ శంఖము లొత్త–

క. ఇరు మూకలు చెలరేగుచు
కురుపాండవ పక్ష సేన్లు కువకువ తోడన్
తరతమ మెంచక దరియుచు
ఘోరాస్త్రులు గురుప రణము ఘోరం బయ్యెన్

క. కపికేతన కరికేతను
లపురూపపు దివ్య అస్త్ర లాఘవ యుక్తుల్
జపియించుచు మంత్రాస్త్రులు
విపులోద్ధతులౌచు చెలగ వీరోచితులై

క. కురుసేనా నాయకు డిల
కర కిరణా సూర్యదేవ కావవె అనుచున్
సురరాజ సుతుండటుగా

హరిహర మహదేవ యంచు అసురాసురులై

క. ఘన శిష్యులు గురు భార్గవ
అనలాస్త్రము లంటి బోర అతి ఘోరముగా
వన చయములు మాడి నటుల
అని సేనలు మాడి గూలె నటునిటు గూడన్

వ. అంత నెంతో మహోత్పాతము చెలరేగుటయును, కృష్ణ నానతి అర్జునుండు–

క. కరుణాళుం డగుచు మదిని
వరుణాస్త్రము లేసి వాన వరదగ గురుపన్
మురియుచు జగతులు యెంతో
మరిమరిగా పొగడ పార్ధ మహనీయతనున్

వ. మరి యంతట దుర్యోధను మాట చొప్పు–

క. ఘన తమ మేర్పడ జేయను
ఘన అస్త్రము నంటి కర్ణ కలనల ద్రుటిలో
అని తేజోమయమౌగా
పని గొనియెం పార్ధు డస్త్ర పటిమం బొలయన్

వ. ఇటుల నా కర్ణార్జునులు యెదిరిని మట్టుబెట్టనగు తలంపున వివిధాయుధ శస్త్రాస్త్రమ్ముల ఢీకొని మారణ హోమము రగుల్కొల్ప జనములు భీతిల్ల–

క. తర మెంచుచు రాధ సుతుడు
వర జనితుని ఇంద్ర సుతుని బాహు బలంబుల్
గురు శాపము నూహకు రా
కురు నాధుని కిచ్చు మాట కూరిమి దలచిన్

వ. తన సారధి మద్ర భూ౦ ఈ:ఈాధు నుద్దేశించి కర్ణుండు–

క. అకలంకాయుధ శక్తుడ
బక సంహారుని అనుజుల బలమది హెచ్చె
ఒకచో అనిలో వీగిన
యెకసక్కెము గాక నుండ యేర్పడ చెపుమా

వ. అనుటయు, శల్యుండాతనితో –

క. వినుమా కృష్ణుల నిద్దర
తనువుల దూలంగ జేతు తలకొని పెలుచన్
మన మాటగ కురు నాధుని
అని జయతుని జేతు జూడ అచ్చెరువందన్

వ. అనిన యా మాటలు విన్న అర్జునుండు, కృష్ణా –

క. అనిలో అర్జును వీగుట
మనమున తలపంగ లేదు మాధవు డెపుడున్
అని యే పాశుపతంబది
విను నీ కిచ్చె పరమ శివుడు విజయము నీదే

క. అనుటయు వినుటయు తోడన
అనునాయక గురుసుతుండు అవనీపతితో
తన తండ్రియు భీష్మ గురుని
మనమున చింతించి చాల మాధవు పలుకుల్

అశ్వద్ధామ దుర్యోధనునకు హితోపదేశము గావించుట

ఉ. చెంతకు జేరి రాజు విన చెల్వగు మాటల సంధి చేయుటే
యెంతయు సేమం బంచు మది యేర్పడ పల్కిన కౌరవేంద్రుడున్
వింతగ దోపదే మదిని వీరత బోరెడు వీరు లిద్దరున్
సుంతయు నోర్తురే దలప సోదర రాజులు నాదు వారలున్

వ. అన్న మీదట మరలా దుర్యోధనునితో అశ్వద్ధామ యిట్లను. మీ తండ్రిగారు ఆంబి కేయుడు చక్కగా ఆలోచించి పల్కిన–

ఉ. విందురు అందరు విభుడ వేరుగ యెంచకు నీదు సేమమై
ఎందరు చచ్చిరో అనిన యీ గతి యింకను యెందరెందరో?
పొందది గూర్చనై పలుక పూనిక పల్కిన ధర్మరాజుతో
విందురు అర్జునాద్లు కురు వీరులు కృష్ణుడు నీదు సోదరుల్

వ. నీవ అనినట్లు తండ్రి పల్కిన ధర్మనందనుని మాట అర్జునాదు లందరు విన్నను, దుశ్శసేను ని వధియించి రుధిరమ్ము ద్రావుచు అనిలజు డాడిన మాటలు విన్నావు కదా–

క. పొసగదు సంధి యిక దలప
పస జూపుచు కర్ణు డుండె పాండవు లడరన్
విసవిస లాడడె మనసున
అసమానుడు అస్త్ర విద్య అర్జును దెగడన్

వ. రాధాసుతుండు మాత్రము యీ సంధికి యిప్పుడు ఒడంబడునా? వానిం గాదని యెట్లు ససాహసింతు.

క. ఆ నాడటు కాదనియుం
యీ నాడిటు సంధి యనుట యే విధి నోటన్
దీనత గాదే పలుకుట
కానున్నది కాకపోదు కాలపు గతులన్

వ. అని పలికి సుయోధనుండు తన సైనికుల కుత్సాహము ప్రోత్సాహము పురిగొల్పుచు ముం దునకు దూకరణోత్సేకము రేకెత్త సింహనాదమ్ములు చెలగుచు కౌరవ సేనలు పార్థు సేనావాహిను లపై తలపడ అర్జునున కెదురై కర్ణుండు ధనుర్ధారుండై నిల్వ పార్థుండును ఒకరి కొకరు దీసిపోక–

క. హరిహర నరసింహులునై
కరిద్వయ గిరిద్వయ భాతి కార్ణార్జునులర్
వరవీరులు పోరు సలుప
దురితులునై ధరణీ యెల్ల దుఃఖితమౌగాన్

క. కురు పాండవ సేన లవిసి
ధర గూలగ పోరుచుండ్రి దర్శకు లెల్లర్
వెరవొందగ భీతు లవుచు
సురరాజ సూను డెగయుచు శూరుని కర్ణున్

క. నానావిధ దివ్యాస్త్రుల
పూనిక చెలరేగి యెంతొ పోరుట తోడన్

సేనల గూర్చుకు కర్ణుడు
తానుం దివ్యాస్త్రు లంటి ధర్మజు అనుజున్

క. వెన్నంటి తరుమ పెల్లుగ
యెన్నెన్నో దివ్య శరము లేకత కురుపన్
మిన్నున నంటుచు దాకగ
పన్నుచు శరజాల యుక్తి పటుతరు డగుచున్

క. పాండవ మధ్యము డంతట
గుండెలు పగులంగ జేయ్చు కొసరుచు కర్ణున్
కండలు జీల్చెడు అస్త్రము
మండించను గుండె చేసె మాధవు నాజ్ఞన్

వ. ఇవ్విధముగా కర్ణార్జును లిర్వురును యెతెగని పట్టుదలతో ఒండొరుల దేర్చనౌ దలంపున ఘోర రణం బొనర్చుటయును, భీమ సాత్యకీ సహిత పాంచాల సేనలతో గూడి దృష్టద్యుమ్నుడు కౌరవ దుర్యోధన కృపాశ్వద్ధామలతో దలపడి జయోత్సేకులై మహారణం బొనర్చుటయును. అందు నటు నిటు–

క. బహు విధ సేనాయుధ ధర
మహనీయులు నేల కొరిగె మకుటాధరులున్
సహచర పరివార జనము
మహి కొరుగుచు గూలె చాల మట్టినె గలయన్

కర్ణార్జునులు దివ్యాస్త్రము ల్వేసు కొనుట

క. తమ తమ దివ్యాస్త్ర తతుల
కమనీయత ఘోర అస్త్ర ఘనతర ముష్టుల్
సమరోత్సాహులు జయవిధి
సమ యుజ్జీ లగుచు బోర సామద శక్తుల్

క. అవనియు ద్రెళ్ళెను నుగ్గై
భువనము లెల్లయును మాడి బూడిద కాగా

రవి తేజము వసివాడగ
పవనుడు స్తంభింప నాయె భండన భూమిన్

క. వారుణి గురిసెను అర్జును
మారణ హోమమ్ము నార్ప మాధవు నాజ్ఞన్
నీరదములు రావించుచు
ధీ రమణులు దన్ను బొగడ తేజస్ఫూర్తిన్

క. రయమున వీడగ బాధలు
దయనీయత బాధ పడిన ధరణీ జనముల్
పయనించిరి కార్య కరణ
నియమోద్ధతి సంబరాన నిచ్ఛింతులై

క. రవి తేజుడు కర్ణు శరము
లవిరళ గతి ద్రుంచె పార్థుం డాతని శరముల్
సవసవగా దూలి పడగ
పవనాస్త్రత దూల్చె కర్ణ. పార్థుం డంతన్

క. పది శరములు కర్ణు నురము
చదియంగా నాటినంత సాహస ఫణితిన్
మది దలపక యిసుమంతయు
విదళించుకు కర్ణు డెంతొ వింతగ నరుపై

అర్జునుని కిరీటము నేలం గూలుట

క. నాగాస్త్రము సంధింపను
సాగుచు నా అస్త్ర మపుడు సారధి కరుణన్
వీగి కిరీటి కిరీటము
లోగొని పయనించె నవని లోనికి జారుచున్

క. మరుగున పడుటం జుచిన
కరుణామయ అంచు బావ కృష్ణుని పొదివిన్
అరమోడ్చి చిమర కన్నులు
పరిపరిగా దలచె మదిని పార్థుం డంతన్

క. ఇంద్రాస్త్రము సంధించుచు
యేంద్రా నీదు లావనంచుయేపున చెలగన్
సాంద్రత మంత్రాస్త్రు లిడుచు
యింద్రాస్త్రము నణచె కర్ణ యేతరు డగుచున్

క. నిశితాస్త్ర సంచయముల
అశనము గావింప తనదు అస్త్రపు తతికిన్
విశిఖాస్త్రుల నిగుడించుచు
కసి యెంతన అర్జునుండు కర్ణుని పైనన్

వ. మహామహెూపేతమగు మారణాస్త్రములు ప్రయోగిమచుటయును. వాని నెల్ల రాధాసు తుండు–

క. తన అవధానత కొలదిం
తునియలు జేయుచు దూల్చ దుస్సహు డగుచున్
మునుకొని ఖాండవ దహనుడు
ఎనుబది యారమ్ము లేసి యెంతయు పెలుచన్

క. తనువెల్ల దూట్లు పడగా
వెనుబామున రెండు నాటి వేసట గొలిపిన్
ధనువును చీల్చుచు మూడిట
వెనుకాడం జేయ కర్ణు వీగగ జేయన్

క. వేవేలాస్త్రుల గుప్పుచు
ఆవేదన పడక కర్ణు డర్జున రారా!
చావగ నుంటివి నాచే
కావగ నీకెవరు దిక్కొ గరుడ ధ్వజుడా!

క. అనుచును గగనము గప్పను
ధనువున అస్త్రాలు కోట్లు తనియుచు గుప్పన్
కనులకు చీకట్లు వొడమె
కననేరక యొకరి కొకరు కాటుక క్రమ్మన్

వ. ఆ యిద్దరు యోధుల యుద్ధమును గనుచు యిరువాగుల సేనలును భయభీతావ హులై తమతగులము మాని మ్రాన్పడ యుండం, యిదిగో కాచుకొమ్మని–

తే. ఉరవడించుచు కర్ణుండు యూది లాగి
ఒక్క బాణమ్ము జిమ్మగా దిక్కు లెగయ
పార్థ సారథు లిర్వురు పరవశింప
మూడు లోకాల జనులెల్ల ముగ్ధు లవగ

తే. కోపగించుచు పార్థుండు గూడ శరము
నారి సారించి విడువనా నారసంబు
కర్ణు భుజమును దాకుచు తీర్ణ ముడుప
కౌరవేంద్రుడు భీతిల్లె ఔర యనుచు

వ. తన సైన్య బలగమ్ముల నెల్లను అర్జునునిప్పై కెగయ నుసికొల్పుటను. లక్షల సేన లు తమ తమ ఆయుధముల విరజిమ్ముచు పాండవానీకమ్ములపై కెగసి–

క. చతురంగమ్ముల సేనలు
సతమతమై నేలరాల సమరోత్సాహుల్
అతివాదులు గత కోపులు
మతిమంతులు ధీరచిత్త మారుత జవనుల్

క. ఎదురెదురై యొకరి కొకరు
పదునగు శరచాప ఖడ్గ ఫణ వాద్యాశ్రుల్
వదలక పోరుచు నుండిరి
తుది వాయువు లున్నదాక దోర్బలు రగుచున్

క. అని వినిపించెను సంజయ
వినుమా కురురాజ యంచు విజయుని కెదురై

మన సేనాపతి కర్ణుడు
ఘన శాపుండగుట కతన కటకట పడుటన్

కర్ణుని రథచక్రము నేలను క్రుంగుట

వ. వినుమని తొల్లి ఒక బ్రాహ్మణ బాలిక తల్లి యానతి నేయి గొనిపోవుచు–

క. ఘృత పాత్రము నేల కొరుగ
అతిగా వాపోవు బాల అలమట దీర్పన్
ధృతి కర్ణుడు ధరబిండియు
ఘృత పాత్రము నిండు నటుల గుప్పిట బట్టిన్

వ. దానన చాలా కినిసిన భూదేవి ఆప్పుడా కర్ణునితో–

క. లీలగ వర సిద్ధ పురుష
మేలని ఆ బాల కొరకు మేదిని నన్నే
చాలగ నొప్పించి తిటుల
పాలస నీ రథము క్రుంగు భండన భూమిన్

వ. అనుటయు, మున్ను కుమారాస్త్ర విద్యా ప్రదర్శన వేళ సూతపుత్రుండ వని అవమానింప బడుటయు, అర్జునుని యెట్టులైనను గెలువ వలెనను పటుతర బుద్ధిన అనన్య సామాన్యేతర అస్త్ర విద్యా గ్రహణ విశారదత్వ కుతూహలుండవయి బ్రాహ్మణుండ వని పల్కిభార్గవరాముని వద్ద సమ స్త అస్త్ర విద్యా విశారదుండవయి సమర్థ శిష్యుండవయి కొండొకతరి పర్యంకముగా గురుడు తొడ పై శిరము నిడుకొని విశ్రమించు నపుడు కర్ణుండు గురు సేవా పరాయణ చిత్తుం డగుట కతన తన తొడను మహా విషకీటక మొకటి దొలచుచున్నను బాధ భరించి కదలక మెదలక రక్తస్రావ మును గూడ లెక్కింపక బ్రాహ్మణేతర స్థిత క్షాత్రవ్యమును నెఱపిన వాడగుటయు, తెలివొందిన భా ర్గవరాముండు ప్రియ శిష్యుండైన రాధాతనయునిపై కినిసి గురు వంచన అసత్య భాషణా దోషిగా నెంచి నా కడ నీ–

క. కరచిన మంత్రాస్త్రమ్ములు
మరుగౌచును మస్తకమున మనసది చెడగా
దురితుడ నని వాపోదువు

వర వీరా చక్ర రథము వసుధకు క్రుంగన్

వ. అని శాప మొందిన వాడగుటయు.

క. హరి హర ఆయుధ యుక్తుడు

వర జనితుడు ఇంద్ర సూను పార్థుని కెదురై

తర మెచ్చుగ పోరనైన

సరిసాటిగ కర్ణు డెంతొ సతమత మగుటన్

క. దివ్యాస్త్రము లెన్నెన్నో

అవ్యయ సమరాంగణులరు అవసర గతి సం

సేవ్యులు అర్జున కర్ణులు

భవ్యులు దివ్యులు తమ తమ భాసుర ఫణితిన్

క. వేనకు వేల్సంధించుకు

సేనా కరి అశ్వ దళము చింపిరి కాగా

ఏనాడును లేనంతగ

మానసముగ పోరి రెంతొ మహనీయ గుణా!

వ. అట్టి మహాద్భుత రణోత్సేక సమయమున–

క. కర్ణుని రథ చక్ర మొకటి

పర్ణమ్ములు చిట్లి వసుధ పడి క్రుంగుటయున్

నిర్ణయ మంత్రాస్త్రములు

కర్ణుని వశమందు లేక కళవళ పెట్టన్

వ. ధరణిమాతా గురు బ్రాహ్మణ శాప వాక్యముల దలచుచు శల్యునితో యిట్లను. రాజా! మంత్రాస్త్రములు మనసున స్ఫురియించుట లేదు. కావున –

క. ఒకచో ఓడిన పాటన

బకమర్దను అనుజు నెల్ల బలిగొన నౌదో

యెకసక్కెము కాదు పలుక

అకలంకుడ మద్రభూప అభిమత సిద్ధా!

వ. అనినప్పుడు శల్యుం డతనితో నిట్లను.

క. వినుు నా మాటగ జీల్తును
తనువెల్లయు ధారబోసి ధర్మజు అనుజుల్
అని గూలగ జేతు నిజము
అనుమానము లేదు నీదు అభిమత బుద్ధిన్

వ. సమస్తసైన్యముల కధినాయకుండనై నేనాడిన మాటచొప్పున కురుపతి పక్షము వహింతు. ధైర్యమ్ముండు మనుటయును.

క. ధర క్రుంగెను రథ చక్రము
పరిహాసము లాడ్క రమ్ము పనిగొను వేళన్
కురు నాథుని జయము కొరకు
అరి భీకరు పార్థు ద్రుంప ఆహవ భూమిన్

వ. అనునంతలోన–

అర్జున ప్రయుక్తంబగు ఘోర శరంబున కర్ణుని శిరము ద్రుంచబడుట

క. విను వీధుల అస్త్ర మొకటి
కను లిప్తగు కాల గతుల కర్ణుని శిరమున్
తునియలు జేయుచు దాకెను
వినుమా అర్జునాఖ్యు విజయుడ వనుచున్

క. ఆకశ వీధుల గానము
యేకమునై దిశల వెలుగు యేర్పడ నయ్యెన్
నీ కన్నటి తలి దండ్రులు
కాకుందురె తుష్టు లిలను గర్వోన్నతులున్

క. సుర నాయక దేవేంద్రుని
వర జనితా కుంతి తనయా భారత వీరా
కరి వరదుని యిష్ట సఖా
సరిసాటులు లేరు నీకు సములౌ అస్త్రుల్

వ. అని అనేక విధములుగా కృష్ణార్జునుల నందరును ప్రశంసించుటయును. సాయం సమయ

మగుట–

క. తన అంశుజు డని గూలుట
మనమున పరితాప మొంది మసలెడు ననగా
వన గిరి పశ్చిమ సాన్వుల
ఇను డొరిగెను కారు క్రమ్మ ఇచ్ఛాగతుడై

క. అరుణిమ కాంతులు వెలిగెడు
తరణియు తన అంశజుండు ధరణికి రాలన్
భరమౌగా కురుల తెరగు
తెరమరుగై పశ్చిమాద్రి దిగువుచు వ్రాలెన్

వ. ఇవ్విధమున కౌరవపతి స్కందావారమ్ముల చీకట్లు క్రమ్ముకొనుటయును, పాండవానీక సైన్యమ్ములనడుమ ఉజ్వలత నెలకొనుటయును మద్రపతి కర్ణ కళేబర సహిత తన రథమ్మును దోలుకొని భాష్పాకుల లోచన దీనా నుండగుచు ఉదీర్ణతర నిశ్వాసనుండునై యున్నకౌరవపతిం జేరం జని వానితో యిట్లను.

మ. ఘనుడీ కర్ణుని తోడుగా మనకునై గాండీవ ధన్వుం దెగం
తనువుం జీల్చియు మీకునుం వసుధపై ధార్గార రాపాడుచున్
వెనుకా ముందల జూడకం అశువుకై వెంటాడి వెంటాడియున్
చనిరారెందరొ జూడుమా యమ పురీ సామ్రాజ్య సందోహులై

వ. అని సురాసుర గంధర్వ దిక్పాలకా గణాధి పతులం బోల్పందగు అమ్మేటిమగల వికృతముగా పడియున్న రథగజ తురగాధిపుల కళేబరములం జూపుచు వారి శౌర్య ధైర్య పరాక్రమాది గుణంబుల గొనియాడుచు జయోద్ధతి విఫలం బగుట విధికృతంబని, దీనికి వగవం బనిలేదని పలుకుట విని వెలవెలం బారుచు మీది కార్యగతి విలోకించు సంధ్యాసమయమ్మగుటను మురాంతక పార్థులు తమతమ శంఖమ్ములు బూరించుటయును, శల్యుండ క్కురుపతితో సంధ్యాసమయమ్మ య్యె నేటికి. సమరమ్ముడిపి రేపకడ జేయనగు కద్యం బాలోచింపదగునని పలుకుటయు, కృపాశ్వద్ధామ కృతవర్మ శకునులు సుశర్మయు పాండవ జయమ్మునకు దైన్యంబు మనంబెరయ నిశ్వాసమ్ములు పొగుల కురుపతి చెంత కేగుదెంచుటయును, వారలం జూచుచు కడింది వారల నుత్సాహ వై

కల్యమును శకుని శల్యుల మాటలతెరం గెరిగిన వాడుగా కర్ణుని కొరకై వగచుచు కౌరవానుజుల తోడం నిజ శిబిరమ్మునకుబోయె. నయ్యవసరంబున–

క. తనువుల విరిగిన అలుగుల
నసువున బుచ్చంగ నగుచు నరుడును నారా
యణుడును కమలిన వారలు
మనముల కౌరవులు కర్ణు మహనీయతకున్

వ. అనేక ప్రకారంబుల నూహించు కొనుచు నిజనివాసములకుం జనుటయు.

శ్రీకృష్ణుడు ధర్మరాజుతో సరస సల్లాపములు సలుపుట

వ. పాండవ శిబిరమ్ములు విజయు విజయోత్సాహులునై అన్యోన్యానందోద్రేక సరస సల్లాపంబుల దేలియాడుచుండ విజయుండు జనార్ధనునితో గూడి ధర్మరాజు శిబిరమ్మునకుం జని నమస్కరించి వానిచే ననిపించుకొని సముచిత నిజాసనమ్ముల నెలవై యున్న తరిపాండవాగ్రజుండు శ్రీకృష్ణునితో నిట్లను.

మ. మును దైతేయుల మర్దనుం డవని దామోద్రా వినం యెంతయుం
కనులం జూచితి కర్ణు నీవిధముగా గర్వోన్నతుం ద్రుంచనా
అనుగుం దమ్ముని నిల్వరించి అనిలో ఆద్యంత పర్యంతమున్
వినుతింపం వలె యెంతలెంతగ మిముం విశ్వేశ సంభావ్యులై

సీ. ధర్మాభి రక్షిత ధర్మాభి శోభిత
తాత్మ్యమ్ము నెగడెడు తత్త్వ గుణుడు
భువన రక్షణ దక్ష పుట్టింప మడియింప
పుండరీకాక్ష నీ పుడము లెల్ల
సర్వజీవుల లోన సమతుల్యువై యుండ
ఆటలాడించెడు ఆది పురుష
కర్మజీవుల కెల్ల కామితార్థదవౌచు
నిర్మల సంశక్త నీవకావె

తే. అత్త బిడ్డల మమ్ముల ఆది నుండి

కాచి రక్షించి కాపాడ వేచియున్న
దేవ దేవుడ పరమాత్మ దివ్య పురుష
అవ్యయానంద గోవింద హరి ముకుంద

క. అని కీర్తించుచు అర్జును
మునుగొంటిని తెలియకుండ మూఢత కొలదిన్
కనుగొంటిని నీదు మహిమ
అని ద్రుంచిన వాడ కర్ణు నవనికి ద్రెళ్ళన్

వ. అని మహనీయంబైన కర్ణ సాగరము నీది ఆపదల నుండి నన్నుద్ధరించి సర్వ సంపదా భాజనమ్మైన జయమ్ము గొని విజయుండవన్న సార్ధకనాముడ వైతివని ధర్మరాజుచే గొనియాడబడె నర్జునుండని సంజయుండు ధృతరాష్ట్రునకుం జెప్పెనని జనమేజయునకు వైశంపాయను డిట్లను.

క. ఇది యొక భాసుర కధనము
ఇది విన పఠియించు టదియ యీప్సిత మొదవున్
మది గల దోషము తొలగును
విదితంబీ భారత కధ వేదచయంబౌ

అను నిది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవిజనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబాతనయ విరచిత
–: శ్రీమదాంధ్ర మహాభారత కర్ణ పర్వ తృతీయాశ్వాసము :–

శ్రీమదాంధ్ర మహాభారతము

శల్య పర్వము - ప్రధమాశ్వాసము

శ్రీ వాగ్విలసన లీలా
ధీవైభవ శోభనాంగ ధీబల యుక్తా
పావన కవి కుల పోషా
కావ్యాలంకృత్య ధౌర్య కళ్యాణ గుణా!

పదునేడవ రోజు భారత యుద్ధము

వ. అవధరింపుము.

క. జనమేజయ వల్లభుడా
ముని వైశంపాయనునకు మోదితు డగుచున్
వినవలతును మీది తెఱగు
తన వారల భారత కధ దయతో పలుకన్

క. అని వేడిన ముదితుండై
మునుకొనియా మునివరుండు మోదాత్ముండా
జననాయక జనమేయుతొ
వినుమని తానిట్లు పలికె వీనుల విందౌ

వ. అటుల నా పదునేడవ నాటి కురు పాండవుల మధ్య నెలకొనిన మహావీర ఘోర రణమ్ము న యోధాన యోధులైన వారనేకానేక రధ సామజ ఘోటక సుభట సమేతముగా మృతి నొందుట యును–

క. అంగాధిపు తల దెగుటయు
పొంగుచు నా కౌరవ పతి గొల్లున నేడ్వన్
పొంగుచు నాట్యము లాడిరి
నింగిని దిక్పాల ఇంద్ర యనిమిష గణముల్

వ. విజయులరని విజయుని శిబిరమ్మున పార్ధ సారధులకు విజయ దుంధుబు లెగయుటయు ను, కుంతీమతల్లి తన శోకమును గర్భము నందే దిగమింగు కొనుటయును, ధర్మజ భీమ నకుల సహదేవులు రణ భూమిని కత్తికి జిక్కిన తమను ఒక్క వేటున నరుకక యేలనో కర్ణుండు యెత్తిన కత్తిని యెత్తినట్లే నెత్తిన దించుకొను ఉదాసీనత పాటించుటయును, మనంబున చింతించుచు

మరియు కర్ణుని రణవీర కౌశల పరాక్రమౌదార్యముల నెంచుట యును, ఒక్క పార్థుని తోడనే వైర మూని పరాక్రమించుచు పోరుటయును, శత్రుసేనా విజయమాన ధీర విక్రమ పరాక్రముడై వీర మరణము నొందుటయును, యిరు కెలంకుల ఒక్కఅక్షౌణీ మాత్రము మిగిలి గత పదునేడుదినము ల యుద్ధమున పదునేడు అక్షౌణీ సంఖ్యానకంబైన రథ గజ తురగ పదాతి సేనాసంపత్తి నిహతం బగుటయును, కురుపతి బలగము హీన దశకు రా పొడజూపుటయు, చింతించుచు కురుపక్షము న మొదటి నుండియు మెలగుచు కురుపతి క్షేమమునే కోరిన వారిలో ప్రముఖుడుగా మిగిలియు న్నవాడును పక్షపాతి యు యైన కృపుడు దుర్యోధనుని వద్ద కేగి అనునయంబుగ నిట్లను.

కృపాచార్యుడు దుర్యోధనునకు హితోపదేశము గావించుట

తే. తాత గురుడును దమ్ములుం ధరణి పతులు
అంగ భూపతి అందరుం హతులు నైరి
ఐన దానికి వగవను అవనినాధ
ఇంకనైనను జాలించు యీ రణమ్ము

క. క్షాత్రము కాపాడ నగుచు
మంత్రాంగము నెఱప వలయు మంత్రులు గురులున్
పాత్రులు విభు రక్షణ విధి
క్షాత్రవుతో సంధి గూడ సమయించ నగున్

క. తొంబది పాల్బైన్యంబుల
నంబుధి రణభూమి ముంచి రర్జున కృష్ణుల్
సంబర పడుమా సంధికి
అంబాపతి అస్త్ర బాణ ఆయుధు గెల్వన్

ఉ. ఎందరు అడ్డినం వెరువకెంతయు నప్పుడు సింధు భూపతిన్
కొందల మందగా దునిమె ఘోర శరాస్త్రుల అన్నయంతలో
పందల మైతిమిం దెలియ పార్థుని బుద్ధికి కృష్ణమాయకున్
సందియ పడ్డచో నిపుడు సొంతము గూల్పడె నున్న అందరిన్

వ. అనిన కృపునితో దుర్యోధనుం డప్పుడు–

చ. రుధిరము దావుచుం అనుజ రూక్షణ వీక్షణ జూచుచుం ననున్
రథ గజ సేనలం దునిమి రాక్షస వృత్తిన నీదు యూరులం
వధనము జేయనే అనుచు వక్షము పొంగగ అన్న వాడు యే
విధమున సంధి గూర్చనగు విజ్ఞుడ చెపుమ సంధి జేయుదో

క. ఇపుడెటు సంధియ అందును
విపులోర్వీ రాచ మగలు వినినం నగరే
అపురూపంబైన తనువు
యెపుడైనను వీడ నగును యెవ్వడు గానీ

తే. రాజ రాజేంద్ర విస్ఫూర్తి రాణ మెరయ
నేల నాలుగు తెరగుల నేలినాడ
మాన మర్యాద లన్నియు మదిని వీడి
దాయ శాత్రవు పాండుల దయయు గొందొ

క. ఎందరు నాకై పోరుచు
వెం దిరుగక చచ్చి రూఢి యేగిరొ దివికిన్
అందర గూడగ నేగుటొ
సంధి యనక పోరి జయము సంధించుటయో

వ. అంతియే కాక వేరొండు త్రోవ తొక్కుట కీయ కొనుట కాదు. నన్నే మిన్నగా కొలిచి నాతో నున్న వారల కరపుకొని రణభూమిం జేరి–

క. రగిలింతును పెను మంటలు
వగపింతయు లేక బోర్దు పార్థుని కెదురై
యెగ దోయుచు నాదు జనుల
పగబూనిన పాము కాటు పరుపదె తుదకున్

వ. అనునంతన, అని విని పంతము కొలదీ భంగ పడిన నృపకోటి–

క. అనిలో అర్జును కెదురై
మునుపట దిగ్విజయ వేళ యోడిన నృపులర్
మునుకొని ముందుకు రాగా
తన వారల తోడ గూడి దర్పితు డగుచున్

వ. దుర్యోధనుండు కృపాశ్వద్ధామా శకుని కృతవర్మాదులతో కార్యమ్ము విచారింప విశ్రమింపక శిబిరమ్ము వీడి సరస్వతీ నదీ తీరమునకు వచ్చినవాడు ఇచ్ఛానురూప స్నానపాన జల విహారమ్ము లొనర్చి సముచిత క్రోధ రాజాన్న ప్రసాదంబులు భుజియించి తుష్ఠిం పరివేష్ఠించియున్న ఆ కర్ణ సుత నరనాధ రాజన్యుల మరియు గురుసుతాశ్వద్ధామల మొగంబై –

శల్యునికి సేనానాయక పట్టము గట్టుట

క. ఇత్తరి మనలో నెవ్వని
సత్తువ జూపంగ జాలు సమరోద్దండున్
యెత్తియు దూపగ నగునా
చిత్తము ఉరకెత్తు యోధ సామజ బలునిన్

క. అనవిని అందరు గూడుకు
మనలో శల్యుండు దలప మహనీయగుణా
అని వీరుడు రణ ధీరుడు
మునుకొని నిల్వంగ జాలు ముఖ్యం డరయన్

వ. అని అనేకవిధముల ఆతని చిత్తము పరవశింప పలుకుటయును, అమదరి అనుమత బుద్ధిని అప్పటి కప్పుడు మద్రేశుని రావించి సవినయముగ యెదురేగి తెచ్చి కూర్చుండనియమించి గౌరవ పురస్సరముగా యిట్లను.

క. నీకంటెను నా కెవ్వరు
సాకల్యము యెరిగి యున్న సమయోద్ధరణా
చేకూర్పుము విజయ జయము
తేకువ నీవాడ గాన తేజోవంతా

వ. అనునంతన సమస్త జనమ్ములును శల్యునకు జయజయధ్వానమ్ములు పలుక కృప అశ్వద్ధామలు ఆశీర్వదింప నృప తండంబులు అండదండలు పలుక మామా! కర్ణార్జునుల ద్వంద్వా స్త్ర యుద్ధావని కృష్ణునికి మించిననీ రధసారథ్య శౌర్య ధైర్య పరాక్రమ స్ఫూర్తికి సురాసుర గంధర్వులు సహితము వెరగందిన వారలు. ఐనను దైవానుగ్రహము లేకుండుట వలన యింతదనుక–

క. అతి లోకోత్తర కర్ణుడు
ధృతిమంతులు భీష్మ గురులు దుశ్శాసనుడున్
మృతి నొందిరి నృప కోటులు
బతికుంటిని ఆశ చెడక భారత అనిలోన్

క. ఖతమై చెల్లిరి యోధా
మతిమంతులు మద్రరాజ మాన్యుడ నీవీ
కతిపయ వారము తోడన
ధృతి నడుపుమ మమ్ము గావ దయతో అనుటన్

వ. మద్రపతి సంతుష్టాంతరంగు డగుచు ఆతనితో–

క. పలుకగ వలెనా యింతగ
అలనాడే నీదు మామ అడిగిన నాడే
పలికితి గూర్చును జయమది
మరిమరిగా పలుకనేల మాతో యనుటన్

వ. విని సంప్రీతుండై దుర్యోధనుండు కనక కలశంబులతో సరస్వతీ నదీ జలముల దెప్పించి శాస్త్రోక్త ప్రకారముగా వేద మంత్ర పురస్కార విధి విహితముగా కనక మణిమయ సేనానాయక పట్ట కిరీటమును తెప్పించి శుభోత్కర శంఖ భేరీ ప్రముఖ వాద్యములు పిక్కటిల్ల సైనిక సింహ నాదములు చెలంగ సముచిత సింహాసనాశీనుం జేసి సకల జనానీక రాజన్య సముదయ నృత్య వాద్య గీతమ్ముల నిండు పేరోలగమ్మున కిరీట ధారణ గావించి ఆ మద్రపతి నభిషేకించిన ఆనంద పారవశ్యుండై శల్యుండు సమర జయ ప్రమోద మనస్కుం డగుచు సుఖాశీనుండై యుండ కరిపుం నాయకుం డాతనితో–

ఉ. పూనుము రాజ్య భారమిక పూనిక నిల్పుమ యుద్ధ రంగమున్
మానిత శౌర్య ధైర్యముల మామక గూర్పుమ రాజ్య లాభమున్
యే నిక నుందు నిర్భయత యేర్పడ జూడవె కౌరవోద్ధతిం
భానుని రీతి వెల్గనయి భాసుర తేజుడ భారతావనిన్

వ. అని నందర విశ్రమింప ననిపి తానును నిజ శిబిరమునకుం బోయి యుండు నెడ, యిట పాండవాగ్రజుని మందిరమున నున్నవారు కర్ణుని తల తెగి అనిన బడుటయు సమరజయంబును పురస్కరించుకొని ఆనందించు యోధ వరులతో ధర్మజుండు చారుల వలన కౌరవ స్కందావారము ల సుయోధనుండు శల్యుని కధినాయక పట్టంబు గట్టి మరునాటి యుద్ధ సన్నద్ధుం డగుట విని పార్థు బలభద్రానుజులతో నిట్లను.

క. ఐనది కర్ణ యుద్ధ జయమ్మని
మనమున యోజించి మనము మసలుట యెట్లో
పని వినుపుమ పార్థు దెసను
అని జొచ్చెడు కౌరవేంద్రు డాశల్యునితో

క. దండెత్తి వచ్చుటది యు
ద్దండత కాదే తలంప తగులము మానిన్
రండని యుద్ధానికి దు
ర్దండుడు నిర్భీతు డౌచు రణ సిద్ధరతన్

వ. నిల్చిన వాడదే సుయోధనుండు మెచ్చ. సమరోత్సాహ సమర్థుండైన శల్యుండు సర్వతోము ఖ భద్ర వ్యూహము పన్నించి ముఖ ముఖ్య తలమ్మున కర్ణపుత్ర ప్రముఖ పరివృతుండై తాను నిల్చి శకున యవనసేనా సమేతమ్ముగా కృపాచార్యుని దాపటను వెలపల పార్శ్వముల త్రిగర్తుల తోడ కృతవర్మను వెనుక కురుభోజ తులను నడుమ అశ్వద్ధామాయుత కౌరవేంద్ర బలగమ్ముల నిల్పి చ తురంగ బల సమోపేతమ్ముగా అనేకానేక వేనవేల అస్త్రాయుధ సంపత్తీ సపరివారుండై నిల్చెనని విన్న ఆంబికేయుండు సంజయునితో పాండవసేనాకురుసేనా బల సంపత్తులు యేయే తుల్యము గా నున్నవియో విభజించి దెల్పుమన, వినుమని సంజయుండా కురుపతి ఆంబికేయునితోమనకు పదు నొకండు వేల గజ రథమ్ములునుఅంతియభద్ర గజమ్ములును యేబది వేల రథాశ్వక శకట

మ్ములును డెబ్బది లక్షల సుభట యోధమ్మును, వారికి యేడువేల నొమ్మిది నూర్ల రథ గజాశ్వక శకట యోధమ్మును డెబ్బదియైదువేల ఉత్తమాశ్వ శకట వీరభట యోధానయోధులును లక్షా ము ప్పది మున్నూరువేల కాల్బల సేనా వాహినియు మిగిలి యొండొరుల మీది కెగయ సంసిద్ధులై యున్నవారలని–

కౌరవ సేనానులు యుద్ధ సన్నాహు లగుట

క. నెయ్యము బాంధవ్యమ్ములు
కయ్యానికి వచ్చువేళ కాదని తలచిన్
దుయ్యగ వలయును అనిలో
వియ్యంకులవారినైన భీతిల కుండన్

క. అనిలో దూకిన వేళల
మునుకొని దెగటార్చ వలయు ముందూ వెనుకల్
మనవారని పరవారని
మనమున చింతిలక నుండ మార్కొన జయమౌ

వ. ఇవ్విధమున యిరువంకల కురుపాండవ యూధమ్ములు తమలో రెట్టించినయుత్సాహమున పాండవ బలగమ్ములు మూడు మొగమ్ములుగా దృష్టద్యుమ్న శిఖండు లగ్రేసరులుగానొక వంకను భీమార్జును లగ్రేసరులుగా ఒక వంకను అగ్రజు నగ్ర భాగ మధ్యమ్మున నిడు కొని కురుసేనా నా యకుండైన శల్యుని కెదురుగా తమతమసేనల బోర నియమించుకొని–

సీ. అరి వీర భీకర అభిమాన ధనులైన
కురురాజ యూధాన్న కూలనేయ
కరి దంతి తురగాది ఘన తేర్ల నిగిడించి
పాండవేయుల సేన్ల పగుల గొట్ట
సుర రాజ సుత సేన్ల చేజారి పోకుండ
ఉరుకురు రాజన్యు లుత్సహింప
దుర్దమ దుర్యోధ్న దోగాడు సైన్యాల
చీల్చి చెండగ నెంచి చెలగి పాండ్వ

తే. కౌరవేంద్రుల బలగాలు కావరింప
పాండ్వ సేనలు చెలరేగి భగ్గ మనుచు
రండి రండని పిల్చుకు రణ ధురీణ్లు
నిల్చి లిరుగడ వాదు లనల్ప తేజ్లు

క. కరి దంతి గజాశ్వ రథులు
తురగాధిప భటు లనేక దురితాస్త్రధరుల్
గురి జూచుకు సరి వేటుల
పరిపంథత పోరి రెంతొ పటుతర ముష్టిన్

పదు నెనిమిదవ నాటి యుద్ధము

క. వరవిక్రమ సమరోత్సుక
కురు పాండవ యూధ రణులు కూడియు రాగా
పరిపాటిగ దూర్పు దిశను
అరుణోదయ మయ్యె సమయ అంబర వీథిన్

క. గురుడోరగ సుర సంగతు
యిరుగడ తగులమ్ము జూడ యిచ్ఛారతులై
రవి రాకడతో కదలియు
అరు దెంచిరి ముచ్చటపడి ఆకశ గమనుల్

క. శల్యోత్సాహులు తమతమ
తుల్యా తుల్యం బెరుగక తూలుచు తమలో
కళ్యాణ నడక లెగయుచు
కాల్యోచిత లోభ బుద్ధి కారణ గతులై

క. పోరికి సిద్ధం బగుటయు
వారిజ లోచను డనియెను వాసవు సుతుతో

దారము తెగనీకుండగ
వీరల నెటు వీగ జేతు వివిధాస్త్రములన్

వ. అని చిరు నగవుతో హెచ్చరించుటయు శల్యోత్సాహులతో అర్జునుండు తుల్యాస్త్ర శస్త్రగతుల రణోర్విం తేలియాడుటయును –

క. నకులా సహదేవులతో
అకలంకులు కర్ణ సుతులు ఆయుధు లంటిన్
బక సంహారునని కెదురై
సకలాస్త్ర విదుడు కృపుడు సమరణి గూడన్

వ. సాత్యకీ దృష్టద్యుమ్నుల కెదురై గురుసుతు డశ్వద్ధామా సుశర్మలును పాంచాలవరులతో హస్తి పురాధిప నృపవీర కుమారులును వివిధాస్త్ర వినోద వీర విహారు లగుటయు–

క. ఒకరికి ఒకరై తలపడి
సకిలింపుల అశ్వసేన సాహస గణముల్
కకలా వికలం బగుచును
విగతాయుధ అస్త్రు లగుచు విహరించి రనన్

వ. అట్టి యోధానయోధ సంగ్రామమ్మున యిరువాగుల–

క. అర విరిగిన కర చరణులు
చురికాయుధ మంటి యొడలు తూలము లంటిన్
దురితపు బాధల కేడ్చుచు
పరిపరిగా పొక్కుచున్న మరణాగతులున్

క. రక్తపు మడుగులు దెగి భుజ
అక్తులు రణభూమి గూర్లి సాహస దిగువుల్
రక్తాయుధ బాణ ధరులు
రక్తికి ముక్తికిని దవిలి రణ భీభత్సుల్

క. తునియలునై రథ గజములు
అననేటికి ఆశ్విక భట అవనీ పతులర్

ఘన ఖడ్గాయుధ అస్త్రులు
అని నేలకు గూలి విరిగె అటునిటు వేవేల్

వ. అట్టి మహావీర రణమందున మద్రపతి తనదైన భుజబల వీర విక్రమ పరాక్రమ శస్త్రాస్త్ర ఆయుధ శక్తి నైపుణి జూపుచు పాండవాగ్రజు నంటి–

క. మంటికి మింటికి ధాటిగ
అంటించుచు అస్త్ర ధార ఆపక గురియన్
మింటిం గల కర్ణ గురులు
యేంటీ యీ శల్యు లావు యేమని పొగడన్

క. వానిని మించిన తేకువ
తానును గురిపించె శరము ధర్మజు డెంతన్
యేనాడును చూప కపుడు
వానగ శరజాల మొలిపె వహ్వా యనగన్

క. దానిం గనియుం వారలు
యీ నాడిదె చూచు చుంటి్మ యీ ధర్మజునిన్
యే నాడును మున్నెరుగము
సానం బట్టిన రణధుడు సమరావనిలోన్

వ. మరియు అనేక వేల రథాశ్వ భట సేనలం గూల్ప నా శల్యుండు–

క. తనదౌ కౌశలత కొలది
అని గూల్చెను పాండ్వ సేన్ల నరి భీకరుడై
తన శక్తియు దెలియు నటుల
అనునాయక కౌరవేంద్రు డాహా యనగన్

వ. కర్ణ తనూజులు చిత్రసేన సుశర్మ లిర్వురును తమ కెదురైన నకులుని కెదురు నిల్చి తండ్రిని మించిన తనయు లనం–

క. అశిధారా ధృతి జూపుచు
కశి దీరగ అస్త్ర శిఖల కమ్ముచు పెలుచన్

మసిమాడ్చ చెలగి రెంతయు
వశ వర్తన దుస్తరాస్త్ర వారధు లెగయన్

క. నకులుడు సహదేవుడునుం
అకలం కాయుధముల నంటి ఆ యిర్వురితోన్
ఒకలా జరిపిరి యుద్ధము
బకమర్దను మించి చెలగి బహువిధ గతులన్

వ. ఆ వారల యుద్ధ గతుల అరి సేనలు పెక్కు గూలుటయు కురు సేనానులు చిత్రసేన సుశర్మలు పెచ్చు రేగుటయు–

క. నకులుని దివ్యాస్త్ర పటుత
ఒక వేటుకు కర్ణ సుతులు ఒరుగగ వరుసన్
కక వికలౌచును పారిరి
సకలారులు కృపుల సేన్ల దశదిశు లగుచున్

వ. ఇట్లు జరిగిన యుద్ధమున నకులుని చేతిలో కర్ణ సుతులు చిత్రసేన సుశర్మలును అనేక వేల సేనలు రథ గజ తురగాధిపులు నేలం గూలుటయు, శల్యుడు పరాక్రమించి–

శల్య భీముల గదాయుద్ధము

క. చిరుతలు కర్ణుని తనయులు
శరచారణ కోవిదులును సమరోద్ధతులున్
కురు సేన లనేకు లటుల
తెర మరుగై గూల జూచి ధీరోద్ధతనున్

క. కనుగవ నిప్పులు రాల్చుచు
కనుగొని భీమానుజులను ఘనచాప్ధరుడై
మునుకొని శరజాల మొలపె
తనదౌ ఘన రాజనీతి దర్పిత మతియై

వ. అప్పుడాతని విజృంభణమును జూచుచు–

క. శత ధారాధర శృంగక
ధృతిమంతము వజ్రతుల్య దుర్దమ పటుతన్
రతిరమ్య రణధురీణత
అతి భీకర గదను బట్టి అనిలాత్మజుడున్

క. ఉరవడి శల్యుని దాకుచు
కురుసేనా నాయక రణ కోవిదు లరయన్
సరి వీరుల గద పోరని
తరతమ్యము లెంచలేక ధృక్కులు నిల్పిన్

క. తమ కార్యము లెల్ల మరచి
సమ యుజ్జీ లనుచు సేన సామద శక్తుల్
తమకము వీడక జయవిధి
సమయింపను ఒకరి కొకరు సాహసు లెంతన్

క. గర్జింపుల సకిలింపుల
దుర్జయ గద శబ్ద ఘోష దుర్భర మగుచున్
నిర్జర లోకము లంటిన
పర్జన్యుని ఉరుము నుండి పడు పిడుగులునై

క. ఘోషింపను దిశలు వెలుగ
భూషించుచు నెల్లవారు పొక్కుచు నెంతో
భాషించిరి కూడదనుచు
శేషించిన వారి కేని సేమం బనకన్

క. ఉరుతర జృంభణ గతులరు
తర మెచ్చుచు కిందు మీద ధరణీ రజముల్
విర జిమ్మగ నల్దిశలను
కరిద్వయమై పోరు నంత కరిపుర నృపుడున్

క. కని శల్యుడు నీరసిలగ
తన సేనల గదియించుచు తానుం యెగసిన్
మునుకొని చుట్టుచు భీముని
అనునాయక వీర అనుజు లాతని గూడన్

క. ఇరుగడ తగులము పెరిగియు
భరమై ఆ భీము ధాటి బాధాకరమై
అరదమున శల్యు డొరుగగ
తరలించెను కృపుడు వేగ తానా రథమున్

క. మద్రేశుని గద ధాటుకు
భద్రేభమ్మరచి నట్లు పాండవు లడరన్
అద్రియ గూలిన దడవుగ
నిద్రకు లోనైన యటులు నీరస పడుటన్

వ. ఇవ్విధమున అమ్మహా వీరు లిర్వురును అనుకంపకు లోనగుటయు ఉభయ సైన్యముల నడుమ హాహాకారములు చెలగుటయు, తివిరి వారలు తెప్పిరిగొని ఉద్దండ బలోద్దండులు తమ తమ సేనల గూర్చుకు–

క. కరి దంతి గజాశ్వ రథులు
తురగాధిప భటు లనేక దురితాస్త్ర ధరుల్
గురి జూచుకు సరి వేటుల
పరిపంథిత పోరి రెంతొ పటుతర ముష్ఠల్

వ. అప్పట పాండవాగ్రజు నగ్రభాగమున నిలిచిన చేకితాన పురస్సరులైన యోధులు కురు విభుం దలపడుటయు–

క. సరి దాకుచు కురుపాండవు
లురుతరులై యుద్ధ గతుల ఉరకలు వెట్టిన్
తరుముకు యొండొరు సేనల
దురితాస్త్రుల జావ నగుచు దోర్బల యుక్తుల్

వ. పాండవ పక్షుండైన చేకితానుండు దుర్యోధనుతో తలపడుటయు, నప్పుడు–

క. మునుకొని మూగిన వారల
తన సేనల తోడ గూడి తడయక కృపుడున్
తన విభు దుర్యోధనునకు
అనుకూలుం డగుచు వచ్చి ఆతని నడ్డిన్

క. దరి జేరుచు మీది కురుకు
దురితుండా చేకితాను దూల్చియు అవనిన్
తరిమియు తరిమియు వెంబడి
కరిచే మర్దింప జేసె కఠినుం డగుచున్

వ. అటుల నా శల్యాధిపత్య కురు–పాండవ యుద్ధమ్మున చేకితాన ప్రభృతులు మడియ అర్జును నొడ్డుచు సంశప్తక వీర యోధులు అశ్వద్ధామ దృష్టద్యుమ్నునితోను శల్యునితో ధర్మరాజును దుర్యోధను ఆధిపత్యమ్మున మూడు వేల త్రిగర్తి సైన్యములవారు సాత్వకుని తోడను వీరాధివీర ఘోర రణమ్ము జరుపుటయు, పైకెగసిన రణధూళి కన్నుల కడ్డంబగుటయు, సింహనాదమ్ములు చెలగుచు బిరుదముల ప్రకటించు కొనచు నృపసేనా తండమ్ములుజయోద్ధతులై బోరం బోరుచు హాహరవంబులు నింగి ముట్ట చెలంగు నట్టి యెడ–

క. పరవశుడై మద్రపతియు
అరి భీకరు డగుచు కుంతి అగ్రజ సుతుడున్
తురగాధిప సేనానులతో
మరిమరిగా బోరి రెంతొ మరణాంతకులై

చ. పటుతర ఆయుధావళుల పాటవ అస్త్రు లనేక వేనవేల్
దిటవత పోరు టెంతయును దిక్కులు పిక్కిట్టల సంగరోద్ధతుల్
కటకట లాడుచుం మనము కావరమెంచన ఉక్కు మిక్కిలై
ఇటు నటు అంగ్విహీనులయి యేగతి స్రుక్కిరొ జావ నెంచుచున్

క. కుంతీ మధ్యము భీముని
అంతం బొందింప నెంచి అశ్వద్ధామ్యున్

యెంతయు నా సంశప్తుల
నంతము గావింప నెంచి నర్జున కవలున్

క. అపురాపాస్త్రము లంటుచు
ద్రుపదాత్మజు ద్రుంప నెంచి దుర్యోధనుడున్
అపనింప నా త్రిగర్తుల
అపనుండై సాత్యకియును తలపడి పోరిన్

క. రండని ఆ కురు పాండవు
లొండొరుపై బాణ రుచులు యోద్ధతి మెరయన్
చెండుచు జీల్చుచు మూకల
మండించిరి అగ్ని శిఖలు మారణకరులై

క. అటులా రణవిధు లందున
చటులాస్త్రుడు మద్రవిభుని చాపము నంటిన్
పటుతరుడా ధర్మ తనయ
చటుకున పడి మూర్ఛ నొందె తల్లడ మందన్

క. కళవళ పడి భీమానుజ
దళవాయులు వాని రథము దరికొని వేగన్
తొలగించియు భద్రగతుల
గుళికల మూడింట దేల్చి కూర్చొనజేయన్

క. ఈ లోనన కురు సేనలు
వాలాయపు కుచ్చు లెగపి వాసవు సుతుపై
కాలానుగుణ్య రణధులు
లీలగ పై కెగసి నంత లీలగ నతడున్

క. చేయూపుచు భీమాదికి
దూయుచు యిరు కేల అస్త్ర దుస్తరు డగుటన్

చేయికి చేయిం గలుపుచు
చేయూతగ వచ్చినంత చీల్చుచు కురులన్

క. నానావిధ అస్త్ర ధరుల
నానావిధ బాణ రుచుల నంటుచు దవిలిన్
యేనాడును చెలగ నటుల
యీనాడీ కురు రణాన యెంతయు ఘనుడా

వ. వాసవ నందనుండు కృష్ణ సారధ్యమ్మున దుర్యోధనాశ్వద్ధామలతో దలపడి–

క. వీరావేశుం డగుచును
ధారాపాతాస్త్ర రుచుల తరతమ గతులన్
వారల యిర్వుర తూపుల
ధీరుండై మధ్య గతుల దేల్చుచు చెలగిన్

వ. కురుపతి సేనా సముదయ రధముల జీల్చియు చేతనములు ద్రుంచియు బాణాసనములు విరిచియు సూతుల దీటడంచియు పర్శ్వ గతుల చెండాడియు అరదాశ్వ హయముల చీకాకునొం దించియు తోమర వింజామర తూణీరమ్ముల పెల్లగిలం జేసియు ఆత పత్రమ్ముల రూపడంచియు దేహ రక్షకమై తొడవులు విరుగం గొట్టియు చక్రమ్ముల తునియలుగా నొనరించియు నెత్తురు లో డం మేనుల ఛిద్రము గావించియు కరచరణమ్ములు నరికియు కుత్తుకలు దెగనేసియు వక్షమ్ముల జీల్చియు కిరీటమును నేలం రాల్చియు రౌద్రం బావహించిన కురు రుద్రుని వలె సంక్రీడనం బొనర్చె. నప్పుడు–

క. వేనకు వేలౌ దొరలును
మానితులౌ ఆశ్వికులను మహిమాన్వితులౌ
సేనాను లనేక పదులు
వానకు గూలిన తరుగతి వసుధకు రాలన్

వ. దానం సహించనివాడై గురుసుతుం డశ్వద్ధామ వారలం గదిసి–

క. అతి వీరత దురితాస్త్రుడు
కతిపయ శరధార లొలిపి కవ్వడి కృష్ణున్

మతి చలియింపగ జేయుచు
అతులితుడై పాండ్వ సేన్ల నవనికి గూల్చెన్

వ. అప్పుడు సురథుండను పాంచాల నృపుడు అశ్వద్ధామం దాకుచు–

క. పదియారమ్ములు ఉరమున
పదిలముగా నాటనంత బలువిడి నతడున్
గదియించుచు మూడు సరులు
వదలిన అందొకటి దాకి వసుధకు రాలెన్

వ. అయ్యవసర యుద్ధమ్మున–

క. కురుపతి దృష్టద్యుమ్ముని
యిరువది ఆరమ్ము లేసి యద గదిలింపన్
శరముల నారింట విరిచె
తరమెచ్చుగ ద్రుపద సుతుడు దరియుచు వానిన్

వ. కృపుడును కృతవర్మయును బలువిడి యురవడించి శిఖండిప్రభృతులం దాకియు, వారలు యెదురు దిరిగి –

క. దురుముచు వివిధాస్త్ర గతుల
తరుముకు ముందుకును రావ దడయక కృపుడున్
కురు వీరుల దరి జేర్చుకు
తరిమెను దివ్యాస్త్రు లేసి దడ గొన మదిలోన్

శల్య ధర్మనందనుల ద్వంద్వ యుద్ధము

వ. ఇటుల జరుగు మహాభారత రణరంగమ్మున వేరొకవంకన ధర్మజునిపై కదిసి శల్యుండు–

క. పది రెండొ వాడి శరులు
యదపై నాటంగ ధర్మ్మజ యేమియు గొనకన్
విదళించుచు పైపైకిం
వదలెం మరి యారు శరము వాన్పై కినుకన్

వ. వాని నన్నింటిని–

క. నడుమన ద్రుంచుచు శల్యుడు
కడు భీకరు డౌచు చెలగి కార్ముక మెత్తిన్
విడచెను అమ్ముల వానది
దడగొన పాండవుల సేన ధర్మజు డంతన్

క. ధీయుత శస్త్రాస్త్ర ధరుడు
వాయువ్యాస్త్రమును విడచి వానిని నంటిన్
ఆయుధ మంటక నీయక
సాయుధులా శల్య సేన్ల సతమత పరచెన్

వ. అంత శల్యుండు కోపోద్రిక్తుం డగుచు విజృంభమానుడై ధనువు నంటి శిత శిలీ ముఖమ్ముల బరపుచు ధర్మజుని వెన్నుదన్నుగా వచ్చు నకుల సాత్యకులపై–

క. శిత శత యూఖము లిడుచును
అతులిత నిశితాస్త్ర తతుల నాటుచు నురముల్
కుతకుత లాడగ తనువులు
ధృతిమంతత శల్యరాజు దూకెను చెలగిన్

వ. ఆ దూకుడు వడికి పాండ్వసేనలు నల్దిక్కులకుం చెల్లాచెదరగుటయుం జూడజూడ –

సీ. కరుల ద్రుంచెడు వేళ ఘనసింహ కొదమయై
నరసింహరూపుడై నింగి కెగయ
అరదముల్ దెరలింప అపురూప అస్త్రమ్ము
హరిచేతి చక్రమ్ము నట్లు దోప
తురగాధి రథవాజి దునుమాడు పట్టుల
పురుహూత ధాటిమై పొటమరించి
బహు అస్త్ర కరవాల భటసేన దెగనేయ
భార్గవరామునే భంగ పరుప

తే. శౌర్య వీర్య ప్రతాపాగ్ని చెలగనొచు
పాండు పుత్రుల సేనంత పార దిశళ
చీల్చి చెండాడె నుద్దామ సింహ గరిమ
మహిత దివ్యాస్త్ర యుక్తుడై మద్రభూపు

చ. అది గని ధర్మజానుజులు అందరు గూడుకు ఒక్క పెట్టునన్
గదియుచు శల్యభూపుపై గాఢ శరాస్త్రుల వెంట నంటుచున్
ఉదరము రొమ్మునం మరియు ఊరుల బాహుల మూపునందునన్
వదలక నాటి రెంతయును బాధిల జేయుచు చుట్టుముట్టియున్

వ. మరియును ఆ శల్యుని–

చ. అరదము రెండుగా విరుప ఆహవ యుక్తులు భీమసోదరుల్
తరిగొని కౌరవేంద్రునని తాకుచు సేనల కడ్డు నిల్చియున్
కరి హయ యూథముం జణకి కార్ముక శల్యుని నొంటి జేయగా
కురు గురు సూను డడ్డుకొని కూర్చుకు నేగెను తా రథమ్మునన్

వ. అప్పుట ధర్మనందనుడు యెటులైనను తాను శల్యుని వధియింప నెంచిన వాడు గావున మనంబున చింతించుచు మహిమోద్దండ కురువీర సేనావాహినుల జీల్చినగాని తనయొక్కని వల నంగాదని నిశ్చయించుకొని శల్య రక్షణార్థము వచ్చు కృప కృతవర్మాశ్వద్ధామ సౌబల యోధుల న డ్డగించునదిగా భీమ నకుల సహదేవ సాత్యకి ప్రభృతుల పురిగొల్పిశల్యునితో తలపడ నిశ్చయించి కరతలంబెత్తి మామాయని యెలుగెత్తిబిల్వ నన్నరవరుండుపౌరుష మానసుండై మరలితన సైన్యము లం బురిగొల్పుగొని నయ్యుధిష్ఠిరుందాకిన, ఆతండును రెట్టించినపౌరుషంబున శల్యుం దాకుచు–

క. పదియారమ్ములు నురమున
గదియించను బాహు యుగము గర్వోన్నతిమై
విదళించియు ఘోర శరుల
గుది గుప్పగ గూలనేసె కోరిక దీరన్

క. సమరోద్ధతుడా శల్యుడు
అమరత్వము నొందగానె ఆకుల మతులై

తమలో నాయకు డెవరన
తమరే తగ యోధవర్య తధ్యం బనుడున్

వ. అత్తరి ఆ సమరంబున–

క. నెత్తురు బాఱెను ధరణిన
గుత్తగ వేన్వేలు గూల కురువీరు లనిన్
సత్తువ జూపిరి పాండవ
మత్తేభులు భీమ అనుజ మాద్రీ సుతులున్

క. మదమత్తులు చతురంగులు
పద దళములు నూరు వేలు భండన వీరుల్
గద ఖడ్గ ఆయుధాలతొ
వదలక పోరాడి గూల్రి వసుధాస్థలిపై

క. మడిసెను గజము వేలుగ
కడమై మరి రథము లెన్నొ ఘనమై చెల్లెన్
పడి జచ్చిరి నేల కొరిగి
వడి తూపుల వేగ సరళి పటుతర ముష్కుల్

వ. అని పల్కుచు సంజయుండు–

క. మనవారలు వెనుదీయక
అనిరౌద్రులు వీర ధీర అవనీ పతులున్
వెనుకాడక ధర్మజుపై
పనిగట్టుకు ఉరక లెత్తి పటుతర యోధుల్

క. బకహారుని మీది కురికి
సకిలింపుల తురగ సేన్ల సమరోద్ధతులై
నకులాది వీర రౌతుల
ఒకలా వెంటాడి దరిమి రోద్ధతి మిగులన్

వ. కృతవర్మ సాత్యకిని వెంటాడియు అశ్వద్ధామ దృష్టద్యుమ్నునితో దలపడియు సంశప్తక

వీర గణము పాండవ మధ్యముని తోను కురుసార్వభౌముడు కుంతీ మధ్యముని తోను సౌబల ఉలూకులు శిఖండి తోడను కాంభోజ యవన శతానీకములు చేసి మత్స్య భద్రక ప్రభృతి గణము లతోడను కురుకుమారులు ద్రౌపదేయుల తోడను కృపుడు యుధామ్యుల ఉత్తమౌజాది పాంచాలు రతో తలపడి ఘోర వీర రణం బొనర్చి రనియును.

శల్యానుజ చుట్టంబులు ధర్మరాజును జుట్టుముట్టుట

క. వివిధాయుధ అస్త్రధరులు
అవిరళగతి పోరి పోరి హతవిధి గతులై
భువి నీల్గుచు కురువీరులు
పవనాత్మజు పాల బడిరి భారత అనిలోన్

వ. కురు భూవరునకు తోడుగా వచ్చిన సాళ్వ భూపతి యప్పుడు–

క. హెచ్చుగు గజయోద్ధతుడై
విచ్చలవిడి రణము నెఱపె వీరుడు సాళ్వం
డెచ్చుగ పాంచాల్న్రుపుపై
ఉత్సుకుడై పోరి మడిసె ఉరుభీకరుడై

వ. శకునిమామ తోడి కురుసేన నెల్ల నడ్డుచు నకుల సహదేవులు తమ ఆశ్విక దళ ములతో–

క. వెనుకాడక యెదురేగియు
అని దూకుచు అడ్డు దవిలి ఆహవ భూమిన్
మునుకొని చెలరేగి పెలుచ
తనిగా ఆ శకునితోడ తలపడి పోరిన్

క. తురగాధిప రథయోధము
కురువాదుల సేన నంటి కొసరుచు రేగిన్
పరలోక గతుల జేయుచు
తరిమిం తిమిరమ్ము బాపి తీటడగించన్

వ. శకుని మామయు తన సమరోద్ధతిం జూపుచు పాండవ సేనానీకమ్ములపై–

క. అతి భీకర అస్త్ర తతితొ
పతి సేనల గూర్చుకొనుచు పాండవు సేనన్
కుతకుత లాడించి విరచె
మితిమీరిన గర్వు డగుచు మేదుర ఫణితిన్

వ. అట్లు సాగిన ఆ వీర ఘోర భారత రణరంగమందు అశ్వద్ధామని చేతిలో సురథులను పాంచాల వీర శూర నృప సోదరులును ధర్మజుని చేతిలో శకుని మామయు సాళ్వభూపతి తన ఏనుగు బలగములతో సాత్యకీదృష్టద్యుమ్నుల చేతిలోను చేది మత్స్య భద్రక గణములు కాంభోజ యవన శతానీక బలగములతో పాటు పోరిహతు లగుటయును, ఐనను సశేష శేష సైన్యములతో కురు వీరుడు దుర్యోధనుడు అచంచల ధైర్య స్థైర్యములతో పాండవానీక సైన్యములను లెక్క గొన క పార్థ కృష్ణుల కెదురొడ్డి నిల్చి దూషణ భాషణాస్త్రములతో పోరవచ్చు వానిం జూచుచు –

దుర్యోధనుని మూర్ఖతం జూచుచు పార్థుడు కృష్ణునితో

క. చూచితె బావా యీతని
రాచ కటుత రాక్షసంబొ రణ శూరతయో
నీచత కాదే దలపను
వాచాలుని రాజ్య కాంక్ష వదలని మనమున్

క. ఏమని పల్కుదు దెల్పుదు
ధీమంతత యెగయు వాడు దీనత నొందిన్
సామంతులు జావ మిగిలి
ఆవంతయు లేరు పల్క నవనీ పతులర్

క. ఎందరు చెప్పిన వినకను
పొందది దలపకనె మదిని పోతరితనతన్
సంధియ నాకేల యనుచు
రంధికె తల యొగ్గ టదియ రక్కసు డగుచున్

క. అనునంతన గోపాలుడు
విననేటికి వీని జన్మ వినిపిం తనుచున్
అనినార్గాదే పెద్దలు
కని యీతని పుట్టు వేళ కావరు డనుచున్

క. బల దర్పుడు కుల క్షయుడని
తులవ తనంబు నను దూలు తుంటరి యనుచున్
అలనాడే దైవజ్ఞులు
సెలవిచ్చిరి కాక ఘూక శబ్దాల్వినుచున్

వ. అదియునుం గాక వినుమీతనికి తగిన యట్లీతని మామ శకుని దుష్టత్వము కర్ణ దుశ్శాస నాదుల సాంగత్యము తండ్రి లుబ్ధ ఉదాశీనత్వ మమకారము దురహంకారము కులదర్ప రాజ్యా కాంక్షయు యీతని నింతకు దెచ్చినవి. విధికాక మరేమి?

క. విని నే భీష్ముని పలుకులు
విని నే అల గురుని మాట విముఖుం డగుచున్
విని నే ధర్మజు మాటలు
విననేటికి విదురు మాట ఆప్తత యనుచున్

వ. అది యట్లుండ నిమ్ము. యుద్ధమునం గంగాసుతుండు పడినప్పుడు గానీ గురుడస్త్ర సన్యాస ము జేసినప్పుడు గానీ కర్ణ శల్యులు తెగినప్పుడు గానీ యీతని బుద్ధి మారలేదు. ఇంకనుం దుర హంకార మదోన్మత్తతను నున్నవాడు కడదాకనే జనవలయు గాదె యనునంతన తన రథమునడు పు మనుటయును–

క. ఎదురై కురురాజు కనిన
పదునెన్మిదొ రోజు రణము పార్థా యనుచున్
మృదువుగ పల్కుచు కృష్ణుడు
వదలెను గుఱ్ఱాల తాళ్ళు పరువులు దీయన్

చ. రథ విధ సేన లన్నియును రాసుకు పోగ సంగరోద్ధతిన్
పదిగులు ఆశ్వికా గణము భండన వీరులు ఆయుధాలతో

బధిరత మానసంబునను బాంధవ కోటుల మట్టుబెట్టుచున్
మథనము జేయగా జనెగ మాన్యుల నెల్లర యుద్ధభూమిలోన్

ఉ. పోరది యెంతయో జరిగె భూ రమణీంద్రులు కౌరవేంద్రుడున్
ధీరత నొడ్డియుం సరిగ తీరని ఆశను మానసంబునన్
వారణ జేయుచుం జెలగి వాసవు నందను నెల్ల భంగులన్
భారత వీరులా నరుని బారిన పొక్కుచు అంతమొందగాన్

వ. జనుచు కౌరవానీకములు అనేక ప్రకారముల భండనముం గొని పరవశించిపోవు పాండవానీక సేనానుండైన భీమసేనునితోడను మాద్రీ కుమారుల తోడను కురువర రాజేంద్ర కురుకువారులును శకుని తనయుం డులూకుండును ప్రతిఘటించి ఆరు వేల గుఱ్ఱపు దళములతోడను పదునొకండు వేల కాల్బలముల తోడను విక్రమాటోప గతులం బోరాడుటయును ఘటాఘటన రాపాడెడు ఖడ్గాది ఆయుధ సంజనిత శబ్దముల తోడను విరిగి పడెడు ఘోటక ప్రకరంబుల తోడను ఖండితావయవ బాధా జనిత శోకాన్విత హాహాకారరవంబులతోడను ప్రళయకార రుద్రావని ఘోరపాత హేయ శబ్దమ్ముల తోడను దుర్గంధపూరితమ్ముగ యుద్ధభూమి రోతోద్భూత మ్మగుటయును–

చ. ద్రుపదుని సూనునిం దరిమి దుర్దమ శక్తుల కౌరవేంద్రుడా
రిపువర పాండవేయు నలరింపుచు మించుచు భీమసేనుపై
కుపితత యెంతనా దెలియ ఘోర శరాస్త్రము లంట నేయుచున్
విపినము వాల్చు వహ్ని యయి వేసట గొల్పుచు ఉగ్రరూపుడై

వ. భీమసేనుండును అఘటిత కరవాల అస్త్రశస్త్ర శరజాల చతురంగ వీరభట సేనాతతులం బురిగొల్పుచు కుపిత మానసోద్రేకుం డగుచు కౌరవ రాజేంద్రు బలగంబులం ప్రతిఘటించి కుడి యెడమల యెదరువచ్చు వరవీర కుమారుల నురుమాడుచు ఆభీల గద దండమ్మును ద్రిప్పుచు నిద్ర లేపం బడిన బెబ్బులి మాడ్కి–

క. రౌద్రాకారత నొప్పుచు
ఉద్రేకత పెల్లగిలగ యోద్ధతి మిగులన్
మద్రేశుని తరువాయిగ
క్షుద్ర కౌరవ సేన దవిలి కూకటి ద్రుంపన్

క. పటపట కొరుకుచు దంష్ట్రలు
యెట నున్నాడో కురుపతి యేమైనాడో
పటుతర సేనాగమిలో
చటులోద్ధతి ద్రుంప నెంచె సమరంబుడుగన్

వ. అట్టి యెడ కృతవర్మాది కృపాశ్వద్ధామలు తేరు గమిలోనం కురుపతిం గానక కళవళ పడుచు కలనం బడియెనో యని అనుమానించుచు మానవ పతులం అడిగిన కొందరు శకుని దెస కరిగెనని పల్కుట విని అనిల సుతుండు తన రథమును అటుగా పోనిమ్మనిన వాని రథమ్మును అడ్డుచు–

దుష్ప్రద దుర్విష ప్రబృతి కురుకుమారులు భీముని చేతిలో జచ్చుట

క. పాండవ పాంచాల్సేనల
మండించుచు అస్త్ర సెగల మారణకరులై
రండని భీముని కెదురై
దండి మగంటిమను జూప దర్పిత మతులై

వ. సౌబల ఉలూకులును వారిం గలిసి భీమసేనానులం జుట్టిముట్టుచు చతుర్శత స్యందనములతో నడగు సాత్యకిం దాకుటయును, ఆతండు కుంజనప్రక భంజనకర రణవిధపారీణుండయి శత విశిఖంబుల గురియుచు యెక్కుడు మదమ్మున ఖడ్గాస్త్ర శస్త్ర బాణముల ప్రాణమ్ములం గొనుచు కురురాజుపై కెగయుటయును, సుయోదనుండు హత శేషంబైన యేనూరు రథ దంతిక తొమ్మన్నూరు తురగ గమి తోడను దశ సహస్ర పదాతి సేనా బలగమ్ములు వెంటరా సమధిత సాయక తతి వేగమ్ముల సేనానికరంబుల సమయునట్ల మారణకర రణక్రీడనమ్ము సలుపుటయును,అందు–

చ. బకహరు చేతిలో బడియు భాసుర తేజు లనేక వేలుగా
వికలురునై అనిం దెగిరి వీరులు శూరులు సంగరోద్ధతుల్
శకునియు కౌరవేంద్రుని ఘన సంతతి దుష్ప్రద వీరు లెందరో
నకులుని చేతిలో బడియు నా యను వీరు డులూక నాముడున్

వ. అట్టి యెడ కౌరవానీకము లెల్లరు హడలెత్తి పర్వ హాహాకార ధ్వనులు పెల్లుబుక కౌరవ

నాధుండు సుయోధనుండు దెగి పడియెనని తన్ను కృతార్థుంగా దలంచుచు భీమసేనుండు తొడ చరచుటయును. కాదని యదుపుంగవ గోపాల నందనుండు వాసవాత్మజునితో యిట్లను.

చ. మిగిలెను ఆ సుయోధనుడు మీరుచు జావక రూపు మాసియున్
అగపడుచుండె ఆ దరిని ఆహవ భూమిని ధీరచిత్తుడై
తగులము మాని సైన్యములు దారిన బారెడు చూడు మల్లదే
వగపది దీరు ధర్మజుకు వాసవ నందన ధర్మ మేర్పడన్

ఉ. చచ్చిరి కౌరవాధములు సంగరమందున భీమసేనుచే
అచ్చెరు వందగా జగము లన్నియు మెచ్చగ ధాత్రి చల్లగా
నిచ్చలు భారతావనిన నీతియు ధర్మము రాజ్యమేలగా
సచ్చరితా సుయోధనుని చావదె మూడెడు నిస్సహాయతన్

వ. అనవిని అర్జునుం డప్పుడు సవినయంబుగా నమస్కరించి అంబుజాక్షునితో బావా!

చ. సమయగ జేస్తి సర్వగుడు సద్భవ గౌరవ పెద్దలందరిన్
సమయగ జేస్తి బంధు జన సాహస వీరుల సంభవాఢ్యులన్
సమయగజేస్తి ధర్మ పర సంగర సేనల పూర్వకర్మతన్
అమరత నొందగా కులము అద్భుత వీర్యత సత్య దక్షతన్

వ. అనునంతన కౌరవపతి సుయోధను కండగా మిగిలి వచ్చిన గాంధార గజాశ్వ రథ యోధ మును త్రిగర్త స్యందనసందోహ సైన్యంబులవారును గోవిందపురందర నందనులపై నురవడింప–

క. పటుతర బాణ పరంపర
దిటవత గాండీవ ధన్వి దీప్తి చెలంగన్
నిటలాక్షుని రూపరించి
భట యోధము నెల్లద్రుంచె భాసురు డగుచున్

వ. అటుల నా కౌరవ దుర్నయంబుల కెల్లను మూలమైన సౌబల ఉలూకాది సర్వ కౌరవ సైన్యంబులు మాయుటం జూచుచు ధర్మ తనయ ప్రముఖులు ప్రమోదాంతః కరణు లగుచు నిజ శంఖంబులం బూరించిన శౌరియు పాంచజన్యంబు పూరింప భూ నభోంతరాళమ్ములు ప్రతిధ్వనిం ప శోకాతుల మానసుండై సుయోధనుండు తన చుట్టును నా యను వారు లేమిం దలచుచు

నిటు నటు తొలంగి పోరంజూచె ననవిని ఆంబికేయుండు సంజయుని మొగంబై –

క. నా సుతు గతి యేమది కుం
తీ సుత ధర్మజుని భీము తీరది గనుమీ
వాసవ సూనుడు చాలును
భాసురు డా ద్రుపద సూను బాధల కెరయై

వ. ఏమైనాడని విలపించుటయు, నప్పుడు సంజయు డాతనితో –

క. వదరుచు వెక్కస పడుచుం
మద ముడిగియు మత్సరుండు మనసున కుమిలిన్
గద ధరుడై భుజ మందున
పద గతుడై యొంటి బోయె భవదీయు డనెన్

వ. అట మీది వృత్తాంతం బెరింగింపు మనుటయు
అను నిది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవిజనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబాతనయు విరచిత
–: శ్రీమదాంధ్ర మహాభారత శల్య పర్వ ప్రథమాశ్వాసము :–

శ్రీమదాంధ్ర మహాభారతము

శల్య పర్వము - ద్వితీయాశ్వాసము

శ్రీ పతి శరణాబ్జమ్ముల
నేపరులై గొల్చువారి కెలమిని గూర్చిన్
ఆపదలవి మాయ మగుచు
సాపేక్షత జూపువాడ సద్గురు దేవా!

వ. దేవా! వైశంపాయనుడు జనమేజయున కనినట్లు నిజపుత్రుం డేమైనాడో? యొంటి నెక్కడ నున్నాడో యని పుత్రవ్యామోహ పీడితుండగుచు–

క. సంజయ దెలియ బల్కుమ
కుంజరులా పాండు సుతులు క్రూరత నెగడిన్
జంఝూ మారుత మట్టుల
భంజింపం జూచువారు భాసురు లకటా

క. విని నే నాదగు పెద్దలు
వినిపించిన గురుల మాట విముఖుం డగుచున్
కననేరక ధర్మ పథము
చెనటియ కా, దనెదు వాడు చెనుటం గనమే

వ. అను నా కురువృద్ధ ఆంబికేయునితో సంజయుం డనియె నిట్లు.

కురు సార్వభౌముడు ద్వైపాయన హ్రదమున దాగి యుండుట

క. రారాజ రాజ శేఖర
నీరాజన కాన్క లొంది నిఖిలాధిపుచేన్
గారాబు సేస లొందెడు
ధీరోత్తము కిట్టి విధము దీనత గాదే

క. విధి విధము తప్ప జాలము
అధిపతి యా ఇంద్రుడైన అసురుల కోడిన్
అధికారము గోలు పడడె
బుధ విబుధుల మాట వినక పోడిమి తక్కిన్

వ. అట్లు సుయోధనుం డొంటిమై గదా భుజుండై యేగిన పిదప మిగిలిన మూకలు వీకమై

యెదుర్కొనం పొదివి పట్టుచు కిరీటి నిశ్శేష శత్రు సంహారము గావించిన వాడుగా జయోత్సేకుండై బంధుమిత్రాది జనంబులచే మెప్పు వడసినవాడుగా కపికేతనోజ్వల స్యందనమున కృష్ణ సారథ్యుం డయి పొలికలన క్షేత్రమున కేగిన, అందు కృపాశ్వద్థామ కృతవర్మలు ముప్పురును మిగిలియుండు టం గని నన్నునుం జూచుచు దృష్టద్యుమ్న సాత్యకులు తమలో దాము శత్రుశేషము ఉంచరాదను ట దలంచి సంజయుని హతము గావింప నెంచి మాటాడు సమయమున కృష్ణద్వైపాయను డవత రించి వారించి అంతర్హితుండైనవానికిహృదయమున అంజలించి బ్రతికిబట్టగట్టిన వాడనై నీసుతుం డెట్టున్నాడో యని ద్వైపాయన మడుపు దారిన అటకు జని కనుడు.

క. మితి మీరిన మాన ధనుడు
అతి దీనత పౌరుషాగ్ని అశ్రుల రాలన్
మతి బోయి పలుక నేరక
కుత కుత కోపాగ్ను లెగయ కొసరగు ఆశన్

వ. నా దెస గనుచు నిశ్చేష్ఠనుండై చూచువానిం జూచుచు నేనును మనోవేదనా భర పీడితుం డనయి కొంతవడికి మతిమంతుడ నయి అమ్మహీపతితో పరాశరాత్మజుని కరుణతాబ్రతికి బట్టగట్టి న సంగతిని కృతవర్మ కృపాశ్వద్థామలు ముప్పురు మాత్రము కురుక్షేత్ర రణరంగమున మన తట్టు బ్రతికి యున్నవారని పల్కిన –

క. కడ యాశల్ మొన లెత్తగ
మడుగున నా దెసగ గనుచు మనుజుం డగుచున్
వడి మేల్కొని నిట్టూర్చుచు
అడి యాశా పీడితుడయి ఆహా యనుచున్

వ. నీ సేమంబరసి నన్ను నీ కడకుం బంపనెంచి నా మూపున చేయిడి నీవనినట్లు సంజయా!

క. సమరావని మనవారలు
అమరత్వము గొనక మిగిలి అశువుల తోడన్
సమయింపను పాండు సుతుల
సమయా సమయజ్ఞు లగుచు సాహసు లగుచున్

వ. నా పగ చల్లార్తు రనుచు యీ మడుపు నందు ప్రాణావశిష్ఠుండై యున్నాను. నా ఊహకు

తగిన విధముగా నీ పలుకుల వలన నా ప్రాణములు మరల చిగురించినవి అనుచు–

క. అనుజుల దనుజుల కెల్లర
మనుజాధిప నృపకోట్ల మడియింప నయిం
కనులం పాండుల జావది
కననౌదే నాదు కనుల కౌరవ పతినై

వ. అనుచు పెక్కు గతుల వాపోవుచు నిట్టూర్పులు దిగ మింగుకు–

క. విధి నిలిపెం నన్నీవిధి
అధిపతినై రాజ్యమేల నౌదో యేమో
వధియింపం బడక మిగిలి
అధికుండా నరుని చేతి అస్త్రాన్బడియున్

వ. అనుచు పల్కుచున్నెడకు కురుసార్వభౌముం వెదకుకొనుచు కృపాశ్వద్థామ కృతవర్మ లేగు దెంచుటయు, నన్నుం గని దుర్యోధనుని విధం బెరిగిన మనఃక్రియా కలాపుడగుగురుపుత్రుం డశ్వ ద్థామ అల్లన దూరమున వచ్చువారలం జూచుచు పాండవుల నిగ్రహించియిచ్చోట నిల్చుటకార్యం బు గాదన నన్నుం గూర్చుకొనికృపాచార్య రథమ్మున శిబిరమ్ముల కేగుటయును. అందు–

చ. అలికిడి లేక మందిరము లన్నియు చీకటు లావరింపగా
వలవల యేడ్చువారలయి వావిరి పొక్కెడు స్త్రీ జనంబులున్
వెలవెల జూచుచుం పతుల పేర్కొన లేకను కూలెడు వారునై
తలకొక రీతిగా ఉవిద దల్చుకు ఆప్తత ఊరడించుకోన్

వ. ఒకరి కొకరుగ నున్నవారలం జూచుచు నీ కొడుకు యుయుత్సుండు శౌరికి నజాత శత్రు నకు యెరింగించిన కృపాపరుండైన ధర్మరాజు శౌరి అనుమతంబున భూపతి ప్రియభామినులం దే ర్ప వృద్ధాంగనా పరివ్రాజక జనంబుల నంపి ఉచిత ఆందోళికా ప్రకర పరిజన సహితముగా అం తఃపుర ప్రదేశముల కనుప, వారలం గాంచిన విదురుండు వారల వలన వినిన దంతయు–

క. తా నూహించిన తెఱగున
ఆ నూరు కురురాజ సుతులు అని దెగిపడగా

దీనాతి దీను డగుచును
ఆ నీచుడు బతికి యుంట అవనికి బరువే

వ. అని తలచి వాపోవుటయును, అట పాండవులు కురుకుల సార్వభౌమునికై వెదకుచు యెందును కానకనిజ శిబిరమ్ముల కేగుటయు, మేము మరల మడువు కడకుం జనుటయు, తమ రాక యెరింగించుకొనుచు–

కృతవర్మ కృపాశ్వద్ధామలు దుర్యోధనుం గని సంభాషించుట

క. కురునాధ లెమ్ము నురవడి
మరలను ఆ పాండు సుతుల మర్దించియు భూ
పరిపాలన మొనరింపవె
కరి యూధము గూర్చుకొనుచు గౌరవ మెసగన్

క. మిగిలియు నున్నాం నీకై
పగదీర్ప శత్రువుల జంపి భారము ఉడుపన్
తగులము లేకనె సూక్ష్మత
మొగసాలల నిద్ర వేళ మోసం బనకన్

వ. ఎట్టైనం గెలిచి భీము బాలించుట యుండె. నాక సుఖంబు లనుభవించుట యొండె. కాక నీ యట్టి వీరుడి కిది కార్యంబు గాదనియు హేయ మనియు ధీరోద్ధతిమై కార్యాలోచన చేసిన వానికి దుస్సాధ్యములు సుసాధ్యమ్ములై జయము కరతలామలక అనుభవ యోగ్య మగుననియ బల్క, రాజసంబైన ఆశ పెంపెక్క మనసునం సమాలోచించి అవ్విభుండు వారలతో –

క. సమయము గాదిప్పట్టున
కమలియు యున్నాము కరము కార్ముక మంటన్
సమయత సేనల గూర్చుకు
సమయించను వచ్చువార్ని సహచర గణమున్

వ. అనునంతన అల్లంత దూర తీరముల వచ్చువారల వాహన భుజాస్త్రముల నుండిన వస్తు సంచయముల గమనించి వీరలు జలాశయాంతర్గత సమస్త వస్తు మత్స్య శోధన పరులుగా

యెరింగి వీరు చూచిరేని మన రేణిజాడ బహిర్గతము కాగలదని యెంచి యెప్పటియట్ల దూర తీర ముల సంచరించ నేగుటయు, వారును వారల వెంబడి వచ్చిన ధర్మరాజాదులు నేరుగా ఆ ద్వైపా యన మడువు కడ కేతెంచి యిదియే ఆ కురునాధుడు దాగియున్న జలాశయంబని మత్స్య శోధకు లు దెల్పుటయును–

ధర్మరాజు మడుగున నున్న దుర్యోధనుం దూలనాడుట

క. రారాజ రాజ శేఖర
భారత రణరంగ కామ భాసుర యశుడా
వీరాధిప దుర్యోధన
నీరములం దాగియుంట నీకుం దగునే

క. పగదీర్పగ నున్నాడవ
మగటిమ ధర లేచి రమ్ము మాతుర బలదుల్
మగధీరానుజ కర్ణుదు
తగవున బడి చావ మిగుల తగునే దాగన్

క. కురువంశ క్షయ కారక
పురుషాకృతి నున్న మేకపోతువు గావా
వర జనితుల మము గెలువను
తరమా నివు గాక ధీర తక్కుల కేర్మిన్

క. దాగియు బతుకగ నెంచితె
దాగితె మరి చావకుంట తగునే యేర్మిన్
దాగొని చావక మిగిలే
యోగము భువి జనికి లేదు యోచించు మదిన్

క. నిను జూచిన మగనాలులు
మనముల తిట్టుదురు గాదె మత్సరు డనుచున్

అనుజన్ముల జావు వినుచు
తనుగా యిట దాగి యుంట తగదని నృపుకున్

క. ఇహ పరములు చెడు విను నీ
సహ జన్ముల తోడ యేడు సద్భవ జన్ముల్
మహనీయత గోల్పోవుచు
తహతహలై ముక్తి లేక తపియింతు రనన్

క. క్షాత్రము వీడిన వాడవ
క్షత్రియ సంజాతు గావ గౌరవు కావో
ఆత్రము పడకుము మదిలో
ధాత్రిం కలకాల మేల ధరణిం బుడితో

తే. మాన హీనుడ కురుకుల మహిత కీర్తి
మంట గలిపిన పాపి వీ మహిని పుట్టి
మమ్ము గెల్చిననాడె పో మహిత కీర్తి
నిలువ గలదంచు దెలియుమా నిజము నిజము

వ. అని అనేక ప్రకారమ్ముల దూలనాడుచు పౌరుషమును రేకెత్తింప పురుషకారుం డగుచు–

దుర్యోధనుండు ధర్మజున కుత్తరము నిచ్చుట

తే. ప్రాణ భయమున జీవుండు పథము దప్పు
అంతమాత్రాన పాతకం బంటనౌనె
ఆత్మ రక్షణ పాపమ్ము లౌనె యెందు
నీతి దప్పిన వాడె పో నీచు డగుట

తే. ఒంటినై యుంటి మీరైద్గురంట సబబె
గదను మించిన దేద్యు నా కడను లేదు
డస్సియుండె నీ దేహాలు ధర్మ మేర్చి
ఆగి రా రండు యుద్ధాన్కి అనుచు బల్క

వ. ధర్మజా! చచ్చి రందరును. చావకనుంటి నొక్కరుండ. నే నెవ్వరికై బోరుదు సర్వ శూన్యమైన

దేశమ్ము రాజ్య మగునె. ఏమియును లేని రాజ్యమ్ము నీవే యేలుకొమ్మిచ్చెద, నే నడవికిం జని తపం బొనరించు కొందు నన, పకపక నవ్వుచు ధర్మ తనయుం డాతనితో నీవిచ్చుట నే పుచ్చుకొనుట యేనాటి మాట. నీవు నిజముగా యీాయ దలచిన వాడ వైనచో తొలినాడే ధర్మబద్ధముగా పెద్దలు చెప్పినట్లు విని మా అర్ధరాజ్యమును పంచియిచ్చెడివాడవు. లేదా సంధికార్యమున కృష్ణుడు వచ్చి చెప్పినప్పుడు ఐదూళ్ళ నైనను యిచ్చి యుండెడువాడవు. అట్లు కాదని యుద్ధము కాక సూది మొన యంతయు గూడ యిచ్చుట కల్ల యనిపల్క లేదా? సుక్ష త్రియ సంజాతులు ఒకరిచ్చినవి ౖ గహింప రనుట నీ వెరుంగనిది కాదు. అనుటయు, నప్పుడు సుయోధనుండు నేను శాంతినే కోరి యిట్లాడుచుంటి నన, ధర్మరాజాతనితో యిట్లను. నీవు నిజముగా శాంతినే కోరుకున్న వాడవ వగుచో భీష్మ గురులు నీ తండ్రియు తల్లియు మంత్రులు చెప్పిన పలుకు లాలించి యుందువు. ఆది నుండియు నీవు మాతో వైర మూనియే యుంటివి. విషాన్నము దినిపించితివి. నీటద్రోయించితివి. అగ్నిం బెట్టించ నెంచితివి. నాగులచే కరిపించితివి. అధర్మ జూదం బాడించి అడవుల కంపితివి. రాజ్యము వీరభోజ్యమని గాదె జనశృతి. శత్రువులకు రాజ్య సంపద లిచ్చుట దాన ధర్మములుగావు. నీ వుండగా నే రాజ్యమేలి ప్రజల సుఖింప జేయుటసంభవము. కావున నీవు యుద్ధమునకు సిద్ధపడుటయే ధర్మము. రాజసము. దైవ కృప వలన నీవే జయించిననాడు యీ భూ వలయమంతయును మరల యేలుకొన వచ్చుకదా. లెమ్ము. రమ్మన.

క. బ్రతికియు గెల్చిన కాదే
అతి వైభవ రాజ్య మేల నగుటది నిజమౌ
ధృతిమంతులు ఐదు రొకట
మతిమంతమె యొంటి తోడ మార్కొన రావన్

క. మీరేవురు ఒకరొకరుగ
పోరాడను రండు వరుస పోడిమి మిగులన్
ధీరత నొడ్డుచు నందర
మారణ హెూమాగ్ని శిఖల మండించుజుమీ

వ. అటుల జాలరేని –

ఉ. భీముడు తక్క నీవనిన వీరుల సోదరు లిద్దరిద్దరై
తాముగ కూడుకు ద్రుప సుతాదులు యాదవ శూర శేఖరుల్
సాములు చేయగా జనిన చావగ జేతును సంగరమ్మునన్
యేమని దెల్పుదో మదిని యేర్పడ పల్కుము ధర్మబద్ధతిన్

వ. అనవిని ధర్మ తనయుం డప్పుడా ధృతరాష్ట్ర నందనునితో నీవంతటి సాహసోద్దండ భుజ బల గర్వమండి తుండనియే నిర్జయించి మడియించి గాని యీ రాజ్య సర్వస్వము స్వీకరించ నని పల్కుచుంటిని. ఇది విను. నీవనినట్లు –

క. రావల దైద్గురి తోడన
యే ఒక్కని తోడనైన యెంచుకు రమ్మా
నీ వెంతటి బలశాలివొ
నా వంకను అంతవాన్తొ మార్కొని బోరన్

వ. గెల్చిన సమస్త రాజ్యమ్మును యింకే అడ్డంకియు లేకుండ యేలనౌ దన, నిరాశా నిస్పృహ సంసేవ్యుండునై కడు దుర్లభ కష్ట సాధ్యంబగు మహీమండల మేలు భాగ్యము మరల యింత సుల భ సాధ్యముగా యే బలసంపదయు లేని తరుణమునఅనతి కాలములో రాగల్గుననుట మదిదలం చి ఆశాజనకుండై సంతోషాంతరంగుం డగుచు దుర్యోధనుండు పాండవాగ్రజునితో–

క. నీ మాటకు కాదందునె
నా మాటగ భీము తోడ నాయని బోర్దున్
యీ మార్జయంబు నాదే
ధీమాగా పల్కువాడ ధిరత నెగడిన్

వ. నా వద్ద యిప్పుడు గద తప్ప వేరొండు ఆయుధ సంపత్తి లేదు కావున–

క. గద విధ సంగర గతునై
అదయత భంజింతు భీము ఆహవ భూమిన్
గద గొని రమ్మను భీముని
సదయులు జూడంగ సమర సంగతు లలరన్

దుర్యోధనుడు మడువు వీడి వచ్చుట

వ. అనుచు నొడలు పొంగ జలస్థంబనం బుడిపికొని వజ్రతుల్య మణి మయములతో పొదగబడిన అప్రతిమాన కాంతిపుంజముల నీనెడు కనక పట్టికా మండితంబైన గదం గొని వచ్చువానిం జూచుచు జనంబులు విలయకాల మండ మండిత దండధరు మాడ్కిం దలంచు వారలగుటయు, పాంచాల పాండుకుమారులు తమలో–

క. చిరు దరహాసను లగుచును
కురు రాజుం జూచి జూచి గోముగ నగుచున్
సరి రా రీతని కెవ్వరు
దరి దాపుల పగటి వేష దర్శను లగుటన్

వ. కురు సార్వభౌముండు వారల–

క. ముఖవిక పరిహాస మెరిగి
నఖశిఖ పర్యంత కోప నయనుం డగుచున్
అఖిలము మండింప నగుచు
ముఖ పద్మము జేవురింప మోహావేశ్తన్

క. పటపట కొరుకుచు దంష్ట్రలు
మటుమాయము జేతు వీరి మత్సర బుద్ధుల్
పటుతర గర్వం బడచెద
కుటిలాత్మల నేలరాచి కుందగ జేతున్

క. అని మనమున ఘీంకృతుడై
అనుమానితు డగుచు వీరు అందరు పెలుచన్
పనిగట్టుకు ఒక్కటగుచు
నను జుట్టియు మట్టుబెట్ట నౌదురె అనుచున్

వ. అని మనం బరయ.

క. ధర్మజు ధర్మం బెరిగియు
దుర్మద దుర్నీత బుద్ధి దుస్సహు డగుచున్

ధర్మజ వస్త్రిర వీరల
ఖర్మలు పూర్తౌట నాదు గదనుం బడియున్

వ. అనుచు గర్వోన్నతిం బల్కుటయు, ధర్మజుండు దుర్యోధనునితో ధర్మము యెరిగిన వాడవు కావున–

క. వీరల అందరి లోనన
యేరుము రారమ్ము బోర యే ఒక్కనితోన్
వీర ప్రతాపయోధా
మారణ హెూమాగ్ని మడియ మామక యనుచున్

క. వెరువకు మదిలో గైకొను
ధరియించెడు కవచ మాది ధరణీయములన్
సరి జోడగు వర యోధుతొ
తర మెరిగియు గెల్వ నౌగ ధరణీ పతివై

వ. అనిన ఆ ధర్మ నందనునితో దుర్యోధనుం డప్పుడు –

క. భీముడె సాటౌ నాకని
వేమారులు పల్కనేల వీగక బోరన్
ఆమని మాకీ తగులము
ధీమంతత బోర నుంటి దీప్తిత కీర్తిన్

శ్రీకృష్ణుడు భీము నగ్గించి దుర్యోధనునితో గదా యుద్ధమునకు బంపుట

క. అనవిని యా అనిల సుతుడు
ఘన భుజుడై యెగసి పైకి గదనుం గొనుచున్
అని ద్రుంతును దుర్యోధను
అననేటికి అడ్డనైన హరి హరు నైనన్

వ. అనునంతన చిరు నగవులు యెగయించుకు తన మొగమున శ్రీకృష్ణుడు–

క. తనియం సరి నగ్గించను
చని దగ్గర బావ కనియె చరచుచు భుజమున్
జనియించిన వాడ్వ భువిని
ఘన యోధుల సంహరింప ఖరులం కురులన్

క. సకి యా హిడింబి యనుజుని
సకలోర్వీ దనుజ కోటి సామద బలులన్
బక కిమ్మీరక కీచక
వికలుర తా ద్రుంచనైన వీరుడ వనుచున్

క. దురహంకృత దుశ్శాసను
ఉరమును జీల్చి రుధిరమ్ము నుత్సుక ద్రావన్
వెరచిన వాడదె కనుచుం
దరి జేరని వాడు గెలువ తరమే నిన్నున్

క. అలనాడా సభ నాడిన
విలువగు నా రెండు పనులు వీగకె నెరుపన్
తొలగించి తొకని యెప్పుడొ
తల తీయుము వీని నిపుడు ధన్యత కెక్కన్

క. వర విక్రమ వీర జనిత
సరి సాటులు లేరు మల్ల సాములు గెలువన్
వరదుడ నీకే చెల్లెడు
దురహంకా ర్పీచ మడచ దుందుభు లెగయన్

వ. ఇవ్విధమున మనోల్లాస జయప్రద పల్కులం వృకోదరు బలోత్సేకమ్ములు రెట్టింప నుత్సాహ పరచి దుర్యోధనుండు దండి మగండనుచు పంచ బలులలో నీచే చావం బడనగు వారిలో నీతం డును ఒకడని అతి ప్రయత్నమున మాత్రమే జయమ్ము చేకూర గలదనుట సత్యమనియు పల్కిన, అక్కడ గలవారెల్లరును వానిం ప్రశంసించి పల్కుచు జయంబు పల్క భీముం డప్పుడు–

క. మదమతియై గద తిప్పిన
పదు నాలుగు భువన రాశి వార్ధులు యెగియన్
నది నద అడవుల తోడన
కదలాడుచు గతులు దప్పు గర్వోన్నతిమై

వ. అనుచు వజ్రాయుధమును బోలు దేదీప్యమాన తేజోమయ కాంతిపుంజముల విరాజిల్లం జేయుచు మణిమయ మాణిక్య నవరత్న ఖచిత సువర్ణ గదా దండమ్మును తనకుడి చేల మేరు దృఢ శిఖర సమాన భుజస్కందమున నమర్చుకొని మదమత్త దృఢ మత్తేభము పై కెగయు ఘన గర్జన విజృంభిత కేసరి చందమ్మున మరియు వృత్రాసురుపై యుద్ధమమున కేగు అమరేంద్రునిం బోలి దుర్యోధను దిక్కు మొగంబై నడచు నా సమరోల్లాసిత భానునిం జూచు సుజన కోటులు బంధు జనంబులు ధర్మమార్గనుల్ తమలో దాము దుర్యోధనుం దలంచుచు–

ఉ. ఇప్పుడు దేలనుం గలదు యీ కురు భూపతి చావ శౌర్యముల్
ముప్పని దల్పకెన్నడును మోసము జేయుచు పాండుసూనులం
గొప్పని యెంచి యా శకుని కూడుచు ఆడిన మాయ జూదమే
యిప్పుడు యీ విధిం తనను యిక్కడి కీడ్చుకు వచ్చెనం చనిన్

ఉ. చచ్చిరి సోదరుల్ సుతులు జచ్చె గురుండును భీష్మ కర్ణులున్
ముచ్చట దీరు నీ దినము మూలను గూలుటొ రాజ్య మేలుటో
సచ్చరితాత్ములం బొరియ జూచిన పాపము కూడకుండునే
చచ్చిన వానితో సమము చావగ మిగిలిన మందభాగ్యుడన్

వ. అనియు అనేకానేక విధముల పూర్వాపర విషయా విషయిక ముచ్చటలాడుచు వారల గదా యుద్ధమును జూడ రా జనుటయు–

భీమ దుర్యోధనుల గదా యుద్ధమును జూడ బలరామ దేవుడు వచ్చుట

క. యదుకుల రాముడు వచ్చెను
విదితులు తన శిష్య వరులు విశదపు యశులున్

గద యుద్ధము జేయ వినుచు
పదిమందియు వెంట రావ భరమౌ మదితోన్

క. వానిం గనుచును పాండవ
సేనానులు దెలిపినంత శీఘ్రపు గతులై
మాన్యులు ధర్మానుజులరు
మేనులు వాల్చిం నతులిడి మించిన భక్తిన్

క. ఎదురేగియు గొని దేవగ
సదయులు తమ వెంట రాగ సంబర మెసగన్
యదుకుల శేఖర వారల
మది జేర్చుచు పలుకరించె మహిమోద్ధతినిన్

క. సాత్యకి గోపాల్దేవులు
అత్యంతానంద మెసగ ఆలింగనులై
సత్యోదయ సంభాషణ
అత్యంతనురాగ మెసగ నాడిరి మిగులన్

వ. ఇట్లు సకల సంభవ భోజన భాజన కార్య కలాపమ్ములు అయిన వెనుక సుఖాశీనులై యున్న యవసరమ్మున బలరామ దేవుండు వారలతో తాను లేని యుద్ధ కాలమున గల్గు సమస్త విషయమ్ములును పూర్వాపర సందర్భములుగా యెరింగిన వాడగుచుమాట్లాడుకొనుచు మిమ్మందర యిట జూడనెంచియు నా శిష్యవరులు గదాయుద్ధమునకుగడంగుటం విని వస్తి నన, భీమ దుర్యోధను లిర్వురును తమ గదా దండమ్ములు కేలంబట్టియుండ యిరుగడలం జేరి పాదాభివందనములు చేయ వారల నాదరించిన వాడగుటయు, ధర్మ నందనుడు తమ తమ్ముల గదాయుద్ధమును పరికింప వేడుటయును, ఆతండు లెస్సయని అనుమతించుటయును తనతీర్థా విషయములు సరస్వతీ తీర్థ సాగర సంగమముప్రభాస తీర్థంబన ప్రఖ్యాతి వడయుటయును పుణ్యప్రదమ్ముగ పాప హరమ్ముగ యిట్లు చెప్ప దొడంగె.

ప్రభాస తీర్ధ వర్ణనము

వ. ఇందు కృతస్నానుడై చంద్రుండు తన కళాక్షయత్వమును బాపుకొని ప్రభాసమానుండు కాగల కారణముగా యియ్యది ఆ నాటి నుండియు ప్రభాస తీర్ధముగా బరగె ననుటయును దేవతలు తత్కారణ మేమొచ్చెనని నయ్యమృతాంశు ప్రశ్నించుటయు ఆతండు తొల్లి దక్షప్రజాపతి తనతనయిల సప్త వింశతి సంఖ్య వారల క్షీర సాగర జనితుండ నయిన నాకిచ్చి వివాహముగావించుటయును అందు విశేష తేజో రూప లావణ్య రాగానులాప సరస సల్లాపములతో నొప్పు రోహిణి యను దానియందు యెక్కుడు బద్ధానురాగ రంజితుగా నుండుటకు కినిసి తక్కినవారలు తమ తండ్రి కడకేగి చిన్నబుచ్చు కొనుచు మొర పెట్టుకొనిన దానికి కోపించిన తన మామ నన్ను కళాహీన క్షయుగా శపియించుటయును, వినిన వారా దేవతలు యిది పరమ శివునికే తలబరువుగా నుండుటను యోపని వారలయి, పరమేష్ఠిం గడకు గొనిపోయి నమస్కరించి ఉపశమనము గావింప ప్రార్ధించుటయును, పరమేష్ఠి దయా సముద్రుండు కావున సమ వీక్షణుండయి సర్వ పాపహరంబైన సరస్వతీ నదీ తీర్ధముల స్నానమాచరించి పునీతుడ వగుడని అనుగ్రహించుటయు, ఆ కారణముగా సరస్వతీ నదీ స్నానమున శాపములుపాపములు తొలగి క్షయ నివారుండయి వృద్ధి క్షయసమతుల్యుం డగుటయు దెల్పుకొనుచు ప్రతి అమవసదివసమ్మునయందు కృతస్నానుండగుచు క్రమాభివృద్ధి కాంతంబుగా ప్రకాశింప నగుటయును, దేవతలు వానిం వీడ్కొని జనుటయును, అట్లు బలరాముడు తానేగిన సకల తీర్ధారామ విషయమ్ములు వివరించిబల్కుచు వెండియు.

మంకణముని మహత్మ్యమును దెల్పుట

క. పంకేరుహాక్షు గొల్చుచు
మంకను డను ముని యొకండు మహనీయ తపో
బింకమునం చెలగె మిగుల
జంకేమియు లేక తొల్లి జననుతు డగుచున్

వ. ఆతం డొకానొకనాడు సరస్వతీ నదీతీర్ధమున స్నానార్ధియై యేగునప్పటికి ఒకనొక వెలంది దిసమొలతో జలకము లాడ జూచిన వాని శుక్లము నిర్గమించిన దాని నారు పర్యలుగా ఘృత ఘటముల రక్షించుటయు ఆ విధముగా జన మొందిన ఆ యార్వురు మహర్షులును మరుద్గణ

జననములకు మూలసంభూతు లగుటయును ఆతడు దర్భను నాటి నాట్యమాడించుటయును, తత్ తపస్సిద్ధికి జగము లెల్ల బొంగ నిర్జరులు భీతులయి పరమశివుని జేరం జనుటయు, ఆపార్వతీపతి ఆ తపోధనుని వద్దకు వెళ్ళి (మారు వేషమున)నీవెంతటి తపోధనుడవైన దర్భగంటిని నర్తించునట్లు జేయుటకా. ఇది చూడుమన తన అంగుష్ఠమున వీచిన, అందు భస్మమ్ము రాలుటయు, ఆ సంయమి సిగ్గుపడి దండ ప్రణామము లాచరించి మహాత్మా!

తే. నీవ సత్యంబు దైవమ్ము నిఖిల లోక
పాలకుండవు పరమేశ పాప హరణ
జగతి జీవుల పాలించు జనుడ వీవ
కరుణ సైరించు నా తప్పు కావవయ్య

వ. అని ప్రార్థించిన, ప్రసన్నుండైన పశుపతి అతనిని ప్రశంసించి అతని తపః ప్రభావము అక్షీణముగా వరంబిచ్చి చనుటయు, ఆ సరస్వతీ తీర్థముననే చక్రుండు తపమ్ము జేసి జయారి అగుటయు, గాధి యను మహారాజు కొడుకు విశ్వామిత్రుం డనువాడు–

క. జనకుని మించినవాడుగా
దనుజుల మర్దించి మించ దలచెడు వాడా
మునివరు వశిష్ఠ నాశ్రమ
వనముల కరుదెంచుటయు వాని వక్రమ జనముల్

క. కుమతులు నా రాజ భటులు
తమ దర్పము జూపనెంచి తలపక మునులన్
తమకమ్మున వాశిష్ఠుని
"మమ" యంచును వనము నెల్ల మంటం గలపన్

వ. కోపించిన అమ్మునివరుండు హోమధేనువుం బంప, అది సృష్టించిన ఘోరాకారులు ఆ రాజ వరూధినీ సందోహము నెల్లం దురవస్థల పాలు గావింపం జూచి ఆ గాధి నందనుడు అన్నిటికంటెను తపశ్శక్తి గొప్పదని ఆ పృథూక తీర్థమ్మున తపమ్ము జేసి బ్రహ్మచేత బ్రహ్మణ్యంబు వడసె. ఆ తీర్థముం గూడి బలరాముడు తీర్థమ్ము లాడితి ననియును.,యయాతి అందే అనేక యజ్ఞమ్ము

లాచరించి దేవ సన్నిభుం డయ్యె ననియు ఆ సరస్వతి యందు జలమ్ము లాడినవారి మనోరధమ్ము లీడేరు ననియు మరియు వశిష్ఠ తీర్ధమునకు వెడలి అందనేక దానధర్మము లొనర్చిన వారుశుభ మ్ములు పొంద గలరనియు ఆ తీర్ధముల మునిగియేబ్రాహ్మణ ఋషి ముని ద్వేషులైన బ్రహ్మ రాక్ష సులు తమతతమ శాపమ్ములం బాపుకొని సుఖించుచుండిరనియు, అటనుండి సోమ తీర్ధమున కుం వెడలితి ననియుం, అచట సోముడురాజసూయమ్ము చేసిన వాడనియు, అందు అనిమిషులు షణ్ముఖుని అభిషేకించి నిర్జర పట్టమ్ము గట్టి రనియు దెల్ప విని వారలు తారకాసుర సంహారుడైన కుమారస్వామి కధనమ్మును దెల్పు మన–

షణ్ముఖ కుమార స్వామి కధనము

వ. తొల్లి హరుడు తన వీర్యమును అగ్ని యందిడగ దాని నతడు గంగాగర్భ భూతముగ నిడ, దాని నది హిమవన్నగము మీదనున్న శరస్తంభమున నిడ నా అగ్ని సన్నిభకుమారుడునై యొప్ప నయ్యెడ మసలు కృత్తికలా కుమారుడు తమ తనయుడుగా పల్కి కరమాలింగనులై జూపిన వారి చన్నుల పాలు చేపుకురాగా నాతడు శశిభూషణ చంద్రవదనుడై వారల స్తన్యముల గ్రోలినవాడగు ట అగ్నిభవ గాంగేయ శరవణభవ కార్తికేయ నామములతో నొప్ప బృహస్పతి వచ్చి జాత కర్మాద్య నుష్ఠానములు నిర్వర్తింప ఉత్తమ మనియెడు తప మాచరించి శృతి శాస్త్రాది సమస్త విద్యలనేర్చిం, ఆర్ధనారీశ్వరుడైన నీలకంఠుడు యీ కుఱ్ఱడు–

క. ఎంతటి వాడగునో యని
సాంతము తలపోయ యెల్ల సదమల దేవుల్
వింతగు వరముల నొసగగ
యెంతయు దా నొప్పె నారు యేకోన్ముఖుడై

వ. అంత నాషణ్ముఖుండు దేవ ఇంద్ర వరుణాగ్ని పితృ ప్రమధ గణాధినాయకుండై దిక్పాలకా సుర గరుడోరగ యక్ష గంధర్వ సిద్ధ సాధ్య విద్యాధర కిన్నర కింపురుష యక్ష దివ్య మునిగణ సం సేవ్యమానుండై యుండు సర్వేశ్వరునకు మాతృకలకును ప్రణమిల్లిన–

క. ఉమయును అగ్నియు గంగయు
సమయంబని అడుగ బ్రహ్మ సముచిత రీతిన్

రమణీయత భారకు డగు
రమణీమణి దేవసేన్కు రాజస మొప్పన్

వ. అగుటయు వారెల్లరు అట్లగుం గాకయని ఆశీర్వదించుటయును, అందరు తమత మ శక్తిసామర్థ్య అండదండలు ఆతనికి దారబోసిన శంకరాది విష్ణు సన్నిభ ప్రభృతు లెల్లరుం వస్తు వాహన సమస్త సేనా బలగమ్ముల నిచ్చిన అమ్మహాసేనుండు –

క. బలయుత సందోహన కర
చలమోద్ధతి అసుర దనుజ సాహస అరులన్
వలనొప్పెడు సుర సేనతొ
కలనం యెదురేమియు లేక గర్వోన్నతులై

తారకాసురుని వధియించి షణ్ముఖుడు దేవతలకు ముదమ్ము గూర్చుట

క. ఆరని శత్రుత్వ గరిమన్
తారకుడం దనుజ రాజు దర్పిత మతియై
తీరని కార్పణ్య మహి మ
వారిత బాధితుల జేసి వాసవ సురులన్

వ. నానావిధ దుర్దశల కీడ్చి నడయాడింపం చూడం జాలని ఆ శక్తి ధరుడు తనశక్తిం ప్రయోగింపనిది నాఅసురానేక తండ సముదయమ్ములపై దశ దిశ ఉల్కాపాత సహస్రంబులం గురియ నుపద్రవంబై అవిక్ర పరాక్రమ మహామహిష భల్లూక త్రిపాద ముష్కర వృకోదరులను అద్దనుజ సేనానులం దెగటార్ప నంత నిలింప సైన్యంబులు దైత్య బలంబులను బొలియింప క్రమ్మర కుమార హస్తగతం బగుటయును–

క. బలినుత బాణాసుర వరు
డలనా దివిజేంద్ర వరుల భాసుర విదులన్
బలిగొనుచుం క్రౌంచ నగరి
వల నొప్పుగ దర్ప మెసగ భాసురు డగుటన్

వ. అమరేంద్ర తండములా మహాసేనున కడ కరుగుటయును కార్తికేయుం డప్పుడు–

క. కడిమిం శక్తి వశుడు
కుడి యెడమల గణపతులను కూర్చుకు బాణున్
వడి దాకియు నలయించెను
సుడివడి తా క్రుంగదీసె శూరుం డగుటన్

వ. అటుల నా దనుజుని జయించి నిర్జరుల నానందింప జేయుటయు, నతడు త్రిభూవనానంద కరుండగుటయు విని బలరాముం డయ్యె జలాశయ పుణ్య తీర్థముల సుస్నాతుండయి భూసుర వరుల కనేక దాన ధర్మము లిచ్చి కృతార్థుండ నైతిననుచు బల్కి కుమార తీర్థ మహాత్మ్యమును దెల్పి మరియు తాను అగ్ని తీర్థమున కేగితి ననియు పల్కుచుతీర్థ మహత్మ్యము లిట్లు వివరించి పల్కె నిది వినుండని–

క. భృగు శాపమునం అగ్నియు
వగ పొందుచు సర్వ భక్ష వర్తను డగుటన్
దెగనాడుచు వేద విదులు
భృగు శాపను డైన గాని పూతత నెగడన్

వ. ఆ క్షేత్రము నందలి మునులు అయ్యగ్నిచే నచట అగ్నిస్తోమ యజ్ఞమును అనుష్ఠింప జేసి పునీతుం గావింప జేసిరనియు, దానిం అగ్నిభట్టారకుడు పరమ పవిత్రుండై అగ్రపూజ లొందుటం వివరించె. మరియు కుబేర క్షేత్రమున తపమ్ము గావించి ధనాది పతిత్వంబు పొందెనని పల్కె.

ప్రభావతీ మునికన్య ప్రభావ వర్ణనము

క. అనవుం డ్డనె బల్రాముడు
వన సంచయ పుణ్య తీర్థ బదరీ నారా
యన పాద పద్మముల ముని
జన సంసేవనము జేయ జాహ్నవి మునిగెన్

వ. ఆ క్షేత్రముననే ప్రభావతి యను భరద్వాజని ఇంద్రుని పతిగా బడయ నెంచి తపోనిష్ఠ గావించు నెడ మునివేష ధారియై చక్రుండేతెంచి రేగు ఫలములనిచ్చి పక్వము గావింప మనుడు, నా యింతి పొయ్యిరాజించి వండుటకు మంట లెగయించు నప్పట కట్టె కరువగుటయు మరల

నేగి కాష్ఠములు దెచ్చు పట్లవంట దుష్పాకం బగుననియెంచి తన కాలిం యింధనముగా సవరించి పాకమ్ము జేయ ఆమె భక్తికి మెచ్చి ఇంద్రుండు ప్రత్యక్షంబై నీయిష్టంబు దీర్తు. నీ తనువు విడిచి త్రి దివసమ్మునకుం రమ్ము. ఈ తీర్థమ్ము లోక త్రయ ప్రఖ్యాతం బగుననిన, నామె సు మనో విభు నకు మనోరమయై వెలసె. అటునుండి హలాయుధుండు ఇంద్ర తీర్థమున కేగె. నయ్యెడ నూరు క్రతువులు జేసిన వాడుగా ఇంద్రుండు శతక్రతుం డయ్యెనని పల్కుటయును–

క. అల బలరాముడు కదలుచు
వలనొప్పగ రామ కశ్యపారుణ ఘన తీ
ర్థుల యెన్నో దానాదికి
జలయజ్ఞము లొనర జేసె సద్గతు డగుటన్

వ. మరియును సారస్వత మను వశిష్ఠ క్షేత్రమున కేగె. అయ్యెడ దధీచి యను ముని వీర్యవం తమున జనియించినవాడు సారస్వతుడు. ఆ సరస్వతీ తనయుండుగా దేవతానీకంబుల కండగా నండునటుల తన తండ్రి దివంగతుడైన వాని వెన్నెముకను వజ్రాయుధముగా నొసంగెననిదెల్పెను. దాన చక్రుండు దనుజ శత్రు భంజనుండయి దేవ పితృ సుర గణంబుల సంరక్షకుడుగా బలదుం డుగా ప్రవర్తిల్లుటయును, మునిజన యాగరక్షకుండునై సారస్వతుడు దేవాసుర యుద్ధమునకింద్రు న కండగా నుండి జయమ్ము గూర్చుటయు నని పల్కె. మరియు వృద్ధ కన్యకాశ్రమ తీర్థమున కేగితి ననియు అందు నొక నిశ గడిపి తీర్థ విధి నడిపినవాడు. యేనూరుదివసన తపం బొనర్చిన పుణ్య ఫల మొంద నగుననుట పురాణ ప్రసిద్ధం బని పల్కె. అట నుండి శమంత పంచక క్షేత్రమున కేగి దేవ పితృ తర్పణములు సల్పితిననియు, అయ్యది ప్రజాపతి యుత్తర వేది అనియు గురుండనురా జు దీనిని దున్నుట వలన గురుక్షేత్రము నా బరగె ననియు మరియు నిట్టు లనుచు పల్కిరని తొల్లి అమరేంద్రుడు కురురాజుతో–

కురుక్షేత్ర మహత్మ్యము

సీ. ఎందుల క్షేత్రియ యిటు దున్నెదు వనిన
భూనాయక కురు డనె భూరి యశుడ
ఇందుల బుట్టిన యీనిన జీవులు

ఎందుకు కొరగాము లెట్టి గతుల
దుందిల పోరుల దూలుచును మడియ
తుది సర్గమున కేగి దురిత మీగి
పొందగ వలయును పూర్వోత్తర గతిన
పుణ్య పాపమ్ములు పూజనీయ

తే. అనుచు వచియింప నా యింద్రు డట్లె యనుచు
వారు మది నెంచు కార్యమ్ము వాసి కెక్క
యీప్సితార్థత నొందు నీ యిచ్చు భువిని
మహిత మహనీయ కురుక్షేత్ర మహిమ పల్కె

క. వర వీణీయ మృదుపాణిం
ధరియించిన నారదుండు తపసుల జూడన్
హరి హరి శ్రీకృష్ణ యనుచు
హరి నామము సంస్మరిస్తు అచటకు రావన్

వ. అచట నున్న ఆ మునివరులతో పాటు నేనును లేచి నమస్కరించిన కూర్చుండ నియమించి మహాత్మా! ఏమి వింతలు విశేషములని మును లడుగ వినుండని–

క. భారత వీర కుమారుల
కూరిమి కురు పాండ్వ యుద్ధ ఘోరపు కథలన్
ధీరులు భీష్ముడు గురుడును
ధీరణ శూరుండు కర్ణ దీధిత నృపులున్

క. కౌరవ దుర్యోధనుచే
మారణ హెూరాగ్ను లెగయ మాత్సర్యమునన్
వారణ జేయం కుదరమి
ధీర పదునెనిమి దక్షౌణి దీప్తిత సేనల్

వ. కురు పక్షంబున యుద్ధము చెల్లునాటికి కురుసార్వభౌముడును కృపాశ్వద్ధామా కృతవర్మలు బ్రతికి పోవుటయు దుర్యోధనుడు పారిపోయి ద్వైపాయన హ్రదమ్మున దాగుటయు పాండు తన

యులు బెట్టిదంపు మాటల నాతని పైకి రావించి భీమునితో గదాయుద్ధమునకు కీయకొనంజేయు టయు అబ్బిరుదు మగండు నుక్కు దక్కగ యుద్ధమునకు సిద్ధపడుట చూచిన నీవు మెత్తువని యగ్గించుటయు–

క. అది గన వచ్చిన వాడను
ముదితాత్ముడ నగుచు యిటకు మోదము తోడన్
సదమల శిష్యులు నా కిరు
గదలం గొని గ్రుద్దులాడ గర్వోన్నతునై

పాండవ దుర్యోధనులు ద్వైపాయన మడువు విడిచి పొలి కలనికి వచ్చుట

క. బలదేవుని రాకడ విని
వలపటి భుజ కన్ను లదర వసుధాధిపుకున్
చలమెచ్చె తొడ చరచుచు
తల యెత్తుకు ముందు కురికె దర్పితు డగుటన్

వ. ప్రీతుండై ధర్మ నందనునితో శమంతపంచకమున చచ్చిన సద్గతి గావున ఆ పొలి కలనికి పోవుదము రమ్మన, దుర్యోధనునితో పాటు పాండవ పాంచాల జనమ్ములును కదలిరావ వారివెం ట పురజనములు తండోప తండమ్ములుగా కదలిరా దొడ్డ పేరోల గమ్మాయితమ్ము గావించిన పాం చాలాదులు అయ్యె వారల నందరనైయ్యె తావుల గూర్చుండ వసతి గావించ ధర్మ నందనుడు బలదేవ వాసుదేవుల తగు వితానముల కూర్చుండం బంచి తానునుఆశీనుండయ్యె. అమ్మహీనాథ మండలమున అ న్నీలాంబరధరుండు తారకామధ్య సుధాకరునిం బోలియొప్పె. అట్టి యెడ యుద్ధ మునకు మొగ్గు భీమసేన దుర్యోధనుల యిర్వురంజూచుచు పేరోలగమ్మున నుండు వారెల్లరును –

సీ. ఆ భీల గర్జన అభిరామ దేహులై
సింహనాదమ్ముల చెన్నుమీర
రోష కషాయితా భిషణ నేత్రులై
బుసలు గొట్టెడునాగు బాము లనగ
మదమత్త గజరాజ మండితాకారులై

హుంకార ఘీంకార హెూరు లెగయ
చారు గదాదండ సందీప్త మూర్తుల
గంద్ర భుజాదండ కండ బలిమి
తే. వాలి సుగ్రీవ వానర భాసమాన
అసురాసురుల వైర మతిశయిల్ల
గదల యుద్ధాన్కి దిగిరయో కావరాన
చూడ ముచ్చట కాదొకో చోద్య మనుచు
వ. తమలో తాము ముచ్చటించు కొనుటయును–
క. ఒండొరు లిర్వురు చురచుర
మండి పడెడు చూపు లెగయ మార్కొనువారై
కండలు దండలు నుబుకం
గుండె లవియ ఘీంకరించ్కు గూడార్థములన్
వ. ఆ సమయంబున–
క. ఉర్వీ తలమది వడకెను
పర్వతములు మారుమ్రోగె పర సీమలలోన్
సర్వులు విభ్రాంతు లైరి
ఉర్వీకంపమ్ము అనుచు ఊపిరి లేకన్
వ. మరియు ననేక తెరంగుల నుత్పాతకమ్ములు నెగయ వానిం గనుచు వాయు సుతుడు తమకు సంస్థవనీయంబుగా గనుచు పాండవాగ్రజునితో నిట్లను.
సీ. అశ్రమంబున గెల్తు అభిమతం బీడేర
మెచ్చ నెంతయు వీని పీచ మడతు
పొడి జేసి మడియింతు పిండి పిండిగ వీని
దండి మగటిమ నాడు కండ బలిమి
అవధరింపరె వీని ఆయువు జెల్లనిన్
జూడ వచ్చినవారు చొక్కనొగ

శకుని కైతవ యుక్తి చేసిన పాపమ్ము
                అనభవించక తీర దనుచు తెలియ
తే. మనల బెట్టిన పాట్లెల్ల మనసు దవుల
కండ గుండెలు జీల్తు నీ దండి మగని
గర్వ మెండింతు జూడుమా యుర్వి పొగడ
దుర్మదాంధుని దెగటార్తు దుఃఖ మనక
వ. మది నెంచుచు భీముడు దుర్యోధను మొగంబై–
తే. చేవ జూపుమ యీనాడు జావనైతి
ఎందు బోదువు నాడ్గగ కందకుండ
సందియంబేల దుర్యోధ్న సమయ మిదియ
గెల్వనై వస్తి మీ నాడు గెల్చుకొమ్మ
వ. అని పల్కుటయును దుర్యోధనుం డప్పుడు–
చ. పలుకుల కేమిలే వినగ పల్కెడు పల్కు లవెన్నియేనియుం
పలుకగ వచ్చుగా నిజము భండన భూమిన తేలనౌ నిదే
తొలగగ జేతు నాయువుల తొందర బోకుమ సంగరంబునన్
గెలువగ నీ తరంబె విను గెల్పది నాదియ వాయు నందనా
ఉ. చచ్చిరి నాదు వారలని చావుకు భీతిలి యుండ నెప్పుడున్
తుచ్ఛుడ నీదు బింక మిదె దూలగ జేసెద నాదు సత్వతం
ముచ్చట దీర నీ తనువు ముక్కలు ముక్కలు జేతు నే నిదే
వచ్చిన వాడ గెల్వ నిను పాండవ కృష్ణులు జూచుచుండగన్
క. గద యుద్ధము నీ తోడను
మదమెరియం జేయ జూతు మామక యనుచున్
అది యిప్పుడు సమకూరెను
గద గొనుచును రమ్ము గెలువ ఘనభుజ వీరా
వ. అనుచు పల్కు నీ తనయుం డాడిన మాటకు వినువారెల్లరును హర్షించిన వారలగు

టయును జయోత్సేకుండై పాండవ కృష్ణుల మనమ్ముల భయోత్పాతములు రేకెత్త విజృంభమానుడై మేరు నగర శిఖ సమోద్భాతమాన కాంచన గదాయుధముం గొని నీ సుతుండురా, వానిం జూచు చు బలరామదేవుండు మనంబున మెచ్చుకొనుటయు భీమసేనుండు –

క. అగణిత మణిమయ కాంతుల
నగుమోమది మోసులెత్త నడయాడ్గదుడై
మగసిరి అగుపడ నా జనె
బిగువున దుర్యోధ్ను దాక బింకము పెరుగన్

వ. ఆ జోదు లిద్దరును గురు జనుల కభివాదము జేయుచు సభాస్థారు లెల్లరుం జూడ కరతల గదలం పైకెత్తి జూపుచు గిరగిర దిరిగియు–

క. చేయిం చేయిం గల్పుకు
ఆ యిర్వురు గదలు దాక అసమాన్బలదుల్
సై యని కూయని తలపడి
రాయుధముల్ మింటి కెగపి అభిముఖు లగుచున్

భీమ దుర్యోధనుల గదా యుద్ధము

సీ. మణిమయ గద ఘాత ఖణఖణ ధ్వానమ్ము
మహనీయ గిరులందు మారుమ్రోగ
అడుగడ్గులం బడి అవని రేగెడు ధూళి
ఆకాశముం గప్ప అంత దవ్వు
ఉద్దండ బల గర్వ క్రోధాగ్ను లెగయంగ
గ్రుద్దుల శబ్దాల గుండె లవియ
ఉమ్మని తలయూచి హుంకార ఘీంకార
మదగజ యూధమ్ము మాడ్కి చెలగి

తే. భీకరోద్ధతి నాగులై పెనగి పెనగి
రక్త టేరులు పారంగ రాక్షసాన

గెలుపు ఓటము లేతట్టొ తెలుపలేక
కండ బలిమిని పోరి రుద్దండ బలులు
తే. కండలూడియు మేనెల్ల బండబాఱ
పిండి ఆయెను గదదాకి బండరాళ్ళు
దూలి పడియెను చెట్లన్ని గాలివాట్కు
గుండె దడబుట్టె జూడనా గంద్ర పోరు
ద్వి. ఘన గర్జన సింహనాద – ఘీంకృతు లెగయన్
భీతిలి వన గిరి పిల్లలు – భీతావహు లగుచు నేద్వ
ఆతురతం పల్కు లిడిరి – అటునిటు జనముల్
వనముల నా జంతు జాల – మెల్లయు భీతిన్
తలకొక తీరై పరుగిడె – దారియు గాన్కన్
ఆకశ వీధుల పక్షులు – అల్లల్లాడుచు బాఱెన్
మింటిం గల చుక్క లెల్ల – మీదికి యెగసెన్
మ. నొక్కి చేతులు పిండ దండిగ నోపినంతగ నొవ్వనై
అక్కళించిన యెండు డొక్కల అంత దూరము నెట్టుచుం
పక్క డొక్కలు చిట్లి యిప్పిల పక్కు గట్టిన రక్తమున్
ఉక్కు మిక్కిలి స్రుక్క జేయగ ఊపిరందని వారునై
వ. ఇరువురుం తమలో తాము వివిధములౌ చిత్ర గదా సారణ ఘాతముల మర్దించుకొనుచు అంగరంగ వైభవములు భంగపడగ హాహాకారములు మింటి కెగయ ఉద్దండ బలోద్దండ భీకారార వమ్ముల ఉర్వి పగుల. పిడుగుల వంటి పిడి గ్రుద్దులు గ్రుద్దు కొనుచు పడి లేచియు క్రిందు మీద అక్కురు పాండవ యోధవరులు తమతమ గాదాయుధ వీరముష్టి యుద్ధాన్వయ తీరు తెన్నులు మెరయ ఒకరి కొకరు తీసిపోక ఓటు లేక తిమ్మిరు లెత్త బాధ తెలియక –
క. విరుగక ధరణిం బడకను
తరమెచ్చుగ ఒకరి కొకరు దర్పిత బలులై

దురితపు పోరాట గతుల
నరసింహము లట్లు బోరు నవసరమందున్

క. భరమై చూచెడు వారలు
వరవీరులు దెగుట కల్ల పదయను వేళన్
కురు యోధుడు నేల బడగ
సరి తీరెను పోరు అనుచు సదయులు లేవన్

వ. తెప్పిరిగొని సుయోధనుండు–

క. ఆగర భీమా! యనుచును
సాగవు నీ ఆట లనుచుచటుకున లేచిన్
వీగగ జేతుం రమ్మని
తా గద గొని భీము దెసగ తరలెం దునుమన్

కృష్ణుడు భీమ దుర్యోధనుల తారతమ్య మెరింగించుట

వ. అప్పుడు పార్థుండు కృష్ణునితో–

క. భీముడు గెలువగ లేడా
యేమని పల్కెదవు కృష్ణ ఎయ్యెడ గెలుపో
నీ మది మాటగ దెల్పుము
నా మది సంశయ మగుటది నాయను బుద్ధిన్

వ. అనుటయు నప్పుడు కృష్ణుడు–

క. బలమున భీముం డధికుడు
చలమున దుర్యోధనుండు చాతురి మెరయన్
మెళుకువతో గెలువ నగును
బల దర్పము చాల దొకటి పార్థా యనుచున్

వ. ఆది నుండియు భీముని గెలువ వలయునని గొప్ప పరిశ్రమ జేసిన వాడగుట దుర్యోధనుండు తన తల్లివలన మూలికా లేపన స్పర్శన క్రియా కలాపనుం దగుటయును, ఊరులు

తప్ప ఆతని దేహ మంతయు వజ్ర తుల్య మగుటచే ఉపాయము చే తప్ప ఆతని గెలువసాధ్యము కాదని వివరించుటయును–

క. అదనుగ జూచియు అర్జున
ఇదియే తరుణమని యెవ్వ రెరుగక యుండన్
అదుముకు కరముల తొడలం
పదిలముగా సంజ్ఞ జేయ పవనాత్మజుడున్

క. తెలసిన వాడుగ సంజ్ఞిడె
మెల మెల్లగ జూచి కనుల మెళుకువ తోడన్
అలవారలు తుష్ఠ లవగ
చలచల్లని నగవు లెగయ చతురత మోమున్

భీముడు దుర్యోధనుని తొడలు విరుగ గొట్టుట

క. తన మది యుత్సుక యెగయన్
ఘన గద పై కెగపి భీమ గమకిం చెగసిన్
అనువుగ నా దుర్యోధను
ఘన యూరుల విరుగ నేసె ఘన భుజ బలిమిన్

క. తొడ విరిగిన దుర్యోధను
నెడ జూచుచు నెల్లవారు నిశ్చల మతులై
నడుముకు దిగువం దాకుట
పడ నేయుట సమ్మతంబె బలమరి గదతోన్

క. పలువురు పలు రకములుగా
తలచుచు ఔ ననుచు గాని తగదని గానీ
బలరాముల కృష్ణ లుండన్
వలనొప్పునె తమకు పలుక భండన రీతుల్

క. గనుచుం కినిసిన హలధరు
డనె నప్పుడు అనుజు తోడ అభిమత మౌనే
అననేరమి, ఊరకొనుట
కననైతివి నీవు గూడ కాదన నౌనే

వ. యశోదా నందనుం డప్పు డాతనితో–

క. కాదన గలమా గద విధి
పాదాలకు మించి యెగసి పడనా యూరున్
ఆదట విసిరిన చేయది
వాదునకుం తగును కాని వాదన చేయన్

క. తగ దెంతయు దుర్మార్గుడు
మగువం సభ వలువ లూడ్చ మానము చెడగన్
పగ బూనిన కుజను డగుట
తెగి పడినం జావ నెట్టి తీరున నైనన్

వ. సోదరా! నీకు తెలియని దేదియుం లేదు. ఆదినుండి ధర్మాధర్మ విషక్షణాపరత యీ కుంతీ పుత్రుల మట్టు బెట్టి తానే కలకాలము రాజ్యముగొని యేలనెంచె గదే. మా ద్యూతమును నిర్వర్తిం ప జేసి పాండవుల కారడవుల పాల్జేసి నానా బాధలకు గురి చేసినది.అజ్ఞాత కాలమున విరాట్రా జ్యమున మారు వేషముల బాధనొందింప నైనది కాదే యితండు. మరియు అందరును యుద్ధము వద్దని యెంత చెప్పినను వినక యుద్ధము ఘటింప జేసి పదునెనిమిది అక్షౌణీ జనంబుల జావం జేసినవాడు. ఇట్టి వాడు దెగుటలో ధర్మాధర్మములెంచుట ధర్మ సమ్మతము కాదు.

క. కడు పాపుడు ముని శాపము
తడ బడునే తీరు గాక దాకక యున్నే
అడవుల జనుచుం భీముడు
తొడ విరుతును నీకు నంచు తొలుతే బల్కెన్

వ. ఇవి అన్నియు విధికృతములు. వీని నెవ్వరును దప్పింప జాలము అని పల్క పద్మనాభుని

మాటలకు మారాడని వాడై బలరామదేవుండు భీముని యెడ యుద్ధనీతిని దప్పిన వాడుగా దలం చి ధర్మజాదులతో పల్కిదుర్యోధను దుస్థితికి మనమున చింతించుచు వీరసర్గ గామిగా నెంచుచు రధారూఢుండై నిజపురమునకుం జనె.

తొడలు విరిగి పడిన దుర్యోధనుడు కృష్ణుని ఆక్షేపించుట

తే. మామ జంపిన మహనీయ మానసుండ
వావి వరుసలు యెరుగని వాడవీవు
కర్మ వశమగు జగమెల్ల దుర్మతీవ
మాయ గాడవు నీ బుద్ధి మంచి దౌనె

సీ. పేడి నడ్డము పెట్కు భీతిల్లి అని జేయ
ధనువు వీడగ జేస్తి తాత భీష్మ
అన్యాయమని యెంచ్క ఆ ధర్మ తనయుచే
బొంకించి నాడవో బుద్ధిమాలి
చంప మంచును పల్కి చక్ర మవనిని క్రుంగ
అంగరాజును ద్రుంప నవగ జేస్తి
తప్పు లేదని పల్కి తొడనేయ సంజ్ఞల
జేయించి నాడవో ఛీ యనంగ

తే. నీతి దప్పిన జనుడవో నియతి లేక
ధర్మ సంస్థాపనం చేమొ దలపవైతి
గొల్ల యెల్లాంద్రనం న్నెలరం కొల్ల గొంట్వి
మాయ తోడుగ బుట్టిన మాయగాడ

వ. అనిన నా యదు పుంగవుండు ఆ దుర్యోధనునితో యిట్లను.
నీతి నియతుండౌ గంగ నందనుండు తా
నిశ్చితార్థుండయి అస్త్ర సన్యాసముం జేసె నంతె గాక
కొడుకు నధిపు జేయ కురురాజ్య పీఠాన యనుచు

మది దలంచియు యున్న యా సుతుడు లేడను భ్రాంతి నా గూలె గురుడు. పరమ గురు పాపాన మతి వీడి కుందుచుం గూలె కర్ణ అన్యాయమని యెంచ్క అందరందరు గూడి అభిమన్యు చంపిన పాప మనుభవించుట గాదె యిట్లు. ఖర్మ ఫలము అనుభవించక కాదనుట యెట్లు. వేదవే దులైన వేదాంతవేద్యు లనుట తేట తెల్లము గాదె నీ కతన చెల్లి రెల్లవారు. ఒరుల ననుట నీయట్టి వాన్కె చెల్లు నీతిమాలి. తొడలు విరుతును అని భీము డడవుల కేగునాడె యిట్లు. నన్ను నర్జును ధర్మజు ననుట తప్పు. అని ఖండితముగా పల్కుటయును.

పాండవులు కృష్ణ సాత్యకులతో కౌరవ శిబిరముల కేగుట

తే. ఐన దనన్య సామాన్యమైన పనియ
సత్య ధర్మార్ధ సంస్థాప్న జరుగ వలయు
మీది కార్యమ్ము యెంతయో మిగిలి యుండె
శాంతి గావలె కనక్షోభ శాంతిలంగ

వ. అని వారల నెల్లర వీడ్కొల్పి ప్రొద్దువాలె. విశ్రమింప బోదము లెండన ధర్మతనయుండు పార్ధ కవలును భీమునుం జూచి మెచ్చుకొనుచు–

ఉ. ఆడిన మాటగా తొడలు అమగము లన్నియు పిండి జేసితో
వాడిక లేవలేకతన పాపమె యింతగ జేసె నన్నునిం
మూఢుడ నిన్గదర మూకను జూచుకు విఱ్ఱవీగితిన్
నేడిక చేయ నేదియును నేర్పడ కుండెన యేడ్చు టొక్కటే.

వ. మిగిలెగదా యని దానిజూచుటే యని ససంభ్రభ మాశ్చర్య మనోత్తేజకర సంభాషణా పరుల గుచు నుండ కృష్ణుండు పాంచజన్యముం బూరించి అర్జునుడు దేవదత్తమును యుధిష్ఠిరుడు అనం తవిజయమును భీమసేనుండు పౌండ్రమును నకులసహదేవులు తవ ఘోషణ మణిపుష్పకములను పూరింప మిగిలిన రధోత్తములు తమ తమ శంఖంబు లొత్త భేరికా తూర్యారవమ్ములు మారుమ్రో గి దిశలు వెలింగి నింగినిండ అఖిలానంద సందోహజనమ్ములు పాండవులం బొగడు కొనుచుం బోవ కౌంతేయులు కౌరవ శిబిరముల కేగ, సాత్యకీ దృష్టద్యుమ్న ప్రముఖ ద్రుపద జ్ఞాతులు ద్రౌప దేయులునుం తక్కిన వారలు తమతమ విడుదుల కేగ విశ్రమించి రేపకడ కరిపుర ప్రయాణమున

కు ధర్మ నందను అనుమతంబు వడసి చనుటయు, పాండు నందనులు కౌరవ శిబిరమ్మునకుంజని అతి రమ్య రమణీయ గాయక నృత్య వాద్య సంఘములతో సతతము మహనీయ మనోహరముగా నొప్పునా రంగస్థలమురిత్తవోయి పరిమళము గోల్పోయి సర్వమంగళము పాడిన సభాసదనమై యుండుటం గాంచి చింతాక్రాంత మనస్కులగుచు ప్రవేశించిన వారలం గాంచి అందలి పరివారికా జనమ్ములును సంరక్షణోద్యోగులును ఆదరంబున జూచిన వారగుట నయ్యాజాత శత్రుచే ఆదరము గొనినవార లగుటయు, రధమ్ములు దిగునవసరమ్మున వసుదేవ నందనుడు వారలం జూచుచు వాసవ నందనునితో –

అగ్నిదత్త అర్జున రధమ్ము దగ్ధం బగుట

క. త్వరపడి రండిటు గబగబ
అరదాం గాండీవముంచి ఆయుధు లుంచిన్
వరదుడ రా, మంచిది, నీ
కరమున బట్టకనె వేగ ఘనమగు నెద్దిన్

క. అనవిని అర్జును డప్పుడు
మన గాండీవమును అట్టె తగ నుంచటచన్
మనమున యేమో యిట్లన
అనుకొనుచుం రధము డిగ్గి ఆదట రావన్

వ. ఆతని వెంటనే శౌర్య రధ్యమ్ముల త్రాళ్ళు దిగ్గ విడిచి మూడడుగులు వేయన్–

క. భగ్గున మండెను అరదము
బుగ్గి అయెం ఒక్క తృటిన భువనోజ్వలమై
అగ్గమ్మాయెను అగ్నికి
దిగ్గన జోడించె కరము దీనత నరుడున్

వ. నటుల నయ్యగ్ని భట్టారకు డిచ్చిన దివ్య రధమ్ము తా వచ్చిన పని దీరెనౌత దగ్ధంబై అగ్ని భట్టారకుం జేరుటయును, దానిం గని అయ్యుధిష్ఠిరానుజులు శ్రీకృష్ణుని వంక జూచుచుండవానిం కౌగలించుకొని ధర్మరాజు బావా!

క. నీ దయ కాదే మేమిటు
యే దురితము పాల బడక యిత్తరి సుఖతన్
యీదుకు రా గల్గు టదియ
యాదవ కుల వర్ధనుండ యద్భుత తేజా

వ. అని అనేక తెరగుల గొనియాడిన వార లగుటయు,జనార్ధనుండు కుంతీమధ్యమును యెంతో బొగిడి యింతతొ శాంతమ్మైనది. ఈ పవనాత్మజుచే ననుచు మనమీ భారతయుద్ధ సాగరము యీద గల్గుటయని ఆతని ప్రశంసించి కవలం జూచుచు మీ మీ ఐక్యత కాదే యీ కౌరవుల నెల్లర జయించ గల్గుట యని ఉగ్గడించి యీ మహత్తర ధర్మ సంస్థాపనా కార్య నిర్వహణకు గాదె సమస్త దేవతలును పరమేశ్వరుడును మీకు తోడగుట యనె.

క. నరు డప్పుడు నా మాటగ
సరి యనుచును విశ్వరూప సందర్శనుడై
అరిసేనల కెదురు నిల్చి
నురుమాడినవాడు కాదె నుద్యోగించిన్

క. గీతోపదేశ మట్టిది
యే తలమున ఐనగాని ఎవ్వడు గానీ
నీతికి తావల మగుచును
జాతిని తులతూగ జేయు సద్గుణు డగుచున్

క. సద్గురు నమ్మిక గొల్చిన
సద్గతి కల్గుట నిజంబు సకలము తానై
సద్గురు యోగము నెరపెద
వేద్గోచర సత్య మనుచు పేర్కొని తనుచున్

వ. మరల మరల పల్కి, యిట మీకు విశ్రాంతికి తగిన చోటు కాదని యోగవతియను పుణ్యనదీ తీరమ్మునకు తీసికొని యేగుటయు. ఇట్లు సంజయుడు ధృతరాష్ట్రునకు పాండవ విజయము తెరం గెరింగించెనని వైశంపాయనుడు జనమేజయున కిట్లను. ధర్మజుం డప్పుడు సేదదీరిన వెనుక వెన్నుని జూచి మనకుం బోవలయు కరిపురంబున కన–

క. ఏమట కేగం దగునన
ఆ మానిని గాంధరితికి అలకది లేకన్
సమతను గొనగం జేయను
నా మనమున నున్న మాట నయమది గూరన్

వ. జూచుట ముఖ్యము లేకున్న ఆమె శాపమునకు గురి కావలసి వచ్చునన–

శ్రీకృష్ణుడు గాంధారి నూరడింప కరి పురంబున కరుగుట

క. నిజమది పోవక తప్పదు
గజగజ నా ఆంబికేయ గాంధారి యటన్
నిజ తనయుల గతి వినుచును
కుజనులు ఆ పాండు సుతులు కౄరులు అనుచున్

క. పొగులుచు పొక్కుచు నుందురు
పగనెంతయు దిట్టుగొనుచు పాండుని సుతులన్
తగ పల్కెద శాంతు లవగ
మగనాలియు వృద్ధరాజు మనుగడ కనుచున్

వ. రధారూఢుండై వడి నేగి కరినగరికి తన రాకడ వినగ నవుగ దారుకు వలనం. లోని కరిగి అంతక మున్న వచ్చియున్న కృష్ణద్వైపాయనునకును ప్రణమిల్లి పుత్ర శోకాకుళిత మానసులై యున్న గాంధారీ ధృతరాష్ట్రులకు వందన మిడి ధరిత్రిం దానును వారల దగ్గరకు జని కనుల నీరు దుడుచుచు వారల కిట్లను.

ఉ. చేతుల చేతులం గలపి చేష్టలుడింగిన వారి పొద్దువుచుం
భూతల జన్మలందరును భూమిని కల్యుట తప్పదంచనిం
ఆతత శక్తి యుక్తులయి అందరు జచ్చుట యెంత బాధయో
నీతియమాలి జొచ్చి రనికి యింతయు నెంతయు దెల్ప విన్కయున్

ఉ. ఊరట దెల్పగా నౌనె యుద్ధతు లా విధి శక్తి యుక్తులై
పోరిన ద్రెళ్ళగా నౌట పొక్కగ జేసెను దైవమం చనిం

మారుగ యెంచగా నవదు మానవకోటికి ఓర్చుకో నగుం
తీరదు పాండులం కుపిత దిట్టను చెడ్డని శాప మిచ్చుటల్

వ. శాంతము వహించుటే హితముగా పల్కి గాంధారితో యిట్లను.

క. నీవును తండ్రియు పెద్దలు
సావనతం దెల్ప వినక జచ్చిరి అనిలో
భూవలయం ఇది శాశ్వత
మా? వసుధాధిపుల కెల్ల మరణము గాకన్

వ. అని పల్కుటయు, గాంధారి చీరచెరంగు తన మోమున నిడుకొని తప్పదు కృష్ణా! నీవీ అంధుని జంపితి వని యేడ్చుట గని హృదయము ద్రవింప కృష్ణుడు ఆమెతో మరియుధృతరాష్ట్రునితో మనస్తాపోపశమనముగా పెక్కు మాటలు పల్కుటయును, అట్టి యెడ అశ్వద్ధామ ఉత్సాహం మమ్మహాత్మునకు హృదయ గోచరంబగుటన దిగ్గన లేచి పారాశర్యు చరణమ్ములకు ప్రణమిల్లి ధృతరాష్ట్రునికి వందన మాచరించ, నతడు పోయి రమ్మన–

క. గురు సుతు డల్గియు పాండవు
దురితాహం కారకుడగు దూర్తుం డనుచున్
సరి జేయగ వలె మృత్యువు
దురపిల్లెడు తల్లి కడుపు దుఃఖము బాపన్

శ్రీకృష్ణుడు కరి నగరి నుండి పాండవుల కడకు వచ్చుట

క. వడి జనె కృష్ణుడు పాండవ
విడుదుల పొలి కలనికి నల వేగపు గతియై
పొడయం డా ధృతరాష్ట్రుడు
పడు బాధల నెల్ల వినుప పాండుల దలచిన్

వ. అట్లు ఆ దేవకీ నందను డేగిన పిదప వేదవ్యాస మునీంద్రుడు వారలతో ఇట్లను. శౌరి మీకనిన యట్లుశాంతముగా యుండు టెంతయుం దగునని అంతర్ధానుం డగుటయు,కృష్ణుడు ధర్మరాజుతో తాను ఆ కరి నగరికి పోయి వచ్చుట అనర్థము గాకుండ సఫల మహోపకారం

బయ్యె ననుచు తాను వారల నూరడించి దేర్చి వచ్చిన విధమ్మును వారలు మనముల శాంతులై యుండుటయును దెల్పె. మరియు గాంధారి వృద్ధాంధుని జూచు భారము నాయందు గలదని ప ల్కుటయును, మనశ్శాంతికముగా ధర్మరాజాదులకు దెల్పె నన విని జనమేజయుడు వైశంపాయను న కిట్లను.

క. తొడ విరిగిన దుర్యోధను
అడవిని అట యేమి యయ్యె నని విన అడుగన్
కడు ధీరుడు బడలికతో
కడు దుఃఖితు డగుచు మదిని గాఢపు దప్పిన్

క. అడుగిడు నా సంజయు గని
వడి దేర్పుమ నీళ్ళొసంగి పావన పురుషా
అడియాశతొ నుంటి నిచట
కడు భక్తులు యుద్ధవీర్లు కౌరవ పతికిన్

వ. ఆ గురుసుతుడు కృతవర్మ కృపుడు కడగా మిగిలిన వీరులు కౌరవ తట్టువారలు యే యెడ నున్నారో కనుగొని –

క. నా యీ విధమెల్ల దెలిపి
నా యూపిరి పోవు లోన నాకగు పడులా
చేయుము పల్కెద నాకున్
చేయుము యీ కొద్దిపాటి జేజే పరుడా

వ. అని ఆ భీముం దూరుచు–

క. నాకుం యీ గతి గూర్చిన
కాకులు ఆ పాండు సుతులు కార్పణ్యమునన్
కాకూడని యుద్ధగతుల
తేకువ చెడి తొడ నరకు టదెట్టిద చెపుమా

వ. అనవిని సంజయ నిట్టూర్చుచు ఔరా! యేమీ విధి యెంతటి వానికీ విధము యేమన వచ్చున్ అని వాపోవుచు ధూళి ధూసర సమిశ్ర పరిధానుండై పడియున్న కౌరవ సార్వభౌముం

జూచుచు విషాదము పొర్లుబార వేడి కన్నీటి ధార లొలుక విధివాలసమన్న యిదియే కాబోలు నని తన మనమ్మున–

తే. నేల నాలుగు తెరగుల నిఖిల జనులు
ఆజ్ఞ లింపుగ పాలింప అక్షి సంజ్ఞ
దేశ దేశాల నృపకోటి దీప్తి గొలువ
యేక ఛత్రాది పత్యాన యేలినాడు

తే. యజ్ఞ యాగాది క్రతువుల నాచరించె
కరి కరీంద్రపు నంబారి కదలువాడు
పట్టు నునుసెజ్జ పరుపులం బండువాడు
నెత్తురోడుచు రొంపుచు నిట్టులాయె

వ. అని అనేక తెరంగుల తలంచుకొనుచు నుండ అందందు వెదకిగొనుచు కొందలి ఆటవిక జనంబులు దారి జూపవచ్చిన –

అశ్వద్ధామ కృతవర్మ కృపాచార్యులు ఆ కురుసార్వభౌముం జూచుచు విలపించుట

సీ. పుట్టిన దాదిగా పూసెజ్జ పాన్పుల
తూగు టుయ్యలలం దూగువాడు
బంగరు గిన్నెల పాల్తేని బువ్వల
దాదు లల్లన లాలించ దన్నువాడు
అన్న లందరిలోన అల్లరిగా పెద్ద
అభినయించుచు చాల అలరువాడు
రారాజు బిడ్డగా రాజేంద్ర వాభవ
సౌజన్య సేవల జనగువాడు

తే. ఆట పాటల విద్యలం మేటి గురుడు
వాద బేధన బుద్ధితో బరగు వాడు

యెంత జెప్పిన వినకుండ యేడ్చువాడు
తాత తండ్రుల మాటన్న తలగు వాడు

సీ. రణధీర విద్యలం రాజిల్లి గణితింప
సాటెవ్వరంచును చాటుకొనుడు
పటుతర ధిక్కార ప్రాభవుం డగుచును
బాహుబలుండు నా బరగువాడు
పాడి పంటలు పెంచి ప్రగతికై శ్రమియింప
ప్రజల పాలింప నా ప్రబలువాడు
రారాజ వైభవ రాజేంద్ర భోగాల
నీరాజనంబులు నెగడువాడు

తే. బలము పెంపున మిక్కిలి బలిదు డనగ
సాటి వారల నెదిరించు సాహసుండు
మమత మహిమాన్వితంబైన మానధనుడు
యింత యెంతని దెల్ప మెమెంచ వౌద్మ

వ. అనుకొనుచు తమలోన తాముగా తలచుకొనుచు కన్నీరు నించుకొనుచు యేడ్చుచుం ఆత నిం పొదివి పట్టుకొని విధివైపరీత్యంబని పల్కుచు పాండవుల యెడను యాదవ కృష్ణునిపైనను పాంచాలుర పైనను తమకు గల వైర భావములు దెలియ నా కౌరవేంద్రుతోనిట్లను.

తే. పాప పుణ్యాలు మది నెంచ్క భావ్య మనక
ఉరు గదాయుద్ధ సంగ్రాన ఊరు దెగుప
యెంత పాపము దెలియరో యెవరు విన్న
ఛీ యనంచును బల్కరే చెనటు లనుచు

వ. మీ యుప్పుం దిని యిటులుంటిమి. మీకై యెట్టి పనినైనను జేసి మీ వ్యధను బాపుట కృతార్థత. మా జనకు నట్లన్యాయ అసత్య వాగ్విధాన అసువులు బలిగొన్న వారలా పాండవులు. యెట్టులైనం వారల మట్టు బెట్టుక నా పగ దీరదు. అట్లు జేసి మీ మదిం ప్రీతి వహింతునన, సంతసించిన వాడై అన్నరేంద్రుండు ఆ ఆచార్య ద్రోణ సుతునకు సేనాధి పాదాభిషేకము గావింప, నా

యశ్వద్ధామ నృపసేనా పరార్ధుండై కృప కృతవర్మలం గూడుకొని మహోద్యోగుండై పాండవ శిబిర మ్ముల దెస గదలిన వాడని ధృతరాష్ట్రునకు పల్కి ప్రీతి గొల్పిన వాడా సంజయుం డనుట వినిన జనమేజయుండు మీది తెరం గెరింగింపుమని వైసంపాయను నడుగుటయు, అను నిది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవిజనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబాతనయ విరచిత

-: శ్రీమదాంధ్ర మహాభారత శల్య పర్వ ద్వితీయాశ్వాసము :-

శ్రీమదాంధ్ర మహాభారతము

సౌప్తిక పర్వము - ప్రథమాశ్వాసము

శ్రీ సత్యానందలహరీ
రాసక్రీడాభి రతుల రమణీయ గుణా
మా సేవల మదినిల్పుకు
నీ సమ శుభ గతుల దేల్చు నిఖిలాండపతీ!

వ. దేవా! వైశంపాయనుడు జనమేజయున కనినయట్లు ధృతరాష్ట్రు డప్పుడు-

క. సంజయ ఆ పై ముగ్గురు
సంజనిత కుతూహలు లగుచు సాగిన తెరగుల్
రంజన పరులా పాండుల
భంజించిన విధ మదెట్లు భాషింపు మనన్

క. కురుపతి అభిషేకించగ
ఉరుతరుడా గురు సుతుండు యుద్ధతి మిగులన్
సరియగు తీరది తెలియన్
పరిపరి యోజించనాయె పాండుల నణచన్

వ. వారట్లు దక్షిణ దిశగా చాల దవ్వేగి అటకు పశ్చిమ నైరుతి మూలగా పాండవ శిబిరమ్ముల దగ్గర కేగుటయు సూర్యాస్థమ సమయం బగుటయు నా వంక నొక కలకలం బాలించి యేమి యో చూదమని అరుగ అందలివారు జయోత్సేకమున అనేక తెరంగుల మాటలాడుకొనుట విని పాండవ ప్రీతిపాత్రులుగా నెరింగి యిందుండుట తగదని వేరొక దూరప్రాంతమున కరిగి రథమ్ము ల డిగ్గిన సూత కుమారులు రథ్యమ్ములకు నీళ్ళు ద్రావం సేదదీరం కట్లు విప్పునంత ఆ రధిక త్ర యంబు ఆ దరి వేరొక పెద్ద మఱ్ఱి వృక్షము క్రింద ఆ రాత్రి విశ్రమింప నెంచిన వారై వారగా నొ క సమతల ప్రదేశమున కేగి శుచిర్భూతులై సాయం సంధ్యాది కృత్యమ్ము లాచరించి అందలి నదీ సలిలమ్ములం గ్రోలి నిద్రించ నేగిరనుటయు దెల్ప వినిన కురుకుల పెద్ద ధృతరాష్ట్ర మహారాజు సంజయునితో యిది యేమి. నాకిట్టి దురవస్థ వాటిల్లినది. విధికృతము యెరుంగ వశమెననుచు-

క. సంజయ నాకొడు కిట్టుల
రంజన జెడి జావ నగుట రారాజ్జగుచున్
సంజనితుని సుతుల కడను
భంజించిన వాని పగిది బతుకుట అగునే

వ. అని పలికి అశ్వద్ధామాదుల విధమెట్టిదని అడుగుటయును, సంజయుండా నృపున కిట్లను.

క. నిశికిం బారెడు దిశలం
వశవర్తన ముడిగి పక్షి వాయసగములా
కుశ శాకమ్ముల మెసగిన
దశ దిక్కుల జంతుగములు తరలెను కునుకన్

వ. ఇట్లు దివాంధకర రాత్రిం చర ఆమిషాహార పక్షి మృగ యాదుల సంచార జార చోర ఘోరాతి ఘోర కృత్యముల కనువుగ చీకట్లు అతకంతకు దట్టముగా అలము కొనుటయు, అర్ధ రాత్రి ఆ నిశి సమయమ్ము నందునం గూడ నిదుర రాక ఆలోచానా నిమగ్నుండైన కారణముగా ఆ గురుపుత్రుడు అశ్వద్ధామ ఆ వట వృక్షఛాయ చీకటి వెలుగుల ఆకాశ అందమ్ముల ఆనందించు చుండ–

క. అట వచ్చె దివాంధ మొకటి
వట వృక్షము మీది కొమ్మ వాలుగ నిలచిం
కటువౌ కూతతొ హుం అని
పటుతర ధృక్కులను నెఱపి పలలము కొఱకై

వ. అందందుం గల వాయస గూండ్లం పరికించి చూచుచు నిద్రించుచున్న యా అండజముల గూండ్లం బడి–

క. కొరికెను ఉలుగది పక్షుల
కొరుకుచును వాయసపు రెక్క గొంతులు పట్టిన్
కొరుకుచు వడి తునుక లవగ
కొరుకుచు తోక లుదరముల కోరిక తినగన్

అశ్వద్ధామ ఉలూకము పక్షి పిల్లలం బట్టి చంపుట వీక్షించి ఆలోచించుట

వ. దానిన కనులార గాంచిన వాడౌట నా యశ్వద్ధామ తన మనంబున–

క. నాకిది గురువై వెల్గెడు
యేకోధృతి దాకి పాండు లేవుర నిదురన్

వీకం జేయుట సుళువని
నాకుం యీ దినము రేయి నమ్మిక తోచన్

క. వారల ఢీకొన నాకుం
దీరునె సేనయును లేక దిటవుల దెగువన్
భూరి భయానక మంటల
దూరిన శలభమ్ము భాతి దోపదె యేర్కిన్

వ. ఈ పట్టున యీ పని నీనాడే జేయకున్న రారాజు నిర్గత ప్రాణుండైన నా కెలనం ఔనను వార లెవ్వరును ముప్వుర వీరుల తోడి యీ పాండవుల గెలువంగ రామి వగపు మనంబున చింతా పరంపర దుఃఖాక్రాంతుడగు అక్కౌరవపతి మనమ్ము ఆనంద పారవశ్యమున దేలింప యిప్పని యీ రేయి యందే నెరవేర్ప వలయు నని మనోనిశ్చయుండయి గాఢ నిద్రలో నున్న ఆ కృప కృత వర్మలం లేపి తన నిశ్చయమును దెల్పిన విని–

కృపాచార్యుడు అశ్వద్ధామకు నీతి విశేషము లెరిగించుట

క. ఏ పనికైనను పురుషత
ఆ పై దైవమ్ము తోడు అవసర మనుచున్
సాఫల్యత నుండ దెపుడు
యే పొలమును వాన లేక యెంతయు దున్నన్

క. తగ వెరిగి పాటు బడినం
తగ వేమియు నుండ నవదు వాసవు డైనన్
మగనాలిని గోలు పడుచు
నగు మోముల పాల బడడె నరకుని సెగలన్

క. ధర్మము దప్పని వా డిల
నిర్మల యశ కీర్తు లొందు నిష్ఠుర పడకన్
దుర్మద పరుడై కుజనుడు
దుర్మార్గుం డగుచు జెడును దుఃఖము నొందున్

వ. క్రోధ లోభ మద మాత్సర్యముల మానవులు తాము చెడుటయే కాక తా చెడ్డ కోతి వనమెల్లా జెరచినట్లు యితరులను గూడ దుఃఖ భాజనుల చేయుచుందురు. రాజకీయనీతి నియమిత తంత్రమ్ము లెరిగు లేము. కావున –

తే. మంచి చెడ్డలు యెంచనౌ మనకు గాదు
వృద్ధ భూధవు కడ కేగి వద్ద మతడు
యేమి జెప్పిన అద్దాని కేమి యనక
ఆచరించుట యుచితంబు అనగ నంత

తే. మంచి దని యేగి మది లోని మాట వినుప
అంధ భూపతి హడలియు ఆప్తి తోడ
వినుచు నుండిన గాంధారి వినియు పల్కె
యేమి మిగిలెను మనకింక యావ తప్ప

వ. వారల మదికి వచ్చినట్లు చేయుట ఉచితమ్మని యుక్తి యుక్తముగా పలుక నాడి న మాటకు కృపుడు కొంత విచారించుచు మాటడక యున్న యప్పుడు–

అశ్వద్ధామ తను ఆచరించనగు పనిని మదిలో నిర్ధారించు కొనుట

క. మది సంశయ పడినప్పుడు
పది మందిని అడుగ వలయు బాధన కుండన్
అది యిది అన్నీ వినుచును
యద నూహించుచును బుద్ధి యేర్పడ జేయన్

క. తలకొని భీతిల కుండక
తులనాత్మక బుద్ధి తోడ దుస్తరమైనన్
తలపెట్టిన పని కొరుగుట కులజనులకు
మది సుఖమ్ము కూరిమి దెలియన్

క. తా దలచిన పని జేయగ
వాదన చేయంగ నేల వాస్తవ మెరుగన్

ఆ దరి తానున్న యటుల
సాదరతం యోజించి జేయు సభ్యత దలచిన్

క. మంచైనను చెడు గైనను
వంచనగా దలప బోకు పాపం బనకన్
మంచే జరుగును జగతికి
అంచితకర ధర్మ మగును అభ్యుదయ మగున్

క. అనుకొని యా గురునందను
డనుమానము వీడి మదిని అతి నిశ్చయతన్
దునిమెద నిద్రిత పాండుల
తనియంగా వ్రేటు కొకని తల లని వ్రాలన్

వ. అని అనేక తెరంగుల వితర్కించు కొనుచు విప్ర కులంబున జన్మించి దమం బుడిగి రాజో చిత రాక్షస వృత్తిం పగదీర్ప నెంచుట యను నిది సుక్షాత్రమును కాదను విచారము నపనయిం చుకొని తన మదిని–

తే. మోపి యెక్కిడి విల్గొని మోసమనక
సాదువాదను నా తండ్రి సమయు నటుల
తప్పు మాట లసత్యతం తప్ప బల్కి
యెగ్గు జేసిన వారలా మొగ్గరాన

వ. కావున వీరిం దెగగొన జూచుటలో తప్పులేదు. వీరలీ రాత్రి అపరిమితానంద మగ్నులై–

క. లేదని మాకెట్టి భయము
యీ దినమున నిద్ర కొరిగి యెరుగమి తనువుల్
ఆదమరచి నిద్రింతురు
మాదే యిక రాజ్య మంచు మదిలో నెంచిన్

క. మోదిత హృదయులు అగుచుం
యీ దరి యిక యెదు రనేది యెట్టిది యనుచున్

సోదరు లైద్దురు తుష్ఠిం
సాదర సంతోష తల్ప శయనుల వెదకిన్

క. ఉక్కున దెగటార్తు నొడిసి
మక్కువ కోపమ్ము దీర మారణకరునై
తక్కుల నెవ్వని దలపను
నిక్కము పాండవుల మాత్ర మసువులు దీతున్

క. ఇష్టా యిష్టత నెంచక
నిష్టతొ నా పగయు దీర నియతోద్ధతునై
దృష్టద్యుమ్న శిఖండుల
దుష్టుల బరిమార్తు నిజము దోసం బనకనకన్

వ. అని అశ్వద్ధామ తన నిశ్చయమును కృప కృతవర్మలతో పల్కుటయునంత కృపాచార్యుండు అశ్వద్ధామతో.

క. చేతకు మారుగ చేయుట
ఆతత శక్తులను అంటి అనిలో ద్రుంపన్
నీతియ భాసుర యశుడా
భూతల సత్కీర్తివంత భూసుర నీకున్

క. నీకుం దోడై యుండమె
యేకోద్ధతి చెలగువార మేమిట నిశ నీ
ఆకులతయు లేను నిదుర
మాకును సమ్మతము నీదు మాటయు నిజమే

వ. నెమ్మి సేద దీర నిద్రించి రేపకడ దురంతరోద్ధృత వృత్తి నుద్యోగించ మీ యడవి యందు ఆశ్రమంబున గెలువనగు నటుల–

క. వర వీరా దివ్యాస్త్రుడ
గురు విద్యా శస్త్ర కలన గురుతర శౌర్యా

సరి రా వెరతురు నీకున్
సుర నర లోకాధిపతులు శౌర్యోజ్వలనన్

క. సరి సాటగు ధీరోద్ధతు
దరి భీకరుడు కృతవర్మ ఆయుధ విద్యన్
దరి నే నుండుదు నీకున్
తరిగొని దివ్యాస్త్ర ధరుడ దార్కొని గెలువన్

వ. కృతవర్మ బహు శస్త్రాస్త్ర విద్యా బలదుండు. శౌర్యశాలి. ఆయుధవిద్యా కుశలుడు. రాజస తేజో విరాజితుడు. అరుల దెగనాడుటయో లేక వీర మరణము నొందటయో అని పల్కిన వారల కశ్వద్ధామ అప్పుడు–

ఆ. అలుక గొన్న వాని ఆత్మ చింతనునకుం
జార చోర వృత్తి జరుపు వాన్కి
మంచి చెడ్డ లెవ్వి మనసునం దవులక
నిదుర రాదు అనుట నిక్కువంబు

ఆ. నేర చోర వృత్తి జేరకున్నను గాని
అలుక ఆత్మ చింత్న లందు మునిగి
ఆకలెరుగ కున్న అభిమాన ధనుడనే
నిదుర బోవు టెట్లు నీతిమాలి

వ. నా జనకుని కురు రాజేంద్రుని ప్రాణ హతకులు యీ పాండవులు. వీరి యందు మొదట అలుకయు తరువాత ఆత్మ చింతనయు నన్ను నిదుర లేకుండ వెన్నంటుచున్నవి. కనుక ఆ పాండ వుల వధియింపక యెట్లు నిదురపో గలను. నీ వెరుంగనిది కాదు. నన్నీవు మారు మాటల ఆపద లంచు చున్నావు. ఇది నీకు తగదు. నేనీ రాత్రియే అనుకున్న పని చేయదలచిన వాడనని మామ తో తన మనో నిశ్చయబుద్ధిని యెరింగించిన–

కృపుడు అశ్వద్ధామతో నిదురించు వారిని చంపుట తగదని పల్కుట

క. మన్మధ మోహా పరులౌ
ఉన్మత్తులు మనము లందు నుధృతి గుణులై

సన్ముని పాత్రులు పలికిన
అన్మానింతు రది యెట్టి ఆప్తుల నైనన్

వ. అయినను ఆప్తులై మంచి చెడ్డ లెరిగిన పెద్దలు హితవు పల్కుట సహజము కదా. హితుల వాక్యములు వినిన వారలు యెప్పుడును శుభముల నొందుదురు. అట్లు వినని వాడు నిర్భాగ్యుడై చెడును. కీర్తి నొందడు. క్రౌర్య ఆగ్రహ ముడిగి నా మాటలు వినుము. తొందరపడి చెడ్డ చేసి ఆపై పశ్చాత్తాప మెంత పడినను నిష్ప్రయోజకుడ వగుదువు. వినుము. ప్రాణ రక్షకుని తెలివి తప్పిన వారిని నిద్రించుచున్న వారిని అబలలను అవిటివారిని అమాయకులను యుద్ధమున ఆయుధములు విడిచిన వారిని దుఃఖ పీడితులను శరణు జొచ్చిన వారిని తలవీడిన వానిని పసి పిల్లలను అన్నమిడిన వానిని చంపుట ధర్మము కాదని పెద్దలు చెప్పిన మాటయేకాదు. అట్టివారు యేడేడు జన్మల వరకు నరక మనుభవించుట నునది వేద వివరణము. అపకీర్తి నొందదువు. అంతియే కాని నీ యట్టి అస్త్రవిద్యా పారంగతునకిట్టి పని తగదు. సూర్యోదయముం గని నీ అప్రతిహత పరాక్రమమును అస్త్రవిద్యా నైపుణినిం జూపుము. ఆనిన వానికి అశ్వద్ధామ వెండియు–

క. పదునొకక్షౌణీ సేనల
పదునెన్మిది దినము లందు బలిగొని రనిలో
తుది మిగిలిన ముప్వుర మిటు
చదియం మన తరంబె వార్ని చక్కగ గనుమీ

క. గాండీవము లేదనుకో
దండి మగలు పార్ధ భీమ ధర్మజు డనుజుల్
అండగ నుండెడు కృష్ణుడు
భండనమున నిలువ తరమె పార్ధుని కెదురై

క. కావున నే నా కురుపతి
సావాసుల లోనివాడ సహచర బుద్ధిన్
నీవును యీ కృతవర్మయు
రావాలని యన్న రండు రాజస మెసగన్

వ. అని అశ్వద్ధామ రధారూఢుం డగునెడ కృప కృతవర్మ లిర్వురును–

క. ముప్పురి మొక్కటై వస్తిమి
యివ్విధమున నున్న నృపుని యిష్టత దీర్పన్
ముప్పురి మొక్కటై చెలగుచు
సవ్వడి కాకుండ నేగి సమయము జూచిన్

వ. అని నుత్సహించు కొనిన వారై యుండు నంత నా నిశి రాత్రి సమయంబున–

అశ్వత్థామకు శివుడు భూతాకృతి దోచుట

సీ. పులి తోలు ఒడి గుడ్డ పురియ రుద్రాక్ష
మాలికా బంధుర మాల మెడను
కింకిణీ కంకాళ కేశికల్ విరబూర్చు క
హుంకరించెడు మోము హొయలు జిమ్మ
యిరుకేల దండల యింపార నురగముల్
భూషణమ్ములు గాగ పొసగ దాల్చి
కాళ్ళ గుదియల మ్రోత ఘణ ఘణల్ నినదింప
వొళ్లెల్ల కంపాన డ్రుళ్ళి పడగ

తే. ఉజ్వలంబగు ముఖ కాంతి ప్రజ్వరిల్ల
నఖము దంష్ట్రలు కోరలు నలుపు దనరి
రాక్షసోద్ధతి మించు నా నాల్క చెవులు
ఉరగ ముపవీత మై యుండు ఉద్భవుండు

వ. ఆ గురు పుత్రుని కట్టెదుట కాననగుటయు దానిం గని అతడు కొంత భీతిల్లిన మదింధైర్యమ్ము తెచ్చుకొని ఖడ్గమ్ము చేబూని యెవ్వడ వీవని యేర్పడ దెల్పుమ మాయాతీ తువ, మహనీయోజ్వల జ్వాలలం జూపిన భీతిల్లెదనా నిన్ను దెగటార్తు నన, ఆ భూతోద్భవుండు –

వ. మహెూజ్వల జ్వాలలు జ్వలిత ప్రదీప్తమై ముఖాంగకమ్ముల నుండి వెల్వడు
భూతం భూతం దాహం దాహం

ఓగిర కుంభం ఓపదు చాలా
ఇంతయు నెంతయు యెంతని తిన్నా
ఆకలి దప్పులు యెగయుచు నుండెన్
ఆత్మ పదార్థము ఆహుతి గొనక
ఆరవు మంటలు అనివిన బాడుచు
భీతిల జేయుచు కుప్పిలి గెంతుచు ముందుకు రావం-

వ. గురుపుత్రుండు భీతిల్లక వాని కంఠమునకు గురి చూచి వాలు విసుర దానిం చిన్న మిణు గురు వలె చప్పరించ కోపోద్దీపిత మాననుండై అశ్వద్ధామ మంత్రించి అనేక వేలఅస్త్రముల నొక్కప రి వానిపై ప్రయోగించిన వాని నన్నింటిని ఒక్క ముద్దగా మ్రింగిన ఆ భూతమ్మును జూచుచు మదిం-

క. కాదిది భూతము. దైవము
సాదరతం రాగదెంచె సమరోద్ధతునన్
ఊదర గొట్టుచు పెద్దగ
నా దారిని మాన్ప నెంచి నన్నుం గావన్

వ. అని దలంచుచు-

క. భావము నేకము జేసుకు
యీ వనముల సంచరించు యీశానునిగా
దేవా కావగ వస్తివ
ఆ వంతయు భీతి గొనను ఆత్మను యిడుదున్

క. ఆత్మోద్భవ శారీరము
ఆత్మార్పణ గాక నిత్తు అభవా యిడుదున్
ఆత్మను గోరిన వాడవు
ఆత్మాహోరుండ హరుడ హరహర శంభో

వ. నాకుం వలయు పనిగా యిప్పట్టున దారి జూపుమని ప్రార్థించుచు-

క. అప్పటి కప్పుడు పుడకల
నిప్పంటించుకొని దూక నిజ రూపము వే
గుప్పిట మంటల గొనుచుం
తప్ప దనుచు జూపి తలనిడి కరమున్

క. తిరముగ యుండగ నిడుదీ
వరము చిరంజీవి యనగ వర్ధిల్లు దనిన్
దురితము బాయుదు రిల
భూసుర నీ యీ వీర గాధ చొక్కుచు విన్నన్

అశ్వద్ధామకు శివుడు ప్రత్యక్షమై ఖడ్గ మిచ్చుట

వ. అని ప్రత్యక్షమైన వరదుని కనులారం జూచుచు నమస్కరించి సంతోషాంతరంగుడై స్తుతిం చె నిట్లు.

ద్వి. పాహి త్రినేత్రా పాహి త్రినేత్రా
ఫాల లోచనా భక్త వరద నీ – పాలబడితినో దేవా
పాహి త్రినేత్రా పాహి త్రినేత్రా
అనుపమ రూపా అసురాసుర రక్షా – శివశివ శంకర శంభో శంకర
అంబాధవ గంగాధర హరహర మాహదేవా – శంభో శంకర సాంబ శివా
శివ శివ శంకర భక్తవ శంకర – పశుపతి గావో పరమ దయాళో
భవభయ హరణా – హరహర మహదేవా
హరహర దేవా – శివశివ మహదేవా
ఉరగ భూషణా ఉమా మహేశ్వర – నమ్మిన వారికి కొంగు బంగారమ
ఢమఢమ స్వరమౌ ఢంకా నాదము – నటి నట కాయక నాట్య విలాసము
జంగమ దేవర జగదోద్ధారా – నందివాహనా నాగ బూషణా
నీలకంఠుడా నిమీల నేత్రుడా – పులి చర్మాంబర పశుపతి దేవా
హిమ నగ వాసా – హిమ సుత పోషా

అర్ధ నరీశ్వర అర్ధ భవీశ్వరి – హరహర శంకర అఖిలాండేశ్వర
చంద్ర శేఖరా – మంగళా కర
పాహి త్రినేత్రా పాహి త్రినేత్రా – పాహి త్రినేత్రా పాహి త్రినేత్రా

వ. అని భక్తి యుక్త ప్రార్ధనా పూర్వక సాష్టాంగ నమస్కార మిడి–

క. కావుము శంకర నన్నుం
నీవని యెరుగను మున్ను నే జేసిన ఆ
యావద్దోషము లన్నియు
ఆవంతయు కినుక లేక ఆప్తిన గనుమీ

క. తెర గెట్టిదియో యెరుగను
అరుల దెగటార్ప నెంచి తభవా నాకుం
తెర వెట్టిదియో జూపవె
మరణాంతక మైన గాని మానక నెరుపన్

క. అనుటయు నప్పుడు నాతని
తనువది పులకింప జేయ తాననె భవుడున్
ముసు జేస్తివి సత్కర్మలు
అని దూకుమ సంహరింప అరి తండములన్

తే. వచ్చి యుంటిని నీదగు వాక్కు వినగ
ముందు వెనుకల దూగాడ్క మోదమలర
ఇచ్చు చుంటిని ఖడ్గమ్ము యిదియ గొనుము
అనుగమించుము భూసురా అనిన పనిగ

వ. అని పల్కి అతని కెరుకరాకుండ ఆతని తనువున ఆవహించి తేజోవంతుని గావింప కృపుదును కృతవర్మయు వాని ననుగమించి యేగ నయ్యర్ధరాత్రమ్మున–

క. వడి జని రా నృప శిబిర
మెడ నున్నదియో యని తమ యదలో దలచిన్

కడ ధృక్కుల గామచి రచట
సడి లేకున్నట్టి దూర సమతల మందున్

వ. ఉన్న యా రాజోచిత రమణీయ శోభానమానమై యొప్పు ఆ శిబిరమ్ము దరి జని వార క్కడ–

క. అన విన యా ధృతరాష్ట్రుడు
మనసది కడు వేగిరింప మక్కువ తోడన్
తనువుల భీతిల కుండగ
మనవారట యేమి జేసి మామక యనుచున్

వ. అని యడుగ నా సంజయుండా ధృతరాష్ట్ర విభునితో సవిస్తరముగా అట నవు సమర ప్రకార విధమంతయు వినిపించ నగుట యిట్లు.

చ. శిబిరము జొచ్చి తా తొలుత చేరియు క్రూరుని దుష్ట దుమ్మ్యునిం
కుబుసము వీడ్చి ఉత్సగొను కోర విషాగ్నులు జిమ్ము నాగులా
గుబగుబ లాడు నా మదిని కోపము దీరను ఒక్క వేటునం
ఉబుకుచు ద్రుంచె ద్రోణ సుతు దూపున యెంతయు ఖడ్గచాల్నతన్

వ. అంతటితో ఆగక ఆ దరినున్న శిబిర మందు జని కని శిఖండిగా బుట్టిన కాశీరాజ తనయ అంబాత్మధరుం –

చ. దునుమగ నా శిఖండి తల దూకుచు ముందుకు నిద్రలేపుచుం
కనులను జూడుమా యనుచు ఖండన జేయుచు మొండె శీర్షముల్
దునియలు రెండుగా నవుగ దుర్దశ నొందుచు కింద మీదుగా
తనువది నేలనుం బడియు తల్లడ కొట్టుకు జావ నెంతయున్

వ. అట్టిటు జూచి ధర్మజానుజులకునై అన్నిశీధి అతి శ్రాంతత నిద్రించుచున్న సమయమ్మున యిదియే యిక్కడ ననుచును చడి చప్పుడు గాక యుండ నా రాజ మందిరమునం జొరబడి ఆడు చు బాడుచు అప్పటి దనుకం తమ తల్లియు తండ్రుల తోడన వారిశయ్యలంఆదట జూచుచుం నిద్రించు చున్నవారా ద్రౌపదీ నందను లేవురం అయ్యై తావులం యెవ్వరు లేరని నిశ్చయించుకొని పులుంగు కాకముల కుత్తుకల ఖండించుటం మది నూహించు కొనుచు భూతాకృతి ధరించిన

లయ కారుం డిచ్చిన దారుణ ఖడ్గమ్మున–

క. ఒక్కొక యేటున కొక్కన
మక్కువతో ద్రుంచె నైద్రు మామక యనుచున్
నిక్కము ఆ పాండవులని
నెక్కొని అతి క్రూరవృత్తి యేర్పడ మదిలోన్

క. వాలును విసరియు నావల
నేలను సంతోష మెసగ నేర్పున అటునుం
డేలా వచ్చెనొ యీవల
కాలోనన చడియు లేక అతి నేర్పు మెయున్

అశ్వద్ధామ కృప కృతవర్మల కడ కరుదెంచుట

క. తా దలచిన పని దీర్చుకు
ఆ దరి తన కొరకు జూచు ఆ కృపు మామన్
సాదర కృతవర్మ గనుచు
ఆదట ఆవలకు రండు అనివిన పలికిన్

వ. త్వరిత గతిని వారా శిబిరమ్ములు వీడి దూరమున వారల కొరకై వీక్షించుచున్న వారుం ఆతని వెనుకం సత్వర గతులై అటకు వచ్చి అశ్వద్ధామను కలసి యెవ్వ రెరుగ కుండ తెల్లవారక మున్న తక్షణ గతులై కరిపురాధిపు కడకుం తమతమ అరదమ్ములపై వడి నేగుచు అంతా దెలసి అశ్వద్ధామునిచే అపరిమితానంద భర భరిత మానసు లగుచువానింకౌగలించుకొని –

క. అనుకొన్నది సాధించితి
వను సంతోషమున రేని అభిమత సిద్ధిన్
వినుపం యేగిరి సుడిగొని
తను ఉప్పొంగను వారు తరలిరి వేగన్

అశ్వద్ధామాది రథిక త్రయము కురుసార్వభౌమ దుర్యోధను కడకుం జనుట

ఉ. సక్తత కానరాక మది సంస్థవనీయుడు కౌరవేంద్రు డ
వ్యక్తత దీనతం బొరలి వందురి నెంతయు వట్టి నేలనుం
రక్తము కారుచుం దొడలు రమ్యత గోల్పడి దుర్బలుండునై
ముక్తి తొలంగియుం గళము బొంగురు పోవగ చూపు లేకనున్

క. ఏనాటి ఖర్మమో మరి
యీ నాడీ విధి విధాన యెంతయు దీన్తన్
పీనుగుగా పడియుండుట
తానూహించినది కాదు దారుణ మనుచున్

క. పొక్కుచు పొగులుచు మదిలో
అక్కున దరి జేర్చుకొంచు అశ్రులు చిమరన్
ప్రక్కన నునుచుకును పొదివి
మక్కువ మాటాడ నైరి మాటల వరుసన్

క. ఇందర ముండియు తుదకీ
వందురు దురవస్థ పాలబడు గతి జూడన్
యెందును కొరగాని పనిగ
కొందల మందుచును నుంట్మి కురుకుల వీరా

చ. దురమున తేజసం బెసగ దుర్దమ లీలల కౌరవోద్ధతుల్
కురువర నీదు గౌరవము కోట్తల కెత్తుకు వీర భూవరుల్
దురుసది జూపియుం అరుల దూల్చియు నేలకు సంగరోద్ధతుల్
మరణము వీరసర్గమని మాన్యులు యేగిరి నీకు ముందుగన్

ఉ. ధర్మ మధర్మముం గొనక ధర్మజు డర్జున కృష్ణ సాత్యకుల్
దుర్మద బుద్ధులై అనిన దుష్టులు దుస్సహు యూరు లొంచి నా
ర్మర్మత దూల్చగా నైరి మాన్యులు ఛీ యనజూచు వారలున్
నిర్మల తేజుడా నియత నీతికి నిల్చిన వాడ వీవె కా

వ. అని అనేక విధము లాతని నుగ్గడించియుం తన్ను దా నిందించు కొనుచు మీ యుప్పు దిని మీకిట్టి దురవస్థ కల్గించిన ఆ పాండవుల యంతము జేయనెంచి–

క. మీ మదికి మోదముం తుది
ఆమనిగా చెవుల కింపు ఆకశ మంటన్
తాముగ జేసిన దెల్లను
గోముగ పల్క విని మెచ్చి గుచ్చెను ప్రభుడున్

వ. మరియు నా కౌరవ పతి ఆమితానంద భరితుడై స్వర్గము నందుకొన్నట్లుగా యెంతయుం సంతసించుచు వారల ముప్వురం తడిమి అక్కు జేర్చికొని యిట్లను. భూసురోత్తమా!

ఉ. ఈ తరి యింతలౌ పనిని యెవ్వరు జేసిరి నీవు కాకనుం
యేతరులా గురుండు మరి యేర్పడ పల్కను భీష్మ కర్ణులా
భీతిల కెంత బోరిరన పేర్కొన శల్యుడు సింధుడు రాజుడున్
ఖ్యాతినిం పొందుచుం అనిన కౌరవ రాజుకు అండదండగన్

వ. అంతియే కాదు. ఈ–

క. అంతిమ ఘడియల నాకుం
యెంతయొ ఆనంద మొదువ యెలమిని గూర్చిన్
చింతిల నా ద్రుపదాత్మజ
కుంతియు పడి యేడ్వ నాదు కోరిక దీరన్

వ. వారల తుదముట్టించిన వాడవు. ఆత్మ బంధువు కావో? నాకుం మరి ద్రోణ గురునికి నను చుం నేనేగెద నీ ఘడియో లేక కొన్ని ఘడియలప్పుడొ యీ భువి తనువును వీడియు అట నీ జనకుని గని పలుకుదు నీ జేసిన ఘనకార్యము యే ఒక్కడు చేయలేదు నాకని భువిలో.

క. అని యా దుర్యోధను డల
తనువుం జాలించి దూలె ధరణికి వాలిన్
అని సంజయ కురు వృద్ధుకు
వినిపించిన గాథ నెల్ల విశదము గాగన్

వ. ఆ వ్యాస భగవాను డిచ్చిన దివ్య దర్శనత్వ భాగ్యము నీకొడుకు తోడిదయ్యె ననుటయు,

వైశంపాయన ముని జనమేజయునకు దెల్పిన అట మీద జరిగిన కథ దెల్పునదిగా వైశంపాయన మునిని అడిగిన వాడగుటయు అను నిది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవిజనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబాతనయు విరచిత –: శ్రీమదాంధ్ర మహాభారత సౌప్తిక పర్వ ప్రథమాశ్వాసము :–

శ్రీమదాంధ్ర మహాభారతము

సౌప్తిక పర్వము - ద్వితీయాశ్వాసము

శ్రీ రమణా యదు కుంజర
సారస్వత భక్తి గ్రోలు సరసిజ నయనా
కారుణ్యాళుడ భవ హర
భారము నీదే కదయ్యా భక్తుల కావన్

వ. దేవా! అని యడిగిని మీది కథను జనమేజయునకు వైశంపాయనముని యిట్లను. అట్లు సూర్యోదయ సమయమ్మునకు ముందుగా ప్రాతః కాలమున మేల్గాంచి తాము ముందుగా అలంక రించుకొని యెప్పటియట్లు రాచ నగళ్ళు రాజోచితముగా అలంకరించవచ్చు టాదిగా తమతమ పనుల యందుద్యుక్తులు కా గడంగి ఆ శిబిరములకుం-

క. అరు దెంచిన పరిచారిక
తరుణీమణు లచ్చెరువయి చటుకున భీతిన్
మరణించిన వార్ల గనుచు
దురితము జరిగిన దనుచును దుఃఖితు లగుచున్

క. పొరిపొరి పొక్కుచు నేడ్వం
వెరగొందుచు వినుచు వార్ని వివరము లడిగిన్
దరి జని ద్రౌపది కడ కల
మరణించిరి నీ సుతులని మరిమరి యేడ్వన్

వ. అట్టి యెడ ఆ రాజ శిబిరమ్ముల నుండిన కావలి జనములు శిబిరాంతర్భాగ శయ్యాతల ముల శిరములు దెగగొట్ట బడిన శేముషి మగలం గనుచుం-

క. తపనం పరుగున వచ్చియు
ద్రుపదాత్మజజు లగ్ని భవులు దునుమం బడుటన్
విపరీతము అంచు పలికి
రపుడా కొలువున్న ధర్మజానుజులు వినగన్

వ. అంత నా కొలువున్న వారెల్లరును తమలో తాముగా యెట్లీ దుర్ఘటన వైపరీత్యము యెవ్వరి చే చేయం బడి యుండు ననుచు యెరుగగ వలదో యని గుసగుసలు వోవునంత-

వ. పామడవ పత్నీ శిబిరమ్మున బడుండిన ఉప పాండవు లేవురుం దునుమాడం బడి చచ్చిరనెడు దుర్వార్తం గొనుచుం-

క. ఒకతుక వచ్చియు బల్కెను
సకలము ఆ పాండు కులము సమసిరి అననా
బక సంహారుడు లేచిం
వికలుండై యేగె ద్రుపద విహ్వాలి కడకున్

వ. అప్పుడా ధర్మరాజుం జుట్టుకు యేడ్చుచు పాండవ మధ్యముండు మాద్రీ సుతులుం తలపం కించుచు వివరము దెలియను మనముల చింతించుచు వారు మరిమరి పొక్కుచు తమలో తామ క్కడ నుండి లేచి దూరము పోవం, జరిగెను యీ పెను ఘోరము అనుకొనుచు మదిని ద్రుపదా త్మజ మందిరమున కేగునంతన ఆ ద్రౌపదింగన యదునంద నందనుడది వినియును వచ్చె నటకు ఆమెం దేర్పన్. అత్తరి ఆ సమయానికి ఆయాస్పడుచుం–

క. కొందరు వచ్చిరి వేగులు
దుందిల హృదయాంతరంగ దోషల దెలసిన్
ముందిటు వినుడని పలుకుచు
కొందరుడై గురుసుతుండు తొ్రిలు పడుచున్

క. గుసగు మాటల కృపుతో
మసలెడు కృతవర్మ తోడ మరలియు వేగన్
కొసరుచు రా రమ్మటనుచు
అసహాయుల గూర్చికొనుచు అటుగా పోవ్టన్

వ. మరియును వారా కురు భూవరుడు పడియున్న దిక్కుగా నేగిరనియు జూచిన వారలు అటు నుండియే వచ్చి రనుటను ఆయాయా రథ చక్ర ఆనవాళ్ళం జూచితి మనియు పల్కునంత పరుగున వచ్చిన కొందరు–

క. చూడండీ ఖడ్గ మనుచు
ఆడలు చనుదెంచి చూప్రి అటపడె ననుచున్
పోడిమి కెకిక్న పిడితో
కూడిన రక్తాహ్నా ముద్ర గూడ్కొను వాలున్

వ. దానిం గనుచుం అక్కడి నృపకోటు లంత యిది యొక రుద్రతేజ మహిమాన్విత ఖడ్గ

మనియు, అట్టి వాలును ధరియించ నొక్క మహనీయ మహామంత్ర ద్రష్టలకుం శస్త్రాస్త్ర కోవిదుల కుం కాక అన్యుల కసాధ్యం బనుచు అనేక విధములుగా తమలో తాము యోచించు కొనుచు నుండ, దేవకీ నందనుండు సహదేవుం బిలిచి యింకను అటనట యేమేమియుం అగుపడు నేవె దిలకించమన, ఆ శిబిరమ్ముల తత్ప్రాంతములకు కోందరేగి సహదేవుతో వెదుక శిఖండి పండుకొ న్న శిబిరమ్మున ఒక చురికయు దృష్టద్యుమ్న మందిరమున ఒక స్వర్ణ భటువును నేల మూలలం బడియుండుటం గాంచి తెచ్చుటయు, వాని ఆధారముగా గురుపుత్రుం డశ్వద్ధామయే యింత పని కొడిగట్టిన పాపాత్ముండని తెల్లం బగుటయు.

క. తనయుల శిరసులు నొడిలో
జొనుపుకు పొక్కుచును యున్న జూడను లేకన్
అనునయ పరచం లేకను
మనుజాధిప పాండు సుతులు మరిమరి యేడ్వన్

వ. మాదవుండు ద్రౌపదిని పట్టుకొని తానును కనుల నీరు గార్చుకొనుచు పాండునందనుల దెస గనుచు అనునయించి ఊరట పలుకు నా శ్రీకృష్ణుం జూచుచు బావా!

క. ఇంతగ గెలిచిన సంబర
మింతలొ మటు మాయ మగుట యేమనవచ్చున్
వంతం గూలం అగు నే
నెంతటి పాపాత్మకుండ నెవ్వరి నందున్

వ. అనుచు అనుజుల నందర బొదువుకు ఆదట నేడ్చుచు వారలతోడం వెక్కుచు పొక్కుచు కూర్పు దొరంగుచు మరిమరి యేడ్చు నా ద్రుపదరాజ తనయం బట్టజాలని వారలైనవారెల్లరును–

క. ఎందుల కీ రాజ్యము మన
కెందుకు దినువారు లేని యెలముల కొరకై
వందురి పోవుట కాకిక
ఎందుల కీ ప్రజల గూర్చు్క ఎవ్వరి కొరకొ

వ. అనుచు అనేక తెరగుల వాపోవు వార లగుటయు ద్రౌపదిని ఊరడింప జాలని వార లగుటయును, వసుదేవ నందనుడు శాంతస్వర వచనముల వారల నూరడింప జేయుటకు

ద్రౌపది కడకుం వెడలి శాంత వచనమ్ముల ఊరడించ నగుటయు, పట్టరాని కోప తాపమ్మున భీము డామె కడకేగి నిన్నీగతి కీడ్చిన వాని నేమి చేయమందు విదే నా గదా ఘాతమ్మున మడి యించెద నన, అప్పాంచాలి వానిం బట్టి దెమ్మనిన, భీము ననునయించి–

కృష్ణార్జున ధర్మజులు అశ్వద్ధామపై దండెత్తుట

క. అనిలాత్మజు ద్రుపదాత్మజ
నసునయ పరుపం నునిచియు అరిగిరి వెంటన్
అనుమానము లేకేమియు
జని రశ్వద్ధామ దేవ జనవరు లెంతన్

వ. అట్లు వారు నకులుని సారధిగాగొని అగ్గురుపుత్రుం డేడున్నాడోయని అతనిరధ జాడలం వెంబడించి వెదకుచు త్వరితగతిని కురుక్షేత్ర సామీప్య ప్రదేశములందంద వెదకి గొనుచు అయ్యె వారల నక్కడక్కడ గురుపుత్రుని అరదమ్ము యెడయేనియు జూచితిరాయని అడుగుచు కరినగరము నకుం జనుచు ఒక్కరుండు పలుక నాతండు కృష్ణద్వైపాయన ఆశ్రమమునకుం జని మగుడ వచ్చి యెయ్యెడ కేగెనో యెరుగ మైతిమన, అప్పుడు కృష్ణుండు ధర్మజునితో నిట్లను.

క. కలదొక దివ్యాస్త్రము బ్రహ్మ
కులజుని కడ సకల సృష్టి కూకటి తోడన్
మల మల మాడియు మసియగు
వలనొప్పదు మనసు వాని వద్దది నుండన్

వ. తొలుత దానిం అజుడు కశ్యపునకు, వాడు జమదగ్నికి, వాడు భార్గవునకు, వాని నుండి వీనికి క్రమానుగతిని లభ్యమై యున్నది. ఆ బ్రహ్మ శిరోనామకాస్త్రమును మనుజ మాత్రులకై యెట్టి సందర్భములలోను ప్రయోగించరాదని వీనికి తండ్రి ద్రోణుడు మరీమరీ ముమ్మారు జెప్పి యుండె ను. కోపోద్రిక్తుండైన అనిల సుతుడు వీపై కేగిన, వాని కోపజ్వాలలం తట్టుకొనలేడను భయమ్ము వడయుట నిక్కువమ్ము. అట్టి పరిస్థితులలో యెప్పుడైనను యీతడు పాండునందనులైన మీపై ప్ర యోగించ వచ్చని ముందుగనే తనకొడుకును హెచ్చరించియున్నాడు కాని యీతండిప్పుడు భీముని

పై ప్రయోగించిన మోసము కాక తప్పదు. అందుచేతనే ఆతని ఆమె కడ నుండ నియమించి మీ తోడ వానికై వెదుక వచ్చుచున్నాని అద్దాని ప్రభావము నుగ్గడించుచున్నాను.

క. అని పల్కుచు మున్నొక దిన
ముని అమితోల్లాసపరుడు మోహావేశుం
డనె నాతో యీ గురుసుత
పని గట్టుకు పిలచె ననికి బాపడు నన్నున్

వ. అని వెండియు నాతనితో–

క. తగదిది నీవంటి ఘనుకు
నగుబాటగు నాయట్టి వార్తొ నవయువకునకున్
తగునే పాలన బుడుతవు
తగుదని నేనెట్లు చెపుదు తలగుట గుణమౌ

వ. అనిన యప్పుడు తన వద్ద నున్న ఆ బ్రహ్మ శిరోనామకాస్త్రమ్మును తీసికొమ్మని నా వద్దనున్న చతురాస్త్రములలో యేదేని గైకొందన అదియే చెలిమికి బలిమికి తగునని అట్లు సకల జయప్రద మైన చక్రమును గ్రహింప నగుచు నాతండు దానిని అనేకానేక ప్రయత్నంబులయెత్తలేక రిక్తసక్తుం డై వెంగళి మొగంబున వానిం చూచుచు యిట్లంటి.

క. పది రెండేడులు నిద్రయు
ను దిండియును నీరు లేక నోటిని కనులన్
మది నిగ్రహతం జూపుచు
తుదిగా నొందితిని దీన్ని దుస్తరతరతన్

క. అంతన నెంతయు మనమున
చింతిలు నాతని గనుచును చింతిల కుండన్
వింతగు సుమనోహరమగు
యింతియ ఘన యోధ కరుల నిచ్చినవాడన్

వ. దానిం గొని యీ చక్రము నీకు గాక ధరియింపను యేరికి జెల్లదు ననుచుం సముచిత

సంతోష యుక్తి యుక్తముగా పల్కి అల్ల మెల్లన నేగి జనుటయుం బల్కి తత్కారణముగాఆతండంత మదమెక్కి నాతోడనే యుద్ధమునకు సిద్ధంబైన వానిచే భీముడు బాధితుండుగాక యుండ గలందు లకే మీ తోడన వచ్చుచున్నానన, ధర్మజుండాతనితో ఆనందాతిరేకమ్మున అశ్రులు జిమ్మ–

తే. ఆది నుండియు మమ్ముల నాదుకొనుచు
ప్రాణ మానాభిమానాల పదిల పరచి
మాట నిలబెట్టుకొను నట్లు మమ్ము దేల్చు
అమ్మ కంటెను మిన్నయౌ ఆత్మ బంధు

వ. అనిన అప్పుడ సాత్యకి సహదేవులను శిబిరమ్ముల నుండుడని భీముం డశ్వద్ధామనికై వెద కుచు తానుం గద గొని మనకంటెను ముందు కోపానల ధృక్కుల నిగుడించుకు కరినగరీ ప్రాంత తీరములం బడి సంచరించు చున్నాడని వింటిని. కావున ఆతని కంటెను మనమా గురుపుత్రు దేడ నున్నాడో యని అటకుం జననగునదిగా ధర్మజార్జనుల వెంట నిడుకొని–

క. గరుడాభయ కేతనుడై
అరుణారుణ కాంతు లెగయ అరదము నడపన్
హరి వెంటం గురు సుతుకై
కరిపుర ఘన సీమలందు కానగ ననుచున్

క. భరమౌ పనిగా అడనెడ
దురహంకారుని కనుగొన తేర్వార్కనులన్
గిరి కోనల మరు భూముల
విరి తోటల నదుల దరుల వెదకుచు నేగిన్

వ. అట ఫల పుష్ప తరులతా విరితావుల కొమరారు నా యాశ్రమ మునిపుంగవుల నడుమ–

క. వట వృక్షపు ఛాయలలో
పటుతర శోభాయమాన పౌర్ణమి శశి లా
అట గని సాత్యవతేయుం
దిటవులు సాష్టాంగ పడిరి దివ్యుని కెలగిన్

వ. వారిచే సమాదరణ వడసిన వారై తమ రాక నెరింగించి సెలవు గొన్నవారై అయ్యె

తావుల జనుచుం–

క. సరిగం జూచిరి ఒక్కెడ
దురితావహ భీత నేత్రు ద్రోణ తనూజున్
తరు ఛాయను ముని వృత్తిన
కరములు చాటేస్కు నున్న ఘనచాపధరున్

వ. కనుల జూచి యొకింత ఆలోచించి శ్రీకృష్ణుడు ఆతనితో ఆ భీముడు నిన్నుం జూచెనేని –

క. పటుతర ముష్ఠుల గూల్చడె
యిట యీ ముని ఆశ్రమాల యెట దాగున్నన్
ఎటు బోదువు రా రమ్మని
నిటలాక్షుం డడ్డె నేని నిన్నుం నన్నున్

వ. అని గురుపుత్రుం జూచుచు పాండవ మధ్యముండు పట్టరాని ఆగ్రహమున భగ్గున మండి పడుచు అస్త్రధారియై–

క. రా రమ్మిటు రణభూమికి
ధీరుండవు అగుదు వేని దివ్యాస్త్ర ధరా
చేరంబో నున్నాడవు
పోరిం నీ వారి జూడ పోదువు వేగన్

వ. అని పౌరుషం బెగయ పలుక నప్పటికి ఆ వెనుక వచ్చుచున్న ధర్మజుని గదాయుధ భీమోద్ధత భీకరాకారుండైన కుంతీమధ్యముం జూచుచు సవ్యధాభీత హృదయుం డగుచు ఆ గురుసుతుడశ్వద్ధామ ప్రాణభీతిం ప్రాణములను దక్కించు కొనుట కూహించినవాడై యింక లాభము లేదని తన తండ్రి యిచ్చిన దివ్య బ్రహ్మ శీరోనామకాస్త్రమునుమంత్రించి అపాండవం బయ్యెడు నని ప్రయోగించిన అయ్యది త్రిలోకన విధ్వంసక భయానకం బగుచు దేదీప్యమాన తేజోవంతమ్మున నెగడుచు ఆ పాండవుల ముఖం బగుచు రా, అంబుజాక్షుండు తొట్రుపడుచు దానిం జూపుచు–

క. ఇదె ఆ బ్రహ్మాస్త్ర మెరుగు
గదియింపవె నీదు శరము గ్రమ్మర రెంటిన్

మది దెలియడు సంహారము
విదితా ముల్లోక హితుడ వేగిర పడుమా

వ. అని ప్రబోధింపగా నప్పుడు ఇంద్ర తనయుడు తన గురు సుతునకు కీడు తగలకుండున దిగా ప్రార్థించి మనమునమంత్రించియు తన వద్దనున్న బ్రహ్మాస్త్రమును వదలుచు–

క. నన్నును నా సోదరులను
యెన్నడు దరి దాకకుండ నేర్పడునదిగా
వెన్నుని యానని పల్కుచు
పన్నెను ఉప సంహరణము పార్ధుండాలోన్

పార్ధ అశ్వద్ధామ ప్రయుక్త బ్రహ్మాస్త్రములు ఒండొంటిం దాకుట

వ. ఆ రెండు బ్రహ్మాస్త్రములు స్వర్గ మత్స్య పాతాళ భూమ్యాకాశముల నిండి మండింప నగుట ముల్లోక ప్రాణికోటియు యుగాంత భావంబున మనంబుల తల్లడిల్ల మహాద్రష్ఠలైన నారద వ్యాస మునీంద్రు లిర్వురును పాహి ముకుందా పాహి జనార్ధన పాహి పరాత్పరయంచు పరుగు పరుగున యేతెంచి సత్కారములు వడసి వారలం జూచుచు అశ్వద్ధామ నాలోకించి మహాత్మా! భార్గవ సంజాత సుబ్రహ్మకుల సంజాతుండవై ప్రాణ భయమ్మున నైనను నీవిట్లు త్రిలోక కంటకమగు పనిని జేయుట తగదు. ఉపసంహరించుమన, తెలివొంది అశక్తుం డగుట గ్రహించి వారలకు నమస్కరింప, అప్పుడు వ్యాస మునీంద్రులు ఆతని ననునయించుచు "అపాండవమగు గాక" యను పదమును ప్రతిహతము గావింపుమన, అట్లనేఅయ్యది యీ పాండుపుత్రుల దెస గనక తత్ రాగాంకురముల బలిగొనుగాక యనుచు పల్కి అందలి తప్పును గ్రంచుకొని పశ్చాత్తప్తుం డగుచు బ్రాహ్మణ వాక్యము అమోఘము. మరల మరల ప్రతిహత మసాధ్య మగుట మీరెరుంగనిది కాదనుట విని పార్ధ పాండవులు ఆగ్రహొదగ్రులగుటం గని మునీంద్రుండు అశ్వద్ధామతో వారి యెడ నీ జేసిన ఘోరాతి ఘోర తప్పిదమునకు ప్రతిగా నీ తల దీయుట యొండె. సహాధ్యాయివి. గురుపుత్రుడవు. బ్రహ్మకుల సంజాతుండవు అయి ఉండుటచే "బ్రాహ్మణో నహంతవ్య" అను వేద ప్రమాణమ్ముగా పుత్రఘాతి వయ్యున్నను నిన్ను జంపుట కీయకొనక యీ భూవలయమున నున్న సమస్త రత్నాభరముల కంటెను విలువైనదియును ఆకలి దప్పులు అలసట ముదుసలి తనము లేకుండా జేయునది

యును ఐన నీ శిరోరత్నమును గొనుట యుండె. తప్పదని శ్రీ కృష్ణ భగవానుని దెసయై సర్వాభీష్ఠ ఫలప్రదా! సర్వ జగద్రక్షకా! పామడవ రాగరంజితుల గర్భస్థముల రక్షించు భారము నీదియసుమ్మ న వాసుదేవుండు వ్యాస భగవానునికి సవినయముగా మహాత్మా! మీ వాక్యమోఘమును అనుల్లం ఘనీయమును కావున అట్లనే చేయగలందులకు అనుగ్రహింపు డన, యిప్పట్టున తన్ను రక్షించగ లవా డొక్క వ్యాస భగవానుం డొక్కండేయని తలంచుచు వాని పాదముల కడ ప్రణమిల్లి, యిదె నా శిరోరత్నమును గొని అనుగ్రహించి ఆశీర్వదింప ప్రార్థించువాడ నన్న అశ్వద్ధామం జూచుచు మున్నెన్నడు నీకెట్టి ద్రోహమును దలపెట్టని వారిని నీపై కత్తి దూయని వారిని నిద్రలోనున్నవారిని నీకంటెను చిన్నవారిని చంపిన మహా పాపివి. కావున పాప ఫలానుభవముగా దురవస్థల పాలగు చు మూడు వేల సంవత్సరములు చిరంజీవిగా మనగలవాడవని అనుగ్రహింప వెడల నడచువార లై పాండు నందనులు ముప్పురును బావ శ్రీకృష్ణునితో శిరోరత్నమును గొనుచు తాతవ్యాసమునీం ద్రుల వద్ద సెలవు గొన్నవారై ద్రుపదాత్మజ కడకు బయలుదేరువారై నమస్కరింప, వారలం ఆశీర్వ దింపుచు నారదమునియు తానును ఆకశవీధుల అంతర్హితులైన–

శ్రీకృష్ణుడు ఉత్తర గర్భస్థ శిశువును గాపాడ నిశ్చయించుట

వ. ఉపప్లావ్య పురమున విరాట్ పుత్రి ఉత్తర కడకు ఒక బ్రాహ్మణుడు వచ్చి ఆమెను దీవించి నీ నా పుణ్యమ్మున నీ గర్భస్థ శిశువు ప్రాణములు పరిరక్షితములై పుట్టునట్టి కారణముగా పరీక్షిత్ నామధేయుడుగా పెరిగి వంశవర్ధనుడై కృపుని వద్ద ధనుర్వేదాది రాజవిద్యలతో పాటు సకల వేద వేదాంగ ధర్మ పారంగతుడై రాజ్యము పాలించగలవాడు. ఆతని కొడుకు జనమేజయుండు తండ్రి తాతలను మించిన సత్కీర్తిమంతుడు కాగలడు. పేరు ప్రతిష్ఠలు గలవాడగునని పల్కి వెడలుటయు.

వ. ఇటకు అశ్వద్ధామ శిరోరత్నముతో పాటు వచ్చిన వారలు ఆమె కడ ఆశీనులై అక్కడి విష యము లన్నిటిని సవిస్థరముగా దెల్ప, ఆ శిరోరత్నముం జూచుచు యిది యెంతటిదైనను నా కడు పుమంటను చల్లార్చనగునా యంచు వాపోవుటయును.

భీముడు ద్రౌపది నూరార్చుట

క. ఇంతియ నూరడిలు మనుచు
ఎంతయు నోరార్ప రైరి యే వొక్కండున్

స్వాంతత సౌభాగ్యవతిగ
ఇంతట సంతోష పడగ యదలో ననుచున్

క. అంతబాయిరి సుతులని
యెంతయు యేడ్చినను లాభ మెట్టిద చెపుమా
శాంతత గూర్చుచు పతుల కొ
కింతియు సంతసము గూర్ప యింతియ యనుచున్

క. కౌరవ ధూర్తుల నెల్లర
సారథ యోద్ధతుల నెల్ల చంపితి మనిలో
క్షాత్రత వెన్నెల సోనగ
మారణ హెూమమ్ము నెఱపి మహిమోద్ధతిమై

క. కృష్ణుని కృపతో నింతగ
జిష్ణుని ఘన ధీర శక్తి చిరముగ నిట్లా
తీక్ష్ణత విజృంభించియు
పార్ష్ణతు మహిమాభియుక్తి బతికితి మనుచున్

వ. దుశ్శాసను ఉరము జీల్చియు వానన్న యూరులు దెగిచిం శల్యు కర్ణుల నొంచిం దుర్మదు నా సైంధవు బరిమార్చియు పదునొకండక్షౌణీల దెగిచి కురుకుల రాజ్యాధిపట్ట మధిరోహించనగు తరుణమ్మున నీవిట్లు విలపించుట క్షాత్ర వీర వనితా ప్రతాపయుక్తికి తగ దూరట వహింపు మను చు, ఆనాడా సుభద్ర యెంత శాంతత వహించి భర్తకు యిసుమంతయేని వ్యధరేకెత్తకుండ మసలి నదో నీవునీ అట్లనే సంతోషమందిన ముఖారవిందవు గావలెననుచు భీముం డామెతో తాముగా హిడింబా తనయుండు గూలినప్పుడు అందరు యెంత చింతించితి మో నీ వెరుంగనిదానవుకావు. క్షత్రియోచితులై యిప్పుడు నీ అనుజులతో పాటు తనూజులును తనువులు వీడిన వారలు. మిగిలి యున్న మమ్ములం గనుమని గురు తనయుని ఆగ్రహ మానమ్మునకు ఎఱ గాకుండ బావ కృష్ణుని అనుగ్రహమున ధర్మతనయుండు నిర్మల కీర్తిభాజనుండై యుల్లసిల్ల, ఇట్లున్నవార మూరడిల్లుమన–

క. అంతన ఆమెయు చింతన
నెంతయు దెలివొందునదిగ నెవ్వగ మానిన్

చింతిల వలవదు నాకుం
ఇంతియ సుఖమంచు దలతు నెవ్వరి నందున్

వ. అని యా అశ్వద్ధామ శిరోరత్న చూడామణిం చేయి నిడుకొని నేడ్చుచు భీమసేనుని దరికిం జేరి ధర్మజు వాసవు నందను ఆశ్విను లందరును జూడ –

క. నాకిది దాల్చను కాదని
తా కూర్చెను అర్హమంచు ధర్మజు తలనున్
నాకుం మోదంబు మదిని
మీకును ఆమోద మనుచు మెచ్చగ నెల్లర్

వ. ఆ మణి గొని తెచ్చుటకు కార్యకారణ గతులెల్లను వినిపించుచుండ సహదేవుండు, ఇంత టి ధూర్తుండా ఆ గురుసుత యనుచున్ వింతగ వినువారు లెల్ల యుత్కంఠతులయి విచారత దొరగన్.

ధర్మరాజుతో శ్రీకృష్ణుడు శివ ప్రభావము దెల్పుట

క. హరు నా బరమేశ్వరు శం
క రుమా పశుపతి మహేశు కరుణాల్మయునిన్
దురితాపహరుం వీర్యు న
సురాసురా భక్తి వరదు సుందర నేత్రున్

వ. ఇచ్చిన శక్తిం దధికుం డగుచు అతివీర బలోత్కటులా దృష్టద్యుమ్న శిఖండుల ద్రౌపదేయుల పగధీర ద్రుంచనైనవారు కాక–

క. తన శక్తితొ నైన అనిన
తనిగా నిద్రించు వేళ తలగొనుటేలా
మునుకొని భర్గుం డిచ్చిన
ఘన వాలున నరుకు టదియ ఘనతే యెంచన్

వ. అమ్మహాదేవుని శక్తి సామర్ధ్యములు దెల్పెద వినుండని కృష్ణ భగవానుడు–

సీ. పంచ భూతాత్మక పరమేష్ఠి కడకేగి
అతి మనోహర సృష్టి అవని జేయ
నెంచితి నంచును నీలకంఠా యనుచు
నిశ్చయాత్మత బలికి నిలచియుండ
ఆత్మ తపమ్మున అన్నియు యీడేరు
ననుచు బలికిన యంత నపుడు బ్రహ్మ
ఆత్మ తపము నందు ఆత్మభవు డుండ
దక్షుని సృజియించి అక్షు లలర
యెదురు జూచుచు నుండె యెంతొ కాలము గాను
వేలవేలగు యేండ్లు వెడలు నంత
తే. తనదు ప్రాభవ యుక్తిమై తరలి వేగ
సృష్టి కార్యము మది నెంచి పుష్టి గదుర
మహిత తిర్యగాత్మక భూత మానవాళి
అవని బుట్టింప దక్షతం అంత నపుడు

వ. అట్లు సృజియింప బడిన భూతకోటిని ఆదుకొని దక్షుని భక్షింపం జూచిన వెరగందుచు నా దక్షుడు–

తే. బ్రహ్మ పాలికి అరుదెంచి భయము తోడ
భూత తతు లెవ్వి తన జోల్కి బోకయుండ
ఓగి రాహార ధాన్యాల వేగ బుట్ట
రక్ష చేయుమా యన చూలి యపుడు

వ. జగత్ సృష్టికర్త ఓషధులను తృణ శాఖ మూలికా ఫలప్రద వృక్ష జాతులాది భక్ష్య సంపద లనేకమముగా జీవన ప్రదములందు ప్రభవింప జేయుటయును మరియు పెద్ద భూత తతికి చిన్న భూత తతులు ఆహార మగునట్లును ఆదేశింప, తత్ప్రకారము అయ్యె తావుల అయ్యె భూతకోటి వృద్ధి నొందుచు సృష్టి వైవిధ్యంబైన సృష్టి స్థితి లయము లందుచు పుట్టుచు పెరుగుచు మడియు చు కర్మ కారణ ఫల ప్రాప్తము అనుభవ యోగ్యముగా కష్ట సుఖాలనుభవించుచు ఆ పరమేశ్వర

స్వరూపముగా లింగమును సృజియించుకొని పూజించుకొనుచుం ఉండుటను, యిది యెంతయు తనకేలయని మాల్యవంతమున కేగి తపోనిష్ఠుండయి పెద్ద కాలమందుండి రాకయుండుటయును.

క. సురు లొక యాగము నెఱపుచు
మురహరి దిక్పాలవరుల ముదమున పిలచిన్
కరుణాళురు పరమేశ్వరు
మరచియు పాపత్ము లైరి మదిగొన రగుటన్

రుద్రుడు దేవతలు జేయు యజ్ఞమును చేయుట

వ. శంకరుడు కోపించి తనదు భూత ప్రేత భేతాళ రుద్ర గణముల రావించి సురలోకమున సురలు గావించు యజ్ఞమును దెల్పి తగురీతి బుద్ధిగరుప సరిజేసి రమ్మని పంపుటయును, వారెల్ల రును అప్పటికప్పుడు సత్వర గతులై జై శంకర భవ నాశనకర భక్తవ శంకర మహదేవ యంచు–

క. భూతాధిక రుద్ర గణము
పోతరికం దెగయ రేగి పూనిక నెంతన్
జాతరులై కోప రుచుల
భేతాళ పిశాచు లగుచు భీతిల జేసిన్

క. ధరణియ గిరగిర దిరిగెన్
తరు వర్గము నేలగూలె దరులుం గిరులున్
విరిగియు గతులవి దప్పెను
భరమై ఆకశము క్రుంగె భయపడ జనముల్

క. అతుల విభూతి మెరయ
అతి రుద్రుడు యెగసి పడుచు ఆవహ సరళిన్
ధృతి నెగడుచు రాగ సురలు
మతిమంతులు నొచు రుద్ర మహిమము గనుచున్

వ. స్వర్గము తలక్రిందులు కావ సురాసుర ఇంద్ర కుబేరాది దిక్పాలకా గణములతో పాటు యక్ష రాక్ష గరుడ గంధర్వ నాకలోక వాసు లెల్లరు పాహి త్రినేత్రా! పాహి మహేశ్వరా! పాప

హారా! శరణంబని ఆక్రోశింప శరణాగత వత్సలుండై పరమేశ్వరుండు ప్రసన్నుం డగుటయు, నంత రుద్ర గణములు శాంతింప నయ్యె. అప్పటి నుండియు అమరులు క్రతుభాగమ్ములు ఆ పరమేశ్వరు నకుం ప్రీతిపాత్రముగా పంచగల్గుటయును, శంకరుడు యజ్ఞము చేయుటను వివరించి అంతటి శివశక్తి ఆవహించుటచే గురుపుత్రుం డంత చేయగల్గె కాకని విధికృతము యెప్పు డెట్లుండునో మన మెరుగ జాలువారము కామనుచు, లేకున్న మనమాభీష్మ గురు కర్ణ శల్య సైంధవాది మహావీరులం దెగటార్చ నీకు దక్క అన్యుల కగునేయని దుర్యోధన దుశ్శాసనానుజుల నూర్గుర బరిమార్చుటకా అనిలాత్మజుండు కాక కన్యుల కగునే యంచు ధర్మజ మాద్రీ పుత్రుల ధర్మమార్గా పరత్వమును ఉగ్గడించి గోవిందుడు పల్కెనని జనమేజయునకు ఆతని తాతల ధార్మిక ధర్మ పరాయణ పరాక్రమములు వైశంపాయనమునిచెప్పుటయు. అను నిది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవిజనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబాతనయు విరచిత

–: శ్రీమదాంధ్ర మహాభారత సౌప్తిక పర్వ ద్వితీయాశ్వాసము :–

శ్రీమదాంధ్ర మహాభారతము

స్త్రీ పర్వము - ప్రథమాశ్వాసము

శ్రీ లక్ష్మీ ధవ మాధవ
కాలోచిత పెండ్లి వేళ గారవ మొప్పన్
యేలా సరిజేయ నవుదు
చేలాంచల ఉత్తరీయ చెలగుల ముడులన్

క. దేవా! వైశంపాయన
నీ వాత్సల్యమున గాదె నెంతయు నింతన్
మా వారల విన గల్గుట
ధీ విభవుల పూర్వ చరిత దీప్తిత మౌగాన్

వ. అని మహదానంద విషాద భారత యితివృత్త వీర గాధ తుదముట్ట దెలియ నెంచిన వాడగుచు కౌరవకుల జనకుండు తన తనయులు సర్వ సైన్య సమేతముగా పాండునందనులచే నిహతు లగుట విని యెబ్బంగి వర్తించె. అశ్వద్ధామ కృప కృతవర్మలు ముగ్వు రుం ఆ రాత్రి తమ జేసిన పనిని దుర్యోధనునకు చెవులపండువుగా వినిపించి యేమయిరి.అశ్వద్ధామ పాండవులచే శిరోరత్నముం వీడి పశ్చాత్తప్తుడై తపంబున కేగుట వింటి. అట్లు జయమ్ము నొందిన పాండవులు శ్రీకృష్ణ పరమాత్మ కృపాపాత్రులుగా యెయ్యె తెరంగుల శాంతచిత్తులై మనగల్గిరి. సవిస్తరముగా దెల్పమని ప్రార్థింప, నమ్మునివరుం డిట్టులను.

క. కురుకుల మడుగంటె ననుచు
మరిమరి పొక్కుచును మదిని మాన్పడి యెంతన్
తరుగని పుత్రాపేక్షత
ఉరుతర గతి నేడ్వ ధృతిని ఉడుగుము అనుచున్

వ. సంజయు డెంతయు సముదయ వాక్యముల-

క. నీకుం దగునే కురు వృ
ద్ధా కడు దురపిల్ల నిట్లు తారును సతియున్
మాకుం లేదా శోకము
యేకోదర జనితు లట్లు యేర్పడి మిగులన్

వ. ఇంకెవ్వరి కోసము విలపించుట. తుదకీ గతి యేడ్చిన అగునే?

క. సేనలు సుతులును భీష్ముడు
యేనొక్కడు మిగిలి లేడు యేర్పడి పలుకన్
యేనాడ్పాపంబో యని
మానసముల దలప వలయు మంచిని కనుచున్

క. ఐనది యేదో ఐనది
అని జచ్చిన వారి కెల్ల అగ్నోదకముల్
పనిగట్టుకు చేయ నగును
జనుమా బొలి కలని కేగి జల తర్పణ మిడన్

వ. అనినంతన ఆ మాట వినుచు భూ వల్లభుండు ధృతి లేక పెనుగాలిం దూలిన మహా వట ము వలె నేలం గూలుటయును. తెరల్ప కొంతకొంత తెలివొంది భోరు భోరున యేడ్చుచు–

క. తలకొరివి పెట్ట నెవడో
కుల జాతుల చేతి నీళ్ళు కూడుం దినుచున్
తలపం యద బ్రద్ధ లగును
వలదిక యీ గ్రుడ్డి చావు వచ్చిన మెత్తున్

వ. హా! దుర్యోధనా! హా! దుశ్శాసనా! అని శత సుతుల దలచి ఆక్రందించుచు నెంతో ఆ భీష్మాది గురుతర శకుని సైంధవుల దలంచిన్–

క. అవనీ వల్లభు లెల్లరు
జవ సత్వులు అంద రొకట చనినం అనికిన్
లవలేశము జంకు గొనక
సవసవగా చిత్తు జేయ చాలిన వారో

క. ఒక్కొక్కరు మీరెల్లరు
దిక్కున కొక్కరుగ దూలి దురపిల్లుటయా
తెక్కలి జనులై చచ్చుట
నిక్కము మది నెంచలేను నిజమని యెంచన్

క. ఈ కీడు దలపనైతిని
యేకోదరు లట్ల జూచి యెలమిని పెంచన్
చేకూరెను యిట్టి తెరగు
సాకుగ సగ భాగ మంచు చావగ బిడ్డల్

క. నా లోభమె కూర్చె నిటుల
ఆలోచన లేక బుద్ధి అధిపులు పలుకన్
కాలోచిత సరి మాటల
పాలింపక మోసపోతి పాప న్కుందన్

వ. నా యొక్క బుద్ధి జాడ్యమ్మున కాదే యింతటి బంధు మిత్ర భట పుత్ర పౌత్రాది పదునొకం డక్షౌణీ సర్వ సైన్య సకలమ్ములు నేలం గూలిరి. నాకింక పరమాత్మ సాన్నిధ్యమే శరణ్యము. అది ఆచరింప జేయుట ధర్మ పరాయణ చిత్తులైన పాండు రాజ తనయులు జూతురు గాక యనిన ఆతని తప్తశాంతుని జేయ సంజయుం డిట్లను.

క. వగతురె చావుకు నృపతతి
అగణితులై పోరి వీర అనినం జావన్
సగ జచ్చిన యీ వయసున
వగవం బని యేమి లేదు వసుధాధిపుకున్

క. ఎందరు యెట్టులు పల్కిన
వందురుజు దూరి వార్ని వసుధాధిప ఆ
వొందక యుద్ధపు గతికై
ముందుకు దూకుటయె యిట్టి మోసం బయ్యెన్

వ. అని అనేక విధముల పల్కిన సంజయు పల్కులకు చెవి యొగ్గి కొంత ధైర్య మవలంబించి యింకను నేలం బడి వాపోవు వానిం జూచుచు విదురుం డప్పుడు–

ధృతరాష్ట్రునకు దుఃఖోపశమనముగా పలుకుట

క. పుట్టుట పెరుగుట గిట్టుట
యెట్టును జీవకోటి కేర్పడి యుండున్

మట్టిని గలసియు మరలం
బుట్టుచును జచ్చుటయ కాదె బుద్ధిని కనుమా

క. ఆయువు దీరిన తోడన
నా యను వా రెవరు గూడ నరుగరె తొలగిన్
హేయము యీ పీనుగనుచు
ఛీ యని దగులంగ బెట్టి చేరరె గూట్కిన్

క. తప్పదు చావని యెరిగియు
దెప్పరులై కావరాన దెగువం జనుచున్
ముప్పును నెత్తికి యెత్తుకు
కుప్పై కూలుదురు పాప కూపము నందున్

వ. కావున చచ్చిన వారికినై వగవ దగదు. మనమునూ చావక తప్పదు. అన్నియు దెలిసిన మహారాజువు. నీవే యిట్లైన యిక స్త్రీల గతి యేమి.

వ. ఆశా పాశమె మూలము జగతికి ప్రగతికి గూడన్.
ఆశలు అడుగంటనైన అన్నియు జయమౌ
అత్యాసయె కారణమగు నాశన గతికిన్
ఈ సత్యము దెలియుటె జ్ఞానము ఇంద్రియ లోలా

వ. ఆశ వలన కోరిక, కోరిక వలన కోపము, కోపము వలన తాపము,తాపమువలన అస్థిరత, అస్థిరత వలన అనర్థములు పుట్టి చేటు ప్రాప్తింప జేయును. కావున బుద్ధి దనరిన వాడు యెట్టి ఆశలకును లోను కారాదు. అట్లు గాక ఆశకు అందునం దురాశకు లోనగుటవలన జగతికే చేటు కల్గి సర్వ నాశనమునకు హేతువగును.

వ. సంయోగ వియోగమ్ములు లోక పరిపాటికములు. సృష్టి కార్య ధర్మములు. బుద్ధిదనరిన పం డితులు దేనికిని వగవరు. కష్ట సుఖములు కాలానుసరణి ప్రాప్తించును. అన్నింటిని సమతుల్యము గా భావించువాడే జ్ఞాని. పాత వస్త్రమును విడనాడి కొత్త వస్త్రమును ధరియించు నటుల ప్రాణికో ట్లు జీర్ణ కాయముల విడిచి మరియొక దేహాంతర గతులగుట సృష్టి మహిమ.

విదురుడు ధృతరాష్ట్రునకు సంసారవగాహనము తెరం గెరింగించుట

క. వినుమీ స్త్రీ పురుషేంద్రియ
మనుసంధానత్వ మాది ఆయా దశలన్
తనువున పిండము అవయవ
తను రూపము దాల్చి జీవి ధరణిన బడియున్

వ. ఆవల క్రమగతి బాల్య యౌవన ప్రౌఢ వార్ధక్య ముదిమల నొంది కర్మానురూప బేధ సం యోగముల నొంది తుదకీ దేహమునకు నాశము సంప్రాప్త మగును. ఈ జీవులు తాము జేయు కర్మల కనుగుణ రూపములుగా యేతత్ కర్మానుభవ ప్రాభవ బుద్ధిన్. ఒకదానినుండి మరి యొకటి మరల మరల ఉద్భవించి లయ మగుట అనునది ఆ పరాత్పరుని దైవలీల. నాది యను మమకా రము నుండి విడివడు జీవి సర్వేస్వర సాన్నిధ్యమున కర్హుడు. కావున నశ్వరమైన యీ దేహము నందు గాని దేహజనిత జీవుల యందు గాని మమకార అనురాగములు వీడుట ప్రాజ్ఞ లక్షణము. అన్నియు దెలిసిన వాడవు. నీకు నేజెప్పునది లేదు.యాదృశ్చికముగా యీ శరీర మున్నంత వరకు విధివిహిత వేద విహిత దేహలత ధర్మవృత్తులు సంతోషముగా జేయుటయే మన విధి. లెమ్మన, లే చియు మరల మనమ్మున పుత్ర వ్యామోహమునం బడి యేడ్చుచూ పాండు నందనులు –

క. ఈ గతి కీడ్చిన వారని
భాగస్థుల మంచు మదిని బల్కుచు అత్యా
శా గర్వ శౌర్య వీరులు
తా గూర్చుకు యుద్ధ గతుల దాయాద్బుద్ధిన్

వ. అనుచు ప్రలాపించి నేలంబడి యేడ్చుచు దొర్లుచుండ–

కృష్ణద్వైపాయనుడు ధృతరాష్ట్రునకు దుఃఖోపశమనము గావించుట

క. వచ్చిన వ్యాసుం జూచుచు
అచ్చట నున్నట్టి జనులు అంజలి యిడుతన్
వచ్చితివా యంచు నృపుడు
దుశ్చరితుడ పాపి నంచు దుఃఖితు డగుటన్

వ. విదుర సంజయాదులు వారి పాదముల కడ మోకరిల్ల, అంజలి ఘటించుచు కురువృద్ధుం డును వానిం జూచుచు నా సాత్యయవతేయుండు యిట్లను.

క. ఆగదు దుఃఖమ్మనుచును
కాగల కార్యమ్ము లెల్ల కడదీర్ప వలెన్
సాగుము శాంతుడ వౌచును
రాగ ద్వేషములు మాని రారాణులతోన్

వ. శరీరములు అశాశ్వతములు. పాంచభౌతికముగా పుట్టిన దెల్లను లయము గాక తప్పదు. శత్రువులు గాని మిత్రులు గాని వేరే ఉండరు. అట్లు ఉండినను అప్పటప్పటనే తారసిలుచునుందు రు. కాని శాశ్వతముగా మనలోనే ఉంటూ మనల వెన్నంటి వచ్చు శత్రు లైనను మిత్రు లైనను ఆ ర్గురే ఆర్గురు మాత్రమే. వారెవ్వ రనిన వినుము. కామ క్రోధ లోభమోహ మద మాత్సర్యములు అ ను యీ ఆరును ఆగర్భ శత్రువులు. సత్యము శాంతము ధర్మము దయ క్షమ జ్ఞానము యీ ఆరు ను మిత్రులు. కావున బుద్ధిమంతుడు తనలో నుండుశత్రువుల నుండి కాపాడుకొని సుఖతనుండు టకు మిత్రములైన మంచి విషయముల నలవరించుకొని సంతుష్ఠి నొందనగును. అట్లు కాక నీ తనయులు దేహబల వీర్యవంతులు అగుచుం మంచి వంశమున బుట్టి విద్యావంతులై గూడ కాల గతిని దుర్వృత్తులం గొన్న వారగుచు–

క. అరిష డ్వర్గము తోడన
దుర్బుద్ధుల తోడ గూడి దుఃఖితు లగుచున్
వర వీరుల చేత అనిన
సరి వీరత బోరి బోరి సమసిరి కాదే

క. నీ వెరుగని వైరమ్మా
ధీ విభవుడ అంధు నంచు తిరముగ గను నీ
భావం బది కాదను మది
యేవేవో దలచి యేడ్వ నెందుల కిటులన్

వ. దాని కావంతయు చింతింప వలవదనుచు యెంద రెంత చెప్పినను–

క. దిట్టలు మేమే ననుచును
కట్టు బడక నీతి మాల్కు కావర బుద్ధిన్
పట్టిన పట్టుగ అనియం
చిట్టుల జచ్చితిరి గాదె యేమన వచ్చున్

వ. అదియునుం గాక వినుము నోకొక వృత్తాంతముం జెప్పెద ననుచుం–

క. మున్నుగ నా బ్రహ్మ సభకు
చన్నట్టిన వాడ నేను సంయమి వరుతోన్
కన్నుల జూచుచు మ్రొక్కితి
సన్నుతుడా బ్రహ్మ మయుడు సత్కృప గనగాన్

వ. అప్పుడు భూదేవి ఆ బ్రహ్మ సభాసదులైన దిక్పాలకాది దివ్యులం జూచుచు పరాత్పరా! సృష్టి కర్తా! పాప పంకిలమైన యీ లోకమును మోయలేకున్నానన, అందెవ్వరును మాటాడ నేరకయుం డుటం జూచి ఆ పద్మభవు పాదములందు వ్రాలి యెట్లైనను యీ పాప భారము తొలగు నట్లు అ నుగ్రహింపుమన, ఆతడును నిమీలిత నేత్రుడై పలుకకున్న, పద్మనాభునితో మొరపెట్టుకోగా ఆతం డిట్లనెనని ధృతరాష్ట్రునితో కృష్ణ ద్వైపాయనుం డిట్లనె.

తే. పుట్టు కౌరవ ధృతరాష్ట్ర పుత్రు డవని
దుష్ట దుర్యోధనుండను దురిత యశుడు
దుశ్శసేనుండు నా నూర్వు దోష లనుజు
లుడుపనౌ గాదె నీ భార ముర్వి దెగువ

వ. అని పల్కుటయును. అంత అందరి తోడను నేనును సంతసిస్థి ననుటయు–

తే. సంతసించిన భూదేవి యింత దనుక
మోయుచుండెను భారమ్ము మోయలేక
శాంతి వహించి యుండె తా సమత బుద్ధి
విధి విలాసమ్ముగా నెంచి విమల చరిత

వ. కావున శాంతుడవై ధర్మ సంగతుడవై యుండుమని అంతర్ధానుం డగుట మన స్శాంతి

వడసిన వాడై ధృతి దనరి సంజయునితో మనమిపుడు పొలి కలనికి పోవలసి యున్నదని విదురు ని బిలిచి నీవూ గాంధారీ కుంతీ సహితముగా కౌరవ స్త్రీ జనముల నందరిని అటకు గొనిరా బం పుటయును–

ధృతరాష్ట్రుడు పొలి కలనికి నేగుట

ఉ. ఆరని శోకతప్త హృదయార్ద్ర నెంతయు పొక్కి పొర్లనై
నీరులు ధారగా జనము నెక్కొని యెక్కుడు శోకసంద్రమై
భారత నేతలా కురుల భార్యలు నూర్వురు యింత లెంతయుం
తీరెను మా ఋణం బనుచు తీరని దుఃఖత నీట మున్గుచున్

తే. నెత్తి నోరును లబలబ మొత్తు కొనుచు
అతివ లెల్లరు కౌరవ ఆప్త జనము
కుంతి తోడుత గాంధారి కోడలాండ్రు
కనుల నేడ్చుచు రా పొలి కలని కకట

తే. తొలగ దీసుకు నా చేతి తొడవు లెల్ల
బోడులై యుండ శృంగార పొడిమి దక్కి
వెలవలం బోయిరా రాణి వెలదు లంత
యింతె నంచును దలపనా యింతి నోము–

తే. లనుచు గుందిరి అంగనల్ హస్తి నగరు
ప్రేత తాండవ మొందెనా భీతి యొడమె
రాజు దెగిపడ్డ రాజ్యమ్ము రహి దొలంగి
వృద్ధరాజును హృదయమ్ము బ్రద్దలవగ

వ. తానును శీతల జలంబుల స్నానమాడి. మంత్రవతు దశదిన దానాదిక పిండప్రదా నోదక తర్పణములతో పాటు దశవిధ దానములు తద్దయు దీర్చిన్. నిశ్చేతనుడై పరిజనముల నంటి పెట్టు కు కరిపుర నాధుడు తామరలి పురికి జనగ, మంత్రుల తోడం అరదము దిగి చనుదెంచిన రధికు లు కృతవర్మ కృపులరుదెంచి రటకు అశ్రుల తోడన్.

కృపాచార్యుడు గాంధారి నూరార్చుట

క. అతివా వగవకు మంచును
ధృతిమంతులు నీదు సుతులు దుర్దమ శక్తిన్
పతి మాటకు యెదురాడక
మతిమంతత పోరు సలిపి మరణించి రనిన్

క. వింత గదా ధీర రిపుల
నెంతెంతని దునిమి నాజి నిల్చియు నెంతన్
పంతం బాడుచు పాండవు
లంతటి ఘన యోధు తోడ ఆఖరి దనుకన్

క. బోరిరి వీరోద్ధతిమై
ధీ రమణులు వీరసర్గ తీరము చేరన్
మారణ హెూమాగ్ని సెగల
మారుతి చెలరేగి అరుల మర్దించి రనన్

ఉ. మారుతి నందనుం డటు లమానుష ధర్మ మతిక్రమించి తా
వీరత దక్కి తనయు వీర సుయోధను ఊరు ద్రుంచుటన్
తీరని నేర మంచు మది ఘీంకృతి పాండుల మట్టుపెట్టనై
ఆరని వేగతం జనియు ఆత్రత ద్రుంచెను ద్రౌపదేయులన్

వ. మరియు గురుని భీష్ముని జావుకు కారకులైన ఆ దృష్టద్యుమ్నుని శిఖండులతల లు నేలను రాల్చె నా రాత్రినం గుట్టుచప్పుడు కాకుండగ అల్లన నేగి ఊరు దెగిపడి విలపించు చున్నవాని కమ్మతోప మానముగ పాండవుల నందరిం నీశాత్రవుల నిశ్శేషము గావించి నార మనుచు నీ సుతుడు నిన్న తుది శ్వాస సుఖాంతపు మాటకాగ–

క. పలికియు రా వస్తి మిటుల
విలపింపకుమా సుతులకు వీరాధ్వరుం
డల వీరస్వర్గమునం
వెలయం తేజో విరాజ విభవుం డగుటన్

వ. అని పల్కి పాండవులు మాకై వెదుకం రా గలవారని జనుటయు నంత దృత రాష్ట్రుడు–

ధర్మరాజు తమ్ముల తోడన ధృతరాష్ట్రు నొద్దకు బోవుట

చ. తనయులు తమ్ములుం గురుడు తక్కిన బంధురు సర్వ సేనలున్
తనువులు వీడి రందరని తానది దల్చుకు బాధ నొందుచున్
కనులను జూడగా నవక కర్కశమై విన అంతకంతకున్
మనమున వేదనం బొగిలి మమ్ముల నెంచగ దిట్టుకో నగున్

వ. అని దలంచుచు ధర్మరాజు తమ్ము లందరి తోడను పెదతండ్రి పొలి కలనికి వచ్చి యున్నా డని విని తామును ఆతనికినై బాధపడుచు ఆతనికి కడకుం జనునంతకు ఆతనిం జుట్టియున్న కరి పుర కాంతా జనములు ధర్మనందనుం జూచుచు–

ఉ. ఏమిది ధర్మ నందనుడ యింతటి నీచుడ నీదు తమ్ముడా
భీముడు నీతి దప్పియు నభీతి సుయోధను లూరు నేయుటా
యేమని దల్తురో జనులు యెంచగ వల్వద ధర్మ మార్గువై
నీమము దప్పు టెంతయును నిందగు నీకును బంధుకోటికిన్

ఉ. మంచిని యెంచరో దలప మాన్యులు మీరలు పాండునందనుల్
వంచన జేసిరా అనిన వహ్వారొ ద్రుంచను ద్రోణ గుర్వులన్
కంచియె చేను మేసినటు కర్కశు రౌదురె ధార్తరాష్ట్రుల కే
కొంచెము పాటియుం కృపయ కూర్చరె మీదగు పెద్ద తండ్రికిన్

చ. అన విని మోము దించుకుని ఆదట నేగిరి పారమార్థతన్
వనజ భవుండదిం వినగ వస్తిమి అంచును పెద్ద తండ్రితో
మును మము బెంచితీ వనుచు మోదము గూర్పగ శాంతచిత్తులై
మునుముగ వందనం బిడుచు ముందుకు వంగిరి పాద సన్నిధిన్

వ. తమ్ము దా మెరింగించుకొని చలిత బాధా హృదయు లగుచు అందరుం దగ్గర జేర ధర్మ నందనుం డాతనితో అనునయ వాక్యముల–

క. మాదగు తప్పిదముం గల
దిందుకు మిమ్మనగ నేల తిరమది లేకన్
యెందుకు కొరగాక యిటుల
అందరు నేడ్వంగ వచ్చె నునుటం వినుచున్

వ. శోకార్త చిత్తుం డగుచు ఒక్కొక్కరిం బిలిచి తడుము నెపంబున రోషకషాయితా లోచనా నేత్రుం డగుచు భీముం డేడీ యనుటయును, ముందుగా వీని చిత్తమును మనోవీధిం గమనించిన శ్రీకృష్ణుడు భీమానురూపముగా రచించి తెప్పించి యుంచిన ఉక్కు (భీముని) బొమ్మను ఆ ధృతం రాష్ట్రుని కందులా యిడుగోయని ముందుకు దోసిన దానిం ఒక్క ఉదుటన ఆత్రమ్మున బిగి కౌగిలి ని బంధించ చిటచిట లాడుచు అదితత్తునియలు అగుటయును,ఆతడుచూపిన ఆవేశ రౌద్రమ్మున కు తనువంతయు కుతకుత లాడుచు మహావేదనాభర మగుటయును.

క. మెర మెచ్చుగ భీమా యని
మరణించగ వచ్చినాడ మదమది నాచే
సరి యాయె నీదు తనువు
మరి యిక లేదంచు బలికి మరిమరి మురియన్

వ. అప్పుడు సర్వ సమోద్ధారకుండగు వాసుదేవుండు–

క. మురియకు మామా యనుచును
మురహరి తా నిట్టు లనియె మోసపు బుద్ధిన్
ఒరులని నీ అనుజ సుతుల
తిరమెరుగని తెరువరి వని తేలెం గదరా

క. పొడి యయ్యెం భీముండని
కడిది బలుండనని నీదు కరముల బిగిచిన్
పొడి నున్నా ఉక్కాకృతి
వడి నులిపితి భీము డనుచు వక్రపు బుద్ధిన్

వ. అని యిత్తెరంగున దశ సహస్ర మదమత్త సామద సమాన బలోద్ధతుండైన అయ్యంధ నృపతి ఆంతర్య బుద్ధిం అంద రెరుంగునట్లు తెల్లం బగుటయు–

క. కుమతులునై నీదు సుతులు
సమతది యెరుగంగ లేక చాలగ దలచిన్
విమలురు నీ అనుజ సుతుల
సమయింపను ఆదినుండి సమ్మద మత్తుల్

క. వైరం మూనిన వారలు
కౌరవ యూధమ్ము కండ కావరు లగుచున్
కోరియు జూదపు నెపమున
కారడవుల కలిపినావు కార్యాన్మూల్తన్

క. వారల కనుగుణు లగుచుం
దుర్మార్గుడు శకుని మామ దుశ్శాసనుడున్
కర్ణుడు దకులం నీవును
పోరది గూర్పంగనైరి పూనిక తోడన్

క. తెలియని మూర్ఖులు నీ సుత
తెలివుండిన దుఃఖ భాజ్ను టెక్కలి వీవే
కలలన్నియు నిజము ననుచు
పలవించిన పాపివైతి పదుగుర యెదుటన్

వ. ఆడుదానిని అగపాటు జేసి నిండు సభ నిలుచున్నదాని ఒంటి బట్ట లూడదీయించిన వాంల జంపినాడని భీముని జంప నెంచితివి. ఇంత కంటెను నీ వనుభవించు పాప మెయ్యది. ఆలోచించుకొనుము. నీ కొడుకు పుట్టిన నాడే సర్వకుల నాశన కరుండని దైవజ్ఞులు పల్కిన పల్కు లందవి నిజ మెరుగవైతివి. పుత్ర వ్యామోహమున కృద్ధుడవై వార లన్నదాని కెల్లను దల యూచుచు నీవును చెడ్డ జేసిన వాడవు. ఇంకను నీ బుద్ధి మారలేదు. వీని నొక్కని జంపిన నీ సుతులు లేచి వత్తురనుకొంటివా? యుద్ధమ్మున వారితో వీరును జన నాశన కరులైరి. వీరి తప్పులున్న సయిరింపుమ. బుద్ధిం దవిలి శాంతి గనుము. నీ మంచి గోరి నిన్నుం జూడవచ్చిన వీరి మంచినిగనుము. వీరెల్లెడల నీకు విధేయులు. నీవు తెలియనివాడవు కావు. వారి యందలి మంచి గనుము అని పల్క, జగతీవల్లభు నాజనార్ధనుం జూచుచు అన్నరేంద్రుండప్పుడు–

క. నీ పలికిన దిసు మంతయు
నోపక చెవి పెట్టనైతి ఓటమి నైతిన్
నోపుము నా కుత్సితముల
పాపము ఒడిగట్టు కొంటి పాండుల నంటిన్

క. శాంత మనస్కుండ నగుచు
అంతిమ కాలమ్ము నందు అంధత వీడిన్
ఇంతియ కుంతీ సుతులతొ
సంతసమునుం దదెట్టి చావైనన్

వ. అని అనేక ప్రకారంబుల ప్రశాంత మనస్కుండై జనార్ధనునితో పాటు పాండు పుత్రుల నెల్లర దగ్గరకు రావించుకొని కూర్చుండ నియమించుకొని తడుముకొని వసుదేవ నందనుం పట్టు కొని ఆలింగనము గావించుకొని మహాత్మా! జగద్రక్షకా! సర్వ సమర్ధుండ వనుచు ధర్మ రాజాదుల నేవురం పేరు పేరున పిలచి ఆలింగనము గావించు కొనుచు అయిన దానికి యెవ్వరూ బాధ ప డకూడదు. ఈ యదు వల్లభుండు చెప్పినటుల శాంత మనస్కుడనై యుండ గల్గుట నాదు భాగ్య ముగా భావించుచున్నాను. చిరంజీవులై వర్ధిల్లుదురు గాక యని ఆశీర్వదించుటయును–

క. రావించి యుయుత్సుని అట
దీవింపం జేసె పార్ధ దీధిత బుద్ధిన్
భావించను తమ తోడుత
సేవింపం జేసె జనకు సేమం బడిగిన్

వ. అంత నా ధృతరాష్ట్రుడు వారల నెల్లర గాంధారీ సదనమ్మున కేగు డనం వారెల్ల రు కృష్ణు ని తోడం గూడికొని ఆమె కడకేగి తెలుపుకొని వందన మాచరింప, అని దెగిన పుత్ర సంతాప వ్యామోహ పీడిత యగుట వారి వందనములు స్వీకరింప నొల్లని మనంబున తీక్ష్ణ దృష్టుల చుర చురం జూచుచు ధర్మ నందనుం శపింప దలంచిన దగుటయు–

సాత్యవతేయుడు గాంధారి కడకు వచ్చుట

క. అకలంకుడు సర్వ విదుడు
వికలాత్మయ సుబల పుత్రి వేదనమతియై

అకలంకుని ధర్మ సుతుని
బకసంహారుని శపించు పాతక ముడుపన్

వ. సత్యవతీ నందనుండు సర్వలోకపూజ్యుండు మనోజవవేగంబున తక్షణంబు అక్కడ ప్రత్యక్షం బగుటయు. అక్కడి వారెల రభివందనములు గైకొన్న వాడగుచు కోడలిం జేరి స్వాంతన వచనము ల నిట్లను.

క. శపియింపం వలదు నీ
అపురూపపు బిడ్డ చావు అనుచుం మదిలో
విపులంబగు నీతి పరుల
తపియించుచు నీకునైన తలపున రావన్

వ. అనిన గంధవతీ నందనునకు గాంధార రాజపుత్రి యిట్లనె.

క. పెద్దలు మీకెదురాడుదె
ముద్దుల నా సుతుల చావు మూడెను వీర్చే
హద్దులు దాటిన యోధుడు
గద్దించుచు ఊర్లు విరిచె గర్వ్యము కాదే

క. బిడ్డల నందరి జంపుట
గుడ్డికి నాకుం దలపక కౄరత గాదే
గుడ్డో కుంటో ఒక్కని
చెడ్డని మాకిడగ నైరి చెనటులు కారే

వ. అనునంతన భీముడు గడగడ వణకుచు వినమ్రుండై గాంధారికి యిట్లను.

క. తప్పో ఒప్పో సయిరిం
ఒప్పమి లేదన మదిని ఓరిమి గనుమీ
అప్పటి సభలో నాడిన
తప్పుడు చేష్టలకు దంతి తలపుమ మదిలోన్

క. ప్రాణము కంటెను మానము
కాణాచిగ మెలగ దగదె కడ కేమైనన్

పాణిన కాలిన నదుమరె
బాణాస్త్రుల తోడనైన భండన భూమిన్

క. ప్రతినల దలచియు జేస్తిని
అతి నిర్దయతం అనుజులు అనినే జూడ్కన్
మితి మీరిన వీర సతివి
మతిమాలియు జేసినట్టి మము గను కృపతోన్

వ. అనిన ఆ భీముని మాటలకు చేతలకును వీరమాతగా ఆగ్రహ ముడిగి అభినం దించకున్న ను అన్నను మించిన దమ్ములు అందరి కందరు ఒకటే అనుచును అతి శాంత వచనమ్ముల నాయ నలారా! మీతల్లి కుంతీదేవిని చూడనేగుండని ఆశీర్వదించి పంపుటయును.

పాండవులు కుంతీదేవి కడకు పోవుట

క. సంతోషమ్మగు మనమున
యెంతో ఆత్రమ్ము తోడ యేకత కనులన్
కంతలు కాయగ జూచెడు
కుంతియ కడ కేగి రండు కోరిక దీరన్

క. వడి నేగిరి తడబడుచుం
పడి కాళ్ళను మ్రొక్కి మొదల బావురు మనుచున్
తుడువకు ఆనందాశ్రువు
కడు వేడుక మిమ్ము జూడ గంటిమి యిటులన్

వ. ఆ తల్లియు బిడ్డల నందరం లేవనెత్తి అక్కున జేర్చుకొనుచు తలలను తడుముచు మూర్ధాభి షిక్తులు కమ్మని ఆశీర్వదించి–

క. ఏదీ నా కోడ లనుచు
ఆదరి రానున్న దాని అక్కున జేర్చేc
పాదాలకు మ్రొక్కను నీ
బాధలు యెటు దీర్తు దాన భరియింతు ననన్

వ. అనుచు ఆమెతో బాటు తానును బిడ్డల గతికినై పొక్కుచు పొగులుచు యేడ్చి యేడ్చి ఆ కుంతీమసాధ్వి కోడలిని కొడుకులం దీసికొని కౌరవమాత గాంధారీ సదనంబున కేగిన, ద్రౌపది పెదమామకు అత్తలకు మ్రొక్కి వెక్కి వెక్కి యేడ్చుచున్న దానిం దగ్గరకు దీసికొని గాంధారి యిద్దర మొకటై యున్నారమె తల్లీ యనుచు దానును యేడ్చుచు ఆడది భూదేవిలా అన్నియు భరియించవ గు కావున ఐనదానికి చింతించక ముందుకు పోవలయు ననుచు తానును శాంత చిత్తతయై విధి కృతమున మనరాత యిట్లున్నదని తెలియక యుంటిమి.

క. విదురుడు జూదము తగదని
యద నూహించుటను కాదె యెంతని పలుకన్
మది పట్టని వారమగుట
తుది సర్వము గోలుపోత్మి దుర్గతి గూలిన్

వ. అని ఆక్రోశించు గాంధారీ ధృతరాష్ట్రులం జూచుచు కాలగతి విధి కృతముల దప్పించుట యెవ్వరి తరమును కాదు. మనమెంత. అని ఉపశమన వాక్యములు తేటపడ పల్కుచు పాండవు లు వారి వద్ద సెలవు గైకొని యేగుటయు.

క. గాంధారీ ధృతరాష్ట్రుల
కంధా వారముల కేగి సంజయు డెంతన్
మాంధాత్రుని కథలు వినిచె
అంధుల నూరార్చ నవుచు ఆనందించన్

వ. ఆ తరువాత గాంధారీ ధృతరాష్ట్రుల వర్తన దెట్లు జెల్లె నని జనమేజయుం డనుట యు. అను నిది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవిజనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబాతనయ విరచిత
–: శ్రీమదాంధ్ర మహాభారత స్త్రీ పర్వ ప్రథమాశ్వాసము :–

శ్రీమదాంధ్ర మహాభారతము

స్త్రీ పర్వము -ద్వితీయాశ్వాసము

శ్రీ చరణాలయ సుందర
వాచమ్య మునీంద్ర సక్త వాగ్విభవేంద్రా
నీ చరణమ్ములె నమ్మితి
నే చేసిన పాప ముడుపి నేలర నన్నున్

వ. దేవా! అవధరింపు మనుచు జనమేజయు డడిగిన దానికి వైశంపాయన ముని యిట్లను. అట్లు పాంచాలి నూరడించి పాండుపుత్రుల తోడన కుంతీదేవిని కనుగొను దని పంపిన పతివ్రతా శిరోమణి సత్యవచనయగు గాంధారికి పరాశర్యాత్మజుం డిచ్చిన వరప్రసాదమున తాత్కాలిక దివ్య దృష్టి కతమున నిజవ్రత యుక్తియుక్తమ్ముగ యుద్ధకాల సర్వ విషయజ్ఞానంబున ఆలోకన గోచరం బగుటయు, అంత నామె ఆ పాలికలని కేగి తనకుమారులు,కుమారుల కుమారులు-

క. నేలను కూలిన వారల
మూలల యందునను యున్న మొత్తము గనుచున్
ఆలనగా దేవకి సుతు
పాలికి జని యేడ్వనాయె భరమౌ మదితోన్

క. విరిగిన రథముల గములం
కరి హయ ఖండనము లెన్నొ కనులం గనియున్
మరి మరి యేడ్చుచు పల్కెను
దురితమ్మిది చూడ నగుదె దుఃఖము పొంగన్

క. మొండెముల కారు రుధిరము
తుండియలై విరిగి పడియు దూలిన శిరముల్
ఖండిత అవయవ గాత్రులు
గుండియలం గ్రుచ్చుకొనిన ఘోరపు అలుగుల్

క. పీనిగు పెంటల దిరుగుచు
యేనుగు తలకాయ దినుచు యెగిరెడు గ్రద్దల్
కూనలకై నోట గరచి
తూనగల వేగబారు దుమ్ముల గొండుల్

క. ధగధగ మెరిసెడు నగలతొ
నీల్గియు బడి చావనైన నేతల తనువుల్
వెగటై మరి చూడ నవని
మగసిరి రారాజ సుతుల మృతదేహములన్

క. నక్కలు కుక్కలు చీకగ
ముక్కిన ఆ మాంసగముల మూగిన యీగల్
ముక్కును మూసుకు యేడ్చుచు
ఒక్కుమ్మడి లేని భీతి ఓసరి తొలగిన్

క. అట గను నగలును దుస్తుల
పటుతరమౌ అస్త్ర గురుతు పట్టుచు యెంతన్
కటి సూత్రము కవచాదుల
నట జూచుచు యేర్పరింప నా యని దెలిసిన్

క. కనియును యేడ్చుచు వచ్చెడు
తన కోడండ్రలను జూచి తడబడు మాటన్
మనకిదె దర్శన భాగ్యము
తనిగా చూడంగ ననుచు తలగగ నంతన్

వ. సత్యవతీ నందనుండు కృష్ణద్వైపాయనుండు కౌంతేయుల రావించి చచ్చిన బంధు జనమ్ము లకు కాలోచిత దహన సంస్కారములు గావింపజేయుండని అంతర్ధానుం డగుటయు, పరిచారిక స్త్రీ జనములు వెంట రారారాజు ననుజ రాణులు తమతమ పతులనుబుత్రుల బంధు జనముల దమ్ముల హితులం అడ నెడ ఆ యుద్ధభూమి అక్కడ నిక్కడ వెదకుచు దుస్తుల ధరియించెడు విరి గిపడిన కరవాలములం గుర్తించుకు గూలి నేల గోడుగోడున పొగిలిం కడివెడు నీళ్ళకు నేడ్చిం, కరడౌ మతులైన వారి దేర్చుకు రాగా–

గాంధారి పోలికలను కనుంగొని కృష్ణునితో చెప్పుకొని దుఃఖించుట

క. వీరల నెవ్విధి పొందుగ
దీర్తుం యెవ్వరిని నందు యేమని దలతున్

మీరును గనుడీ యంచును
వారల నెల్లరను వినుచు వగవకు డనుచున్

క. మగదిక్కది లేకుండుట
సగ జచ్చిన వార లగుట సద్వంశజులీ
మగనాలుల బతుకు భరము
తగువారల కెదురు పడక తలగగ నగుచున్

క. చూడుము నా దుర్యోధను
పోడిమి దెలియంగరాని భూతల తనువున్
పాడియ దొరకొని యేగెను
రాడిక ఆ స్వర్గసీమ రాజ్యం బేలన్

వ. అని కన్నీరు నించుచు యేడ్చిం తడిమికొని జూచుచు దాదుల మాటల వరుసనహా! దుశ్శాసన! అన్నా! శకునా యంచును కన్నీరొంచుచును సైంధవ యనుచుం, దలచుచు నా అభిమన్యుని శయ్యా శరతల్పగతుని దలచుచు మదిలో కర్ణుని శల్యుం గనుచును కడకు మిగిలితిమనుచుం–

క. పదు నెనిమిది అక్షౌణీలను
యెదురేమియు లేక నీదు యేకత బుద్ధిన్
గుది గుప్పగ గూలి రనిన
పదు నెనిమిది నాళ్ళలోన భారత రణిలోన్

క. ధర్మా ధర్మము లెరిగిన
మర్మజ్ఞుడ నీతిమంత మహిమాన్వితుడా
నర్మిలి లేకేమి జనులు
దుర్మరణము పాల బడిరి దూలియు అనిలోన్

గాంధారి దుర్యోధనుం దలచుకొనుచు విలపించుట

క. నుత గుణ కీర్తుల నెగడెడు
సుతుడా! నన్నుం గనకిటు సోలితి ధరణిన్

మతిలేని దాన నైతిని
అతిపాపత మిగిలి యుంట్మి అందరు జావన్

సీ. చలువ పందిళ్ళలో చంచలాక్షుల మధ్య
ఆనంద డోలలం అలరువాడ
రంగైన జలతారు బంగారు దుస్తులం
ధరియించి వెలుగొందు ధరణిపాల
నటి నట గాయకా నలినాక్షి పాటలం
శృంగార రస భూమి సాగువాడ
పట్టు పరుపుల మీద పవ్వళించెడు రాజ
కటికి రా నేలపై గడపుచుంట్వి

తే. చలికి వానకు యెండకుం సమతు వౌచు
వెలుగు చీకటి సంధ్యలుం తొలగ జేస్కు
ధరణి యొడిలోన తలదాల్చి తరలి తెటకొ
నిర్వికారుడు ప్రేతాత్మ నిశ్చలుండ

సీ. ఇన్నూరు రాజన్యు లింపార సేవింప
సామ్రాజ్య మేలితో సంస్థనీయ
అక్షర లక్షలా అక్షర క్రమమాల
గజ హయ యూధమ్ము కడలి యనగ
వెలలేని మాణిక్య వజ్రాల తలపాగ
శిరసున ధరియించి చెలువు మీర
రాగ భోగాల్దేలి రారాజువై యెంతొ
భాసిల్లు కురుసార్వ భౌమ వౌచు

తే. భారతావని నేలితో ప్రభలు వెలుగ
సర్వ సామ్రాజ్య పాలనా గర్వ మేది

ధరణి పాలుడ నేనంచు దలపవైతి
మట్టి గొట్టుకు యొడలెల్ల నెట్టు లుంట్వి

గాంధారి దుశ్శాసనాదుల కళేబరములను జూచి దుఃఖించుట

సీ. పుట్టిన దాదిగా పాండవేయుల తోడ
ఇంతన నెంతనా యెదిరి నిల్చి
అన్నింట నీవుండి అన్నకు దన్నుగా
సామ్రాజ్య మేలితో సాహసుండ
శకుని మామకు దోడు చాకచక్యుడు కర్ణు
డాడిన ప్రతి మాట్కు ఔన ననుచు
మంచి చెడ్డల నెంచి మర్మ మేర్చియు జూపి
కాల చక్రము దిప్పి గర్వు వౌచు

తే. ధర్మ మిధర్మ మంచును దలచ పలికి
సర్వ కార్యాలలో మంచి సమయ జూపి
పాప కర్మకు తలయూచ ననుచు బల్కి
భండన మ్మన్నకు తూల పల్కు బల్కి

తే. వన్నె కెక్కిన వాడవో వసుధ యందు
కౌరవేంద్రుని కీర్తంత ఘనముగాను
భారతావని యెల్లరుం పల్కి నగగ
వీర ధీర ప్రతాపయో వీరపుత్ర

తే. దుర్నయాత్ముడ దుర్బుద్ధి తోడ నాడు
నతివ దన్నిన పాపాన నవని కీడ్చి
పగయు దీరను భీమ నిం పారదన్నె
యేమనందువు నేనిట్టు లేడ్వ నౌగ

వ. అనుచు ననేక విధముల ననుగు బిడ్డల దలచుచుం అవనినిం బడి దొర్లుచు అరచుచు

వీడిదె కర్ణుడు దుష్ప్రహుడు దుర్ముఖుడు శూరసేన సుతుడు వీడిదె వింశతి కోమలుండు అని యేడ్చుచు ఆ యశోదా నందనునితో –

అభిమన్యునిం దలచుచు విచారించుట

ఉ. ఈతడె పో అనిం జొరుచు యెందరు అడ్డిన పోహటెంచియున్
ఆతత శక్తి యుక్తు డయి అర్జున తేజుడు నీదు అల్లుడుం
ఖాతరు జేయ కొక్కరుని కౌరవ యోధుల యెందరెందరిం
పోతరు డెంతయుం కడకు పోరున జిక్కియు జచ్చె నెంతయున్

ఉ. పాండవ వంశ వర్ధనుడు భారత వీరుడు అందగాడునుం
తండ్రుల తాతనుం మిగిలి ధన్యత నొందిన కీర్తి కాముడుం
భండన భీముడై చెలగి పార్థుని కంటెను అస్త్ర చాల్నతం
మెండగు ధీరతం నిలచి మేదిని గూలె యశోవిశాలుడై

ఉ. ముప్పది వేల సైన్య తతి మొగ్గర మధ్యకు నొక్క లిప్తలోన్
ముప్పని యెంచ కింతయును మోద మెలర్పను కన్నవారికిన్
తప్పదు కాక తప్పదని తల్లికి పల్కియు ధైర్య మెంతయుం
నిప్పున దూకి రానవక నిశ్చయ బుద్ధిన వీడె ప్రాణముల్

గాంధారి శరతల్ప గతుండైన భీష్మునిం ఉద్దేశించి విలపించుట

క. ఎంతటి మహనీయుండో
శంతను నందనుడు మామ శరతల్పమునన్
సుంతయు వాడకనె తను వొ
కింతయు చింతిలక నుండె యిష్టత కొలదిన్

వ. అని అనిన ఆ గాంధారీ దేవితో కృష్ణ పరమాత్మ డిట్లనె.

క. అష్టా వశువుల తేజుడు
నిష్టత నున్నాడు వసుధ నియతోద్ధతిమై

కష్టము యెంచని మనమున
పుష్టిని యెంచుచును కురుల పురుషార్థతకై

క. చెప్పరు చెప్పను చెనటులు
యెప్పటి కైనను సుముఖత యెలమిని పొంగిన్
ముప్పది లేకను వంశము
గొప్పగ వృద్ధిల్లు ననెడు కోరిక తోడన్

వ. యుద్ధము కాకుండా చూచి చూచి ఆత్మగతుండై అహర్నిశలు వేచి చూచి తప్పనిపరిస్థితుల లో తన వంతుగా పోరాడి పోరాడి పది దినములు దినముకు పదివేల సేనలనేలరాల్చుచు తా తిన్న తిండికి కృతజ్ఞతా భావనుడయి పార్థ కృష్ణుల లెక్కింపక ధర్మ యుద్ధమున తన ధర్మమున తా అస్త్రమును విసర్జించిన వాడని మరియు యిట్లను.

క. ఈతని చేతిన అస్త్రము
పూతగ నున్నంటి యెట్టి యుద్ధోద్ధతునిన్
ఖాతరు జేయక దెగగొను
ఆతతుడై చెండు వేల అర్జున కృష్ణన్

వ. విధికృతముగా ఆ మహానీయుండు అస్త్రము వీడె గాక. నీ తనయుల కీ గతి పట్టునే? అంతయు కౌరవుల విధివ్రాత. ఇట్టు లైన దనుటయు. అటం జన గాంధారి–

సింధుపతి సైంధవు కళేబరమని వినుచు విలపించుట

క. ఎంతటి వీరుడు ధీరుడు
పంతమ్మున దెగువ బడియె పార్థుని చేతన్
వింత గదా సూర్యు డటుల
యెంతయు వెనుకకు నడచుట యేమనవచ్చున్

క. అర్జును డొక్కడు మినహ
నిర్జర కోటులను గూడ నిస్తేజులవన్

పర్జన్య స్ఫూర్తి ఉరిమి
గర్జించుచు రాల్చు పిడుగు కనులలోనన్

వ. పద్మ వ్యూహము జొరు నెడ అభిమన్యుని వెంట అన్యుల నేరిం ఒక్కరినైనను పోనీకుండిన యెంతటి వాడీ సింధుపతి. పాండవు సోదరు నలువుర తోడను యెదిరించి నిలిచిఅడ్డుట గాదే. అర్జున శపథము కతమున దినకరుడు గూడ తోడై వెనుకకును నడువ గూలిన వాడీ దుర్జయ బ లిదుండని వాపోయె కుంతి. తనతనయ దుశ్శల గతికై చింతించుచునుచాల దుఃఖిత యగుటం మరియు–

శకుని మృత దేహతుండముల కనుగొని ఆతనికినై యేడ్చుట

క. ఉల్లము నందున యన్నను
చల్లన దలచుచును యెంతొ చంచల మతియై
అల్లన నేలం బడియును
తల్లడపడ వెక్కి వెక్కి దరికిం జనుచున్

క. అన్నా! మన్నింతువుగా
కన్నియగా నున్నపుడు గర్విత మతినై
తన్నితి నెన్నో తడవుల
నన్నుం నువు దన్నవైతి నాతిని యగుటన్

క. అల్లుని ఉన్నతి కొరకై
తల్లికి తోడౌచు వచ్చి తనయుల వలెనే
కల్లా కపటము లేకను
చల్లని మాటలను వినిపి చతురత మెరయన్

క. తా చెవి కట్టుకు వినుపుచు
పాచిక లాటల వరుసన పాంచాల్పతులన్
దోచుట సులభం బనుచును
తో చను వారలను పల్క దోహద పరచిన్

క. మంచిని చేయం దలచితి
వంచనయై గూలె హా అని వసుధా నృపుకున్
సంచిత పాపంబో యన
కుంచిత మై కూల నాయె కౌరవ కులమున్

క. నే జేసిన పాపం బిది
రాజీకై పలుకనైతి రణమది గూర్పన్
రాజేస్తివి మంట లెగయ
బీజాంకుర సర్వ నాశ్న వీరుడ కావా

క. చేరం దీసిన పాపము
వే రెవ్వరు నాకు నంచు వేడుక తోడన్
చేరం జని యిటు జేస్తివి
నేరం బెంచియును పల్క నేరను తుదకున్

క. వంచన జేసిం పాండుల
సంచితమౌ రాజ్య మెల్ల సమకూర్తును అనిన్
వంచితు మైతిమి కాదే
కుంచిత బుద్ధులను దవిలి కూకటి కూలన్

వ. అని అనేకానేక విధమ్ముల ఆఅన్న శకుని పాండుపుత్రులను దీనికంతటికీ కార్యకారణ భూతుండైన శ్రీకృష్ణుని దూషించుచు ఆ కౌరవ మాత మహాపతివ్రత గాంధారి–

శ్రీకృష్ణునికి శాపం బిచ్చుట

క. మెండగు కోప భరమ్మున
గుండె లవియుటయును యిట్లు కృష్ణా! నీవుం
నొండెరుగక ఉండ దగిలి
పండును నీబ్రతుకు. జేరు పరమాత్మునిలోన్

వ. మరియు నీ కుల మంతయు నీట మునిగి నిష్కృతి పాల బడుదు ననియు, కౌరవ

సతుల వలె పరాధీనులై పరమతి మదులై తుదకు పరమపదమును జేరుదు రనియు పల్క, నప్పుడు పరంధాముడు నీ వని నట్లే ఆత్మస్థితుడై ఆ మునివర తేజులు ధాత్రీ జనిత యాదవ వనితలు నన్నుం జేరుదురు గాకయనుటయును.

క. మునివరుడా సత్యవతీ
తనయుడు దెల్పినటు ధర్మ తనయుం డంతన్
అనినం జచ్చిన వారికి
అనలోదక కార్య విధులు అన్నియు దీర్పన్

వ. ధర్మరాజు కృష్ణ ననుమతమ్మున తమ కుల గురువు ధౌమ్యుల వారల రావించి భీమాది సోదరుల బురమాయించి సంజయ కృపాశ్వద్ధామ కృతవర్మ యుయుత్సుల ద్వారా అనిలో కౌరవ సోదరులకునై వీర మరణము నొందిన వారి కెల్లరకును మరియు తమకునై వీర మరణము నొంది పరలోక గతులైన విరాట్ ద్రుపద వంశజుల వారి కెల్లరకును మరియు ఆయా నృపకుమార సర్వ సేనానులకును పేరు పేరున అభిమన్యు ఘటోత్కచు ద్రౌపదితనయులకుం పితృలోక ప్రాప్తి కొరకు కావలయు ప్రేతకర్మలు నిర్వర్తింప జేయుటకు కావలయు పనివారల కరిపుర వాసుల సహాయమున పుణ్య నదీనద జలమ్ములతో పాటు అంగ నాగరు మొదలగు సమస్త వస్తు సామగ్రిని సమృద్ధముగా కాష్ఠ సంచయములం దెప్పించి అనలోదక కార్యక్రమములు నిర్వర్తింప విదురాధ్వర్యమ్మున యే లోటును రాకుండ చేయుటయును.

కుంతి ధర్మరాజునితో కర్ణుడు నా కొడుకని దెల్పుట

క. గంగా తోయము లందున
అంగన లా కౌరవ కుల అధిపుల తోడన్
ముంగల నున్నా కుంతియ
ఒంగియు ధర్మజుని తోడ పొక్కుచు నెంతోన్

క. రాధేయుడు నాదు సుతుడు
యీ ధాత్రిం బుట్టె నాకు నినువర సద్యో

బాధా జనితుం డాతడు
శుద్ధాత్ముడు తెలియ నీకు సోదరు డనుచున్

వ. కర్ణుని పుట్టు పూర్వోత్తర గాథ నెల్ల వివరించి యిట్లు తాను కన్యగా నున్న యప్పుడు మా ఇంటి కొచ్చిన తపోధనుని సేవలకు నన్ను మా జనకులు నియమించుటయు, నాసేవలకు మెచ్చి తానొక మంత్రము పల్కి యిది నీ మనస్ఫూర్తిగా దలచిన యే వరము నైనను యీయ గల దని పల్కి జనుటయును, బాలికా బుద్ధి చాపల్యమ్మున కొంటెగా నదిలో స్నానమాడుచు అప్పుడే ఉదయించు సూర్యభగవానునిం జూచి మ్రొక్కుచు నాకొక బిడ్డనిమ్మని ఆ మంత్రమును పఠియించి నంతనే దినకరుడు ప్రత్యక్షమై యిదిగో నీ కోరిన వరమనుచు దేదీప్య తేజో విరాజితుండును కవ చకుండల ధారియు నగు బిడ్డను కర్ణ నామధేయుండని పల్కి నాకిచ్చిన, అవివాహితను అగుటచే లోకనిందకు వెరచి నీట వదలుటయును, అప్పుడు దైవ వశమున రాధ వీనిం దీసి పెంచి పెద్ద చే యుటను, వాడు పెరిగి పెద్ద యగుచు విద్యాభ్యాస కాలముననే–

మత్త. అస్త్ర విద్యల గెల్చుకున్నను ఆర్య సంతతి కావనిం
పెద్ద లందరు ఒత్తి పల్కిన భీతి చెందుచు పల్కనై
ఇంత గూరును అంచు దెలియను యెంత వోర్వను యిప్పుడీ
తల్లి మాటకు కోప మొందకు తల్లడిల్లుచు పల్కవో

మత్త. అస్త్ర విద్యల మిన్న యౌచను అడ్డగించుచు పార్థునిం
కౌరవేంద్రుకు అండదండగ గర్వ కారణు డౌటయుం
చిన్న నాటను నేను జేసిన చిన్న తప్పుకు మన్ననం
కుంది కుళ్ళుచు బాధ నొందుచు గొంతు నొక్కుకు నెంతయున్

వ. రాధ పాలిచ్చి పెంచి పెద్ద జేసిన వాడుగా రేధేయుండని ప్రసిద్ధి కెక్కిన వాడని అందరితో పాటు వీనికిని యధోచిత తిలోదక (సం) తర్పణము దాన ధర్మములు చేయుట ధర్మసమ్మత మన, ధర్మ రాజానుజులతో పాటు ధృతరాష్ట్రుండును గాంధారీ కుంతీ పూర్వకముగా తత్ కర్మ కార్యము లన్నియు జేసిన పిదప దేవకీ నందనుడు కుంతిని ధర్మరాజును చూచుచు ఇది సత్యమని పల్కుట యును.

క. విని జనమేజయు డప్పుడు
తనియుచునుం జూచి మునిని తదుపరి యేమో
విన దెల్పు మనుచు నడుగ
వినిపింపం దలచె మునియు వివరము గాగన్

వ. అనునిది.

శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవిజనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబాతనయు విరచిత -: శ్రీమదాంధ్ర మహాభారత స్త్రీ పర్వ ద్వితీయాశ్వాసము :-



రచయిత : మండపాక చినజోగిరాజు

పుట్టిన స్థలము : వడ్డాది, విశాఖ జిల్లా, ఆంధ్రప్రదేశ్
పుట్టిన తేది : 01 – 10 – 1930
ఉద్యోగము : టీచర్
అభిరుచులు : గ్రంథ రచన, సత్సాంగత్యము, చిత్రలేఖనము, చదరంగము, సమస్యాపూరణ, ఆశువు
బిరుదులు : కవిరాజు, శ్రీ, మహాకవి

ఇతర రచనలు

సూర్యస్థుతి (నక్షత్రమాల)
వేంకటరమణా శతకము (శ్రీనివాస కళ్యాణము)
కళ్యాణ వెంకటేశ (గీత శతకము)
భువనవిజయము (పద్య నాటకము)
రామాయణము (కంద పద్య కావ్యము)
శ్రీ కృష్ణ లీలా తరంగిణి (మహాభాగవత పూర్వార్థము–పద్య గ్రంథము)
ఉత్తర హరివంశము (మహాభాగవత ఉత్తరార్థము–పద్య గ్రంథము)
భగవద్గీత (పద్య గ్రంథము)
కుమార సంభవము (పద్య కావ్యము)
రాఘవ పాండవీయము నకు (రామాయణార్థము మరియు భారతార్థము)
జీవబ్రహ్మైక సిద్ధి (తత్వ విచారణ)
రంగ రంగ (శ్రీ పాండు రంగ) శతకము
కాళీస్తవము (పద్యములు)
ఉపనిషద్సారము
కరోనా ప్రహసనము
ఆత్మ ప్రబోధము
దుర్గా స్థుతి
భద్రకాళీ వీరభద్ర పరిణయము

Still Alive (An Immortal)